తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

epaper.vaartha.com
WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-1-2019 సోమవారం సంపుటి : 24 సంచిక : 352 పేజీలు :16 వెల : 6.50

లలితా జ్యువెల్లరి
మార్ట్ ప్రై. లిమిటెడ్

లిటిల్ గ్రాండ్ మాస్టర్‌కు చెన్నైలో అభినందనల వెల్లువ



గ్రాండ్ మాస్టర్ గుహేష్‌ను చెన్నైలో సత్కరిస్తున్న దృశ్యం

చెన్నై, జనవరి 20, ప్రభాతవార్త : ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన గ్రాండ్ మాస్టర్‌గా చరిత్ర సృష్టించిన చెన్నై బాలుడు డి.గుహేష్ అభినందనల వెల్లువలో తడిసి ముద్దవుతున్నాడు. గత 15వ తేదీన ఢిల్లీ ఇంటర్నేషనల్ ఓపెన్ గ్రాండ్ మాస్టర్స్ చెస్ టోర్నమెంట్‌లో విజయం సాధించి 12 ఏళ్లలోనే లిటిల్ గ్రాండ్ మాస్టర్‌గా అవతరించారు. ఢిల్లీ ఇంటర్నేషనల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో మొత్తం 9 రౌండ్లలో ఐదింటిలో విజయం సాధించారు. నాలుగు డ్రాలుగా సాగి మొత్తం 7 పాయింట్లతో డీకే కేశవ్‌ను ఓడించారు. చదరంగంలో చిచ్చర పిడుగైన గుహేష్ చెన్నై విమానాశ్రయం చేరుకోగా వేలమ్మాళ్ విద్యాసంస్థ నిర్వాహకులు, క్రీడాభిమానులు ఘనస్వాగతం పలికారు. చెన్నై చేరుకున్నప్పటి నుంచి వివిధ సంస్థలు సత్కరిస్తున్నాయి. తాజాగా మైక్రోసెన్స్ సంస్థ ఆదివారం నగరంలో అభినందన సభ ఏర్పాటు చేసింది. ఆ సందర్భంగా సంస్థ ఎండీ కౌలాష్ లిటిల్ మాస్టర్ ప్రతిభను కొనియాడి రూ.లక్ష ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. చిన్న వయసులోనే గొప్ప విజయాన్ని సాధించిన గుహేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. కాగా, మైక్రోసెన్స్ వ్యవస్థాపకులు కైలాష్ 1972లో తమిళనాడు చెస్ ఛాంపియన్‌గా నిలిచారు. భవిష్యత్తులో ప్రపంచ గ్రాండ్ మాస్టర్‌గా ఎదగాలన్నదే తన ఆశయమని గుహేష్ తెలిపారు.

రాత్రి 8గంటల తర్వాత మద్యం బంద్

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్



జైపూర్ : రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కఠిన నిర్ణయం తీసుకు న్నాడు. రాష్ట్రంలో 8గం.ల తర్వాత మద్యం అమ్మకూడదని స్పష్టమైన ఆదేశా లు జారీ చేశారు. 8గం.ల తర్వాత కూడా మందు అమ్మితే వాళ్లపై భారీ గా జరిమానాలు విధించండి. వాళ్ల షాపులు సీల్ చేసి, లైసెన్సులు రద్దు చే యం డని ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అధికారులను ఆదేశించారు. చీఫ్ మినిస్టర్ ఆఫీస్‌లో సీనియర్ అధికారులతో సమావేశంలో గెహ్లాట్ ఈ కీలక నిర్ణయం తీసుకు న్నారు. 2008లోనూ అప్పటి మా ప్రభుత్వం ఇలాంటి విధానమే తీసు కొచ్చిం ది. రాత్రి 8గం.ల తర్వాత మద్యం అమ్మకపోవడం అన్నది సమాజానికి ఓ సానుకూల సందేశాన్ని ఇచ్చిందని ఆయన చెప్పారు. ఇక మద్యం దుకాణాల్లో ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరలను అమ్ముతున్నారన్న సమాచారంతో అలాంటి వాళ్లపైనా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇక రాష్ట్రంలో మద్యం అక్రమ రవాణాను కూడా అరికట్టాలని అధికారులను అశోక్ గెహ్లాట్ స్పష్టం చేశారు.

ఆధునిక గోవా నిర్మాత ముఖ్యమంత్రి మనోహార్ పారికర్

- ప్రధానమంత్రి నరేంద్రమోడీ



పనాజి, జనవరి 20 : గోవా ముఖ్యమంత్రి మనోహార్ పారికర్ త్వరగా కోలుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదివారం ఆకాక్షించారు. ఆయన 'ఆధునిక గోవా నిర్మాత' అంటూ ప్రధాని ప్రశంసించారు. 'అనారోగ్యంతో ఉన్న నా ఉత్తమ స్నేహితుడు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తునా న్నను. నిజంగా ఆయన ఆధునిక గోవా నిర్మాత. ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషికి నేను వందనం చేస్తున్నాను' అని ఓ విడియో కాన్ఫరెన్స్ సందర్భంగా గోవాలోని పార్టీ కార్యకర్త ప్రశ్నకు బదులిస్తూ ప్రధాని పైవిధంగా అన్నారు. గత ఏడాది ఫిబ్రవరి నుంచి అమెరికాలోని న్యూయార్క్‌తోపాటు దేశంలోని ముంబై, గోవాల్లోని ఆస్పత్రుల్లో వైద్య చికిత్సలు పొందుతూనే ఉన్నారు. అలాగే పరస్పర విడియో సంభాషణల్లో రాష్ట్రంలోని గనుల తవ్వకం గురించి కూడా మాట్లాడారు. రాష్ట్రంలో గనుల తవ్వకాన్ని పునరుద్ధరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కృషి చేస్తున్నాయన్నారు. గనుల తవ్వకాల లీజ్ రెన్యూవల్ ప్రక్రియలో జరిగిన అవకతవకల కారణంగా గత ఏడాది ఫిబ్రవరిలో సు ప్రీంకోర్టు గనుల తవ్వకంపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే.

సిఎస్-137కోసం కొనసాగుతున్న వేట

హైదరాబాద్ : ప్రమాదకరమైన రేడియో ధార్మిక పదార్థం సిఎస్-137 కోసం వేట కొనసాగుతోంది. ఓఎన్‌జిసిలో ఈనెల 14న సిఎస్-137 ఐసోటోప్ నిల్వచేసిన కంటైనర్ అదృశ్యం అయ్యింది. ప్రమాదకరమైన ఈ రేడియో ధార్మిక పదార్థం వాతావరణంలో అత్యంత వేగంగా కలిసిపోతుంది. క్షార లోహంగా పిలుచుకునే సిఎస్-137అత్యంత వేగంగా మానవ శరీరంలోకి చొచ్చుకెళ్లే ప్రమాదం ఉంది. వాతావరణంలో కలిస్తే మానవాళి, జంతువులపై ప్రభావం చూపుతుంది. దీంతో రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు రంగంలోకి దిగారు. రేడియో ధార్మిక పదార్థం...సిఎస్-137 ఐసోటోప్‌ను కనిపెట్టేందుకు అనుమానిత ప్రాంతాలను జల్లెడ పడుతున్నారు. ఓఎన్‌జిసిలో రేడియో ధార్మిక పరికరం సిఎస్ 137 కనిపించకుండా పోయిన ఘటనపై ఫిర్యాదు చేశామని అసెట్ మేనేజర్ డిఎంఆర్ శేఖర్ తెలిపారు. అయితే ఆవస్తువుతో ప్రమాదమేమీ లేదని నిపుణులు కూడా స్పష్టం చేశారని తెలిపారు. దీని సామర్థ్యం 2.2క్యూరియంలు మా త్రమేనని...దీని ప్రభావం 2 మీటర్ల పరిధి మాత్రమే ఉంటుందని శేఖర్ స్పష్టం చేశారు. దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. భూమిలో వేల అడుగుల లోతులో నిక్షిప్తమైన చమురు, సహజవాయువు నిక్షేపాలను కనుగునేందుకు సిఎస్-137 ఉపయోగిస్తారు. దీన్ని ఉపయోగించే సమయంలో ముంబైలోని హోమిబాబా అణుపరిశోధన సంస్థ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. అనేక విలువైన వస్తువులు ఉన్నప్పటికీ సిఎస్-137 మాత్రమే కనిపించకుండా పోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈనెల 12న కృష్ణా జిల్లా మహేశ్వరంలో డ్రిల్లింగ్ సైట్‌కు సిఎస్-137ను తీసుకెళ్లారు. 14న రాజమ హేంద్రవరంలోని ఓఎన్‌జిసి బేస్ కాంప్లెక్స్‌కు తీసుకొచ్చారు. రెండు రోజుల తర్వాత స్టోర్ రూమ్‌లో భద్రపరిచే క్రమంలో కంటేనర్ కనిపించకుండా పోయింది. ఓఎన్‌జి అధికారులు విషయం బయిటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. రహస్య విచారణ ప్రారంభించారు.

జైలులో శశికళకు విఐపి సౌకర్యాలు

- ఐదు గదులు, ప్రత్యేక వంటమనిషి
- విచ్చలవిడిగా సందర్శకులకు అనుమతి
- ఆర్‌టిఐ దరఖాస్తుతో వెలుగుచూసిన నిర్వాకం



ముంబయి, జనవరి 20: బెంగళూరు పరప్పన అగ్రహారంజైలులో శిక్ష అనుభవిస్తున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి జయలలిత నెచ్చెలి శశికళ జైలులో విఐపి సౌకర్యాలు పొందుతున్నారని ఆర్‌టిఐకార్యకర్త దాఖలుచేసిన పిటిషన్‌కు జవాబు స్పష్టంచేసింది. ఐదుగదులతోపాటు వ్యక్తిగతంగా వంటమనిషిని కూడా ఏర్పాటుచేసుకున్నారని, జైలులో శశికళకు విఐపి సౌకర్యాలు అందుతున్నట్లు ఆర్‌టిఐ దరఖాస్తుకు జైలు అధికారులు సమాధానం ఇచ్చారు. కార్యకర్త నరసింహమూర్తి చేసిన దరఖాస్తుకు ఇచ్చినసమాధానాన్ని చూస్తే విఐపి వసతులు కల్పించడంలో నిబందనలు సైతం ఉల్లంఘించారని ఆరోపించారు.అంతేకాకుండా ఆమెకు ఎలాంటి పరిమితులు లేకుండా సందర్శకులను అనుమతిస్తున్నారని వెల్లడించారు. 59 ఏళ్ల శశికళ ప్రస్తుతం నాలుగేళ్ల జైలుశిక్షను అనుభవిస్తున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆమెకు బెంగళూరు న్యాయస్థానం శిక్ష విధించిన సంగతి తెలిసిందే. మహిళా ఖైదీలు జైలులో నాలుగు గదుల్లో ఉంటున్నారని, వారిని బైటికి పంపించి మొత్తం ఐదు గదులను వికెశశికళకు కేటాయించారని 2017 ఫిబ్రవరి 14వ తేదీనే ఈ గదులను ఆమెకు కేటాయించారని వెల్లడించారు. జైలులో ప్రత్యేక వంటకు తావులేదని, అయితే జైలు అధికారు లు ఒక ప్రత్యేక వంటమనిషిని శశికళకోసం కేటాయించారని పేర్కొన్నారు. ఈకేసులో నిబందనలను యదేచ్ఛగా ఉల్లంఘించారన్నారు. అంతేకాకుండా సందర్శకులు నేరుగా ఆమె గదికివెళ్లి బసచేసి మూడునాలుగు గంటలు చర్చలుజరుపుతున్నారని మూర్తి పేర్కొన్నారు. అప్పటి డిఐజి డి.రూప మొదటిసారి గా 2017 జులై 13వ తేదీ ఈ అంశాన్ని వెలుగులోనికి తెచ్చారు. శశికళ ఆమె అనుయాయులకు ప్రా ధాన్యతాక్రమంలో గౌరవం ఇస్తు న్నారని, అంతే కాకుండా ఇందుకు సంబంధించి రెండుకోట్ల రూపాయ లు ముడుపులు అందాయనిసైతం ఆమె ఆరోపించా రు. వెనువెంటనే కర్ణాటక ప్రభుత్వం దర్యాప్తుకు ఆదే శించింది. తన పై అధికారులకు రూప ఈ నివేదిక ఇచ్చింది. జైళ్లశాఖ డిజిపి హెచ్ఎస్ సత్యనారాయణరావు, అప్పటి ముఖ్య మంత్రి సిద్దరామయ్యలు ఈ ఆరోపనలపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశిం చారు. రిటైర్డ్ డిజిపి సత్యనారాయణరావు అనవసర ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. తదనంతరం రూపను ట్రాఫిక్ విభాగానికి బదిలీచేసారు. రావును శెలవుపై వెళ్లాలని ఆదేశించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వినయ్‌కు మార్ ఈకేసును విచారణచేసారు. ఆయన తన విచారణలో నిబంధనలు ఉల్లంఘించినట్లు ప్రస్తావించారు. శశికళా ఆమె అనుయాయులు మరికొ న్నినిబంధనలు ఉల్లంఘించినట్లు వెల్లడించారు. కర్ణాటక డిప్యూటి సిఎం జి.పర మేశ్వర అప్పటి హోంమంత్రిగా ఉన్నారు. ఈ నివేదికలపై ఆయన స్పందన కోరితే తనకు వాటిపై స్పష్టమైన సమాచారం లేదని తప్పుకున్నారు.

ఫిర్యాదు తీసుకోనందుకు వీడియో వైరల్‌తో ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

లక్నో, జనవరి 20: తన మనవడి మృతిపై కేసు నమోదు చేయమని ఓ వృద్ధురాలు ఉత్తరప్రదేశ్ ఇన్‌స్పెక్టర్ కాళ్లపైబడి వేడుకుంటున్న విడియో ఒకటి సామాజిక మాధ్యమంలో వైరల్ కావడంతో సదరు ఇన్‌స్పెక్టర్‌ను ఆదివారం విధుల నుంచి సస్పెండ్ చేశారు. ఇక్కడి గుడంబా పోలీసుస్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ తేజ్‌ప్రకాశ్ సింగ్‌ను తన మనవడు ఆకాశ్‌యాదవ్ (20) మృతిపై కేసు నమోదు చేయాలంటూ బ్రహ్మాదేవి (75) కోరింది. ఆమె మనవడు ఈ నెల 18న తాను పనిచేసే ప్లైవుడ్ ఫ్యాక్టరీలో కాలంచెల్లిన పాత యంత్రంలో ఇరుక్కుపోయి మృతి చెందాడు. ఈ విషయమై ఫ్యాక్టరీ యజమానిపై ఫిర్యాదు తీసుకోవాలని సదరు వృద్ధ మహిళ బ్రహ్మాదేవి చేతులు జోడించి ఇన్‌స్పెక్టర్ ముందు దీనంగా రోదిస్తూ వేడుకుంటున్నట్లు ఆ విడియో క్లిప్‌లో ఉన్నది. అయినా సదరు ఇన్‌స్పెక్టర్ సింగ్ హృదయం కరగలేదు. దర్జాగా కాలుపైకాలేసుకుని కూర్చున్న ఆయన పాదాలు సదరు వృద్ధురాలు పట్టుకుని మరీ వేడుకున్నట్లు 27 సెకండ్ల నిడివి గల ఆ విడియో ఉన్నది. ఆ విడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పోలీసు అధికారులు రంగంలోకి దిగి ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేస్తూ విచారణకు ఆదేశించారు. కొసమెరుపేమిటంటే.. లక్నోలోని ఈ పోలీసు స్టేషన్‌కు ఇటీవల హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ దేశంలోని మొదటి మూడింటిలో ఒకటిగా గుర్తించి అవార్డు ప్రదానం చేశారు. ఆ స్టేషన్‌లోని సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహిస్తున్నందుకు, అలాగే పౌరుల పట్ల మార ్యద మన్ననలు చూపుతున్నందుకు ఈ అవార్డు ఇచ్చారు. కాలంచెల్లిన, పాత యంత్రాలను ఉపయోగిస్తూ కార్మికులతో పనిచేయిస్తున్న ప్లైవుడ్ ఫ్యాక్టరీ యజమానిపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మృతుడి బంధువులు ఆరోపించారు.

కుంభమేళా తర్వాత రామమందిరం నిర్మాణం



న్యూఢిల్లీ: హిందూ సాదువులు, సన్యాసుల సంస్థ అఖిల భారతీ య అఖాడా పరిషత్ అధ్యక్షుడు నరేంద్రగిరి హాట్ కామెంట్ చేశారు. సుప్రీంకోర్టు పరిధిలో ఉన్న మసీద్-మందిర్ వివా దంపై ఆయన కామెంట్లు చేశా రు. రామమందిర నిర్మాణం అం శాన్ని ఎన్నికల కోసం బిజెపి నానుస్తోందని ఆగ్రహించారు. రాముడి గుడి కట్టాలని బిజెపిలో కనిపించడం లేదన్నారు. కుంభమేళా అయ్యాక సాధువులందరం కలిసి అయోధ్యలో సమావేశం అవుతామని చెప్పారు. రాముడి గుడి నిర్మాణాన్ని మొదలుపెడతామని చెప్పారు నరేంద్రగిరి. సుప్రీంకోర్టు తీర్పు వచ్చే వరకు రామమందిర నిర్మాణంపై తాము ఎటువంటి ఆలోచన చేయబోమని ఇప్పటికే ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టం చేశారు. రాముడికి గుడి కట్టే విషయంలో ఆర్డినెన్స్ తీసుకొచ్చే అవకాశం లేదని స్పష్టంగా చెప్పారు. ఐతే..కేంద్రం, బిజెపి తీరుపై పలు హిందుత్వ సంఘాలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ అంశాన్ని త్వరగా తేల్చాలని...ఆలస్యం చేయడం మంచిది కాదని అంటున్నాయి. గత నవంబర్ నెల చివరి వారంలో..అయోధ్యలో శివసేన, విశ్వహిందూ పరిషత్ వేర్వేరుగా సభలు నిర్వహించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చాయి.

ఎబోలా కన్నా ప్రమాదకరమైన మెంగ్లా వైరస్

చైనాలో గుర్తించిన శాస్త్రవేత్తలు

బీజింగ్ : ఆఫ్రికాలోని వేలాది మందిని కబలించిన ఎబోలా వైరస్‌కన్నా ప్రమాదకరమైన వైరస్‌ను ఇప్పుడు చైనాలో గుర్తించారు. అక్కడి యునాన్ ప్రావిన్స్‌లోని మెంగ్లా కౌంటీలో ఉండే ఓ రకం గబ్బిలాల్లో ఈ వైరస్‌ను కనుగొన్నారు.ఆ కౌంటీ పేరుమీదగానే దానికి మెంగ్లా వైరస్'గా పేరు పెట్టారు. పాలిచ్చి పెంచే జీవుల్లో మనుషుల తర్వాత అత్యంత ఎక్కువ ఉపజాతులుగా ఉన్నవి గబ్బిలాలే. వాటితో పాటు కోతులు, కుక్కలు, ఎలుకల్లో చాలావరకు జన్యువుల్లో పోలికలు ఉంటాయి. అందువల్ల ఈ జంతువుల్లో ఉండే వైరస్‌లు, బ్యాక్టీరియాల వంటివి మనుషులకూ సంక్రమించే అవకాశాలు చాలా ఎక్కువ. ఇప్పుడు గుర్తించిన మెంగ్లా వైరస్‌కు ఎబోలా వైరస్‌కు చాలా వరకు పోలికలు ఉన్నట్లు తేల్చారు. మనుషులు, జంతువులకు సంక్రమించే వైరస్‌లలో అత్యంత ప్రమాదకరమైన రకం' ఫిలో వైరస్'. ఈ తరహా వైరస్‌లు' ఎన్ పిసి1' అనే రిసెప్టార్ సహాయంతో జీవ కణజాలంపై దాడి చేస్తాయి. తీవ్రస్థాయి రోగాలకు కారణమవుతాయి. అయితే వీటిల్లోనూ సగానికిపైగా జన్యువులు ఒక్కో వైరస్‌కు వేర్వేరుగా ఉంటాయి. అందువల్ల ఒకదానిని నియంత్రించే ఔషదం మరోదానిపై పనిచేసే అవకాశాలు తక్కువ. ప్రమాదకరమైన ఎబోలా, మార్ బర్గ్, కె యూవా వైరస్‌లతో పాటు తాజాగా గుర్తించిన మెంగ్లా వైరస్ కూడా' ఫిలో వైరస్' రకానికి చెందినదిగా గుర్తించారు. మనుషుల్లో నివసించే ప్రదేశాలకు సమీపంలో ఎక్కువగా ఉండే' ఫ్రీ టెయిల్డ్, ఫ్రూట్ బ్యాట్స్' వంటి రకాలకు చెందిన గబ్బిలాల్లో ఫిలో వైరస్‌లను కనుగొన్నారు. ఆఫ్రికాలోని గబ్బిలాల మాంసాన్ని ఆహారంగా కూడా ఉపయోగిస్తారు. దాంతో' ఫ్రీటెయిల్డ్ రకం గబ్బిలం నుంచే ఎబోలా వైరస్ మనుషులకు సోకినట్లు గతంలోనే గుర్తించారు. ఇప్పుడు చైనాలో ఫ్రూట్



బ్యాట్ రకం గబ్బిలంలోనే మెంగ్లావైరస్‌ను గుర్తించారు. ఇది ఇంకా మనుషులకు సోకిందా లేదా అన్నది తేల్చాల్సి ఉందని సైంటిస్టులు చెబుతున్నారు. ఒకవేళ ఇప్పటికే కోతులు, ఎలుకలు వంటివాటికి ఈ వైరస్ సంక్రమించి ఉంటే...తర్వాత మనుషులపై తీవ్రంగా ప్రభావం చూపే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

జల్లికట్టుకు గిన్నిస్ రికార్డు

చెన్నై: సుప్రీంకోర్టు వద్దని నిషేధించిన సాహస క్రీడలో గిన్నిస్ ప్రపంచ రికార్డు చేసింది తమిళనాడు. సంక్రాంతి సంబరాలోల భాగమైన జల్లికట్టుతో ఈ రికార్డును సృష్టించారు. గిన్నీస్ ఫీట్ సాధించేందుకు 500మంది జల్లికట్టు ఆటగాళ్లు రెండు వేల ఎద్దుల్ని అదుపుచేశారు. సాంప్రదాయ సాహస క్రీడలో తమకు సాటిలేదని చాటారు తమిళనాడు కుర్రాళ్లు. పుదుకొట్టై జిల్లా విరాళిమలైలో జరిగిన ఈ పోటీలకు తమిళనాడు సిఎం పళనిస్వామి స్వయంగా ప్రారంభించారు. జల్లికట్టు నిర్వహణలో సుప్రీంకోర్టు సూచనల మేరకు అన్ని జాగ్రత్తలు పాటించిన తమిళనాడు ప్రభుత్వం...క్రీడాకారులకు తొలిసారిగా భీమా సదుపాయం కూడా కల్పించింది. ఈ సాహస క్రీడలో దురదృష్టవశాత్తూ ఎవరైనా మరణిస్తే వారికి రూ.లక్షలు చెల్లించేలా ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఇన్సూరెన్స్ చేయించింది. రికార్డు జల్లికట్టు పట్టును చూసేందుకు పెద్ద ఎత్తున జనం తరలొచ్చారు. చుట్టుపక్కల ప్రాంతంలతో పాటు...కెనడా, సింగపూర్,మలేషియా నుంచి కూడా విరాళిమలై చేరుకున్నారు. గిన్నిస్ రికార్డు ఫీట్‌ను చూసేందుకు ఆసక్తి కనబర్చారు. ఈ ఈవెంట్‌కు రెండువేల మంది భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకోగానే హర్షం వ్యక్తం చేసిన సిఎం పళనిస్వామి జల్లికట్టులో తమిళియన్లు హీరోలని ప్రశంసించారు. హింసకు తావిచ్చే జల్లికట్టుపై సుప్రీంకోర్టు 2014లో నిషేధం విధించింది. తమిళనాడు ప్రజలు పోరాడి సాధించుకున్నారు.

జల్లికట్టులో అపశృతి : తమిళనాడులో గిన్నీస్ బుక్ రికార్డుకోసం ఏర్పాటు చేసిన అతిపెద్ద జల్లికట్టులో అపశృతి చోటు చేసుకుంది. పుదుకొట్టై జిల్లా విరాళీమలైలో జరిగిన జల్లికట్టులో ప్రమాదవశాత్తూ ఇద్దరు మృతిచెందారు. 41మంది గాయపడ్డారు. మరో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది.

మెక్సికోనగరంలో పైప్‌లైన్ పేలుడు

- 73 మంది మృతి, పలువురికి తీవ్రగాయాలు
- ఇంధన చోరీలే ప్రమాదానికి కారణం



మెక్సికోసిటీ, జనవరి 20: మెక్సికోనగర మధ్యప్రాంతంలో ఉన్న పైపులైన్ బద్దలుకావడంతో జరిగిన అగ్నిప్రమాదంలో మొత్తం 73 మంది చనిపోయారు. మెక్సికోలో ఇంధన పైపులైన్లనుంచి అక్రమంగా చమురును తరలించుకుపోతున్న వారిసంఖ్య పెరుగుతున్నది. గ్యాసోలిన్‌ను తరలించుకునేనేపథ్యంలోనే ఈ సంఘటన చోటుచేసుకుందని, ఇంధనచోరీకి గురవుతున్న తరునంలోనే ఈ ప్రమాదంజరిగిందని అధికారులు ప్రకటించారు. మిదాల్గో రాష్ట్ర గవర్నర్ ఓమర్ ఫయద్ మాట్లాడుతూ ఈ మృతులసంఖ్య 73కి పెరిగిందని, మరో ఐదుగురి మృతదేహాలను కూడా గుర్తించినట్లు వెల్లడించారు. ఈ పైపులైన్ పేలడం వల్ల మొత్తం 74 మంది తీవ్ర గాయాలపాలయ్యారన్నారు. త్లాహులిల్‌పాన్‌వద్ద ఈ ప్రమాదం జరిగిందని, మెక్సికో నగరానికి ఉత్తరంవైపున ఉన్న ఈప్రాంతంలో 20వేల మందికిపైగా నివసిస్తున్నట్లు గవర్నర్ వెల్లడించారు. సైనికులు ఈ ప్రాంతానికి వెళ్లి భద్రతాచర్యలు చేపట్టారు. ఇప్పటికీ దట్టమైన పొగ కమ్ముకుని ఉంది. ఫోరెన్సిక్ నిపుణులు ఈప్రాంతంలో తమతమ దర్యాప్తునుప్రారంభించారు. అనేకమంది అసహజపద్దతుల్లోనే పూర్తిగా కాలిపోయినట్లు తేలింది. గాలిలోనికి ఈ పేలుడుకారణంగా పెద్దఎత్తున విషవాయువులు కమ్ముకుని దుర్గంధం వెదజల్లింది. మృతదేహాలను వ్యాన్‌లలోనికి తరలించి శ్మశాన వాటికలకు పంపించారు. మొత్తం 30 మంది గ్రామస్తులు వారిని వారించే యత్నంచేసారు. వారంతా తమ కుటుంబసభ్యుల మృతదేహాలు తమకు అప్పగించాలని పట్టుబట్టారు. శ్మశాన వాటికల్లో మరింత ఖర్చులు పెరుగుతాయని వారు పేర్కొన్నారు. మృతదేహాలను చివరకు మోర్గ్ ప్రాంతానికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఇంధన చోరులు శుక్రవారం పైపులైన్లకు కన్నాలువేసి గ్యాసోలిన్‌ను తరలించుకుంటున్నట్లు సైనికులకు సమాచారం అందింది. 25 మంది సైనికులు అక్కడకు చేరుకుని ఆ ప్రాంతాన్ని కట్టుదిట్టంచేసినట్లు రక్షణకార్యదర్శి లూయిస్ క్రెస్కెన్సియో స్యాండోవల్ వెల్లడించారు. అయితే సుమారు 700మందికిపైగా అక్కడకు చేరుకున్న పౌరులను కట్టడిచేయడం సైనికులకు అసాధ్యం అయింది. క్యాన్‌లలోను, బకెట్లలోను పట్టుకునేందుకు వందలాది కుటుంబాలు తరలివచ్చాయి. మెక్సికో అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుల్ లోపెజ్ ఓబ్రడార్ ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సందర్శించారు. సైనికుల తప్పిదంలేదని, ఎక్కువమంది గుంపును నియంత్రించడం సైనికులకు సాధ్యం కాదని, ఇందన చోరీని ముందు కట్టడిచేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇంధన చోరీవల్లమెక్సికోకు గత ఏడాది 300 కోట్ల డాలర్ల నష్టం జరిగిందని ఒక అంచనా ఉంది. 1993నుంచి ఇప్పటివరకూ ప్రపంచంలో 15 చోట్ల ఆయిల్‌పైపులైన్లు పేలిపోయి తీవ్ర ప్రమాదాన్ని కలిగించాయి. మొత్తం ఒక్కొక్కసారి 50మందికి తగ్గకుండా చనిపోయారు. ఎక్కువగా నైజీరియాలోనే జరిగాయి. 1998 లో వెయ్యిమంది ఈ పేలుడులో చనిపోయారు. బ్రెజిల్‌పైపులైన్‌కు ఏర్పడిన రంధ్రం వల్ల 500మందికిపైగా 1984లో చనిపోయినట్లు సమాచారం ఉంది. మెక్సికోలో ఈ ఇంధన చోరీ పెద్ద ఎత్తున జరుగుతున్నది.ప్రభుత్వం ఎంత కట్టడి కార్యాచరణ అమలుచేసినా ఇందన దొంగతనాలకు కొదవలేకుండాపోతున్నది.

రూ.20వేలు దాటిన లావాదేవీలపై ఐటి నిఘా



న్యూఢిల్లీ: ఆస్తుల కొనుగోలులో రూ.20వేలకు మించి నగదు లావాదేవీలు జరిగితే ఆదాయం పన్నుశాఖ స్పందించేందుకు సిద్ధమవుతోంది. ప్రత్యేకించి అటువంటి లావాదేవీలు జరిపిన వారికి నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. ఈ పరిమితి దాటి నగదు లావాదేవీలు జరిపిన వారికి నోటీసులను జారీ చేయడం ప్రస్తుతానికి దేశ రాజదాని ఢిల్లీకి పరిమితం. తర్వాత కాలంలో దీన్ని దేశమంతా వర్తింపజేసే అవకాశాలు లేకపోలేదు. తద్వారా ప్రభుత్వాదాయం పెంపొందించేందుకు గల అవకాశాలు మెరుగు పరిచేందుకు ఆదాయపు పన్ను శాఖ అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఆస్తుల కొనుగోలు రూ.20వేలు, ఆపై నగదు లావాదేవీలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహణకు ఆదాయపు పన్నుశాఖ సిద్ధమవుతోందని పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఉన్నతాదికారి ఒకరు తెలిపారు. ఇప్పటికే ఆదాయపు పన్ను శాఖ, ఢిల్లీ డివిజన్ ఆస్తుల కొనుగోలులో రూ.20వేలకు పైబడిన నగదు చెల్లింపులను షార్ట్‌లిస్ట్ చేసిందని పేర్కొన్నారు. మరోవైపు ఆదాయ పన్ను శాఖ ఢిల్లీలోని 21 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో 2015, జూన్ 1 నుంచి 2018డిసెంబర్ వరకు జరిగిన అన్ని రిజిస్ట్రేషన్లను క్షుణ్ణంగా పరిశీలిస్తోందని ఆ శాఖ అధికారి ఒకరు తెలిపారు. వచ్చే నెల నుంచి కొనుగోలుదారులు, విక్రయదారులు ఆదాయపు పన్నుశాఖ అస్సెస్‌మెంట్ అధికారి ఈ నోటీసులు పంపిస్తారని చెప్పారు. ఒకవేళ విక్రయదారులు జరిమానా చెల్లించేందుకు సిద్ధపడితే అంగీకరిస్తామని, అయితే ఇదే సమయంలో కొనుగోలుదారుడిని మాత్రం సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందో వివరాలు వెల్లడించాలని కోరనున్నట్లు ఆ అధికారి పేర్కొన్నారు. స్థిరాస్తుల లావాదేవీల్లో అత్యధికంగా నల్లధనం చలామణి అవుతున్న సంగతి తెలిసిందే. నల్లధన లావాదేవీలకు అడ్డుకట్ట వేసేందుకు ఆదాయం పన్నుశాఖ ఈ నిర్ణయం తీసుకుందని ఐటి శాఖ అధికారి తెలిపారు. కాగా ఈ తరహా లావాదేవీలను పరిశీలించేందుకు 2015లోనే రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించి ఆదాయం పన్ను చట్టం సెక్షన్ 269ఎస్ఎస్‌లో కొన్ని మార్పులు చేశారని ఆ అధికారి తెలిపారు. వ్యవసాయ భూమి సహా రియల్ ఎస్టేట్‌లో రూ.20వేలకు, అంతకు పైబడిన ప్రతి లావాదేవీని అకౌంట్ పే చెక్ లేదా ఆర్‌టిజిఎస్, ఎలక్ట్రానిక్ విధానంలో చేపట్టాలని 2015, జూన్ 1 నుంచి కే ంద్ర ప్రభుత్వం ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) కొత్త చట్టాన్ని అమల్లోకి తీసుకొచ్చింది.

అబాసు పాలవుతున్న కుల సంఘాల సమావేశాలు

- ప్రతి సమావేశంలోనూ గందరగోళం
- కొరవడిన ఐక్యతా లక్ష్యం

అనంతపురం, జనవరి 19 ప్రభాతవార్త ప్రతినిధి : ఎన్నికలు సమీపిస్తుండటంతో కుల బలం ప్రదర్శించేందుకు కుల సంఘాలు వివిధ రకాల పేర్లతో శక్తివంచన లేకుండా ప్రయత్నాలు చేస్తున్నాయి. భారీ ఎత్తున ఆయా వర్గాలను సమీకరణ చేస్తున్నా.. సభలు మాత్రం సజావుగా జరగకుండా గందరగోళానికి దారితీస్తున్నాయి. ప్రతి సభలోనూ ఏదో ఒక అంశం వివాదాస్పదమై మాయని మచ్చగా నిలుస్తుండటంతో మిగిలిన కుల సంఘాలు సభలు ఏర్పాటు చేయడానికి వెనుకంజ వేస్తున్నాయి. మొదట బలిజల శంఖారావం పేరుతో ఆర్ట్స్ కళాశాలలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. నగరంతోపాటు పలు ప్రాంతాల్లో బలిజలు వేల సంఖ్యలో వుండటంతో కటౌట్లు, ఫ్లెక్సీలతో నగరం పండుగ వాతావరణం సంతరించుకుంది. అంతవరకూ బాగానే వుంది. ఈ సభకు వేల సంఖ్యలో బలిజలు హాజరయ్యారు. వక్తగా ప్రసంగిస్తున్న టౌన్‌బ్యాంక్ అధ్యక్షులు జెఎల్.మురళీ ఇతర కులానికి చెందిన ఒక నాయకున్ని విమర్శించడంతో, ఇత ర కులాలను విమర్శించే విధంగా మాట్లాడ వద్దని సున్నిహితంగా పెద్దలు కోరారు. దీంతో ఆగ్రహావేశానికి గురైన మురళీ మైకును విసిరిగొట్టడంతో కలకలం రేగింది. మరో యువనాయకుడు, పలు కేసుల్లో నిందితుడైన ఒక నాయకుడు ఏకంగా రౌడీల బాషలో మాట్లాడటంపై పెద్దఎత్తున విమర్శలు చెలరేగాయి. అదీగాక సమావేశం ప్రారంభానికి ముందు ఐక్యతకన్నా ముఖ్యం గా తమ బలాన్ని ప్రదర్శించుకోవడానికే కొందరు నాయకులు ఎక్కువ ఆసక్తి కనబరిచారు. ఇక రెడ్ల సమావేశానికి వస్తే రెడ్డి సమరభేరి పేరుతో ఆర్ట్స్ కళాశాలలో ఒక సభను ఏర్పాటు చేశారు. ఈ సభలో జేసీ పవన్‌రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారని అందరూ భావించారు. అయితే సమావేశం చివర్లో రెడ్డి కులానికి చెందిన వైఎస్ జగన్‌ను విమర్శించ వద్దని తండ్రి జేసీ దివాకర్‌రెడ్డికి సూచించాలని ఒక నాయకుడు బహిరంగ సభలో కోరడంతో ఒక్కసారిగా సభ అరుపులు, కేకలకు వేదికగా మారింది. చివరకు ఎవరినీ కులపరంగా విమ ర్శించడం లేదని జేసీ పవన్‌రెడ్డి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. ఇక కురబగర్జన మహాసభకు ఏకంగా కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ మంత్రి రేవన్నతోపాటు ఎమ్మెల్యే పార్థసారధి, నాయకులు రాగేపరుశురాం, బోరంపల్లి ఆంజనేయులు, జగదీష్ తదితరులు హాజరయ్యారు. ఈ సభ ప్రారంభంలోనే పదవీ విరమణ దరఖాస్తు చేసుకున్న గోరంట్ల మాధవ్ సభలోకి రావడం యువ త పెద్దసంఖ్యలో ఈలలు, కేకలు వేయడంతో సిద్ధరామయ్య అర్ధాంతరంగా సభ నుంచి నిష్క్రమించారు. ఒక దశలో తీవ్ర పదజాలంతో ఎమ్మెల్యే పార్థసారధి గోరంట్ల మాధవ్‌ను ఉద్దేశించి విమర్శించారు. దీనికి ప్రతిగా కొందరు యువకులు కేకలు వేయడంతో సమైక్య నినాదం గాల్లో కలిసిపో యింది. ఈ సభల వల్ల రాజకీయంగా తమకు సముచిత స్థానం లభించేలా ఐక్యత గళాన్ని వినిపించాలని కుల సంఘాలు చేసిన ప్రయత్నాలు తగిన స ఫలీకృతం కాలేదు. దీనికి తోడు ఈ సభలు అభాసుపాలుకావడంతో భవి ష్యత్‌లో వివిధ కుల సంఘాలు ఏర్పాటు చేయాల్సిన సభల విషయంలో ఆలో చనలో పడినట్లు కనిపిస్తోంది. ఎన్నికల సీజన్‌లో వివిధ కులాల సమావేశాలు పెద్దఎత్తున జరుగుతాయని అందరూ భావించారు. అయితే లక్షల రూపా యలు వెచ్చించినా సభల్లో గందరగోళ వాతావరణం ఏర్పడుతుండటంతో మిగిలిన కుల సంఘాలు ఏ మేరకు బల ప్రదర్శన వేదికలు ఏర్పాటు చేస్తాయో.. అవి ఏ విధంగా జరుగుతాయో వేచి చూడాల్సి వుంది. అదీగాక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలోనే పోటాపోటీగా కులసంఘాలు భారీ ఎత్తున తమ ఆధిపత్యాన్ని నిరూపించుకొనేలా సభలు నిర్వహించడం విమ ర్శలకు తావిస్తోంది. తమ కులాల వారికి స్థానిక సంస్థలలోనూ, ఇతర వాటిలో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని పోరాడడంతోనూ, సభలు నిర్వహించడంలో తప్పు లేదని, అదే సమయంలో ఎన్నికలతో సంబంధం లేకుండా సేవా కార్యక్రమాలు అర్థికంగా ఉన్నవారు చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-1-2019 సోమవారం సంపుటి : 24 సంచిక : 352 పేజీలు :16 వెల : 6.50

నేపాల్, భూటాన్‌లకు ఆధార్ చాలు



వీసారహిత ప్రయాణాలకు హోంశాఖ వెసులుబాటు

న్యూఢిల్లీ, జనవరి 20: భారత్, భూటాన్,నేపాల్‌లమధ్య కొన్ని వయోపరిమితులను అనుసరించి కేవలం ఆధార్‌సాయంతో వీసాలేనిప్రయాణాలుచేసేందుకు హోంమంత్రిత్వశాఖ సడలింపులు ఇచ్చింది. 15 ఏళ్ల లోపు, 65ఏళ్లకుపైబడిన వారు ఈ దేశాలను వీసాలేకుండానే కేవలం ఆధార్‌సాయంతోప్రయాణాలు చేయవచ్చని వెల్లడించింది. ఇకపై ఈమూడు దేశాలమధ్య ఆధార్‌కార్డు అధీకృత పత్రంగా నిర్ణయించింది. 15ఏళ్లలోపు, 65ఏళ్లకుపైబడిన భారతీయులు నేపాల్, భూటాన్‌దేశాలు ≫13

వ్యవసాయ రుణపరపతి లక్ష్యం రూ.12 లక్షలకోట్లు



కేంద్ర కొత్తబడ్జెట్‌లో 10% పెరగనున్న కేటాయింపులు

న్యూఢిల్లీ, జనవరి 20: ప్రభుత్వం కొత్త సంవత్సర బడ్జెట్‌లో వ్యవసాయరంగానికి రుణపరపతి లక్ష్యం 12లక్షలకోట్లుగా నిర్ణయించింది. ఏటికేడాది రుణపరపతి లక్ష్యాలను పెంచుకుంటూ వస్తోంది. ఈ ఏడాది వ్యవసాయరంగానికి రుణపరపతి లక్ష్యం పదిశాతంపెంచి సుమారురూ.12 లక్షలకోట్లుగా ≫13

ఆరోగ్యశ్రీ భేష్!

ఆయుష్మాన్ భారత్ కంటే అత్యుత్తమ పథకం

కేంద్రంలో అనుకూల ప్రభుత్వం ఉంది
కేంద్రం సహకారం లేకున్నా అభివృద్ధిలో ముందుకెళుతున్నాం
సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణమే మా లక్ష్యం
ఐదేళ్లలో ఆదాయ వ్యయాల అంచనా రూ.10 లక్షల కోట్లు
రుణమాఫీ నూరు శాతం అమలు చేస్తాం
సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి కెసిఆర్



ఆదివారం అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్, ఇతర సభ్యులు

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కంటే ఆరోగ్యశ్రీనే మంచి పథకమనీ, అందుకే ఆ పథకంలో చేరబోమని ప్రధాన మంత్రికి చెప్పామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణమే తెలంగాణ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అనీ, వచ్చే మూడేళ్లలో కోటి 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని స్పష్టం చేశారు. నాలుగున్నరేళ్ల అవినీతికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా పరిపాలన సాగించామనీ అందుకే రాష్ట్ర ప్రజలు తమ పార్టీకి మళ్లీ అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా ఉన్నప్పటికీ అభివృద్ధిలో దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే ముందు వరుసలో ఉన్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం నిధులు ఇవ్వడం రాజ్యాంగబద్ధమైన హక్కు అనీ ఇందులో కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యాలు ఏమీ లేవని తెలిపారు. ఆదివారం అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ అనంతరం విపక్ష సభ్యులు లేవనెత్తిన పలు అంశాలపై సీఎం కేసీఆర్ మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటి వరకు రూ. 99వేలకోట్లు ఖర్చు చేశామన్నారు. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు పూర్తి కావడానికి రూ.లక్షా17వేల కోట్లు ఖర్చు చేయబోతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రానికి కేటాయించిన ≫13




రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎంత మాట్లాడితే అంత అవకాశం

రాజకీయాలకు అతీతంగా సభ్యులు వ్యవహరించాలి

స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రయోజనాలు ప్రగతికోసం ఎంతగా మాట్లాడితే అంత ఎక్కువ అవకాశం కల్పిస్తామని.. ప్రతి సభ్యునికి మాట్లాడే అవకాశం కల్పిస్తామని రా ష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం మధ్యాహ్నం అసెంబ్లీ భవనంలోని కమిటీ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో స్పీకర్ మాట్లాడుతూప్రజాసమస్యలపై సభ్యులు రాజకీయాలకతీతంగా సభలో వ్యవహరిస్తారని ఆశిస్తున్నాననీ, గాడి తప్పితే నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామన్నారు. శాసన సభ పనిదినాల కాలపరిమితిపై నియమం లేదన్నారు. సభ్యుల సలహా, బిఎసి నిర్ణయం మేరకు అవసరమైనన్నీ రోజులు సభ నడపిస్తామని పోచారం వెల్లడించారు. అసెంబ్లీ ≫13



ఓటమి తప్పదని ఆరోపణలు

లోక్‌సభ ఎన్నికల్లో ఓటమిని ముందే గ్రహించిన ప్రతిపక్షం

బూత్‌స్థాయి కార్యకర్తలతో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, జనవరి 20: ప్రతిపక్షాలు రానున్న ఎన్నికల్లో ఓటమి ఖాయమని గుర్తించి ముందుగానే ఎలాక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ఆరోపణలుచేస్తున్నాయని, ఇవిఎంలు దొంగలని ప్రకటిస్తున్న ప్రతిపక్షాలు తమ ఓటమిని ముందుగానే గ్రహించి ఈ ఆరోపణలకు దిగుతున్నాయని ప్రధాన మంత్రిమోడీ ఎద్దేవాచేసారు. ఓటమికి ముందే ప్రతిపక్షాలు భయపడుతున్నాయని, అందుకే ఇవిఎంలను సాకుగా తీసుకుని ఆరోపణలుచేస్తున్నాయని అన్నారు. బోఫోర్స్ స్కామ్‌లో ఉన్న నాయకులు నేడు ప్రతిపక్షాల వేదికలో భాగస్వాములవుతున్నారని, నిజాలు ఎప్పటికీ దాచలేరని, ప్రతిపక్ష మహాకూటమి అవినీతి, కుంభకోణాలు, విమర్శకులు, అస్థిరపరిచే నేతల కూటమి అని విమర్శించారు. ప్రతిపక్షాలకు ధనశక్తియే కావాలని, జనశక్తి అవసరం లేదని అందుకే బిజెపి జనబలంపైనే ఆధారపడి పనిచేస్తుందని అన్నారు. గోవాకు చెందిన బూత్‌స్థాయి కార్యకర్తలతో మోడీ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం ముఖాముఖి నిర్వహించారు. కొల్హాపూర్‌నుంచి ఒక కార్యకర్త అడిని ప్రశ్నకు మోడీ సమాధానం చెపుతూ ప్రతిపక్షాలు రాజకీయ పార్టీలతో కూటమి కడతాయని, మన కూటమి అంతా 125 కోట్లప్రజలతోనే నడుస్తుందని, వారి ఆశలు, ఆశయాలతోనే ముడిపడి ఉంటుందని అన్నారు. కోల్‌కత్తాలో నిర్వహించిన మహాకూటమి ర్యాలీ అవినీతి కూటమికి నిదర్శనమని అస్థిరత్వానికి బాటలు వేసే కూటమి అని అన్ని పార్టీలు ధనబలం కోరుకుంటే బిజెపి జనబలంపైనే ఆధారపడి కొనసాగుతుందని పేర్కొన్నారు. అగ్రవర్ణ పేదలకు కల్పించిన పదిశాతం కోటాను ఈ సంవత్సరం నుంచే విద్యాసంస్థల్లో అమలుచేస్తున్నట్లు వెల్లడించారు. కొల్హాపూర్, హత్కనంగళ్, మహారాష్ట్రలోని మాధా సతారా నియోజవర్గాలతోపాటు దక్షిణగోవా నియోజకవర్గాల బూత్‌స్థాయి కార్యకర్తలతో ఆదివారం ముఖాముఖి నిర్వహించారు. కోల్‌కత్తాలో నిర్వహించిన ర్యాలీలో అనేక మంది ప్రతిపక్ష నాయకులు ఇవిఎంలకు బదులుగా బ్యాలెట్‌పత్రాలను వినియోగించాలని డిమాండ్‌చేసిన సంగతి తెలిసిందే. ఇవిఎంలతో అధికారపక్షం కుట్రలుచేస్తోందని, సాంకేతికలోపాలతో అధికారపక్షం లాభపడుతున్నదనిపేర్కొన్నారు. ప్రతిపక్ష వ్యాఖ్యలపై మోడీ మాట్లాడుతూ ఓటమిని ముందుగానే గ్రహించిన ప్రతిపక్షాలు ఇవిఎంలను సాకుగా చూపిస్తున్న ఆనయని, అందువల్లనే ఇపుడు తననువదిలి ఇవిఎంలనుఎంచుకున్నాయని ఎద్దేవాచేసారు. ≫13

ప్రతిపక్ష నేతగా భట్టి




ప్రకటించిన సభాపతి

హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: శాసనసభలో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీని గుర్తిస్తున్నట్లు సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గుర్తించారు. అసెంబ్లీ సమావేశాలు ఆదివారం ఉదయం ప్రారంభం అయ్యాయి. గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మాణంపై చర్చ ప్రారంభించే ముందు కాంగ్రెస్‌ను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తిస్తున్నట్లు సభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు.
ప్రతిపక్ష నేతగా మల్లు భట్టివిక్రమార్కను ప్రకటించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన లేఖ మేరకు మల్లు భట్టివిక్రమార్కను ప్రతిపక్ష నేతగా గుర్తిన్నట్లు సభాపతి ప్రకటించారు. ప్రతిపక్ష నేతగా ఎన్నికైన భట్టి విక్రమార్కను సిఎం కెసిఆర్ అభినందించారు. అదేవిధంగా ఎంఐఎం సభాపక్ష నేతగా అక్బరుద్దిన్‌ను స్పీకర్ ప్రకటించారు.

నేడే పంచాయతీ పోరు

ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎన్నికలు

2 గంటల తరువాత కౌంటింగ్.. ఆపై ఫలితాలు



హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత పంచాయతీ పోరుకు ఎన్నికల శాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. మూడు విడత పంచాయతీ ఎన్నికలలో భాగంగా సోమవారం మొదటి విడత పంచాయతీ పోరు జరగనుంది. తొలివిడతలో 4479 గ్రామాల్లో ఎన్నికలు జరగాల్సి ఉండగా, రిజర్వేషన్లు కారణం, న్యాయస్థానంలో పలు కారణాల దృష్ట్యా తొమ్మిది గ్రామాల్లో ఎన్నికలు జరగడం లేదు. వీటితోపాటు మొదటి పంచాయతీ ఎన్నికలు జరగాల్సి న వాటిలో 769 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవంగా అయ్యాయి. మిగిలిన 3701 గ్రామాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. 3701 గ్రామపంచాయతీల్లో ప్రచారం శనివారం ముగిసింది. 3701 సర్పంచ్ స్థానాలకు బరిలో 12, 202 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఇక మొదటి విడతలో 39,822 వార్డు స్థానాలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా, రిజర్వేషన్ల కారణంగా 192 వార్డులో ఎన్నికలు వాయిదా పడ్డాయి.10654 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. 28,976 వార్డు స్థానాలకు 70,094 మంది అభ్యర్థులకు పోటీలో ఉన్నారు. మొదటి విడత ఎన్నికలు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనున్నాయి.
దీనికి సంబంధించి ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తిచేసింది. ఇప్పటికే ఓటర్లకు స్లిప్‌లను అందించారు. టిపోల్ యాప్‌తో డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. మధ్యాహ్నం 1గంటకు పోలింగ్ పూర్తి కాగానే మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభిస్తారు. ముందుగా సర్పంచ్ స్థానాల ఓట్ల లెక్కింపు పూర్తయిన తరువాత వార్డు సభ్యులవి లెక్కిస్తారు. అనంతరం ఉప సర్పంచ్ ఎన్నికల జరుగుతుంది. తొలి విడత ఎన్నికల నిర్వహణకు 1,48,033 మంది పోలింగ్ సిబ్బందిని ఉపయోగిస్తున్నారు. 26వేల మంది పోలీసులు బందో బస్తు నిర్వహిస్తున్నారు.

రిసార్టులో కన్నడ కాంగ్రెస్ ఎమ్మెల్యేల బాహాబాహీ

తలపై గాయంతో ఆసుపత్రి పాలైన 'హాస్తం' ఎమ్మెల్యే

బెంగళూరు, జనవరి 20: కర్ణాటక సంకీర్ణ రాజకీయాలు మరింత ఊపందుకున్నాయి. బిజెపి తమ ఎమ్మెల్యేలను కొనుగోలుచేసి సంకీర్ణ కూటమి ప్రభుత్వాన్ని కూలదోసేందుకు కుట్రలుచేస్తోందన్న ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీ తన మొత్తంఎమ్మెల్యేలను నగరశివార్లలోని ఈగిల్టన్ రిసార్టుకు తరలించిన సంగతి తెలిసిందే. బిజెపి కాంగ్రెస్‌ల మధ్య ఇపుడు రిసార్టు రాజకీయాలు ఉధృతం అయ్యాయి. ఎవరి ఎమ్మెల్యేలను వారు కాపాడుకుంటూ వస్తున్న తరునంలో హటాత్తుగా ఈగిల్టన్ రిసార్టులో ఉన్న ఎమ్మెల్యేలో ఇరువురు ఘర్షణకు పాల్పడటం, ఒక ఎమ్మెల్యేని ఆసుపత్రికి తరలించడంపై తీవ్ర దుమారం చెలరేగింది. రిసార్డులో బసచేసిన ఎమ్మెల్యేల్లో కాంప్లి ఎమ్మెల్యే గనేష్ సీసాతో ≫13



శంషాబాద్ విమానాశ్రయంలో 2 కిలోల బంగారం పట్టివేత

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టుబడింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ నుంచి ఆదివారం ఉదయం హైదరాబాద్‌కు వచ్చిన ఓ మహిళా ప్రయాణీకుడి నుంచి ఈ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాళ్లకు వేసుకున్న షూ కింది భాగంలో ≫13

రోడ్డు ప్రమాదంలో మెడికో మృతి 13లో




బడ్జెట్ సమావేశాలలోపు టిఆర్‌ఎస్ పార్టీ మరింత బలోపేతం

కోనేటి రంగయ్య / హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో అంతా అధికార పక్షం హవానే కొనసాగుతున్నదనే విషయం మరోసారి స్పష్టమైంది. పైగా వచ్చే బడ్జెట్ సమావేశాల వరకే విపక్షాల బలం మరింత క్షీణిస్తుందనే ప్రచారం కూడా జోరుగా సాగుతున్నది. కాంగ్రెస్, టిడిపి పక్షాల నుంచి సభ్యులు టిఆర్‌ఎస్ ఆకర్షకు లోనవుతన్నారని దీంతో టిఆర్‌ఎస్ బలం మరింతగా పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మొత్తం119 సభ్యుల సంఖ్య ఉన్న తెలంగాణ

కాంగ్రెస్ సంఖ్యాబలం తగ్గనుందా?

అసెంబ్లీలో కేవలం 19 సీట్లతోకాంగ్రెస్, రెండు సీట్లు మాత్రమే గెలుచుకొన్నప్పటికీ ఇవి కూడా చివరంటూ ఉంటాయా అనేదే కీలక చర్చగా ఉంది. పైగా ఇప్పటికే పలువురుసభ్యులు అధికార పార్టీతో మంతనాలు జరుపుతున్నారని అంటున్నారు. కాగా ఆదివారం నాడు అసెంబ్లీలో కొంత ఆసక్తికర చర్చ జరిగింది. ఉభయసభల సభ్యులనుద్దేశించి గవర్నర్ నర్సింహన్ చేసిన ప్రసంగంలోని ఒక మాట ఈ సందర్భంగా సభలో ప్రస్తావనకు వచ్చింది. మైనారిటీలు, ఎస్‌టిల రిజర్వేషన్ విషయంలో కేంద్రం ఆమోదం కోసం టిఆర్‌ఎస్ ప్రభుత్వం పోరాడుతున్నదని గవర్నర్ ప్రసంగంలోని చివరిపేజీలో లిఖిత పూర్వకంగానే ఉన్నందున దీనిని కాంగ్రెస్ సభలో ప్రస్తావించింది. అయితే నా ప్రభుత్వం అంటూ 15 పేజీల ప్రసంగ పాఠంలో అన్నిచోట్ల చెప్పిన గవర్నర్, కేవలం ఒకచోట మాత్రే టిఆర్‌ఎస్ ప్రభుత్వం అంటూ పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వమని లేదా తన ప్రభుత్వమని గవర్నర్ చెప్పి ఉంటే ఎవరకీ అభ్యంతరం ఉండేది కాదు కానీ.. టిఆర్‌ఎస్ ప్రభుత్వం అనడంతో కాంగ్రెస్ సభ్యులు అభ్యంతరం చెప్పారు. కాంగ్రెస్ సభ్యుల వాదన ఎలా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఒక్క ≫13



ఎర్రవల్లిలో చండీయాగం కోసం తయారైన యాగశాలలు

నేటి నుంచి సహస్ర మహా చండీయాగం

ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి కెసిఆర్
టిఆర్‌ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లకు ఆహ్వానం 13లో

వార్త

మీరు వేయబోయే పని ఆధారంగా పేరు ప్రఖ్యాతులు పొందలేరు. చేసిన పని ద్వారా మాత్రమే.

-హెన్రీఫోర్డ్

విపక్షాల ఐక్యతా రాగం!

సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ భారత్ రాజకీయాల్లో వేడి వాడి మరింతగా పెరిగింది. అభివృద్ధి అజెండాతోపాటు రానురాను ఆతిథ్యం, రోజుల్లోనే ఓటుబ్యాంకును పటిష్ఠం చేసుకునేందుకు ప్రధాని నరేంద్రమోడీ కొత్తకొత్త వరాలను కురిపించేందుకు సిద్ధం అవుతున్నారు. సుమారు లక్షకోట్ల విలువైన పథకాలు ప్రకటిస్తారన్న అంచనాల నేపథ్యంలో బిజెపి దూకుడుకు అడ్డుకట్టవేసేందుకు ప్రతిపక్షాలు సైతం అదే వేగంతో ముందుకు కదులుతున్నాయి. శనివారం కోల్‌కతాలో టిఎంసి అధినేత్రి మమత బెనర్జీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'సమైక్యభారత్' ర్యాలీ ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఒక మాజీ ప్రధాని, ముగ్గురు ముఖ్యమంత్రులు, ఆరుగురు మాజీ ముఖ్యమంత్రులు, ఐదుగురు మాజీ కేంద్ర మంత్రులు ఈ ర్యాలీకి హాజరయ్యారు. సమైక్యభారత్ ర్యాలీ ఇప్పుడు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తోందనే చెప్పాలి. అంతేకాకుండా గుజరాత్‌కు చెందిన పటీదార్ సంఘం కన్వీనర్ హార్దిక్‌పటేల్, దళిత ఎమ్మెల్యే జిగ్నేష్ మేవానీలనుసైతం వేదికపైకి ఆహ్వానించి వారిని ప్రత్యేకించి ప్రసంగింపజేసి కోరడంతో గుజరాత్ నేతలకు ఇచ్చిన ప్రాధాన్యం తెలుస్తోంది. తెల్లదొరల పాలనకు వ్యతిరేకంగా సుభాష్ చంద్రబోస్ పిలుపునిస్తే నేడు సమైక్యభారత్ ర్యాలీనుండే బోరులకు వ్యతిరేకంగా పోరాడుతున్నట్లు నేతలందరూ పిలుపునిచ్చారు. ఈశాన్య రాష్ట్రాలకు చెందిన మాజీ ముఖ్యమంత్రులుసైతం ఈ ర్యాలీకి తరలివచ్చారు. ముఖ్యంగా ఈశాన్యప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ పౌరసత్వం సవరణ విధానాలు ఆ ప్రాంతీయ పార్టీలకు ఎంతమాత్రం నచ్చడంలేదు. బెంగాల్, అసోం ప్రభుత్వాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలే జరుగుతున్నాయి. మళ్లీ బోడో ఉద్యమం లాంటి ఉద్యమానికి కసరత్తులు చేస్తున్నారు. అందువల్లనే ఈశాన్యరాష్ట్రాల్లోని నాయకులందరూ మమతా ర్యాలీ సదస్సుకు హాజరయినట్లు తెలుస్తోంది. బిజెపి తనవంతుగా ఈ ర్యాలీ అంతా పదవీవిరమణకు దగ్గరగా ఉన్న నాయకులు పాల్గొన్న ర్యాలీయేనని, ఎన్డీఏకు ఎలాంటి ముప్పులేదని పైపైకి చెపుతున్నప్పటికీ ర్యాలీకి వెల్లువెత్తిన ప్రజాస్పందనతో కొంత కలవరం వ్యక్తం చేస్తున్న మాట నిజమే. అలాగే ఆదివారం నుంచే బెంగాల్‌లో బిజెపి రథయాత్రలకు ప్రణాళికలు వేసింది. మొత్తం లోకసభ నియోజకవర్గాలన్నింటిలోను వెళ్లవిధంగా రూపకల్పన చేసిన యాత్రల వల్ల అశాంతి పేట్రేగుతుందని, మతకల్లోలాలు పెరుగుతాయన్న టిఎంసి ప్రభుత్వం ఉత్తర్వులపై సుప్రీంకోర్టు రథయాత్రలకు అనుమతించాలన్న ఉత్తర్వులు బెంగాల్‌లో బిజెపికి కొంత ఉత్తేజాన్నిచ్చాయనే చెప్పాలి. అమిత్‌షా ర్యాలీకి ముందే కేవలం రాష్ట్రానికే పరిమితం కాకుండా దేశవ్యాప్తంగా తనకు ఉన్న పరపతి పలుకుబడిని నిరూపించుకునేందుకు మమత నిర్వహించిన ర్యాలీ సార్వత్రిక ఎన్నికల వేడిని మరింతగా రాజేసిందని చెప్పవచ్చు. ఉత్తరప్రదేశ్‌లో పొత్తు అవగాహనకు వచ్చిన సమాజ్‌వాదిపార్టీ, బిఎస్‌పి పార్టీ నాయకత్వం కూడా ర్యాలీకి హాజరుకావడంతో మొత్తంప్రతిపక్షాల ఐక్యతను సూచించింది. జమ్ముకాశ్మీర్ ప్రతిపక్ష నేతలు ఫరూక్ అబ్దుల్లా, ఒమర్‌అబ్దుల్లాలు కూడా తమ మద్దతును ప్రకటించి బ్రిగేడ్ పేరేడ్‌గ్రౌండ్‌కు తరలిరావడంతో దేశంలోని మొత్తంప్రతిపక్ష పార్టీలన్నీ బెంగాల్ వేదికగా ఒక్కటయ్యాయని చెప్పవచ్చు. దేశం కొత్తప్రధాన మంత్రికోసం ఎదురుచూస్తోందని అన్న నినాదాలు ఎక్కువ వినిపించాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి దక్షిణాదివరకూ మొత్తం అన్ని రాష్ట్రాల నేతలను సమన్వయం చేసుకుంటూ మమతా బెనర్జీ చేసిన కసరత్తు అనూహ్య ఫలితాలిచ్చిందనే చెప్పాలి. లక్షలాది మంది ర్యాలీకి తరలివచ్చారు. వేలాదిమంది స్వచ్ఛందంగా బయటనే వేచి ఉండిపోయారంటే ప్రతిపక్షాలను ఐక్యంచేసి బెంగాల్‌పై బిజెపి ఎలా కాలుదువ్వుతున్నట్లో చూడండి అన్న లక్ష్యంతో మమతా బెనర్జీ ఈ ర్యాలీకి శ్రీకారం చుట్టారని అంచనా. అందులోను పదేపదే బెంగాల్‌పైనే బిజెపి దృష్టిసారించడం, వామపక్ష పార్టీలకు కంచుకోటలుగా ఉన్న రాష్ట్రాలుసైతం ఇపుడు కమలం హస్తగతం కావడంతో మమతా బెనర్జీ ముందుగానే మేలుకున్నారని చెప్పాలి. అన్నింటికంటే ముందు జాతీయపౌరసత్వ బిల్లుకు సవరణలు తీసుకురావాలన్న ఈశాన్యరాష్ట్రాలు జీర్ణించుకోలేకుండా ఉన్నాయి. వీటిని విరమింపజేయాలని లేదంటే ఈశాన్యప్రాంతవాదంగా బిజెపికి ఎదురు తప్పదని సొంతపార్టీల నుంచే వ్యతిరేకత వ్యక్తం అయింది. అయితే అక్రమంగా నివసిస్తున్న వారిని తిరిగి ఆయా దేశాలకు పంపించేందుకే ఈ బిల్లు అని చెపుతున్నప్పటికీ ఏళ్లతరబడి నివసిస్తున్న వీరందరికీ పౌరసత్వం కల్పిస్తే ఓటుహక్కు లభిస్తుంది. తద్వారా తమ పార్టీల ఓటుబ్యాంకు పెరుగుతుందని కూడా ఇక్కడి ప్రాంతీయ పార్టీలు భావిస్తున్నాయి. ఇలాంటి కీలకమైన బిల్లులతోపాటు సరిహద్దు రాష్ట్రాల్లోని సాయుధ దళాలకు ప్రత్యేక అధికారాల చట్టం వంటివి రాష్ట్రాలకు ఆగ్రహం కలిగిస్తున్నాయి. ఈ పరిణామాలన్నింటినీ సానుకూలంగా చేసుకుంటున్న బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బిజెపి ఎన్నికల వ్యూహాన్ని ముందే దెబ్బతీయాలన్న లక్ష్యంతో నిర్వహించినట్లు ఈ మెగా ర్యాలీ నిరూపించింది. ఇదే అదునుగా ప్రతిపక్షాలు సైతం ఈ మెగా ర్యాలీకి అనూహ్యస్థాయిలో హాజరుకావడం టిఎంసి శ్రేణుల్లో ఉత్సాహం రెట్టింపు చేసిందని చెప్పడంలో అతిశయోక్తిలేదనే చెప్పాలి.

భద్రత, ధరల విషయంలో మోడీ ప్రభుత్వం దేశాన్ని తప్పుదోవ పట్టించింది. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి ఫ్రాన్సు సంస్థ డసోకు లాభం చేకూర్చిపెట్టింది.



పి.చిదంబరం
కేంద్ర మాజీ మంత్రి

మనదేశస్థుల డేటా (సమాచారం) మన దేశంలోనే ఉండాలి. దానిపై నియంత్రణ కూడా మనదే కావాలి.



ముకేశ్ అంబానీ
రిలయన్స్ ఛైర్మన్

ప్రజావాక్కు

వ్యర్థజలాలతో మూగజీవులు మృత్యువాత

గుంటూరు, కృష్ణాజిల్లాల్లో ఉన్న పలు రైస్ మిల్లుల నుండి వెలువడే వ్యర్థజలాలను వాగులకు, చెరువులలోనికి యధేచ్ఛగా వదిలేస్తూ జలాలను కలుషితం చేస్తున్నా జిల్లా యంత్రాంగం నిర్లిప్తధోరణి అవలంబిస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా రైస్ బాయిల్డ్ చేసిన వ్యర్థ జలాలను పైపు లైన్లతో వాగులలోనికి అనధికారంగా మళ్లించడం వలన వాగులు, చెరువులు, ఇతర జలాశయాలలోని నీరుకలుషితం కావడంతోపాటు, భూమిలోనికి ఇంకి పరిసర ప్రాంతాలలోని బావులు, బోర్లులలోని నీరు తాగలేని పరిస్థితి ఏర్పడింది. వందలాది మూజజీవాలు వాగులలోని వ్యర్థజలాలను తాగి మృత్యువాతపడుతున్నాయి. అసలే ఫ్లోరైడ్‌తో నిండివున్న ఈ జలాలు మరింత కలుషితం అవడం వలన ప్రజలకు తీవ్ర అనారోగ్యం కలుగచేస్తున్నాయి. పర్యావరణ నిబంధనల ప్రకారం మిల్లులోని వ్యర్థజలాలను ఇంకుడు గుంతల ద్వారా భూమిలోనికి పంపించాలి. కానీ అధికార యంత్రాంగం నిర్లక్ష్యవైఖరి కారణంగా ఈ నిబంధనలు ఎక్కువగా అమలు కావడం లేదు.

- ఎం.కనకదుర్గ,తెనాలి,గుంటూరుజిల్లా

చట్టసవరణ ఏది?

నిత్యం వాడే ఆహార పదార్థాలు కల్తీమయం అవుతున్నాయి. పాలు, మందులను కూడా కల్తీ చేస్తూ అక్రమార్కులు ప్రజా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ ఆహారాన్ని విక్రయించినా, తయారు చేసిన నేరమే. ప్రస్తుతం ఉన్న చట్టాలకు తోడు ఇటీవల ఆహార భద్రత ప్రమాణాల సంస్థ కీలకమైన సిఫారసులతో చట్టసవరణకు ప్రతిపాదించింది. కల్తీ తీవ్రతను బట్టి రూ.10 లక్షల వరకు జరిమానా విధించాలని, కీలక ప్రతిపాదనలు చట్టసవరణలో చేర్చాలని ఆ సంస్థ ప్రకటించింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో ఈబిల్లును ఆమోదించేందుకు పాలకులు కృషి చేయాలి.

-ఎన్.రాజేష్‌గౌడ్, నల్గొండ

మద్యం దుకాణాలను నిషేధించాలి

మద్యం అమ్మకాలను నిలిపివేయాలన్న సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు అవుతున్నాయి.శ్రీకాకుళం-విశాఖ వెంబడి ఎన్‌హెచ -65జాతీయ రహదారివెంబడి వున్న వైన్‌షాపులలో 24గంటలు నిరాటంకంగా మద్యంలభ్యమవుతోంది. రోడ్డుపక్కన దబాలు, దుకాణాలలో విచ్చలవిడిగా మద్యం అమ్ముతున్నారు.మద్యం తాగి అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారకులయ్యేవారిపై పోలీసులు, రవాణా శాఖ ఎలాంటి గట్టి చర్యలు తీసుకోవడం లేదు.

- కె.శివసాయి, శ్రీకాకుళం

వృద్ధులను ఆదుకోండి

సమాజంలో నిరాదరణకు గురయ్యే వృద్ధులకు బాసటగా నిలుస్తూ ఇటీవల సుప్రీంకోర్టు ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం ముదావహం. జీవితపు చరమాంకంలో హుందాగా జీవించే హక్కు అమలయ్యేలా చూడాల్సిన కర్తవ్యం ప్రభుత్వాలపై ఎంతైనా ఉంది. వారి వసతి, ఆరోగ్యాలను పరిరక్షించడమే కాకుండా తగిన చర్యలు అమలయ్యేలా చూడాలి. తల్లిదండ్రులు, వయోధికులు సంక్షేమ చట్టం 2007 మరింత పకడ్బందీగా అమలయ్యేలా తగిన వనరులు ఏర్పాటు చేయడంతోపాటు నిఘా, నియంత్రణా వ్యవస్థలను అందుబాటులోనికి తేవాలి. జిల్లాల వారీగా వైద్యసదుపాయాలు గల వృద్ధాశ్రమాలను ఏర్పాటు చేసి వారిని కంటికి రెప్పలా కాపాడటం అత్యావశ్యకం. వయోధికులకు ప్రస్తుతం ఇస్తున్న నామమాత్రపు ఫించనులను రెట్టింపు చేయాలి..

-సి.ప్రతాప్, శ్రీకాకుళం

సైనిక స్కూలు ఏర్పాటులో జాప్యం

తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు వ్యవహారం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది. కేంద్ర ప్రభుత్వం పాఠశాలను మంజూరు చేసి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు భవనం పనుల నిర్మాణం ప్రారంభం కాకపోవడం బాధాకరం. రాష్ట్ర విభజన నేపథ్యంలో రెండు సైనిక్ స్కూళ్లు ఆంధ్ర ప్రాంతానికి వెళ్లినందున (కొత్తస్కూలు ఏర్పాటుకు ప్రభుత్వం 2016 నవంబరులోనే అంగీకరించింది. అయితే 50 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సేకరించినా, 100 కోట్ల నిధులను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం అలక్ష్యంకారణంగా ఇప్పటి వరకు పనులు ప్రారంభం కాలేదు. దానితో 2019 విద్యాసంవత్సరం నుండి స్కూలు ప్రారంభం సందిగ్ధంలో పడింది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

సమాజంపై మతం మార్పిడి ప్రభావం

మతం మార్చడం అంటే కొనసాగుతున్న నాగరికతపై వేటు వేయడం లాంటిది. చాలా మంది హిందువులు ప్రలోభాలకు లొంగి మతం మార్చుకొంటున్నారు. కొందరు రిజర్వేషన్ల కోసం హిందువుల్లా మారుతున్నారు. ఎవరి స్వార్థం కోసం వారు మతాలు మారడంతో సమాజంపై చెడు ప్రభుత్వం పడుతుంది.కొన్ని మతాల వారు ప్రజలను బలవంతంగా మతమార్పిడికి గురి చేస్తున్నారు. ఏదిఏమైనా మతమార్పిడులు అంటే దేశ సంస్కృతిపై దాడి చేసినట్లే.

-అన్నపూర్ణ, విశాఖజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

వినియోగదారుల చట్టం కాగితాలకే పరిమితం!

ప్రతీ చోట తినే ఆహారం నుంచి వేసుకునే బట్టలు, తొడుక్కునే చెప్పులు అన్నీ కల్తీ, నకిలీలతో వినియోగదారుడు మోసపోతూనే ఉన్నాడు. ఇక డబ్బు నష్టపోవడం మాట దేవుడెరుగు. తినే ఆహారంలో కల్తీల వల్ల వినియోగదారులు రోగాలపాలవుతున్నారు. ఇదే కాదు రియల్ ఎస్టేట్, చిట్‌ఫండ్, బ్యాంకు మొదలగు సంస్థలు కూడా వినియోగదారులను మోసం చేస్తున్నాయి. రైతులకు ఇచ్చే విత్తనాలు, ఎరువుల్లో కల్తీల వల్ల అన్నదాత బలి అవుతున్నాడు. దీనికి అడ్డుకట్ట వేయాలంటే ముందుగా వినియోగదారులు సమాచారం పొందే హక్కు గురించి తెలుసుకోగలిగితే ఇటువంటి మోసాల నుంచి రక్షణ పొందవచ్చు. వినియోగదారులకు రక్షణగా తూనికల కొలతల శాఖలు, కలుషిత ఆహారం నియంత్రణా విభాగాలు, ఫిర్యాదులు పరిష్కరించడానికి వినియోగదారుల చట్టం అందుబాటులో ఉంది. అయితే వీటిని ఎంత మంది ఉపయోగించుకుంటున్నారన్నదే ప్రశ్న!



కాళంరాజు వేణుగోపాల్

మనం నిత్యం కొనుక్కునే అనేక వస్తువులలో తూకంలో వినియోగదారులు అడుగడుగునా మోసపోతున్నారు. పాల నుంచి పప్పువరకు, కిరోసిన్ నుంచి కూరగాయల వరకు నూనె నుంచి పెట్రోల్, డీజిల్ వరకు అన్నీ తప్పుడు తూకాలే. చిల్లర కొట్టునుంచి మొదలుకుంటే బడా మాల్స్ వరకు అన్నింటా తప్పుడు లెక్కలే. ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్‌లో గ్రాముల నుండి కేజీల కొద్దీ అవకాశం మేర చేతివాటం, బంగారం తూచే మిషన్లలో గ్రాములలో మోసాలు, ఎల్పీజీ గ్యాస్‌లో తగ్గుదల, పెట్రోల్ పంపింగ్‌లోనూ మోసం, ఇటీవలే ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. ప్రతీ చోట తినే ఆహారం నుంచి వేసుకునే బట్టలు, తొడుక్కునే చెప్పులు అన్నీ కల్తీ, నకిలీలతో వినియోగదారుడు మోసపోతూనే ఉన్నాడు. ఇక డబ్బు నష్టపోవడం మాట దేవుడెరుగు. తినే ఆహారంలో కల్తీల వల్ల వినియోగదారులు రోగాలపాలవుతున్నారు. ఇదే కాదు రియల్ ఎస్టేట్, చిట్‌ఫండ్, బ్యాంకు మొదలగు సంస్థలు కూడా వినియోగదారులను మోసం చేస్తున్నాయి. రైతులకు ఇచ్చే విత్తనాలు, ఎరువుల్లో కల్తీల వల్ల అన్నదాత బలి అవుతున్నాడు. దీనికి అడ్డుకట్ట వేయాలంటే ముందుగా వినియోగదారులు సమాచారం పొందే హక్కు గురించి తెలుసుకోగలిగితే ఇటువంటి మోసాల నుంచి రక్షణ పొందవచ్చు. వినియోగదారులకు రక్షణగా తూనికల కొలతల శాఖలు, కలుషిత ఆహారం నియంత్రణా విభాగాలు, ఫిర్యాదులు పరిష్కరించడానికి వినియోగదారుల చట్టం అందుబాటులో ఉంది. అయితే వీటిని ఎంత మంది ఉపయోగించుకుంటున్నారన్నదే ప్రశ్న! రోజురోజుకు పెరుగుతున్న ధరలతో ప్రజలు విలవిల్లాడుతున్నారు. బియ్యం, పప్పు, ఉప్పు, పంచదార, చింతపండు, నూనె, పాలు, కిరోసిన్, గ్యాస్,పెట్రోల్ ఒక్కటేంటి ఏ సరుకు ధర చూసినా ఆకాశంలోనే అన్న రీతిలో మరోవైపు కూరగాయల ధరలు కూడా చుక్కలు చూపిస్తున్నాయి. గ్యాస్ కూడా సామాన్యుడికి భారంగానే మారింది. ధరల పెరుగుదలకు పేద, మధ్యతరగతి ప్రజల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. పెరిగే ధరలతో ప్రజలు అగచాట్లు పడుతున్నా వీటిని కట్టడి చేసే నాధుడే కరవయ్యాడు. గత పదేళ్లలో ప్రతి సరుకు ధర కనీసం రెండువందల నుంచి నాలుగువందల రెట్లకు పైగా పెరిగింది. సగటు జీవి ఆర్థిక పరిస్థితి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. ప్రస్తుతం కల్తీ వైరస్‌లా వ్యాపించింది. కాదేదీ కల్తీకనర్హం. కల్తీ లేని వస్తువు ఏది అంటే ఒకటికి నాలుగుసార్లు ఆలోచించినా చెప్పలేం. రోజూ తాగే పాలు నుంచి మొదలుకొని టీ కోసం వాడే పొడి, కాఫీ పొడి, పంచదార, చింతపండు ఇలా అన్నింటిలోనూ కల్తీనే. కల్తీతో వ్యాపారులు లక్షల రూపాయలు సంపాదిస్తుంటే వాటిని వినియోగించే పసిపిల్లల నుంచి వృద్ధుల వరకు ప్రాణాంతక వ్యాధుల బారినపడుతున్నారు. పాలలో నీళ్లు, గంజిపొడి, సోడియం బై కార్బొనేట్, హైడ్రోజన్ పెరాక్సైడ్, యూరియా, అమోనియం సల్ఫేట్ తదితర రసాయనాలు కలపడం సర్వసాధారణంగా మారింది. ప్రయివేట్ డెయిరీలు లాభాల కోసం పాలను కల్తీ చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా నియంత్రించే వారే కరవయ్యారు. నగదు చెల్లించి సేవలు అందుకుంటున్న ప్రతీది వినియోగదారుల చట్టంలోకి వస్తుంది. అమ్మకందారుడు అక్రమ వ్యాపారం చేస్తున్న సందర్భంలోనూ, నిర్బంధ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నప్పుడు, తాను కొనుగోలు చేసిన వస్తువులోకానీ, కొనుగోలు చేస్తున్న వస్తువులో కానీ లోపాలు గమనించినప్పుడు తాను అద్దెకు తీసుకున్న లేదా ఖరీదు చేసిన సేవల విషయంలో లోపాలు గమనించిన సందర్భంలో తాను కొనుగోలు చేస్తున్న వస్తువులకు నిర్ణయించిన ధరకంటే ఎక్కువ ధరను వ్యాపారి వసూలు చేసిన సందర్భంలోనూ, లేబుల్ మీద ప్రచురించిన ధర కంటే ఎక్కువ ధర వసూలు చేసినప్పుడు, ప్రాణాలకు హానీ చేసే, భద్రతకు ముప్పుతెచ్చే వస్తువుల్ని వ్యాపారస్తుడు విక్రయించే సందర్భాల్లోనూ పొందవచ్చు. మనం కొన్న వస్తువు



వల్ల సమస్య ఎదురైన వెంటనే ముందుగా మనం వస్తువు ఎక్కడైతే కొంటామో ఆ వ్యక్తికి లేదా ఆ సంస్థకు ఆ విషయం తెలియచేయాలి. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోతే ఆ వస్తువుకు సంబంధించిన డీలర్‌ను లేదా పంపిణీదారునికి విషయాన్ని తెలియచేయాలి. అయినప్పటికీ ఫలితం లేకపోతే వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చు. ఫిర్యాదు స్పష్టంగా సూటిగా ఉండాలి. వినియోగ వస్తువుల విషయంలో ఫిర్యాదు చేయాలనుకున్నప్పుడు బ్రాండ్, మోడల్, బ్యాచ్/సీరియల్ నంబర్లు, తయారీ తేదీ, కాలం చెల్లే తేదీ, చెల్లించిన ధర, తయారీదారుని పేరు, చిరునామా, తదితర వివరాలను పేర్కొనాలి. సమస్యనే కాదు. దానికి ఎలాంటి పరిష్కారం కోరుకుంటున్నారో కూడా రాయాలి. చెల్లించిన సొమ్ము వాపసు కోరుతున్నారా? కలిగిన నష్టానికి ఎంత పరిహారం కోరుతున్నారు? ఒకవేళ కోరితే అందుకు తగిన కారణాలు ఏమిటో వివరించాలి. సమస్య ఏర్పడిన రెండేళ్లలోపు ఫిర్యాదు చేయాలి. న్యాయవాది ద్వారా లేదా సొంతంగా వాదించుకోవచ్చు. కొనుగోలు చేసే సమయంలో సరైన రశీదును అడిగి తీసుకోవాలి. కొన్ని వస్తువుల విషయంలో గ్యారంటీ, వారెంటీ కార్డులను షాపు యజమాని సంతకం, ముద్రతో సహా తీసుకోవాలి. ఇవి వినియోగదారుల ఫోరంలో సమర్పించడానికి ఉపయోగపడతాయి. నాసిరకం వస్తువులను విక్రయించిన వారిపై వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు చేయడానికి వెనుకాడొద్దు. వివాదానికి కారణమైన వస్తువులు, సేవలు, విలువ మీరు కోరే పరిహారాలను బట్టి ఇది ఆధారపడి ఉంటుంది. నష్టపరిహారం 20 లక్షల విలువ వరకు జిల్లా ఫోరమ్‌లోనూ, 20 లక్షల నుంచి కోటి రూపాయల వరకు రాష్ట్ర కమిషన్‌లో, ఒక కోటి మించిన పక్షంలో జాతీయ కమిషన్‌లో ఫిర్యాదు చేయాలి. కొనుగోలు చేసిన లేదా నష్టం జరిగిన నాటి నుంచి రెండేళ్ల లోపు ఫిర్యాదు చేయవచ్చు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు సమగ్ర చట్టం (వినియోగదారుల రక్షణ చట్టం- 1986) ఉంది. వైద్యులు, న్యాయవాదులు అందించే సేవలు కూడా దీని పరిధిలోకి వస్తాయి. సేవల్లో కొనుగోలు చేసిన వస్తువుల్లో నాణ్యత లోపించినా వాటి వల్ల నష్టం వాటిల్లినా పరిహారం కోరడానికి ఈ చట్టం వీలుకల్పిస్తుంది. నాణ్యత లేని కల్తీ సరుకులను విక్రయించినప్పుడు మందుల దుకాణంలో కాలం చెల్లిన నాసిరకం మందులు అమ్మినా, గరిష్ఠ చిల్లర ధరకన్నా ఎక్కువగా విక్రయించినా ప్రైవేట్ వైద్యుల నిర్లక్ష్యం, సేవాలోపం కారణంగా నష్టం వాటిల్లినా ప్రభుత్వ వైద్యశాల అయినప్పటికీ చికిత్స కోసం రుసుం తీసుకుంటే వినియోగదారుల పరిరక్షణ చట్టం పరిధిలోకి వస్తుంది. బ్యాంకు రుసుములు వసూలు చేసే సేవలు అంతంత మాత్రంగా ఉన్నప్పుడు జీవిత, సాధారణ బీమా కంపెనీలు క్లెయింల పరిష్కారం విషయంలో ఇబ్బంది పెట్టినప్పుడు టెలివిజన్, ఫ్రిజ్, గ్రీజర్‌మోటారు లాంటి విద్యుత్ ఉపకరణాలు సక్రమంగా పనిచేయనప్పుడు కల్తీ విత్తనాలు, ఎరువుల వల్ల రైతులకు నష్టం వాటిల్లినప్పుడు రైల్వేలు విమానయాన సంస్థలు, విద్యుత్ సంస్థ, బ్యాంకులు, బీమా కంపెనీలు, చిట్‌ఫండ్ సంస్థలు అందించే సేవల్లో ఏదైనా లోపాలుంటే బోగస్ ఫైనాన్స్ సంస్థలు, చిట్‌ఫండ్‌ల వల్ల వినియోగదారులు నష్టపోయినప్పుడు వినియోగదారుల కమిషన్ తలుపు తట్టవచ్చు. పోలీసులకు ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రత్యేక శిక్ష ఏర్పాటు చేయాలి. కల్తీ సరుకుల వివరాలు వెల్లడించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచాలి. ఒకసారి కల్తీ చేస్తూ దొరికిన సంస్థలను వాటి పర్మిట్లను శాశ్వతంగా రద్దు చేసి వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలి. ఏ రకమైన మోసాలకు ఎవరిని, ఎక్కడ, ఎలా సంప్రదించాలో వివరంగా తెలియచేస్తూ టీవీలలో, పేపర్లలో భారీగా పబ్లిసిటీ చేయాలి. ప్రతి షాప్‌లో ప్రతి సంస్థలో మోసం జరిగితే ఎవరిని సంప్రదించాలో షాప్ బోర్డులో షాప్‌లో ప్రదర్శించేలా ఏర్పాటు చేయాలి. నాణ్యత ప్రమాణాలు పాటించని వారిపై మోసపూరిత క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. జిల్లాలో ఉన్న వినియోగదారుల ఫోరం అడ్రస్ పెద్ద ఎత్తున ప్రచారాన్ని నిర్వహించాలి. అప్పుడు మాత్రమే వినియోగదారులకు పూర్తి న్యాయం జరుగుతుంది. ●

ఆదివాసీ బిడ్డల ఆత్మనినాదం ములుగు జిల్లా



గుమ్మడి లక్ష్మీనారాయణ

ఆదివాసీ బిడ్డల ఆత్మనినాదపు ఆకాంక్షకు ప్రతిరూపం త్వరలో ఏర్పడబోయే జిల్లా ములుగు. ఆదివాసీ పోరాట ధీరవనితలైన సమ్మక్క, సారక్కల సన్నిధిలో అటవీ జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీ గిరిజనులు, మైదాన గిరిజన, గిరిజనేతరులకు కొత్తగా 'ములుగు' జిల్లా ఏర్పాటుతో వారి కల నెరవేరబోతోంది. 2016, అక్టోబర్ 13న ఏర్పడిన జిల్లాల పునర్విభజనలో ములుగు ప్రాంతం జయశంకర్ భూపాలపల్లిలో కలిసి ఉంది. ఇందులో పూర్తిగా గిరిజనులు నివసించే రాజ్యాంగ పరమైన ఏజెన్సీ ప్రాంతాలు, ఏటూరు నాగారం, మంగపేట, తాడ్వాయి, మణుగూరు, వెంకటాపురం, గోవిందరావుపేట, ములుగు మండలాలు ప్రస్తుతం భూపాలపల్లిలో మిళితమై ఉన్నాయి. నూతన ములుగు జిల్లాలో చేరుతున్న మణుగూరు, వెంకటాపురంలతో పాటు కొత్తగూడ, గంగారం మండలాలను తక్షణమే చేర్చాల్సిన చారిత్రక ఆవశ్యకత ఉందని ఆదివాసీ నాయకులు పోరాటం చేస్తున్నారు. సుమారు 28 వేల జనాభా కలిగిన ఉమ్మడి కొత్తగూడ మండలం వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతం. వీటితో పాటు ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరు గాంచింది మేడారం, సమ్మక్క, సారక్కల జాతర. ఆదివాసీ వీరవనితలైన వీరి పేర్లతో 'ములుగు'కు నామకరణం జరిగితే బాగుంటుంది. ఉమ్మడి వరంగల్‌లో వున్న కొత్తగూడ, గంగారం మండలాలు జిల్లాల పునర్విభజనలో వీటిని మహబూబాబాద్ జిల్లాలో కొనసాగడం వల్ల సుమారు 100 కి.మీ. దూరంలో వున్న గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రెండు మండలాలకు జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజన్ మహబూబాబాద్ కావడం, శాసనసభా నియోజక వర్గం ములుగు 50 కి.మీ. దూరంలో ఉండటం, ఏకైక ఐ.టి.డి.ఏ. కార్యాలయం మరో 100 కి.మీ. దూరంగల ఏటూరు నాగారంలో ఉండట్యం భౌగోళికంగా చెల్లాచెదురుగా, అస్తవ్యస్తంగా ఉంది. ప్రతీ రెండేళ్లకొకసారి జరిగే మేడారం సమ్మక్క, సారక్క జాతర ఆరంభం. గంగారం మండలంలోని పూనుగొండ్లతో మరో ఆత్మీయ బంధం ముడిపడి ఉంది. మేడారం జాతర ప్రారంభ నేపథ్యం పరిశీలిస్తే ప్రభుత్వం ప్రతీ రెండేళ్లకొకసారి నిర్వహించే సమ్మక్క, సారక్కల జాతర మాఘ శుద్ధ పౌర్ణమిలో నాలుగు రోజుల పాటు జరుగుతుంది. తొలిరోజు సారక్క, గోవిందరాజుల ఆగమనం, రెండో రోజు సమ్మక్క భర్త పడిగిద్దరాజు ఆగమనం చాలా కీలక ఘట్టం. జాతర ప్రారంభానికి పడిగిద్దరాజు రాకతోనే సమ్మక్కను చిలకల గుట్ట నుండి భక్తిశ్రద్ధలతో, ప్రభుత్వ అధికార లాంఛనాలతో ప్రధాన గద్దెపైకి ప్రతిష్టిస్తారు. తదనంతరం జాతర లాంఛనంగా ప్రారంభించినట్లు. కానీ సమ్మక్క భర్త పడిగిద్దరాజు ఆగమన తంతుకు ఎలాంటి అధికార లాంఛనాలు ఉండవు. సుదూరమైన గంగారం మండలంలోని పూనుగొండ్ల నుంచి కోయజాతి వడ్డెలైన పెనక వంశీయులు సుమారు 50 కి.మీ.ల కాలినడకన పడిగిద్దరాజును తీసుకెళ్తారు. అదీ దట్టమైన అడవిలో రామారం, కర్లపల్లి, లక్ష్మీపురం మీదుగా ఒక రాత్రి బస చేసిన వడ్డెలు ఇబ్బందులనెదుర్కొంటూ మేడారానికి తీసుకెళ్తారు. సమ్మక్క భర్త ఉండే పూనుగొండ్ల గంగారం మండలంలో వున్నందున దాన్ని ములుగులో చేర్చకపోవడం అక్కడి ఆదివాసీలను వంచనకు గురి చేయడమే. ఇలా సమ్మక్క పడిగిద్ద రాజులుగల ప్రాంతాలను జిల్లాల పేరుతో విడిపోతే భార్యా-భర్తలను వేరు చేయడం లాంటిదే కాదు.. ఆదివాసీల వారసత్వాన్ని, చుట్టరికాన్ని, ఆచార సాంప్రదాయాలను ఆటంకపరచడమే అవుతుంది. అలాగే కొత్తగూడ మండలంలోని ఆదివాసీ గిరిజనులు స్థానిక గుంజేడులోని ముసలమ్మను దర్శించుకొని మేడారానికి వెళ్తారు. వీరికి రవాణా మార్గం ఓటాయి-రాంపూర్ నుండి ములుగు చేరడానికి కేవలం 30 కి.మీ. పరిధి మాత్రమే. కనుక ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడ కూడా ములుగు జిల్లాలో కలిస్తే వారికి ప్రయోజనకరం. ప్రపంచంలోనే ఆదివాసీల గొప్ప చారిత్రక నేపథ్యాన్ని పరిశీలిస్తే 13వ శతాబ్దంలో కాకతీయుల కాలం నుండి మేడరాజు స్వయంపాలనలోని సమ్మక్క, సారక్క, జంపన్న, పడిగిద్దరాజుల పోరాటాలు గొప్పవి. ఆ విశేష ఆధారాలు కొత్తగూడ (గుండం రామక్క, గుంజేడు ముసలమ్మ, పులిగండి) నుండి గంగారం (పుట్టల భూపతి, కోమట్ల గూడెం, పూనుగొండ్ల) వరకు విస్తరించాయి. కాబట్టి ఇంతటి చారిత్రక విశేషాలతో, ఆదివాసీల ఆచార సాంప్రదాయాలు, ఆత్మీయ బంధాలతో కూడిన కొత్తగూడ,గంగారం మండలాలను ములుగు జిల్లాలో కలపాలి. తాడ్వాయిని (సారక్క-తాడ్వాయి)గా మార్పు చేసి, జిల్లా పేరును మాత్రం 'సమ్మక్క-ములుగు' జిల్లాగా నామకరణం చేయాల్సి'న ఆవశ్యకతను ప్రభుత్వం పునరాలోచించాలి. ●



వార్తల్లోని వ్యక్తి

ముందు పొత్తులు, తరువాత కత్తులు!

డాక్టర్ తుర్లపాటి కుటుంబ రావు
("పద్మశ్రీ" అవార్డు గ్రహీత)

ఇది ఎన్నికల నామ సంవత్సరం. అందువల్ల, రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో పొత్తుల నామసంవత్సరమని కూడా చెప్పవచ్చు. అంతేకాదు- ఇది 'ఆయా రామ్, గాయా రామ్‌ల' సంవత్సరమని కూడా. ఈ పార్టీ నుంచి ఆ పార్టీకి, ఆ పార్టీ నుంచి ఈ పార్టీకి 'పార్టీ మార్పిడుల' నామసంవత్సరం కూడా.

ఇప్పుడు కొత్తగా దేశంలో అన్ని రాష్ట్రాల కంటె పెద్దదైన ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ (ఎస్.పి), బహుజన సమాజ్‌పార్టీ (బి.ఎస్.పి)ల మధ్య ఎన్నికల పొత్తు కుదిరింది. ఈ రెండు పార్టీల పొత్తు ఎంత కాలం నిలుస్తుందన్న ప్రశ్న- వీటి మధ్య జరిగిన పాత పొత్తులను పరిశీలిస్తే అర్థమౌతుంది! మొన్న యు.పిలో మాజీ ముఖ్యమంత్రులు అఖిలేష్‌యాదవ్, మాయావతిల సమావేశంలో అఖిలేష్ మాట్లాడుతూ ఈసారి ప్రధానమంత్రి ఉత్తరప్రదేశ్ నుంచి ఎన్నికవుతారని ప్రకటించి, మాయావతి ముఖంలోకి చూశారు. ఆమె చిరునవ్వుతో, కిమ్మనకుండా, మౌనం అర్ధాంగీకారమన్నట్లు వూరుకున్నారు! మాయావతికి ఈసారి యు.పి ముఖ్యమంత్రికాక, ప్రధాని కావాలన్నదే కోర్కె. ఎందువల్లనంటే, ఒక దళిత మహిళ దేశానికి ప్రధాని కావాలన్నది నవభారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కోర్కె. ఆ కోర్కెను నెరవేర్చాలన్నది బి.ఎస్.పి వ్యవస్థాపకుడు కాన్షీరామ్ కోర్కె. అదే ఆయన శిష్యురాలైన మాయావతి కోర్కె కూడా. భారతదేశంలో తొలి దళిత ముఖ్యమంత్రి అయిన ఘనత ఆంధ్రప్రదేశ్‌లో దామోదరం సంజీవయ్యదైతే, తొలి దళిత మహిళా ముఖ్యమంత్రి అయిన చరిత మాయావతిదే!

ఇంతకుపూర్వం దేశానికి తొలి దళిత రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ్ అయితే, ప్రధానిగా ఆ సామాజికవర్గం నుంచి ఎవ్వరూ కాలేదు! అందువల్ల, మాయావతి దేశ ప్రధాని అయితే ఆ లోపం తీరిపోతుంది! మూడుసార్లు పెద్దరాష్ట్రం యు.పి.కి ముఖ్యమంత్రి అయిన పరిపాలనాదక్షురాలు. రాజనీతిజ్ఞురాలు, బి.ఏ, బిఇడి, ఎల్ఎల్‌బి వంటి డిగ్రీలున్న మాయావతి దేశానికి తొలి దళిత మహిళా ప్రధాని కావడం వాంఛనీయమే!

కొన్ని ప్రశ్నలు

అయితే, ఇక్కడ కొన్ని ప్రశ్నలు ఉత్పన్నమౌతాయి. ఒక రాష్ట్రంలో ఎస్.పి, బి.ఎస్.పి వంటి పార్టీలు పొత్తు కలిపినంత మాత్రాన అందులో ఒకరికి దేశ ప్రధాని అయ్యే అవకాశం లభిస్తుందా? అయితే, ఉత్తరప్రదేశ్‌కు లోక్‌సభలో 80 స్థానాలున్నందున, తమ రెండు పార్టీలకు కలిపి ఏ 70 స్థానాలో వస్తే, దేశంలో అతిపెద్ద కూటమి తమదే కాగలదని, అప్పుడు తమ కూటమికే ప్రధాని పదవి లభిస్తుందని ఎస్.పి, బి.ఎస్.పిల అధినేతల ఉద్దేశ్యం కావచ్చు. కాని, ఎన్నికలకు ముందు ఏర్పడిన అతిపెద్ద కూటమి నాయకునికే మంత్రివర్గ నిర్మాణావకాశం ఇవ్వాలని ప్రభుత్వ నిర్మాణ నిబంధనలు, లేదా సంప్రదాయాలు సూచించడం లేదా? మరి, దాదాపు 18 పార్టీల కూటమి అయిన మహా కూటమికి ఎస్.పి- బి.ఎస్.పి కూటమి కంటే ఎక్కువ సీట్లు రావా?

అసలు ఎస్.పి- బి.ఎస్.పి కూటమి చివరి వరకు నిలబడుతుందా? ఈ రెండు పార్టీల - ముఖ్యంగా బి.ఎస్.పి గత చరిత్ర చూస్తే ఈ పొత్తు చివరివరకు నిలబడుతుందన్న నమ్మకం కనిపించదు.

నిజానికి మాయావతి లోగడ రెండు సార్లు ముఖ్యమంత్రి అయింది బిజెపి తోడ్పాటుతోనే. అలాగే ఆ మధ్య ఒకసారి ములాయం సింగ్ యాదవ్ నాయకత్వంలోని ఎస్.పి- బి.ఎస్.పిల పొత్తు మున్నాళ్ల ముచ్చటే అయింది. చివరికి రెండు పార్టీల నాయకుల మధ్య మాటలే లేకుండా పోయాయి! రెండు పార్టీల మధ్య ఒప్పందానికి మాయావతి కట్టుబడి వుంటేగా. మొదటి ముఖ్యమంత్రి అయిన మాయావతి ఆరునెలలు కాగానే ముఖ్యమంత్రి ములాయంకు అప్పగించాలి. కాని, ఆమె ససేమిరా! అన్నారు. అలాగే బిజెపి- బిఎస్‌పిల పొత్తు కూడా మొదటిసారి నాలుగు మాసాలు అయితే, రెండవసారి ఆరుమాసాలే! మరి, ఈ సారి ఎస్.పి, బి.ఎస్.పిల పొత్తు ఆయుర్దాయం ఎంతకాలమో? మాయావతి వయస్సు 64 సంవత్సరాలు. ●



మీకంటూ ఓ ఫ్యాషన్ ఉండాలి

సెలవు దొరికితే చాలు అమ్మాయిలు షాపింగ్ పనిలో బిజీ అయిపోతారు. లేటెస్ట్ ఫ్యాషన్ ఏం వచ్చింది అంటూ అన్వేషణ చేస్తూ, తమకు కావాల్సిన వాటిని కొనుగోలు చేస్తుంటారు. ఇప్పుడు సంక్రాంతి సెలవులు కూడా అయిపోయాయి. కాలేజీలు, కార్యాలయాలు మళ్లీ తెరచుకున్నాయి. ఇప్పుడేం షాపింగ్ చేస్తాం అనుకునేవారు కొందరైతే షాపింగ్ చేయాలంటే సెలవే అక్కర్లేదు, సాయంత్రం కాసేపు బజారుకెళ్లి, కొనుగోలు చేయాలని అనుకునే అమ్మాయిలు కూడా ఉంటారు. దుస్తులు కొన్నిసార్లు అత్యవసరం కొనాల్సి వస్తుంది. బర్త్‌డే కావచ్చు, అనుకోని ఇతర వేడుకలు కావచ్చు, కొత్త దుస్తులు కొనాల్సిందే కదా! సరే మీరెంచుకునే దుస్తులు మీకు సౌకర్యంగా ఉండాలి. ఆ తర్వాత మీదైన ఫ్యాషన్‌పై దృష్టి సారించాల్సి ఉంటుంది.

◆ మీ చుట్టూ ఉన్నవారిలో వయసుకు తగినట్లుగా కొందరు ఎలాంటి దుస్తుల్ని ధరిస్తున్నారు. వారి శరీరాకృతి వంటి వాట న్నింటినీ గమనించండి. అలాంటి దుస్తులు మీకు నప్పుతాయో లేదా అన్నది పరిశీలించుకోండి. మీరు గుర్తించిన అంశాలన్నింటినీ ఓ చోట రాయడం ఓ పనిగా పెట్టుకోండి. రంగుల మేళవింపు వంటివీ తెలుసుకోండి.

◆ ఫ్యాషన్ పుస్తకాలు చదవండి. దీనివల్ల ఫ్యాషన్‌పై మీకు సరైన అవగాహన వస్తుంది. అంతర్జాతీయ ఫ్యాషన్ వేదికల్లో ఎలాంటి రంగుల్ని వాడుతున్నారు. స్టైల్స్ వంటివి తెలుస్తాయి. ఇక టీవీ చూస్తే కూడా ఫ్యాషన్ షోలపై అవగాహన వస్తుంది. అంతర్జాలంలో అన్వేషిస్తే ఎప్పటికప్పుడు మారుతున్న సమాచారం మీరు తెలుసుకోవచ్చు. వీటన్నింటి గురించి తెలుసుకున్నాక షాపింగ్ చేయండి. ఆ సమయంలో కూడా మీరెంచుకున్న దుస్తులు మీకు నప్పుతాయో లేదో మీ స్నేహితుల సలహా తీసుకోవడం మాత్రం తప్పనిసరి.

◆ మీ శరీరాకృతికి నప్పే దుస్తుల్ని ఎంచుకోండి. అంతేకానీ చూడగానే బాగున్నాయని అనిపించే వాటిని కాదు. ఏదైనా ఓ డ్రెస్ నచ్చితే అది మీకు నప్పుతుందో లేదో ఒకటికి రెండుసార్లు గమనించుకోండి. మీలోని ప్రత్యేకతలు ఎక్కువగా ప్రతిబింబింపచేసే దుస్తులకు ప్రాధాన్యం ఇవ్వండి. కాళ్లు సన్నగా, పొడుగ్గా కనిపిస్తుంటే స్కర్టు లేదా బిగుతుగా ఉండే చుడీదార్ ఎంచుకుని చూడండి.

◆ దుస్తుల ఎంపికకి ఇచ్చిన ప్రాధాన్యతనే యాక్సెసరీల విషయంలో కూడా ఇస్తే నలుగురిలో తళుక్కుమనడం ఖాయం. దుస్తులకు ఎంపికకు జతగా వేసుకొనే యాక్సెసరీలు అంటే హ్యాండు బ్యాగులు, చలువ కళ్లద్దాలు, స్కార్ఫ్‌లు, స్టోల్, బెల్లులు, పాదరక్షలు ఇటువంటి వన్నమాట.

◆ ఈ మధ్యకాలంలో దుస్తులతో సంబంధం లేకుండా ఏ తరహా వాటిపై అయినా ధరించేందుకు వీలుగా అనేక యాస్సెసరీలు అందుబాటులో ఉంటున్నాయి. చేతికి వేసుకొనే రంగురంగుల గాజులనే తీసుకొంటే కఫ్‌లింక్స్ ఏతరహా దుస్తులపై అయినా బాగుంటాయి. పాదాలకు ధరించే ఆకర్షణీయమైన ఫ్లిప్‌ఫ్లాప్స్ చెవులకు ధరించే షాండ్లియర్ చెవిపోగులు వంటివి కొన్ని జతలు విడిగా కొనుక్కొని పెట్టుకుంటే కాలేజీలు తెరిచిన వెంటనే మీరు ప్రత్యేకించి సమయం కేటాయించాల్సిన అవసరం లేదు.

వీటి ఎంపిక పూర్తయ్యాక మేకప్ గురించి ఆలోచించాలి. మీ ముఖాకృతికి తగినట్లుగా చక్కని కేశాలంకరణ, మేకప్ ఎంపిక కూడా సక్రమంగా పూర్తయితేనే ఆహార్యానికి ఓ నిండుదనం వస్తుంది. ❒



ఆనందమయ జీవితానికి..



లైఫ్ అంటే జీవితం. మనకు ప్రకృతి ప్రసాదించిన గొప్పవరం. ఆ వరాన్ని అందంగా, ఆనందంగా, అనుకూలంగా ఎవరికి వారే మలచుకోవాలి. అది మనచేతుల్లోనే ఉంటుంది. అందరితో పాటూ మనము అన్నట్లుగా కాకుండా అందరిలో మనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు, గౌరవం మర్యాద కలిగేలా జీవించాలి. అందుకు అనువైన మార్గాన్ని మనమే ఎంపిక చేసుకోవాలి. నిజానికి జీవించడం కూడా ఓ కళే. అది అందరికీ రాదు. కొంత ఎవేర్‌నెస్ ఉండాలి. జీవితంలో సుఖదుఃఖాలు, కష్టనష్టాలు, కోపతాపాలు, అసూయాద్వేషాలు, స్నేహ సంస్కారాలు, ఆశనిరాశలు ఇలా ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి. సంతోషం, సుఖం ఏర్పడినపుడు పొంగిపోయి, దుఃఖం కష్టం కలిగినపుడు క్రుంగిపోకుండా, జీవితంలో ఈ ఆటుపోటులన్నీ సహజమే అన్నీ తాత్కాలికమైనవేనని గ్రహించి, ఎలాంటి పరిస్థితులకు, ఒత్తిడులకు తలొగ్గకుండా మనోనిబ్బరంతో సానుకూలంగా స్పందించినపుడే 'జీవితమే సఫలము' అన్న పాటన హుషారుగా పాడుకోవచ్చు. మరి ఆ దమ్ము మీలో ఉందా? ఆలోచించండి. మీరు ఆడవారా, మగవారా, చిన్న పెద్ద అన్న మీమాంస ఇక్కడ లేదు. ఎవరైనా ఒకటే. మీరెవరైనా కానివ్వండి. ఎలాంటి వారైనా కానివ్వండి. ముందు మిమ్మల్ని మీరు ప్రేమించండి. మిమ్మల్ని మీరుగా యధాతథంగా అంగీకరించండి. మీలో ఎలాంటి ముసుగులు లొసుగులు వద్దు. ఉన్నదానితో తృప్తిపడటం నేర్చుకోండి. అదే మీ ఆనందమయ జీవితానికి పునాది అవుతుంది. మిమ్మల్ని మీరు అంగీకరించినట్లుగానే ఇతరులను కూడా అంగీకరించండి. వారి అందచందాలను, ఆర్థికవిషయాలు ఎలా ఉన్నా, వారిలో ఎలాంటి లోటుపాట్లు ఉన్నా వారిని వారిగానే అంగీకరించండి. ఆ తర్వాత వారిలో ఉన్న మంచిని మీరు తెలుసుకోండి. లోపాలు మీలో, నాలో అందరిలో ఉంటాయి కదా. ఈ విషయాన్ని నిర్మొహమాటంగా ఒప్పుకొని తీరాల్సిన విషయం. చక్కటి క్రమశిక్షణ ప్రతి విషయంలో అంటే భోజనం, నిద్ర, లాంటి దైనందిన కార్యకలాపాలలో సైతం పాటించండి. ఇలా చేయడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటం వలన మీలో ఉత్సాహం, ఉల్లాసం ఏర్పడుతాయి. వీలైనంత వరకు బయట తిరగకుండా కుటుంబసభ్యులతో గడపండి. ఆ అనుబంధంలో ఉండే ఆత్మీయత, అనుబంధాలను చవిచూడండి. మీరు బయటికి వెళ్లాలన్నా కుటుంబసభ్యులతో కలిసి వెళ్లటానికి ప్రాధాన్యత ఇవ్వండి. ఆనందంగా ఉండండి. మీ చుట్టూ ఉన్నవారిని ఆనందంగా ఉంచడానికి ప్రయత్నించండి. స్వచ్ఛంగా ఉండండి. విమర్శలను సహృదయంతో స్వీకరించండి. పరిస్థితులకనుగుణంగా మిమ్మల్ని మీరు మార్చుకోవాల్సి వస్తే అలా మారడానికి సందేహించకండి. కొత్త విషయాలను తెలుసుకోవడానికి ప్రయత్నించండి. ఎవరైనా సలహా ఇచ్చినపుడు వినడంలో తప్పులేదు. అందరితో చక్కటి అనుబంధాలు ఉండేలా పెంపొందించుకోండి. అన్ని విషయాల పట్ల సదవగాహన పెంచుకోండి. ఆత్మవిశ్వాసంతో మసలుకోండి. మీ విజయాన్ని ఇతరులతో పంచుకోండి. నలుగురి మేలు కోరే వారిలో మీరు ముందు ఉండండి. జీవించడం అంటే ఎలాగో మిమ్మల్ని చూసి అందరూ తెలుసుకోవాలి. ❒

సర్వాంగాసనం



కాళ్లను దగ్గరకు చేర్చి, అరచేతులు నేలవైపు ఉంచుతూ, చేతులు పక్కకి వేసి వెల్లకిలా పడుకోండి. శ్వాసను మెల్లగా పీల్చి, మెల్లగా వదులుతూ, రెండుకాళ్లను నేలకు 90డిగ్రీల కోణంలో ఉండేటట్లు పైకి ఎత్తండి. తరువాత అరచేతులతో అదుముతూ, కాళ్లను తలవైపు వంచాలి. అలా చేస్తున్నప్పుడు పిరుదులు పైకి ఉంటాయి. ఇప్పుడు మోచేతులను వంచుతూ, వెనకభాగాన్ని అరచేతులతో పట్టుకోండి. తరువాత కాళ్లు, ఉదరం, ఛాతీ మీద, మెడకింద భాగానికి తాకాలి. ఈ భంగిమలో కొంతసేపు సాధారణంగా ఊపిరి తీసుకుంటూ ఉండండి.

పూర్వస్థితికి వచ్చే ముందు, ముందుగా పిరుదులను కిందకి దించండి. నెమ్మదిగా చేతులను వదలండి. తలపైకి ఎత్తకుండా కాళ్లను కిందకి తీసుకుని రండి. ఈ ఆసనం పనిచేసే ప్రాంతాలు శరీరంపై భాగం, ఊపిరితిత్తులు, థైరాయిడ్ గ్రంథులు. ప్రయోజనాలేమిటంటే... వయసు పెరగడాన్ని అదుపులో ఉంచడానికి తోడ్పడుతుంది. మలబద్ధకం, హెర్నియాతో బాధపడుతున్నవారికి ఉపయోగపడుతుంది. అధిక రక్తపోటు, గుండెజబ్బు కలవారు ఈ ఆసనాన్ని వేయకూడదు. ❒



గర్భిణులు.. ఆస్తమా సమస్యలు-2

గతవారం గర్భిణులకు వచ్చే ఆస్తమాకు గల కారణాలను తెలుసుకున్నాం. ఈవారం కాంప్లికేషన్స్ తెలుసుకుందాం.



కాంప్లికేషన్స్: అబార్షన్, హై బి.పి వల్ల (ఫీవికాంప్లియా, ఎక్లాంప్సియా, నెలలు నిండకుండా కాన్పు కావడం. జెస్టేషనల్ డయాబెటీస్, బిడ్డసైజ్ బరువు తక్కువగా ఉండడం, అనాఫ్లక్సిస్ ఛేంజ్స్, అడిషనల్ ప్రాబ్లమ్స్ కంజెవిటల్ ఆస్తమా , అరుదుగా మరణం సంభవిస్తుంది. చికిత్స: నేసల్, లంగ్ కంజేషన్ తగ్గించే ఇన్‌హీలర్స్, (బాంకోడైలటర్స్ వాడాల్సి వుంటుంది. ఆస్తమా తీవ్రతని కంట్రోల్ చేయడం ముఖ్యం 2) రక్తంలోని కణాల్లో ఆక్సిజన్ శాతం తక్కువగా ఉండడం వల్ల ఆస్తమాతో ఇబ్బంది పడేవారికి ఆక్సిజన్ థెరపీ అవసరం. 3) శరీరానికి పడని వస్తువులు ఎలర్జిన్స్‌కి దూరంగా ఉండాలి. 4) తుమ్ములు, దగ్గు తగ్గడానికి ఆంటి హిస్టమిక్స్, సిరప్ డాక్టర్ల సలహాల ప్రకారం వాడుతూ ఆవిరి పట్టడం, వెడినీళ్ళలో, ఉప్పు వేసి పుక్కిలించడం, వెడినీళ్లు తాగడం వంటి ప్రీకాషన్స్ తీసుకోవాలి. 5) తిన్న రెండు గంటల వరకు నిద్రపోరాదు. తలకింద ఎత్తుగా ఉంచాలి. 6) ఆయాసంగా ఉన్నప్పుడు ఆందోళన పడకుండా ప్రశాంతంగా, నిటారుగా కూర్చుని, దీర్ఘశ్వాస తీసుకోవడం మంచిది. లేదా సరైన పొజీషన్‌లో రిలీఫ్‌గా వుండే అలాగే చేయవచ్చు. వెల్లకిలో పడుకోకుండా, పక్కకు తిరిగి పడుకున్నా ఫలితం ఉంటుంది. శారీరక, మానసిక విశ్రాంతి చాలా అవసరం. 7) క్రానిక్ ఆస్థ్మా పేషంట్స్‌లో కాంప్లికేషన్స్ ఏర్పడకుండా చూడాలి. 8) పోషకాహారం తీసుకోవాలి. ఆకుకూరలు, పండ్లు, విటమిన్ సి వున్నవి ఒమెగా 3ఫ్యాటీ ఆసిడ్స్, కాడ్‌లివర్ ఆయిల్‌వున్న విటమిన్, మల్టీవిటమిన్ మాత్రల్ని వాడాల్సి వుంటుంది, ఫిగ్స్, అల్లరి, కాఫీ, (గ్రీన్ టీ తీసుకోవచ్చు, పొటాటో, ఊరగాలు, ప్రిజర్వేటివ్స్ కలిపిన నిల్వ వున్న ఆహార పదార్థాలు, కలర్స్ కలిపిన ఆహారప్రదార్ధాలు, జంక్ ఫుడ్స్ మానివేయాలి. అతి చల్లని పదార్థాలు ఐస్‌క్రీమ్స్, కూల్‌డ్రింక్స్ త్రాగరాదు. తీపి పదార్థాల వల్ల మ్యూకస్ ఎక్కువవడం వల్ల కఫం చేరుతుంది. సరైన ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల గ్యాస్టిక్ ప్రాబ్లమ్ రాదు. అసిడిటీ, అజీర్తి, గ్యాస్‌ట్రబుల్ వల్ల కూడా శ్వాసకు ఇబ్బందులేర్పడుతాయి. కాబట్టి ఆహార విషయంలో సరైన మెలుకువలు పాటించాలి. జీర్ణక్రియ సాఫీగా ఉంటే మలబద్ధకం వంటి సమస్య లేర్పడవు. వెడిచేసిన నువ్వుల నూనె లేదా ఆవనూనెలో కొద్దిగా కర్పూరం వేసి ఛాతీపై వీపు పై మర్ధన చేసినా రిలీఫ్ ఉంటుంది. యూకలిప్టస్ ఆయిల్‌ని పీల్చినా, అప్లై చేసినా కొంత ఉపశమనం ఉంటుంది. బి.పి పెరగకుండా చూసుకోవాలి. బి.పి ఉన్న ఉప్పులేని మితాహారం తీసుకోవడం మంచిది.

ప్రసవ సమయంలో నార్మల్‌గా కాన్పు కావడానికి ప్రయత్నించాలి. ఆస్థ్మా తీవ్రత ఎక్కువగా ఉంటే సిజేరియన్ అపరేషన్ అవసరమవుతుంది. ఇది మెబ్రెన్స్ రప్చర్ కావడాన్ని బట్టి, సర్విస్ డైలటేషన్, ప్రసవ నొప్పుల్ని బట్టి (ఆక్సిటోసిస్ డ్రిప్ ఇచ్చినపుడు, ఉంటుంది. ప్రసవ సమయంలో. బ్లీడింగ్ కాకుండా చూసుకోవాలి. ప్రసవం తర్వాత బిడ్డకు తల్లిపాలు ఇవ్వవచ్చు. దీని వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదు. ఆస్థ్మా తీవ్రత ఉండి ఇతర అనారోగ్య పరిస్థితులుంటే డాక్టర్ల సలహా ప్రకారం బిడ్డలో ఆస్థిక్సియా ...... నెలలు నిండకుండా పుట్టిన ప్రీమెచ్యూర్ బేబిలో కంజెసెటల్ ఆస్థ్మా వున్న వారిలో జాగ్రత్తలు పాటించాలి. ప్రసవం తర్వాత రక్తస్రావం, లోభియ సబ్ ఇన్‌వల్యూషన్, ఇన్ఫెక్షన్స్ రాకుండా డాక్టర్ల సలహాప్రకారం మందులు వాడతే ఫలితాలుంటాయి. ❒



డాక్టర్. కె.ఉమాదేవి,
తిరుపతి

మరింతగా పెళ్లి కళ

ప్రతి యువతికి పెళ్లినాడు అందంగా ఉండడమే జీవితాంతం గుర్తుకు వస్తుంది. అందువల్ల నాజూకుగా, అందంగా కనపడాలని ప్రతీ అమ్మాయి అనుకోవడం సహజం. ఇక అదే పెళ్లికయితే, మరింత మెరిసిపోవాలని, ఆ మధురానుభూతిని జీవితకాలం వెంట ఉంచుకోవాలనుకుంటుంది. జీవితంలో అతి ముఖ్యమైన పెళ్లిరోజు ఎలా తయారుకావాలి? మేకప్ ఎలా చేసుకోవాలి? కాంబినేషన్స్ ఏం వాడాలి? కంగారుపడిపోతుంటారు. అలా చివరి సమయంలో ఆందోళన చెందకుండా ముందస్తు జాగ్రత్తలతో పెళ్లిరోజు అందంగా కాంతులీనాలంటే ఎలా ఉండాలో బ్యూటీషియన్‌లు చెబుతున్న కొన్ని సలహాలను చూద్దాం.

★ పెళ్లి ఉందనగా రెండు,మూడు వారాల ముందే మీ చర్మం, జుట్టు చేతిగోళ్లపై శ్రద్ధ పెట్టండి. రెండు, మూడు వారాలుగా వరుసగా ముందే ఫేషియల్, స్క్రబ్బింగ్ వంటివి చేయించుకోవాలి. దుమ్ము, ధూళి, ఎండకు వీలైనంత దూరంగా ఉండాలి.

★ అసలు ఇంటి నుండి బయటికి వెళ్లకుండా ఉండగలిగితే మంచిది. తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాలంటే ఎండవేడిమి తక్కువ సమయాల్లో వెళ్లడం మంచిది. ఉద్యోగాలకు వెళ్లే వాళ్లయితే వారానికోసారి బాడీమసాజ్ చేయించుకోండి. లేదంటే స్నానానికి ముందు ఆయిల్‌తో బాడీమసాజ్ చేసుకోవాలి. పెళ్లికి ముందు రోజులు బాగా నిద్రపోండి. నిద్ర సరిగా లేకపోతే అలసిన మీ కనులు మీ ముఖాన్ని కాంతివిహీనంగా చేస్తాయి.

★ కళ్లకింద వలయాలు, నల్లటి చారలు ఏర్పడతాయి. పెళ్లికి మూడు రోజుల ముందే కనుబొమ్మలు ట్రిమ్ చేయించుకోవాలి. పెళ్లిరోజు మేకప్ మీ జువెలరీని బట్టి ఉంటుంది. నగలు మరీ ఎక్కువగా ఉంటే లైట్‌మేకప్ బాగుంటుంది.

★ పెళ్లి, రిసెప్షన్ రాత్రి సమయాల్లో ఉంటే హెవీ మేకప్ బాగుంటుంది. పెదాలకు వ్యాజిలైన్ అప్లయి చేసి మెత్తని టూత్‌బ్రష్‌తో రుద్దాలి. ముఖానికి ఫౌండేషన్ వేసేటప్పుడు అది పెదాలకు అంటకుండా జాగ్రత్తపడాలి.

★ లిప్‌స్టిక్, ఐషాడో, మీ స్కిన్‌టోన్‌కు మీరు ధరించే డ్రెస్‌కు సెట్ అయ్యే విధంగా చూడాలి. ఐషాడో కోసం సహజమైన రంగులను వాడాలి. మెరిసే రంగులను వాడకపోవడం మంచిది. ❒



మోక్షమార్గం

పూర్వం ఒక యువకుడికి ఈ సంసార బాధలను చూసి విరక్తి కలిగింది. అదే విషయాన్ని గురువుకు చెప్పి తనకు కర్తవ్యాన్ని బోధించమన్నాడు. అప్పుడా గురువు శిష్యుణ్ణి నిర్జనవనంలోకి వెళ్లి తపస్సు చేయమన్నాడు. తాను కొంతకాలం పాటు తీర్థాలను సందర్శించి వచ్చి తపస్సును చూస్తానన్నాడు. శిష్యుడు సంతోషంతో సరే అని ఊరి పొలిమేరలో ఉన్న ఒక వనాన్ని ఎంచుకుని తపస్సు ప్రారంభించాడు. అక్కడే ఒక కుటీరం నిర్మించుకుందామనుకుని అడవిలోకి వెళ్లి అక్కడ లభించిన కర్రలూ, ఆకులతో ఒక కుటీరాన్ని కట్టుకున్నాడు. నారలతో గోచిపాతలు అల్లుకున్నాడు. కేవలం గోచిపాతను మాత్రమే కట్టుకుని ఒక చెట్టుకింద కూర్చొని తపస్సు ప్రారంభించాడు. కందమూలాలు తింటూ, కొండవాగుల నీళ్లు తాగుతూ నియమంగా నిష్టను కొనసాగిస్తున్నాడు. ఇలా ఒకదినం గడిచింది. మరుసటిరోజు ఉషఃకాలంలో మేల్కొని యోగాసనాలు చేసి స్నానం చేసి, తడిసిన గోచిపాతను కుటీరంపై ఆరవేసి మరొక గోచిపాతను ధరించి మళ్లీ తపస్సులో నిమగ్నమైపోయాడు. రెండోరోజు నిర్విఘ్నంగా సాగిపోయింది. మూడో రోజు ప్రభాతవేళలో అతడు స్నానం చేసి, గతదినం కుటీరంపై ఆరవేసిన గోచిపాతను కట్టుకుందామనుకుని దాన్ని చూశాడు. అప్పటికే ఆ గోచిపాతను ఎలుకలు బాగా తినేశాయి. రంధ్రాలు పడిన గోచిపాతను కట్టుకోలేక మళ్లీ నారలతో గోచిపాతను అల్లుకుని కట్టుకున్నాడు. ఈవిధంగా అతనికి తపస్సు చేయవలసిన సమయం చాలా వృధా అయిపోయింది.

ప్రతిరోజూ అలా జరిగితే కష్టమని భావించిన ఆ యువకుడు ఎలుకల బాధను పోగొట్టుకోవడానికి గ్రామంలో నుంచి ఒక పిల్లిని తెచ్చి కుటీరంలో పెట్టుకున్నాడు. పిల్లిని చూసి ఎలుకలు పారిపోయాయి. ఇలా కొన్ని దినాలు బాగానే గడిచాయి. కానీ పిల్లికి పాలవంటి పోషకాహారం లభించకపోవటంతో క్రమంగా అది బాగా చిక్కిపోయి బలహీనమైన ఎలుకల్ని పట్టడం మానేసింది. ఇది గమనించిన ఆ యువకుడు ఇలా అయితే లాభం లేదనుకుని పిల్లికి కావలసిన పాలకోసం ఒక ఆవును కుటీరంలోకి తీసుకొచ్చాడు. ఆవుపాల వల్ల పిల్లి ఆహార సమస్య తీరి, యువకుడి తపస్సు కొన్ని రోజులు నిరాటంకంగా కొనసాగింది. కాని పచ్చిగడ్డి తగినంత దొరక్కపోవడంతో ఆవు చిక్కిపోతూ పాలు ఇవ్వడం మానేసింది. ఈ సమస్యను తీర్చడానికి గడ్డికోసం పొలాన్ని సాగు చేయాలనుకున్నాడు. ఊరిలో నుంచి కూలీలను రప్పించి నేలను చదునుచేసి, దున్ని విత్తనాలు నాటించి వరిపొలాన్ని సాగు చేయించాడు. పంట బాగా పండింది. ఆవుకు కావలసినంత గడ్డి దొరికింది. పుట్ల కొలది ధ్యానం పండింది. పనివాళ్లు తిన్నంత తినగా మిగిలిన ధాన్యాన్ని బండ్లకు ఎత్తించి ఊరిలోకి వెళ్లి అమ్మాడు. డబ్బు చాలా వచ్చింది. ఆ డబ్బుతో మళ్లీ పొలాన్ని సాగు చేయించాడు. మళ్లీ పుష్కలంగా ధాన్యం పంట పండింది. ఇలా పలుమార్లు జరిగేసరికి ఆయువకుడు సంపన్నుడయ్యాడు. సంపద పెరిగేసరికి అతిధులూ బంధువుల తాకిడి పెరిగింది. అందరూ అతణ్ణి పెళ్లి చేసుకోమని ఒత్తిడి చేశారు. అతడు ఒక శుభముహూర్తంలో సుగుణవతి అయిన విజయలక్ష్మి అనే కన్యను వివాహం చేసుకున్నాడు. కొన్నాళ్లకు పిల్లలు పుట్టారు. అలా సంసారం పెరిగిపోయింది. ఇంటి వ్యవహారాలు చూసుకోవడానికే సమయం చాలటం లేదు. తపస్సు మానేశాడు.

ఆ దశలో ఆ యువకుని గురువు తీర్థయాత్రలు చేసి తిరిగివచ్చి శిష్యుని తపస్సు ఎలా సాగుతుందో చూద్దామని వచ్చాడు. అడవిలో పెద్దభవనం, మంది మార్బలం కనిపించాయి. ఆశ్చర్యంతో అక్కడి వారిని అడిగి అసలు సంగతి తెలుసుకున్నాడు. తన శిష్యుడు తాపసి కాబోయి సంసారిగా మారిన వైనానికి నివ్వెరపోయాడు. గోచిపాతను రక్షించుకోవటానికి ఇంత పటాటోపం అవసరమా అని ప్రశ్నించుకున్నాడు. వైరాగ్యం మానసికంగా రావాలే గానీ, భౌతికంగా రాదనే సత్యాన్ని నెమరువేసుకుని శిష్యుణ్ణి కలవకుండానే వెనుదిరిగి వెళ్లిపోయాడు. బంధమోక్షాలు మనిషి చేతుల్లోనే ఉన్నాయి. **- ఉలాపు బాల కేశవులు**



'మన్మథుడు 2' విశేషాలు!

అక్కినేని నాగార్జున కెరీర్‌లో మన్మథుడు చిత్రం చాలా ప్రత్యేకమైంది.. ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలను దక్కించుకున్న నాగ్‌కు మన్మథుడు చిత్రం ఎప్పటికీ మర్చిపోలేని విజయాన్ని అందించింది.. ఈచిత్రం తనకు చాలా ప్రత్యేకమంటూ ఆయన చాలా సార్లు చెప్పిన సంగతి విదితమే.. ఈచిత్రానికి సీక్వెల్‌గా ..రాహుల్ రవీంద్రన్ చెప్పిన మన్మథుడు 2 స్టోరీకి నాగ్ ఫిదా అయ్యారని తెలిసింది.. చిలసౌ చిత్రంతో దర్శకుడిగా డీసెంట్ సక్సెస్‌ను దక్కించుకున్న రాహుల్ రవీంద్రన్ తన రెండో సినిమాగా మన్మథుడు 2 ను చేయటం దాదాపు ఖరారైందని తెలుస్తోంది.. నాగార్జున ఈకథకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతోపాటు ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు కూడ జరుగుతున్నాయి.. ఈచిత్రాన్ని స్వయంగా నాగ్ మీడియం బడ్జెట్‌తో నిర్మించబోతున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన మొదటి షెడ్యూల్ ను పోర్చుగల్ దేశంలో ప్లాన్ చేసినట్టుగా సినీవర్గాల సమాచారం.. ఈచిత్రంలో రావు రమేష్ కీలకపాత్రలో నటించనున్నారు..



మిస్టర్ మజ్ను పెద్ద హిట్ అవుతుంది: ఎన్టీఆర్

అఖిల్ అక్కినేని హీరోగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఎల్‌ఎల్‌పి పతాకంపై తొలిప్రేమ ఫేం వెంకీ అట్లూరి దర్శకత్వంలో భారీ చిత్రాల నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ మిస్టర్ మజ్ను.. ఈచిత్రం ఈనెల 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతోంది.. ఈసినిమా గ్రాండ్ ప్రీరిలీజ్ వేడుకను హైదరాబాద్‌లో నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా యంగ్‌టైగర్ ఎన్టీఆర్ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు.. విడుదలైన 3 గంటల్లోనే 1 మిలియన్ వ్యూస్, 12 గంటల్లో 2 మిలియన్ వ్యూస్ రాబట్టింది.. ఇదే వేదికపై ఈచిత్రం తొలి టికెట్‌ను కింగ్ నాగార్జున చేతులమీదుగా ఎన్టీఆర్ కొనుగోలు చేశారు..అనంతరం నాగార్జున మాట్లాడారు.. ఎన్టీఆర్ తమ పెద్దబ్బాయి అని తను నన్ను ఎంతో ఆప్యాయంగా బాబాయ్ అని పిలుస్తుంటాడని అన్నారు.. అఖిల్ తారక్ నుంచి యాక్టింగ్‌తోపాటు మాస్ నేర్చుకోవాలన్నారు.. లవ్‌స్టోరీకి ఏం కావాలో వెంకీకి బాగా తెలుసునని, పాటలు బావున్నాయన్నారు. కొన్ని సీన్స్ చూశానని చాలా బాగున్నాయని అన్నారు.. సినిమా తప్పకుండా హిట్ అవుతుందన్నారు.. ఈసినిమా పెద్దహిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఎన్టీఆర్ మాట్లాడుతూ, ఇక్కడకు గెస్ట్‌లాగా కాకుండా ఒక కుటుంబ సభ్యుడిగా వచ్చానన్నారు.. నాన్నకు ప్రేమతో నాకు బాగా దగ్గరైన సినిమా అని, ప్రసాద్‌గారిని చాలా దగ్గరగా గమనించానని, ఆయనకు వ్యాపారం తెలియదు, సినిమా అంటే ఆయనకు వ్యామోహం అదే ఆయనలో గొప్ప లక్షణం అన్నారు.. ఈ చిత్రం అఖిల్‌కు ఒక గొప్ప చిత్రంగా మిగలాలని ఆ దేవుడ్ని మనస్ఫూర్తిగా కోరకుంటున్నానని అన్నారు.. అక్కినేని నాగచైతన యామట్లాడుతూ, వెంకీ అట్లూరి అఖిల్‌కు చాలా చక్కటి టైటిల్ అందించారన్నారు.. అఖిల్ బాడీ లాంగ్వేజ్‌కి లవ్‌స్టోరీస్ చక్కగా సూటవుతుందని అన్పించిందన్నారు. ఇపుడు వెంకీ అలాంటి లవ్‌స్టోరీ చేశాడని అన్నారు..థమన్ అద్భుతమైన పాటలు అందించారన్నారు.. అఖిల్‌కు సపోర్ట్‌చేయటానికి వచ్చిన ఎన్టీఆర్‌కు ధన్యవాదాలు అన్నారు. అఖిల్ అక్కినేని మాట్లాడుతూ, ఈసినిమాకు గాడ్ ఫాదర్ ప్రసాద్‌గారి అని చెబుతూ, తన తాతగారితో సినిమా చేసిన ఆయన తనను నమ్మి సినిమా చేసినందుకు ఆనందంగా ఉందన్నారు.. కార్యక్రమంలో దర్శకుడు వెంకీ అట్లూరి, హీరోయిన్ నిధి అగర్వాల్, సంగీత దర్శకుడు థమన్, పాటల రచయిత శ్రీమణి , ప్రియదర్శి తదితరులు మాట్లాడారు



న్యూ ఫోటో షూట్: కాజల్

రావు రమేష్ వాయిస్ ఓవర్



ప్రేమకథా చిత్రమ్ తో ట్రెండ్‌క్రియేట్ చేసి, జక్కన్న చిత్రంతో కమర్షియల్ సక్సెస్ సాధించిన ఆర్‌పిఎ క్రియేషన్స్ బ్యానర్‌లో ప్రొడక్షన్ నెం3గా తెరకెక్కుతున్న చిత్రం ప్రేమకథా చిత్రమ్2.. ఈచిత్రంతో హరికిషన్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. సుమంత్: అశ్విన్, సిద్ధి ఇద్నాని జంగా నటిస్తున్నారు.. శాటిలైట్ , హిందీ డబ్బింగ్ రైట్స్ ఫ్యాన్సీ ధర పలికాయి.. ఎక్కడికి పోతావు చిన్నవాడా లాంటి సూపర్‌హిట్ చిత్రంలో తన పెర్ఫామెన్స్‌తో తెలుగు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న నందిత శ్వేత హీరోయిన్‌గా నటిస్తోంది.. సూపర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా మొదటి పార్ట్‌కు ధీటుగా వస్తున్న ఈచిత్రానికి నందిత శ్వేత నటన మరో ప్లస్ పాయింట్ అవుతుందని అంటున్నారు. ఆర్.సుదర్శన్‌రెడ్డి నిర్మాతగా తెరకెక్కుతున్న ప్రేమకథాచిత్రమ్2 చిత్రానికి మరో ఆకర్షణ రావు రమేష్ ఆయన నటనకే కాదు వాయిస్‌కు ఎంతమంది ఫ్యాన్ ఉన్నారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.. ఈచిత్రం రావు రమేష్ వాయిస్ ఓవర్‌తో నడుస్తుది.. ఇక ఈసినిమా షూటింగ్ పూర్తయింది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.. ఫిబ్రవరి 22న ఈచిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.. నిర్మాత మాట్లాడుతూ, ప్రేమకథా చిత్రమ్ కు సీక్వెల్‌గా ఈచిత్రం వస్తోందన్నారు.. నందిత శ్వేత మెయిన్ హీరోయిన్‌గా నటిస్తోందన్నారు.. అలాగే సుమంత్ అశ్విన్ హీరోగా నటిస్తున్నారన్నారు.. ఈచిత్రం అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటుందనే నమ్మకంతో ఉన్నామన్నారు.



ప్రముఖ నటుడు కృష్ణంరాజు పుట్టిన రోజు సందర్భంగా ఆయనచేత కేక్ కట్‌చేయిస్తున్న ఆయన కుటుంబ సభ్యులు. చిత్రంలో హీరో ప్రభాస్,


హ్యాపీ బర్త్‌డే సీనియర్ స్టార్స్



బర్త్‌డే కేక్‌నుకట్‌చేస్తున్న సీనియర్ నరేష్.చిత్రంలో సూపర్‌స్టార్ కృష్ణ, విజయనిర్మల

మరో మెగా మేనల్లుడు అరంగేట్రం


మరో మెగా మేనల్లుడు సినీరంగ ప్రవేశానికి సన్నాహాలు మొదల య్యాయి.. సాయిధరమ్‌తేజ్ తమ్ముడు వైష్ణవ్ తేజ్ హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవ్వటానికి రెడీ అయ్యాడు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్



సంయుక్తంగా ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నాయి.. వాస్తవిక ప్రేమక కథ ఆధారంగా ఈచిత్రం తెరకెక్కబో తోంది.. ఈచిత్రం ఈనెల 21న అధికారికంగా లాంచ్ అవుతుంది.. ఈచిత్రానికి బుచ్చిబాబు సానా దర్శకత్వ ంవహించనున్నారు. బుచ్చిబాబు సానా గతంలో సుకుమార్ వద్ద దర్శకత్వ శాఖలో పనిచేశారు.. ఇటీవల రంగస్థలం చిత్రానికి రైటర్‌గా కూడ పనిచేశారు.. కాగా ఈచిత్రానికి రాక్‌స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించనున్నారు..

చాలా సింపుల్‌గా..

ఇప్పటివరకు చాలా హాట్‌గా కన్పించటంతోపాటు గ్లామర్ పాత్రలు చేసిన కైరా అద్వానీ కబీర్‌సింగ్ చిత్రంలో డీగ్లామర్‌గా కన్పిస్తోంది.. తాజాగా చిత్రానికి సంబంధించిన స్టిల్ ఒకటి బయటకు వచ్చింది.. అందులో కైరా సింపుల్‌గా కన్పించింది.. సింపుల్ పంజాబీ డ్రస్ వేసుకుని పెద్దగా మేకప్‌లేకుండా ఉంది. భరత్ అనే నేను , వినయ విధేయ రామ చిత్రాల్లో ఫుల్ గ్లామర్‌గా కన్పించిన ఈ అమ్మడుని కబీర్‌సింగ్‌లో అలా సింపుల్‌గా చూడటం కష్టంగానే ఉందని అభిమానులు అంటున్నారు.. కాగా అర్జున్‌రెడ్డి చిత్రంలో షాలిని పాండే కూడ చాలా సింపుల్‌గా కన్పిస్తుంది.. అచ్చు అలాగే కబీర్‌సింగ్ లో కూడ కైరా అద్వానీ సింపుల్ లుక్‌తో కన్పించబోతోంది.. ఈచిత్రంలో షాహిద్‌కపూర్ హీరోగా నటిస్తున్న సంగతి తెలిసిందే.





ఈవెంట్ బ్యూటీ: మిస్టర్‌మజ్ను ప్రీరిలీజ్: నిధి అగర్వాల్

'నిను వీడని నీడను నేను'

మనిషి శత్రువుతో యుద్ధం చేసే గెలుస్తాడు. కానీ తన నీడతోనే యుద్ధం చేయాల్సి వసేత్త.. ఎలా ఉంటుందో ఆలోచించండి.. అలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్న ఓ యువకుడు ఎలా బయటపడ్డాడు.. ఎలా సక్సెస్ అయ్యాడు.. అనేది తెలుసుకోవాలంటే.. నిను వీడని నీడను నేను.. సినిమా చూడాల్సిందే అంటున్నారు. యువ కథానాయకుడు సందీప్ కిషన్.. ఈ హీరో నటిస్తున్న ఎమోషనల్ హారర్ ఎంటర్‌టైనర్ ఇప్పటి వరకు ఎవరూ టచ్ చేయని కథాంశంతో రాబోతున్న చిత్రమిది. వెంకటాద్రి టాకీస్, విస్తా డ్రీమ్ మర్చంట్స్ పతాకాలపై కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో దయా పన్నెం, విజి సుబ్రహ్మణ్యన్ నిర్మాతలుగా తెలుగు, తమిళ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రమిది.. ఈచిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఎకె ఎంటర్‌టైన్‌మెంట్ ్స బ్యానర్‌పై అనీల్ సుంకర ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు.. ఈచిత్రం చిత్రీకరణ తుది దశకు చేరుకుంది.. దర్శకుడు కార్తీక్ సుబ్బరాజు మాట్లాడుతూ, ఒక కొత్త పాయింట్ తీసుకుని ఎమోషనల్ హారర్ ఎంటర్‌టైనర్ కథాంశంతో తెరకెక్కుతున్న చిత్రమిదని అన్నారు.. ఇప్పటి వరకు ఎవరూ టచ్‌చేయని డిఫరెంట్ పాయింట్‌తో ., హైటెక్నికల్ వాల్యూస్‌తో సినిమాను రూపొందిస్తున్నామన్నారు.. ఈసినిమా ఫైనల్ షెడ్యూల్ షూటింగ్‌ను హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరిస్తున్నామన్నారు. హీరో హీరోయిన్లపై కొన్ని కీలక సన్నివేశాలు ఒక ముఖ్యమైన పోరాట సన్నివేశం చిత్రీకరించనున్నామని తెలిపారు. దీంతో సినిమా పూర్తవుతుందన్నారు..





భాషా వికాసానికే మాడపాటి అంకితం

భారత స్వాతంత్ర సమరంలో శాంతియుత పోరాట స్వభావం కలిగిన వాడని మాడపాటిని ఆంధ్రా గోఖలే అంటారు. హైదరాబాద్ నగరానికి తొలి మేయర్. వరంగల్‌లో శ్రీరాజరాజనరేంద్ర ఆంధ్రభాషానిలయం స్థాపించి, గ్రంథాలయోద్యమంలో పాల్గొని, బహు ప్రజాసేవల్లో పునీతుడైన మహనీయుడు 'మాడపాటి హనుమంతరావు'. అప్పటి వరంగల్లు పరిధిలోని మధిర తాలూక ఎర్రుపాలెం గ్రామంలో అమ్మమ్మగారింట 1885 జనవరి 22న జన్మించారు.



హనుమంతరావు తండ్రి మాడపాటి వెంకటప్పయ్య, తల్లి జమలాపురం వారి ఆడపడుచు వెంకటసుబ్బమ్మ. చిన్నతనంలో తండ్రి మరణించడంతో మేనమామ రామచంద్రరావు వద్ద నల్లగొండలోని ఉన్నత పాఠశాలలో విద్య పూర్తిచేశారు. వరంగల్లు, మద్రాసుల్లో చదివి హనుమంతరావు మెట్రిక్ ఉత్తీర్ణుడయ్యారు. తరువాత విద్యాశాఖలో ఉద్యోగిగా ఎనిమిది సంవత్సరాలపాటు వరంగల్‌లో పనిచేశారు. ఉద్యోగానికి సెలవుపెట్టి హైదరాబాద్ వెళ్లి ప్రైవేట్‌గా 'లా' పరీక్షరాసి ఉత్తీర్ణుడైనారు. 1917లో న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు.

చిన్నతనం నుంచే తెలుగుభాష పట్ల మక్కువ గల మాడపాటి ఆయన జీవితం మొత్తం ఉద్యమాలకు భాషావికాసాలకే అంకితం చేసారు. 1907లో కొమర్రాజుగారు హైదరాబాద్‌లో స్థాపించిన 'విజ్ఞానచంద్రికా గ్రంధమండలి' ప్రేరణతో తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ఆయన ఎంతో కృషి చేశారు. బూర్గులరామకృష్ణారావు గారి సాహచర్యంతో అప్పటి నిజాం ప్రభుత్వంపై పోరాటం చేసి లక్ష్యాలను సాధించారు. తెలంగాణలో తొలి గ్రంథాలయంగా పేర్కొనబడే శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయానికి విరాళాలు సేకరించి సొంతభవనం నిర్మించేందుకు ఆయన ఎంతో కృషి చేశారు.

తెలంగాణలో తెలుగుభాష హేళనలకు అవమానాలకు గురి అవుతున్న వేళ తెలుగువాళ్లల్లో భాషా చైతన్యం కలిగించిన గొప్ప వైతాళికుడు మాడపాటి. అల్లంపల్లి వెంకటరామారావు, ఆదిరాజు వీరభద్రరావు మొదలైన మిత్రులతో కలిసి తెలుగుభాషా చైతన్య ఉద్యమాల్లో పాల్గొనడమేగాక భాషాచైతన్యం కోసం 'ఆంధ్రజనసంఘం' అనే సంస్థను స్థాపించి దాని పరిధిలో సుమారు యాభైవరకు జన సంఘాలు ఏర్పాటు చేశారు.

1930 మార్చి 3వ తేదీన మెదక్ సమీపంలోని జోగిపేటలో తొలి 'ఆంధ్రజనసభ' జరిగింది. కేవలం భాషాచైతన్యం మాత్రమేగాక అప్పటి సమాజంలో వెనుకబడి ఉన్న స్త్రీవిద్యను ప్రోత్సహించేందుకు కూడా అనేక కార్యక్రమాలు చేపట్టారు.

నిరంతరాయంగా ఆయన చేసిన కృషితో తెలంగాణలో 90కి పైగా గ్రంథాలయాలు ఏర్పడి ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. తెలుగుభాషపట్ల ఆయనకు గల అభిమానంతో తన సొంత ఇంటికి 'ఆంధ్రకుటీరం' అనే పేరు కూడా పెట్టుకున్నారు. హనుమంతరావుగారు సురవరం ప్రతాపరెడ్డి అత్యంత సన్నిహితులు. కారణం మాడపాటివారు కేవలం ఉద్యమనాయకుడేగాక కవి, రచయిత కావడం, ఆయన చందోబద్ధంగా పద్యాలు రాసేవారు. అనువాదాలు కూడా చేసేవారు.

బంకించంద్ర ఛటర్జీ బెంగాల్‌లో రాసిన 'ఆనందమఠం' నవలను మాడపాటి తెలుగులోకి అనువాదం చేశారు. ఇటలీ దేశభక్తుడు 'గారీబాల్డీ' జీవితచరిత్ర, రోమన్ సామ్రాజ్యచరిత్ర, క్షేత్రకాలపు హిందూఆర్యులు, మహాభారత సమీక్ష, తెలంగాణ ఆంధ్రోద్యమం వంటి రచనలతో పాటు 1911లో 'మల్లికాగుచ్ఛము' పేరుతో కథల సంపుటి, 1940లో మాలతీగుచ్ఛముతో పాటు నిజాం రాష్ట్రంలో రాజ్యాంగ సంస్కరణలు తదితర రచనలు చేశారు. తెలుగులోనేగాక ఉర్దూలో కూడా రచనలు చేశారు.

నిస్వార్థ ప్రజాసేవకునిగా పేరుపొందిన మాడపాటిని వరించని పదవులు లేవు. అందులో భాగంగా 1951 ఏప్రిల్ 16న హైదరాబాద్ మహానగరానికి తొలిమేయర్‌గా ఎన్నిక కావడమేగాక వరుసగా మూడుసార్లు మేయర్ పదవిని చేపట్టారు. 1958లో శాసనమండలికి అధ్యక్షులైనారు. 1964 వరకు పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్ తొలి అధ్యక్షునిగా కూడా మాడపాటి ఎన్నికయ్యారు. గోల్కొండ పత్రిక నిర్వహణలో సురవరం ప్రతాపరెడ్డికి చేదోడువాదోడుగా నిలిచారు. గోల్కొండ వారపత్రిక, సుజాత మాసపత్రికలకు ఆయన అనేక సాహిత్య వ్యాసాలు రాశారు. మాడపాటి వారిది ఒక ప్రత్యేకమైన విశిష్టమైన వ్యక్తిత్వం. ఆయన అజాతశత్రువు. చక్కని స్నేహశీలి. పేదరికంలో పుట్టినా క్రమశిక్షణతో తన జీవితాన్ని క్రమబద్ధం చేసుకుని ఉన్నతమైన స్థానం చేరుకున్న కృషీవలుడాయన.

1946 ఫిబ్రవరి 6,7 తేదీలలో మాడపాటి వారి షష్టిపూర్తి కడప కోటిరెడ్డి అధ్యక్షతన రెడ్డిహాస్టల్‌లో ఘనంగా నిర్వహించారు. ఆ రోజు తులాభారం ద్వారా వచ్చిన రూ.6400 నగదుతో ఆంధ్ర చంద్రిక గ్రంథమాల ప్రచురణ సంస్థ ఏర్పరచి దాని ప్రచురణల కోసం వినియోగించారు.

హనుమంతరావుగారు బుద్ధికి బృహస్పతి, పట్టుదలకు భగీరథుడు, తెలంగాణ రాజ్యంలో రాజకీయ ప్రశాంతవాతావరణం నెలకొల్పిన మహనీయుడాయన. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1955లో పద్మభూషణ్‌తో సత్కరించింది. 1956లో ఉస్మానియా విశ్వవిద్యాలయం గౌరవడాక్టరేటుతో గౌరవించింది. బహుముఖీయమైన సేవలు అందించి తెలంగాణ వైతాళికునిగా కీర్తించబడిన మాడపాటి 85వ ఏట 1970 నవంబరు 11న స్వగృహంలో అమరుడయ్యారు.

చిన్నతనంలో తండ్రి మరణించడంతో మేనమామ రామచంద్రరావు వద్ద నల్లగొండలోని ఉన్నత పాఠశాల విద్య పూర్తిచేశారు. వరంగల్లు, మద్రాసుల్లో చదివి హనుమంతరావు మెట్రిక్ ఉత్తీర్ణుడయ్యారు. తరువాత విద్యాశాఖలో ఉద్యోగిగా ఎనిమిది సంవత్సరాలపాటు వరంగల్‌లో పనిచేశారు. ఉద్యోగానికి సెలవుపెట్టి హైదరాబాద్ వెళ్లి ప్రైవేట్‌గా 'లా' పరీక్షరాసి ఉత్తీర్ణుడైనారు. 1917లో న్యాయవాదిగా ప్రాక్టీసు ప్రారంభించారు. చిన్నతనం నుంచే తెలుగుభాష పట్ల మక్కువ గల మాడపాటి ఆయన జీవితం మొత్తం ఉద్యమాలకు భాషావికాసాలకే అంకితం చేసారు. 1907లో కొమర్రాజుగారు హైదరాబాద్‌లో స్థాపించిన 'విజ్ఞానచంద్రికా గ్రంధమండలి' ప్రేరణతో తెలంగాణలో వివిధ ప్రాంతాల్లో గ్రంథాలయాల ఏర్పాటుకు ఆయన ఎంతో కృషి చేశారు. బూర్గులరామకృష్ణారావు గారి సహచర్యంతో అప్పటి నిజాం ప్రభుత్వంపై పోరాటం చేసి లక్ష్యాలను సాధించారు. తెలంగాణలో తొలి గ్రంథాలయంగా పేర్కొనబడే శ్రీకృష్ణదేవరాయంధ్ర భాషానిలయానికి విరాళాలు సేకరించి సొంతభవనం నిర్మించేందుకు ఆయన ఎంతో కృషి చేశారు.

తెలుగునేల నలుదిశలా తన చైతన్యకాంతులు పంచిన మాడపాటి మన అందరి హృదయాల్లో నిత్యం నిలిచే ఉంటారు.

- డా. అమ్మిన శ్రీనివాసరాజు

తలుపు గూళ్లల్లో

అమ్మమ్మ తాయిలాలు
గూటికి తాళం
పుస్తెకి తాళం చెవి
నెయ్యి వెన్న
దాక్కున్న గూడు
ఖానాలు నాల్గు
పెద్దోళ్ల నుండి దాచి
పిల్లల కోసం స్వాగతం
పలికే గూడు
తాతయ్య కళ్లుగప్పి
పదోపరకో
దాచబడే తలుపు గూడు
తాళం చిన్నదే
తీయదల్చుకుంటే పిన్నీసు చాలు
ఐనా దాన్ని జోలికెళ్లని పెద్దోళ్ల
గౌరవంతో
తలుపుగూడు
తలపుల్లో దాగే
చిరుజ్ఞాపకం

- గిరిప్రసాద్ చెలమల్లు

నిశ్శబ్ద తంత్రి



గుండెది
అచంచల విశ్వాసం
క్షణం కూడా అలసిపోకుండా
నిండుజీవితానికి భరోసానిచ్చే కల్పవృక్షం
కళ్లది
ముందుచూపున్న అదృష్టం
రోజూ కొత్త ప్రపంచాన్ని చూపిస్తూ
విశ్వరూపదర్శనాన్ని చేయించే విహంగం
చెవులది
అంతుబట్టని రహస్యనేత్రం
సకల సమస్యలను పట్టిచూపిస్తూ
రచ్చబండతో నాన్చే ఊసులదండం
మెదడుది
అనేక ఆలోచనల భావాంకురం
చైతన్యవంతంగా అడుగులు వేయిస్తూ
జ్ఞానశిఖరమై వెలుగొందే శాంతికపోతం
హృదయానిది
సున్నితమైన మమతల మాగాణం
ఎన్నిసార్లు గాయాలు తగిలినా
మౌనంగా ఉండిపోయే దుఃఖసముద్రం
నోరుది
అదుపులేని అనంతప్రవాహం
ఎప్పుడూ గలగల మాట్లాడుతూనే
పదుగురిని కలిపే సామాజికవాహికం
చిరునవ్వుది
ప్రేమను పంచే మంత్రదండం
చికాకులన్నింటిని పటాపంచలు చేస్తూనే
స్నేహపరిమళాలను పంచే పూలవర్షం
నాలుకది
అనంతరుచుల సంగమం
రోజుకొక కొత్తరుచులను ఆస్వాదిస్తూనే
షడ్రుచుల జీవితాన్ని పంచే జిహ్వానందం
కన్నీళ్లది
నిత్యం ఒంటరిపోరాటం
గాయపడుతూ మౌనంగా రోదిస్తూనే
ఎదను గాయపరిచే కందిరీగవైనం
మాటది
నిలకడలేని ప్రపంచం
ఎప్పుడూ పదుగురిలో నానుతూనే
చిన్ని ప్రపంచాన్ని సృష్టించే దశావతారం

- డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్

ముస్లిం కుటుంబాల జీవన చిత్రం 'టోపీ జబ్బార్'

రాయలసీమ రతనాల సీమ మాత్రమే కాదు సాహిత్య సీమ కూడా. కవిత్వం, కథ, నవల, విమర్శ ఇలా ఏదైనా సరే తనదైన శైలితో తెలుగు సాహిత్య చరిత్రలో తనకంటూ ఒక విశిష్టమైన పేరును తెచ్చుకుంది. ఎందరో పద్యకవులు రాయలసీమ నుండి తమ ప్రతిభను తెలుగు సాహిత్యలోకానికి అందించారు. సాహిత్యప్రక్రియ ఏదైనా సరే రాయలసీమకి ప్రత్యేక గొంతు ఉన్నది. అందులో భాగంగానే రాయలసీమ కథ అనగానే సింగమనేని గారు , కేతు విశ్వనాథ్ రెడ్డిగారు, సతా య్గ్ని గారు ఇలా ఎందరో నాటి కథకులు రాయలసీమ జీవితాలను కథలుగా మనకు అందించారు. రాయలసీమ మాండలికంలో కథలు రాసి తెలుగు సాహిత్యంలో రాయలసీమ కథకు పట్టం కట్టారు. అదే వరుసలో కథను ఇంకా తాజాగా పెట్టడానికి ప్రయత్నం చేస్తున్న యువకథకులు వేంపల్లి గంగాధర్‌గారు. వేంపల్లి షరీఫ్‌గారు రాయలసీమకు మాణిక్యాలనే చెప్పాలి. వేంపల్లి షరీఫ్ గారు ముస్లిం జీవితాలను కథలుగా రాయడంలో తనదైన మార్క్‌ను సంపాదించుకున్నారు. జుమ్మా కథల సంపుటితో కేంద్ర సాహిత్య యువపురస్కారం పొంది వెలుగులోకి వచ్చిన ఈ కథకుడు తాజాగా టోపీ జబ్బార్ కథా సంపుటిని సాహిత్యలోకానికి అందించారు.

కథకు సహజత్వం చాలా అవసరం, కొన్నిసార్లు వాక్యాలను సింబాలిక్‌గా చెప్పాలి. మరికొన్ని సార్లు రీడర్ ముంగిట్లోకి సమస్యను,

పరిష్కారాన్ని వదిలేయాలి. చక్కని మాటలతో, కథనాలతో ఆకట్టుకోవాలి. మనం ఏ ఎమోషన్‌లో కథ రాశామో అదే ఎమోషన్ రీడర్ ఫీల్ అయ్యాడా లేదా అనేది చాలా ముఖ్యం. కథకు కథనం చాలా బలాన్నిస్తుంది. కథనం ఆకట్టుకునేలా రాయడంలో షరీఫ్ గారు దిట్ట. నేను ఎక్కువగా కథలను పరిశీలన చేసినప్పుడు మన తెలుగు సాహిత్యంలో కుటుంబం, అనుబంధాలు, డ్రామా ఇలాంటి కథలే ఎక్కువగా కనిపించాయి. వాటిని దాటిపోయి సింబాలిక్ కథలు కూడా మేము రాయగలము. కొత్త కథాంశాలను కూడా స్వీకరించి సాహిత్యలోకానికి రాయలసీమ కథ వైవిధ్యాన్ని పరిచయం చేయగలము అని నిరూపించిన కథకుడు వేంపల్లి షరీఫ్.

ఒంటిచేయి కథ చివరి వరకు ఆకట్టుకునే కథనంతో కథ రాసి స్నేహితుడి, క్షమాపణ విలువను తెలియచేసిన కథ. జీవితంలో మనం ఎన్నో తప్పులు చేస్తూ ఉంటాము. కొన్నిసార్లు టెన్షన్‌లోనో ఉన్నప్పుడు మనవారిపై గట్టిగ అరవడం, కొట్టడం కూడా చేస్తాము. అందుకు వారెంత బాధపడి ఉంటారో ఆలోచించాలి. జీవితంలో మనకు కావలసిన వారి మనసును గాయపరచకూడదు. మనకు తెలియని వారే మనల్ని ఏదైనా అంటే తట్టుకోలేము. మరి మనవారే మనల్ని అపార్థం చేసుకుంటే ఆ బాధ ఎలా ఉంటుందో తెలిపే కథ ఇది.

సాహిత్యంలో ఏదైనా రాయాలంటే అనుభవించాలి, గమనించి ఉండాలి. అప్పుడే సాహిత్యంలో సహజత్వం ఉట్టిపడుతుంది. షరీఫ్‌గారి కథల్లోని పాత్రలకు ఆయన రాసే మాటలు గమనిస్తే రాయలసీమ యాస, రాయలసీమ ముస్లింలు మాట్లాడే పదాలు వాడటం వల్ల కథకు కొత్తదనం వచ్చింది. ముస్లిం కుటుంబాలలో జరిగే పరిణామాలను వారిపై జరిగే వివక్ష గురించి రాయడంలో షరీఫ్‌ది అందేవేసిన చేయి.

దారి తప్పిన కల కథలో రాయలసీమ కరువును చిత్రించడంతో పాటు, మైనారిటీ బీదరికం, ముస్లిం యువతి పడిన వేదన కనపడుతుంది. కులాంతర వివాహాలను ఎక్కువగా ముస్లిం మతం ఇష్టపడదు. అందుకు కారణం చైతన్యం లేకపోవడమని నా వ్యక్తిగత అభిప్రాయం. మొత్తం మీద మనిషి అక్షరం వైపు ఉంటేనే కాస్త మార్పును అంగీకరించగలరేమో!

ముస్లిం పద్ధతులు చాలావరకు వేరే మతాలతో పోల్చుకుంటే పూర్తి వ్యతిరేకంగా ఉంటాయి. వారి జీవనశైలి, ఆలోచన ధోరణి, ఇక ముస్లిం బీద కుటుంబాలు అయితే మరీ దారుణం. ముఖ్యంగా మహిళల విషయంలో స్వేచ్ఛను ఎవరో లాగేసుకున్నారు అనిపిస్తుంది.

టోపీ జబ్బార్ కథను పరిశీలిస్తే జబ్బార్ ఎంతో పవిత్రంగా పెట్టుకునే టోపీ గురించి సాగిన కథ కానీ ఇందులో జబ్బార్ 'ఇది పవిత్రమైన దేవుడి టోపీ' అనే వాడుక ఉన్నది. ఒక వస్తువుకు పవిత్రత అంటగట్టడం నాకు వ్యక్తిగతంగా అసలు ఇష్టం ఉండదు. పవిత్రత అనేది మనసుకు సంబంధించినది అని భావిస్తాను. ఇక్కడ ముస్లింలు మాత్రమే కాదు అన్ని కులాల్లో కొన్ని వస్తువులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చారేమో అనిపిస్తుంది. నిజానికి అలా ఇవ్వకపోతే దాని విలువ తగ్గిపోతుందని అలా చేశారేమో! ఇలా చాలా మూఢనమ్మకాలతో బ్రతికే కుటుంబాలు నేటికి అన్ని వర్గాల్లో కనపడుతున్నారు. మన దగ్గర ఎన్ని పవిత్రమైన వస్తువులు ఉన్నప్పటికీ మనసు పవిత్రంగా లేకపోతే ప్రయోజనం ఉండదు.

తెలుగు నువ్వు చాలా స్పష్టంగా మాట్లాడుతున్నావే! ఎలా వస్తుంది నీకు ఇలాంటి మాటలు ముస్లిం కుటుంబాలకు కొత్తేమీ కాదు. ఏదో ముస్లింలు వేరే రాష్ట్రంలో ఉన్నారు అన్నట్లు చూస్తూ ఉంటారు. భాషకు కులాన్ని, మతాన్ని అంటగట్టిన సమాజాన్ని చూస్తే జాలేస్తుంది. ఏదైనా మనం నేర్చుకోవాలనుకుంటే నేర్చుకోవచ్చు. దానికి కులం, మతం అడ్డుగా ఎందుకు ఉండాలి. ఏ విషయంలోనైనా కులాలు మూఢనమ్మకాలను, మూడాచారాలను, గుడ్డి విశ్వాసాలను, నూరిపోస్తే అది వందకు వేయి శాతం తప్పే. భాషకు కులం, మతం లేదు. ఉండదని అందరూ తెలుసుకుంటే మంచిది.

టోపీజబ్బార్
కథను పరిశీలిస్తే జబ్బార్ ఎంతో పవిత్రంగా పెట్టుకునే టోపీ గురించి సాగిన కథ కానీ ఇందులో జబ్బార్ 'ఇది పవిత్రమైన దేవుడి టోపీ' అనే వాడుక ఉన్నది. ఒక వస్తువుకు పవిత్రత అంటగట్టడం నాకు వ్యక్తిగతంగా అసలు ఇష్టం ఉండదు. పవిత్రత అనేది మనసుకు సంబంధించినది అని భావిస్తాను. ఇక్కడ ముస్లింలు మాత్రమే కాదు అన్ని కులాల్లో కొన్ని వస్తువులకు ఎక్కువగా ప్రాధాన్యత ఇచ్చారేమో అనిపిస్తుంది. నిజానికి అలా ఇవ్వకపోతే దాని విలువ తగ్గిపోతుందని అలా చేశారేమో! ఇలా చాలా మూఢనమ్మకాలతో బ్రతికే కుటుంబాలు నేటికి అన్ని వర్గాల్లో కనపడుతున్నారు. మన దగ్గర ఎన్ని పవిత్రమైన వస్తువులు ఉన్నప్పటికీ మనసు పవిత్రంగా లేకపోతే ప్రయోజనం ఉండదు. తెలుగు నువ్వు చాలా స్పష్టంగా మాట్లాడుతున్నావే! ఎలా వస్తుంది నీకు ఇలాంటి మాటలు ముస్లిం కుటుంబాలకు కొత్తేమీ కాదు. ఏదో ముస్లింలు వేరే రాష్ట్రంలో ఉన్నారు అన్నట్లు చూస్తూ ఉంటారు. భాషకు కులాన్ని, మతాన్ని అంటగట్టిన సమాజాన్ని చూస్తే జాలేస్తుంది. ఏదైనా మనం నేర్చుకోవాలనుకుంటే నేర్చుకోవచ్చు. దానికి కులం, మతం అడ్డుగా ఎందుకు ఉండాలి. ఏ విషయంలోనైనా కులాలు మూఢనమ్మకాలను, మూడాచారాలను, గుడ్డి విశ్వాసాలను, నూరిపోస్తే అది వందకు వేయి శాతం తప్పే. భాషకు కులం, మతం లేదు. ఉండదని అందరూ తెలుసుకుంటే మంచిది.

మొన్ననే పిల్లల పేర్ల విషయంలో నేనొక కథ రాశాను. అసలు పేరుకి కులం, మతం ఏమిటి అనేది నా వాదన అబ్దుల్, రఫీ, షఫీ ఇవన్నీ ముస్లిం పేర్లు. రాము, కృష్ణ ఇవి హిందూ పేర్లు . సరే, ఇవన్నీ ఎందుకు మనం అలా ఎందుకు పెట్టుకుంటున్నామో మనకు తెలుసు మరి అభంశుభం తెలియని పిల్లలకు ఎలా తెలుస్తుంది. అందుకే పేర్ల విషయంలో ముఖ్యంగా పిల్లల విషయంలో చిన్నప్పటి నుండే కులాల వారిగా మతాల వారిగా విడదీయకండి. వారికి ఇష్టం ఉన్న పేరు పెట్టుకోవడానికి స్వేచ్ఛను ఇవ్వాలి.

అమ్మ బొమ్మ అనే కథలో చిన్న పిల్లవాడికి వచ్చిన సందేహంతో రచయిత కథను రాస్తారు. తెలుగు పుస్తకంలో 'అ' అంటే అమ్మ అని ఉండేది. అందులో అమ్మ బొట్టు పెట్టుకుని ఉంటుంది. మరి మన అమ్మ బొట్టు ఎందుకు పెట్టుకోలేదనే సందేహం పిల్లాడిది. నిమే కదా ఆ అమ్మ హిందూ అమ్మ అని మనం చెప్పాల్సిందేనా! అమ్మకు కులం, మతం ఉంటుంది అంటారా? ఇలాంటి విషయాల్లో మార్పు తప్పనిసరిగా రావాల్సిందే. ఇలాంటి కొత్తకొత్త అంశాలతో రాసిన పుస్తకమే టోపీ జబ్బార్ ప్రతి కథ ఆలోచింపచేస్తుంది. సెటైర్, బాధ, కోపం, ఆవేశం, చిన్ని ఆనందం, ఉక్రోషం, అసహనం, ఆరాధనాభావం, అవమానం, అనుమానం, విశ్వాసం గుడ్డినమ్మకం ఇలా ఎన్నో రకాల అనుభూతుల సమ్మేళనం ఈ టోపీ జబ్బార్.

- జెబి చరణ్

సాహిత్య సమాచారం

సంచిక - సాహితీ ప్రచురణలు వెలువరించే కథల సంకలనం కోసం 'క్రీడ' కేంద్ర బిందువుగా ఉన్న కథలకు ఆహ్వానం

ఇంతకు ముందు రైలు కథలు, దేశభక్తి కథలు, తెలుగు కథల్లో మహాత్మాగాంధీ కథల సంకలనం తరువాత కస్తూరి మురళీకృష్ణ, కోడీహళ్లి మురళీమోహన్ సంపాదకులుగా, సంచిక-సాహితీ ప్రచురణలు వెలువరించబోతున్న నాలుగవ కథల సంకలనం ఇది.

క్రీడలు కేంద్ర బిందువుగా ఉన్న కథలు మీకు తెలిసినవి వివరాలు పంపితే ఆ కథలను సంకలనంలో ప్రచురణకు పరిశీలిస్తాం. అలాగే మీరు రాసిన కథలుంటే అవి ప్రచురితమైనవైనా, అముద్రితాలైనా పంపితే వాటిని ప్రచురణకు పరిశీలిస్తాం. అముద్రిత కథలను సంచిక వెబ్ పత్రికలో ప్రచురిస్తాం. ఒకవేళ ఈ సంకలనం కోసం ప్రత్యేక కథ రాసి పంపితే, వాటినీ పరిశీలిస్తాం. ఒకవేళ ఆ కథ మేం అనుకున్న పరిధిలో ఇమడకపోతే, దాన్ని సంచిక పత్రికలో ప్రచురిస్తాం. కథను పరిశీలనకు పంపటమే వాటి ప్రచురణకు అనుమతిగా భావిస్తాం.

కథలు పంపవలసిన ఆఖరు తేదీ- మార్చి 10, 2019

కథలను మెయిల్ ద్వారా అయితే kmkp2025@gmail.com కు, వాట్స్ ఆప్ ద్వారా అయితే. 9849617392కు, కొరియర్ / పోస్ట్ ద్వారా అయితే, ప్లాట్ నం. 32, H.NO8-48, రఘురాంనగర్ కాలనీ, ఆదిత్య హాస్పిటల్ లేన్, దమ్మాయిగూడ, హైదరాబాద్ -83కు పంపించండి.

రచనలకు ఆహ్వానం

ప్రాచీన, ఆధునిక సాహిత్యరీతులు, విశ్లేషణలు, పరిశోధనలు, విమర్శలు,కవితలు, సాహితీవేత్తల పరిచయాలు, సమకాలిక అంశాలు, ఇతర సాహితీ వ్యాసాలు 'సాహితి' శీర్షికకు పంపవచ్చు. రచనలు క్లుప్తంగా , వ్యావహారిక భాషలో ఉండాలి.

చిరునామా:ఎడిటర్, వార్త దినపత్రిక, 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

ఇ మెయిల్: features@vaartha.com

పెట్రో కెమికల్స్ రంగంలోకి అదానీ గ్రూప్



అహ్మదాబాద్, జనవరి 20: గౌతమ్ అదాని ఆధ్వర్యంలోని అదానీ గ్రూప్ జర్మనీకి చెందిన బిఎఎస్ఎఫ్ కార్పొరేషన్‌తో కలిసి పెట్రోకెమికల్స్ రంగంలోకి ప్రవేశించనున్న దని ఆ గ్రూప్‌కు చెందిన ముగ్గురు ఉన్నతాధికారులు తెలియ జేశారు. గుజరాత్ లోని కచ్ జిల్లాలో ముద్రా వద్ద అదానీ గ్రూప్ ఏర్పాటుచేసిన ప్రత్యేక ఎకనామిక్ జోన్‌లో బిఎఎస్ఎఫ్ అదానీ గ్రూప్‌కు చెందిన ఒక కంపెనీ సంయుక్తంగా ఒక ప్రాజెక్టును ఏర్పాటు చేయనున్నది. ఈ ప్రాజెక్టు వ్యయం 15,000 కోట్ల నుంచి 16,000 కోట్ల వరకు ఉండవచ్చునని ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించారు. గుజరాత్ గ్లోబల్ సమ్మిట్ రూపకల్పన కర్త ప్రధాని మోడీ గుజరాత్‌లో పెట్టుబడులు ప్రోత్సహించేందుకు జనవరి 18నుంచి 20 వరకు ఐదు దేశాలకు చెందిన 20వేల మంది జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు పాల్గొని వివిధ ప్రాజెక్టులపై చర్చలు జరిపి నిర్ణయాలు ప్రకటిస్తారు. ఏడాది విడిచి ఏడాది ఆ సమావేశం జరుగుతుంది.

అదానీ గ్రూప్ ప్రారంభించబోయే పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులో మేజారిటీ వాటా బిఎఎస్ఎఫ్ తీసుకుంటుందని మైనార్టీ వాటా అదానీ గ్రూప్‌కు వుంటుందని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు. ఈ ఏర్పాటుచేయబోయే పెట్రో కాంప్లెక్స్‌లో ప్రోపలిన్‌కు సంబంధించి యాక్రలిక్ వ్యాల్యూచైర్ సీ3వ్యాల్యు చైన్ సంబంధించిన పెట్రోలియం ఉత్పత్తులు వుంటాయి. బిఎఎస్ఎఫ్ ప్రతినిధి మాట్లాడుతూ మిగతా వివరాలు తెలియజేయలేమని అన్నారు. పెట్రోకెమికల్స్ కాంప్లెక్స్ ఏర్పాటుచేయడానికి విద్యుత్ బాగా ఖర్చు అవుతుంది. అదానీ గ్రూప్‌కు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ సౌరవిద్యుత్‌లో దేశంలోనే అతి పెద్ద ప్రాజెక్టు. అందువల్ల ఈ ప్రాజెక్టు నిర్వహణ అదానీ గ్రూప్‌కు పెద్ద కష్టం కాదు. అంతేకాకుండా ఆదానీ పవర్‌కు ముంద్రా వద్ద అదానీ థర్మల్ పవర్ ప్రాజెక్టు. ఇక బిఎఎస్ఎఫ్ విషయానికి వస్తే కెమికల్స్, పెట్రోకెమికల్స్ రంగంలో ప్రపంచంలోనే మార్కెట్ లీడర్‌గా వుంది. అందువల్ల ఇటు అదానీ గ్రూప్‌కు గానీ, అటూ బిఎఎస్ఎఫ్‌కు గాని ఈ ప్రాజెక్టు నిర్వహణ తేలికగా సాధ్యమవుతుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇటీవల జాంనగర్ వద్ద ఒక పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను గుజరాత్‌లో ఏర్పాటు చేసింది. రష్యాకు చెందిన విద్యుత్ సంస్థ రాస్‌నెఫ్ట్ నయారా ఎనర్జీ సహకారంతో ఒక పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పటుచేసి దాని సామర్థ్యాన్ని 20మిలియన్ టన్నుల నుంచి 46 మెట్రిక్ టన్నుల వరకు పెంచాలని నిర్ణయించుకుంది. ఎస్సార్ ఆయిల్ పేరుతో ఈ కాంపెక్స్ ఏర్పాటు అయ్యే అవకాశం వుంది. గుజరాత్‌లో జరగబోయే వైబ్రెంట్ సదస్సులో దీని ఏర్పాటుకు సంబంధించిన ఒక ప్రకటన కూడా వెలువడవచ్చు. ఇక ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఓఎన్‌జిసి పెట్రో అడిషన్స్ లిమిటెడ్ గుజరాత్‌లో దహేజ్ వద్ద ఒక పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటుచేసింది. ఈ కాంప్లెక్స్‌లో ఫీడ్‌క్రాకర్ యూనిట్‌ను, ఇథిలిన్ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. మొత్తం మీద పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లు గుజరాత్‌లో బాగా పెరుగుతున్నాయి.

తుది దశలో నవీ ముంబై విమానాశ్రయ నిర్మాణం

ముంబై,జనవరి 20: ముంబై వాసులు ఎంతో కాలంగా ఎదిరిచూస్తున్న నవీ ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే సంవత్సరం నుంచి ప్రారంభమయ్యే అవకాశం వుంది. ఇది ముంబైలో ఏర్పాటుచేసి రెండవ అంతర్జాతీయ విమానాశ్రయం. మొదటి విమానాశ్రయం చత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కొత్త విమానాశ్రయం వచ్చే సంవత్సరం మధ్యలో ప్రారంభంకావచ్చునని ముఖ్యమంత్రి దేవేందర్ పడ్నవీస్ తెలియజేశారు. ఈ విమానాశ్రయాన్ని ఉల్వేకోపర్, పన్‌వేల్ రోడ్ మధ్య నిర్మిస్తున్నారు. రాష్ట్రంలో మొత్తం 9విమానాశ్రయాలు నిర్మాణంలో వున్నాయని ముఖ్యమంత్రి తెలియజేశారు. నవీ ముంబై విమానాశ్రయం కాకుండా పుణె విమానాశ్రాయాన్ని కూడా విస్తరిస్తున్నారని అయన చెప్పారు. అదే విధంగా నాగపూర్ విమానాశ్రయాన్ని అప్‌గ్రేడ్ చేస్తున్నామని అంత ర్జాతీయ విమానాలు నడిపేందుకు వీలుగా రూపొందిస్తున్నామని ఆయన అన్నారు. ముంబైలోని తయారవుతున్న రెండవ విమానాశ్రయానికి 16,700 కోట్లు ఖర్చు అవుతున్నట్లు ఆయన చెప్పారు. వివిధ కారణాల దృష్ట్యా ఈ ప్రాజెక్టు అమలులో జాప్యం జరిగిందని సిడ్‌కో జివికె గ్రూప్ కూడా ఈ ఆలస్యానికి కారణమని అయన అన్నారు. అయితే సమస్యలన్నీ ఇపుడు పరిష్కారమయ్యాని, రెండు రన్‌వేలు వుంటాయని, గంటకి 80విమానాలు రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం జరుగుతుందని చెప్పారు. చత్రపతి శివాజీ ఏయిర్‌పోర్ట్ ఇపుడు బాగా కిక్కిరిసిపోతున్నదని ఇక్కడ రోజుకు 900 విమానాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ఒకే రన్‌వేతో చాలా బిజీగా వుండే విమానాశ్రయం అని ఆయన అన్నారు. నవీ ముంబైలో కొత్త విమానాశ్రయం ప్రారంభమయితే రష్ కొంత తగ్గుతుందని అయన చెప్పారు. జూన్, జులైలో బహుశ విమాన రాకపోకలు ప్రారంభం కావొచ్చని అన్నారు.



బులియన్ ధరలు

	20 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32930	32320
22 క్యారెట్లు (10గ్రా)99.5	31050	30440
వెండి .999 (కేజి)	42668	41528
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	32910	32300
22 క్యారెట్లు (10గ్రా)99.5	31030	30420
వెండి .999 (కేజి)	42679	41534
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42685	41522
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	32940	32340
22 క్యారెట్లు (10గ్రా)	31060	30460
వెండి (కేజి)	42675	41537
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	31980	32330
22 క్యారెట్లు (10గ్రా)99.5	30100	30450
వెండి .999 (కేజి)	42668	41528
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	32900	32330
22 క్యారెట్లు	31020	30450
వెండి బార్ (కేజి)	42668	41528

గుడ్ల ధరలు


Ph:040-23234068

వందకు, రూ.లలో	Rs.per 100 eggs	
హైదరాబాద్ నెక్ రేట్లు (21 - 1 - 2019)	433	Hyderabad NECC RATES
(రిటైల్ ధర రూ.4.95	(Retail Price Rs.4.95)	
విజయవాడ	435	Vijayawada
గోదావరి	435	Godavari
విశాఖపట్నం	435	Visakha
వరంగల్	435	Warangal
చిత్తూరు	443	Chittoor
చెన్నై	450	Chennai
ముంబయి	483	Mumbai
న్యూఢిల్లీ	460	New Delhi
కోల్‌కతా	474	Kolkata
బెంగళూరు	445	Bangalore
నమక్కల్	435	Namakkal

పెరుగుతున్న క్రూడ్ ఆయిల్ ధరలు

వాణిజ్య యుద్ధం విరమణకు సూచన?


బీజింగ్,జనవరి 20: ముగిసిన సంవత్సరం చమురు ధరలు యెధేచ్ఛగా పతనమవ్వడంతో ప్రపంచ ఆర్థిక పరిస్థితి డోలాయమానంలో పడింది. చైనా, అమెరికా దేశాల మధ్య వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థికవ్యవస్థను కుదిపివేసింది. అయితే ఇప్పుడిప్పుడే ఆ రెండు సమస్యలు క్రమంగా పరిష్కారమవుతున్నట్లు కనిపిస్తున్నది. చమురు ధరలు గతనెలాఖరు నుంచి పెరగడం ప్రారంభిచాయి. జనవరి మధ్యవారానికి 18శాతం పెరుగుదల కనిపించింది. చైనా దేశం వాణిజ్యయుద్ధాన్ని సమసిపోయేలా చేసేందుకు చర్యలు గైకొంటున్నామని ఒక ట్రిలియన్ డాలర్ విలువచేసే చమురును కొనుగోలు చేయబోతున్నామని ప్రకటించింది. ఈ ప్రకటనతో న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో హర్షామోదాలు వ్యక్తమయ్యాయి. అమెరికా వస్తువులను 6 సంవత్సరాల పాటు కొనుగోలుచేయరాదని చైనా పెట్టుకున్న ఆంక్షలకు స్వస్థిపలుకుతూ ఆర్థికాభివృద్ధికి అమెరికాతో వాణిజ్య సంబంధాలు మెరుగుపరుచుకోవడానికి చర్యలు గైకొంటున్నామని చైనా చేసిన ప్రకటనల పట్ల హర్షం వ్యక్తమయ్యింది. గత 10నెలల కాలంలో అమెరికా వస్తుఉత్పత్తి కూడా బాగా పెరిగింది. దీనివల్ల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని ఉభయ దేశాలు అభిప్రాయపడుతున్నాయి. సన్నగిల్లిపోతున్న ఆర్థిక సంబంధాలు మెరుగుపరుచుకోవడం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ఆరోగ్యకర దిశలో



నడిపిస్తాయి. జనవరి నెలల్లో పెట్రోల్ ధరలు 12శాతం వరకు పెరగడం, ఒపెక్ దేశాలకు ఒక శుభవార్తగా పరిణమించింది. ఒపెక్ దేశాలు కూడా చమురు ఉత్పత్తులను తగ్గించుకోని డిమాండ్‌కు తగ్గట్లు మాత్రమే విడుదల చేయాలని, ఓవర్ సప్లైకు స్వస్తిపలికి ధరలను స్థిరీకరించాలని నిర్ణయం గైకొన్నాయి. అమెరికాలో ఆయిల్ ఉత్పత్తి తగ్గించినట్లు గత 3 సంవత్సరాలలో ఎన్నడూ లభించనంత లాభాలు ఇపుడు సమకూరినట్లు వెల్లడించాయి. న్యూయార్క్ మర్కెంటైల్ ఎక్స్ఛేంజ్‌లో క్రూడ్ ఆయిల్ బ్యారల్‌కు 1.73డాలర్లు పెరిగి 53.8కి చేరినట్లు వార్తలు వచ్చాయి. అదే విధంగా లండన్‌స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో కూడా పెరుగుదల కనిపించింది. ఫూచర్స్ ట్రేడింగ్ కూడా పెరుగుదలను సూచిస్తున్నది. ఈ సంవత్సరం క్రూడ్‌కు డిమాండ్ బాగా పెరగగలదని, గిట్టుబాటు ధర కూడా లభించగలదని వాణిజ్య వర్గాలు పేర్కొన్నాయి. ఒపెక్ దేశాలు చమురు ఉత్పత్తులను తగ్గించి, రేట్లు పెరిగేలా చర్యలు గైకొంటున్నట్లు ఆ గ్రూప్ ప్రతినిది తెలియజేశారు. రోజుకు 7.51వేల బ్యారల్స్ క్రూడ్‌ను ఉత్పత్తిలో తగ్గిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇంత పెద్దమొత్తంలో ఉత్పత్తిపై కొత విదించడం ఇదే ప్రథమం. ఇపుడు ప్రారంభమైన క్రూడ్‌ధరల పెరుగుదల ఏప్రిల్ వరకు కొనసాగుతుందని ఈలోగా అమెరికా,చైనాలో తమ వైఖరిని మరింత సడలిస్తాయని భావిస్తున్నారు.

రిలయన్స్ లాభాలు కొనసాగుతాయా?

ముంబై,జనవరి 20: నిఫ్టీ500 ఇండెక్స్ 6 శాతం తగ్గినా,రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్ల ధర మాత్రం 22శాతం పెరిగింది. రిఫైనింగ్ మార్జిన్‌లో తగ్గి పెట్రోకెమికల్స్ వ్యాపారానికి బదిలి అయిన ఈ పెరుగుదల నమొదైంది. ఇపుడు రిలయన్స్ జియో ఇన్ఫోకం లిమిటెడ్, రిలయన్స్ రిటైల్ విభాగాలు క్రమంగా మార్జిన్‌లు పుంజుకుంటున్నాయి. అంటే రిలయన్స్ ఇండస్ట్రీ షేర్ల పెరుగుదల రిఫైనింగ్ మార్జిన్‌లు పెట్రోకెమికల్ వ్యాపారంలో లాభాలపై ఇక ముందు ఆదారపడనున్నదన్న మాట. రిలయన్స్ ఇండస్ట్రీస్ మూడవ త్రైమాసిక ఫలితాలను పరిశీలిస్తే రిఫైనింగ్, పెట్రోకెమికల్స్ విభాగాల్లో లాభాలు తగ్గినట్లు స్పష్టమవుతున్నది. ఒకశాతం తగ్గుదల కనిపిస్తున్నది. భవిష్యత్తులో రిలయన్స్ ఇండస్ట్రీ షేర్ పెరుగుదల మార్కెట్టు ఆశించినంత వుంటుందా అన్నది ఇప్పటి ప్రశ్న! గ్రూప్ కంపెనీలు అన్ని లాభాల్లోనే వున్నా కొన్ని విభాగాలు ఆశించిన మేరకు పెరగలేదు. టెలీకం బిజినెస్‌లో వ్యాపారం గణనీయంగా వుంది. 12శాతం ఆదాయం పెరిగనట్టు నమోదుఅయ్యింది. అయితే రిలయన్స్ జియో 3వత్రైమాసికంలో ఆదాయం తగ్గింది. ఈ రకంగా రిఫైనింగ్ లాభాలు తగ్గుముఖం పట్టడం,రిలయన్స్ షేర్ పెరుగుదల పై ప్రశ్నార్థకాన్ని నమోదుచేస్తున్నది. ఇదిలా వుండగా ఇ-కామర్స్‌లోకి అడుగుపెడుతన్నట్లు ముఖేష్ అంబానీ ఒక ప్రకటన చేశారు. త్వరలోనే జియో రిలయన్స్ రిటైల్ కలిసి సరికొత్త ఇ-కామర్స్ ప్లాట్‌ఫాం ఏర్పాటు చేస్తామని శుక్రవారం మిక్కడ జరిగిన ఉజ్వల గుజరాత్ సదస్సులో రిలయన్స్



ఇండస్ట్రీస్ అధిపతి ముఖేష్ అంబానీ ప్రకటించారు. జియో, రిటైల్ కలిసి...ముందుగా గుజరాత్‌లోని 12లక్షల మంది రిటైలర్లు స్టోర్ యజమానుల కోసం ఈ ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫాంను తీసుకురానున్నట్లు ఆయన వివరించారు. తమ జియో స్టోర్లు, రిటైల్ నెట్‌వర్క్‌ను ఇందుకు ఉపయోగించుకుంటామని తెలిపారు. దేశీయ ఆన్‌లైన్ విపణిలో అమెరికా దిగ్గజం అమోజాన్ అనుబంధ అమెజాన్ ఇండియా, మరో దిగ్గజ సంస్థ వాల్‌మార్ట్ ఆధీనంలోని ఫ్లిప్‌కార్టుకు దీటుగా దేశీయంగా మరో అగ్రశ్రేణి సంస్థ ప్రవేశించినట్లవుతుంది. ప్రస్తుతం జియోకు 28కోట్ల మంది వినియోగదారులుండగా రిలయన్స్ రిటైల్ సంస్థకు దేశంలోని 6,500 నగరాలు, పట్టణాల్లో దాదాపు 10,000 విక్రయశాలలున్నాయి. జియో ఆప్‌లు, మొబైల్ ఫోన్ల ద్వారా విక్రయదార్లను అనుసంధానం చేస్తామని రిలయన్స్ రిటైల్ ఉన్నతాధికారి వి.సుబ్రమణియన్ ఫలితాల సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. గత నెలలో వెలువడిన కొత్త నిబంధనలు కూడా రిలయన్స్‌కు ఉపయోగకరంగా మారనున్నాయి. తాజా నిబంధనల ప్రకారం విదేశీ పెట్టుబడులు ఉన్న ఇ-కామర్స్ కంపెనీలు తమ వాటాదారులుకు చెందిన కంపెనీల ఉత్పత్తులను విక్రయించడానికి వీలుండదు. దీని వల్ల అమెజాన్ వాల్‌మార్ట్ ఫ్లిప్‌కార్ట్ కొనుగోలుదారుల కార్యకలాపాలపై ప్రభావం పడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో రిలయన్స్ వంటి స్థానిక కంపెనీకి ప్రయోజనాలు లభిస్తాయని తెలుస్తోంది. కాగా ఇ-కామర్స్ రంగంలోకి వచ్చే విషయాలను అంబానీ గత జులైలోనే ప్రకటించిన్పటికి ముందడుగు వేసే విషయంలో ఆచితూచి వ్యవహిరిస్తున్నట్లు తెలుస్తోంది.

ఆదాయం పన్ను రిఫండ్‌పై
సుప్రీంలో వొడాఫోన్ పిటీషన్

న్యూఢిల్లీ,జనవరి 20: వొడాఫోన్ కంపెనీ సుప్రీంకోర్టులో 2014-15 నుంచి 2017-18 వరకు గల సంవత్సరాలలో తాము కట్టిన ఆదాయపన్ను నుంచి రావలసిన 4,759 కోట్ల రిఫండ్‌ను త్వరిత గతిన ఇప్పించవలసిందిగా కోరుతూ దాఖలు చేసిన పిటీషన్‌ను విచారించడానికి నిర్ణయించింది. ఇద్దరూ న్యాయమూర్తుల ఆధ్వర్యంలోని బెంచ్ ఈ పటీషన్ పై స్పందిస్తూ నాలుగు వారాల్లోగా సమాదానం ఇవ్వవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. చాలా కాలంనుంచి తమ పిటీషన్ పెండింగ్‌లో వుందని అందువల్ల తొందరగా ఈ



సమస్యను పరిష్కరించవలసిందిగా కోరింది. ఆదాయ పన్ను శాఖకు రిఫండ్ విషయంలో పూర్తిఅధికారాలు ఉన్నాయని అయితే పెండింగ్‌లో ఏయైనా అంశాలు వున్నట్లయితే అవి స్క్రూటినీ చేసిన తరువాత ఉత్తర్వులు జారీ చేయవచ్చునని సుప్రీంకోర్టు పేర్కొంది. వొడాఫోన్ పిటీషన్‌పై సోమవారం విచారణ జరిగే అవకాశం వుంది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)	(Rs. Per Kg)	
ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్స్‌డ్	(Dressed)	99
విత్ స్కిన్	(with skin)	144
స్కిన్‌లెస్	(Skinless)	163

తెరకెక్కనున్న ఇన్ఫోసిస్ చరిత్ర



బెంగళూర్, జనవరి 20: చలనచిత్ర రంగంలో బయోపిక్‌ల సందడి నానాటికి పెరుగుతుంది. ప్రముఖ నటీ నటులు కథానాయకులు, రాజకీయవేత్తలు బయోపిక్‌లే కాకుండా ప్రముఖ పారిశ్రామిక వేత్తల బయోపిక్స్ కూడా వస్తున్నాయి. ఇప్పుడు సరికొత్తగా ఇన్ఫోసిస్ అదినేత ఎన్ఆర్ నారాయణమూర్తిపై ఒక చలన చిత్రాన్ని నిర్మించేందుకు ఒకరు ముందుకు వచ్చారు. ఈ ప్రాజెక్టుకు సంబందించి స్క్రిప్ట్ వర్క్ నడుస్తుంది. అయితే మసాలా చిత్రంలో లా ఇందులో పాటలు, డ్యాన్సులు వంటివి పెద్దగా వుండక పోవచ్చు.

ఎన్ఆర్.నారాయణ మూర్తి జీవిత కథను ప్రాతిపదికగా తీసుకొని ఫిల్మ్‌మేకర్ సంజయ్ త్రిపాఠి ఈ చలన చిత్రాన్ని నిర్మిం చేందుకు ముందుకు వచ్చారు. సుమారు 8నెలల క్రిందట సంజయ్‌త్రిపాఠి నారాయణమూర్తిని కలుసుకోని ఆయనపై తాను ఒక చలన చిత్రాన్ని నిర్మించనున్నట్లు చేప్పారు. ఆ తరు వాత త్రిపాఠి చాలా సార్లు ఈ ప్రాజెక్టుపై నారాయణమూర్తితో చర్చించారు. నారాయణ మూర్తిని కలుసుకోని త్రిపాఠి అనుమతి అడగగానే అయన చెప్పిన ఒకేఒక్క



విషయం "నిజాలను వక్రీకరించకండి సత్యాలను మాత్రమే స్వీకరించి స్క్రిప్ట్ సిద్దంచేసుకోండి". 8నెలలు గడిచిన తరువాత ఇపుడు ఆ చిత్రానికి ఒక రూపం వచ్చినట్లుగా తెలుస్తుంది. ఇన్ఫోసిస్ లిమిటెడ్‌కంపెనీని 1981లో నారాయణమూర్తి ప్రారంభించారు. ఆయన తన భార్య వద్ద 10వేల రూపాయలు అప్పుతీసుకోని కంపెనీని ప్రారంభించారు. ఇపుడు ఆ కంపెనీ కోట్లకు పడగెత్తింది. ఎంతో కష్టపడి ప్రారంభించి పెంచి పెద్దది చేసిన ఇన్ఫోసిస్ కంపెనీ నేడు అంతర్జాతీయ పెద్ద కంపెనీల్లో ఒకటి. గత అర్థిక సంవత్సరంలో ఇన్ఫోసిస్ ఆదాయం 10.94 బిలియన్ డాలర్లు. నారాయణమూర్తి మొత్తం ఆస్తి 2.3బిలియన్ అమెరికన్ డాలర్లు. నారాయణమూర్తిపై చలన చిత్రమే కాకుండా ఒక గ్రంథం కూడా వెలువడనుంది. తన జీవితంలో జరిగిన వివిధ పరిణామాలు, దశల గురించి ఈ పుస్తకంలో వివరంగా ఆయనే స్వయంగా రాసే అవకాశం వుంది. నారాయణమూర్తి తండ్రి ఒక సాధారణస్కూల్ మాస్టర్, కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్‌లో నారాయణమూర్తి పుట్టారు. కాన్పూర్ నుంచి ఐఐటి మాస్టర్ డిగ్రీచేశారు. అతరువాత ప్యాట్నీ కంప్యూటర్ సిస్టమ్స్‌లో సిస్టమ్ ప్రోగ్రామర్‌గా కొద్దికాలం పనిచేశారు. అ తరువాత తన 35 ఏటా పుణెలో ఇన్ఫోసిస్ కంపెనీని ప్రారంభించారు. 1981నుంచి 2002 వరకు ఆయన ఇన్ఫోసిస్‌కు చీఫ్ ఎక్జిగ్యూటీవ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ఆ తరువాత కంపెనీ చైర్మెన్‌గా 2011 వరకు వ్యవహరించారు. తాను పదవీ నుంచి వైదొలుగుతూ విశాల్ సిక్కాకు బాధ్యతలు అప్పగించారు. ఇపుడు నారాయణ మూర్తిపై నిర్మించబోయే చలన చిత్రంపై త్రిపాఠి 30పేజీల హిందీ స్క్రిప్ట్‌ను మూర్తికి పంపించారు. దాని ఇంగ్లీస్ వర్షన్ కూడా జతచేశారు. ఆ తరువాత పూర్తి స్క్రిప్ట్‌ను పంపిచే అవకాశం వుంది. పారిశ్రామిక వేతలపై చలన చిత్ర నిర్మాణం కొత్తకాదు. 2007లో మణిరత్నం నిర్మించిన గురు సినిమా ధీరూబాయ్ అంబానీ జీవిత ఆధారంగా నిర్మించింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధనేత అయిన అంబానీపై నిర్మించిన ఈ చిత్రం ఒక సంచలనాన్ని కల్గించింది. చిత్రాన్ని నిర్మిస్తున్న త్రిపాఠి 1990లో దూరదర్శన్‌లో టర్నింగ్ పాయింట్ అనే సైన్స్ కార్యక్రమాన్ని నిర్మించారు. 2013లో ఆయన గ్లబ్-60 పేరుతో ఒక హింది చిత్రాన్ని తీశారు. ఇన్ఫోసిస్‌లో నారాయణమూర్తికి 0.38శాతం వాటా వుంది. ఆయన భార్య సుధకు, కుమార్తే అక్షితకు, కుమారుడు రోహన్‌కు 3.07శాతం వాటాలు వున్నాయి. ఆ కుటుంబానికి వున్న మొత్తం వాటా 3.4శాతం మాత్రమే. నిర్మించబోయే చలన చిత్రం నారాయణమూర్తి హయాంలో సాగిన విజయ యాత్ర గురించే వుంటుందా? ఇపుడు కంపెనీ నడుపుతున్న విశాల్‌సిక్కా నేతృత్వంలో కంపెనీ గురించి కూడా వుంటుందా! స్పష్టంగా తెలియలేదు. నారాయణమూర్తి జీవితంలో ఏ ఘట్టాలను తెరకు ఎక్కిస్తారో అన్న విషయంపై కూడా స్పష్టత లేదు.



క్రికెట్ స్పెషలే...నాకదే ముఖ్యం కాదు : కోహ్లీ

న్యూఢిల్లీ: ప్రస్తుతం ప్రపంచ క్రికెట్‌లోని అత్యుత్తమ ఆటగాళ్లలో విరాట్ కోహ్లీ ఆట విషయంలో ఎంతో అంకితభావన్ని ప్రదర్శిస్తాడు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా గెలవడం మీదే ధ్యాస నిలుపుతాడు. గత కొన్నేళ్లుగా నిలకడ ఆడుతూ...శతకాల మీద శతకాలు బాదేస్తున్నాడు. దీంతో అత్యుత్తమ క్రికెటర్లలో కోహ్లీ ఒకడని మాజీలు ప్రశంసలు గుపి ్పస్తున్నారు. కోహ్లీ మాత్రం జీవితంలో క్రికెటే అత్యంత ముఖ్యమైందని...కాదని తేల్చి చెప్పాడు. ఇప్పటికే 64 సెంచరీలు సాధించాడు. సచిన్ శతకాల శతకం రికార్డు దిశగా దూసుకెళ్తున్న కోహ్లీ...రిటైర్మెంట్ గురించి స్పందించాడు. రిటైరయ్యాక కుటుంబానికి ప్రాధాన్యం ఇస్తానని చెప్పిన విరాట్...తిరిగి బ్యాట్ ముట్టుకోనని ఇప్పటికే స్పష్టం చేశాడు. క్రికెట్ మానేశాక కుటుంబానికి ప్రాధాన్యం ఇస్తా. నాకోసం, అనుష ్క కోసం, మాకుటుంబానికి టైం కేటాయిస్తాను. క్రికెట్ నా జీవితంలో భాగం. కానీ అన్ని వేళలా కుటుంబానికే నా ప్రాధాన్యం. జీవితం కంటే ఏదీ పెద్దది కాదని కోహ్లీ చెప్పుకొచ్చాడు. క్రికెట్‌ను సీరియస్‌గా తీసుకోకపోతే... .సరిపడా కమిట్‌మెంట్ లేదంటారు. ఆ మాటలను నేను నమ్మను. అన్నిటికంటే ముఖ్యమైంది జీవితం. జరిగేదేదో జరగనీయండి, ఎప్పుడూ మనం ఇంటికి తిరిగి రావాల్సిందే. కాబట్టి నా ప్రాధాన్యతం తప్పకుండా కుటుంబమే. క్రికెట్ నా జీవితంలో ఎంతో ముఖ్యమైన భాగం. కానీ జీవితంలో అదే అత్యంత ముఖ్యం మాత్రం కాదు. క్రికెట్ ఆడగలగడం అదృష్టం. కానీ ఏదో ఒక రోజు ముగింపు చెప్పాల్సిందే. నేను పూర్తిగా కుటుంబానికే ప్రాధాన్యమిస్తానేమోనని కోహ్లీ తన యాప్ ద్వారా వెల్లడించాడు.

కరణ్ జోహార్ బాధ్యత కూడా ఉంది:శ్రీశాంత్

న్యూఢిల్లీ: టీమిండియా క్రికెటర్లు హార్థిక్ పాండ్యా, కెఎల్ రాహుల్ వివాదంలో బాలీవుడ్ నిర్మాత కరణ్ జోహార్ బాధ్యత కూడా ఉందని మాజీ క్రికెటర్ శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. ఓ టివి ఛానెల్‌ఖు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీశాంత్ మాట్లాడుతూ 'ఒకవేళ షోకు హాజరైన వారు ఎక్కువ ఉత్సాహంతో ఉంటే....షో హోస్ట్ కరణ్‌కు ఏమైంది...? అని ప్రశ్నించాడు. వారు తప్పు మాట్లాడుతుంటే టివి హోస్ట్‌గా అడ్డుకోవాల్సిన బాధ్యత అతనిపై లేదా...? ఛానెల్ కోసం ఆ వ్యక్తి గురించి అవగాహన లేకుండా ఓ ప్రశ్న అడిగితే, వచ్చిన వారు పరిణితి చెందిన వ్యక్తులు కాకపోతే ఇతరులు బాధపడే వ్యాఖ్యలు చేయొచ్చు. దానికి వ్యాఖ్యాత బాధ్యత కూడా ఉంటుంది. అతను ఖచ్చితంగా





అడ్డుకోవాల్సింది. కాబట్ట ఈవివాదంలో కరణ్ కూడా పాండ్యా, రాహుల్‌లపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున ్న సందర్భంలో కూడా శ్రీశాంత్ మద్ధతు పలికాడు. వారు మాట్లాడింది తప్పేనని, కానీ దాన్ని ఇంత వివాదం చేయడం సరికాదని అభిప్రాయపడ్డాడు. జరిగింది తప్పే. వారు తప్పుగా మాట్లాడారు. ఇంతకంటే పెద్ద తప్పులు చేసిన వారు ఉన్నారు. వారు ఇప్పటికీ ఆడుతూనే ఉన్నారు. క్రికెట్ మాత్రమే కాదు ఇతర రంగాల్లోనూ ఉన్నారని శ్రీశాంత్ పేర్కొన్నాడు. 'కాఫీ విత్ కరణ్' టాక్ షోలో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాండ్యా, రాహుల్‌లు నిషేధం కారణంగా ఇప్పటికే ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌కు దూరమైన పాండ్యా, రాహుల్‌లు మళ్లీ ఎప్పుడు క్రికెట్‌లో అడుగు పెడతారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు ఈ టాక్‌షోపై విమర్శలు రావడంతో సంబందిత ఛానెల్ దాన్ని తొలగించింది.

ఇంగ్లాండ్ లయన్స్‌తో భారత్ ఎ జట్టు

న్యూఢిల్లీ: ఇంగ్లాండ్-ఏతో తలపడే భారత్-ఏ జట్టును బిసిసిఐ ప్రకటించింది. జనవరి 23 నుంచి ఐదు మ్యాచ్‌ల సిరీస్ జరగనుంది. ఇందులో భాగంగా తొలి మూడు వన్డేలకు, ఆ తర్వాత నాలుగు, ఐదు వన్డేలకు వేర్వేరుగా జట్లను ప్రకటించారు. ఈ జట్టుకు భారత టెస్టు వైస్ కెప్టెన్ అజింకా రహానెకు సారత్య బాధ్యతలు అప్పగించారు. జనవరి 29, 31న జరిగే చివరి రెండు వన్డేల్లో వికెట్ కీపర్ రిషబ్ పంత్ బరిలోకి దిగుతాడు. ఆ తర్వాత ఫిబ్రవరి 6 నుంచి జరిగే టీ20 సిరీస్‌కోసం న్యూజిలాండ్‌కు బయిలుదేరి వెళ్లనున్నాడు. హైదరాబాదీ హనుమ విహారి, శ్రేయాస్



అయ్యర్, శార్దూల్ ఠాకూర్, కృనాల్ ఫాండ్యాలు కూడా ఈ జట్టులో చోటు దక్కించుకున్నారు. చివరి రెండు మ్యాచ్‌లకు మహారాష్ట్ర బ్యాట్స్‌మెన్ అంకిత్ బావ్నే కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. ఫిబ్రవరి 7 నుంచి వాయనాడ్‌లో ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు నాలుగు రోజుల మ్యాచ్ కూడా జరగనున్నాయి.

తొలి మూడు వన్డేలకు జట్టు...

రహానె (కెప్టెన్), అన్మోల్ ప్రీత్, రితురాజ్, శ్రేయాస్, విహారి, అంకిత్ బావ్నే, ఇషాన్ కిషన్, కృనాల్ పాండ్యా, అక్షర్ పటేల్, మయాంక్ మర్కండే, జయంత్ యాదవ్, సిద్దార్థ్ కౌల్; శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, నవ్‌దీప్ సైనీ.

చివరి రెండు వన్డేలకు జట్టు...

అంకిత్ బావే ్న (కెప్టెన్), రితురాజ్, అనో ్మల్ ప్రీత్, రికీ భుయ్, సిద్దేశ్ లాడ్, హిమ్మత్ సింగ్, పంత్, దీపక్ హుడా, అక్షర్ పటేల్, రాహుల్ చాహర్, జయంత్ యాదవ్, నవ్‌దీప్ సైనీ, ఆవేశ్ ఖాన్, దీపక్ చాహర్, శార్దూల్.

ఆస్ట్రేలియా ఓపెన్‌లో సంచలనం...





షరపోవాపై ఆష్‌బార్టీ విజయం

సిడ్నీ: ఆస్ట్రేలియా ఓపెన్‌లో మరో సంచలనం నమోదైంది. మహిళల సింగిల్స్ విభాగంలో మాజీ ఛాంపియన్ మరియా షరపోవా (రష్యా) కత ముగిసింది. ఆదివారం జరిగిన ప్రీక్వార్టర్స్‌లో రష్యా టెన్నిస్ స్టార్ మరియా షరపోవా అనూహ్యంగా ఓటమి పాలైంది. షరపోవాపై 4-6, 6-1, 6-4 తేడాతో ఆస్ట్రేలియాకు చెందిన 22ఏళ్ల క్రికెటర్ కమ్ టెన్నిస్ స్టార్ ఆష్‌బార్టీ సంచలన విజయం నమోదు చేసింది. ఆదివారం మెల్‌బోర్న్ పార్క్ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో ఆష్ బార్టీ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఫలితంగా ఈగ్రాండ్‌స్లామ్ టోర్నీలో తొలిసారి ఆష్ బార్టీ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది. ఈ దశాబ్దంలో తొలిసారి ఆస్ట్రేలియన్ క్వార్టర్ ఫైనల్‌కు చేరిన తొలి ఆస్ట్రేలియన్ ప్లేయర్‌గా ఆమె రికార్డు సృష్టించారు. 2014లో టెన్నిస్‌కు విరామం ఇచ్చి అనూహ్యంగా క్రికెట్ ఆడిన ఆష్‌బార్టీ...మహిళల బిగ్‌బాష్‌లీగ్‌లో బ్రిస్బేన్ హీట్ జట్టుకు ప్రాతినిథ్యం ఇచ్చింది. టెన్నిస్ రాకెట్ వదిలి బ్యాట్ పట్టుకున్న ఈ యంగ్ లేడీ క్రికెట్‌లోనూ అదరగొట్టింది. లీగ్ అరంగేట్ర మ్యాచ్‌లోనే 29 బంతుల్లో 37 పరుగులు చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. అనంతరం మళ్లీ టెన్నిస్ రాకెట్ పట్టుకున్న ఆష్‌బార్టీ గతేడాదే కెరర్ బెస్ట్ 15వ ర్యాంకును సొంతం చేసుకుంది. ఇక తాజాగా ఐదు గ్రాండ్‌స్లామ్‌లు గెలిచిన టెన్నిస్ దిగ్గజం షరపోవాను మట్టికరిపించి ఔరా అనిపించింది. కెరీర్‌లో తొలి గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరింది.

కోహ్లీ రికార్డు బ్రేక్

పోర్ట్ ఎలిజిబెత్: పాకిస్తాన్‌తో జరిగిన తొలివన్డేలో దక్షిణాఫ్రికా ఓపెనర్ హాషీం ఆమ్లా (108బంతుల్లో 7ఫోర్లు, ఒక సిక్స్‌తో 108) చాన్నాళ్ల తర్వాత తనదైన స్థాయి ఇన్నింగ్స్‌ను ఆడాడు ఈ క్రమంలో ఆమ్లా టీమిండియా కెప్టెన్ కోహ్లీ రికార్డుని అధిగమించాడు. వన్డేల్లో వేగంగా 27 సెంచరీల మైలురాయిని అందుకున ్న ఆటగాడిగా నిలిచాడు. వన్డేల్లో 27 సెంచరీలు సాధించేందుకు గాను కోహ్లీకి 169 ఇన్నింగ్స్‌లు అవసరం కాగా, ఆమ్లా 167 ఇన్నింగ్స్‌ల్లోనే 27 సెంచరీలు చేయడం విశేషం. కోహ్లీ కంటే ముందు సచిన్ (254(పేరిట ఈరికార్డు ఉంది. 2017జనగరిలో ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆరికార్డుని బద్దలుకొట్టాడు. తాజాగా, ఇప్పుడు కోహ్లీ రికార్డుని ఆమ్లా అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో ఆమ్లా సెంచరీ సాధించడంతో దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 266 పరుగులు చేసింది. మరో ఓపెనర్ హెన్ డ్రిక్స్(45) ఫర్వాలేదనిపించాడు. ఆమ్లా, హెన్‌డ్రిక్స్ తొలి వికెట్‌కు 82 పరుగులు జోడించారు. హాఫీజ్ వేసిన ఇన్నింగ్స్ 48వ ఓవర్ చివరి బంతిని సిక్సర్‌గా మలిచి ఆమ్లా కెరీర్‌లో 27వ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అనంతరం 267 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ 49.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించింది. దీంతో ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్ 5 వికెట్ల తేడాతో గెలిచింది.



ఫెదరర్‌తో విరుష్క జోడీ.

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియా గడ్డపై ద్వైపాక్షిక వన్డే సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ, ఓ అరుదైన ఫోటోతో దానిని మరింత గుర్తుండిపోయేలా చేసుకున్నాడు. ఆసీస్ పర్యటనలో వీలు చిక్కినప్పుడల్లా భార్య అనుష్క శర్మతో కలిసి ఎంజాయ్ చేస్తోన్న సంగతి తెలిసిందే. భార్య అనుష్కతో కలిసి శనివారం మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీని కోహ్లీ వీక్షించేందుకు వెళ్లాడు. రాడ్ లేవర్ ఎరీనాలో తమ అభిమాన ఆటగాడు, స్విట్జర్లాండ్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్‌ను రాడ్ లీవర్ ఎరీనాలో కలిసి కొద్దిసేపు సరదాగా గడిపారు.



మా ఓటమికి ఎవరూ బాధ్యులు కారు

సిడ్నీ: భారత్‌తో జరిగిన వన్డే సిరీస్ కోల్పోవడంపై ఎవర్నీ నిందించలేమని ఆసీస్ పరిమిత ఓవర్ల సారథి ఆరోన్ ఫించ్ అన్నాడు. జట్టులో ఆటగాళ్లందరూ విజయం కోసం ప్రయత్నించారని చెప్పాడు. వన్డే సిరీస్ కోల్పోవడంపై ఫించ్ మీడియాతో మాట్లాడాడు. పరిమిత ఓవర్లలో ఆడేటప్పుడు ఒకప్పుడు మా బ్యాట్స్‌మెన్ చాలా



ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ఆ సమస్యను మేం దాదాపుగా అధిగమించాం. మూడు వన్డేల్లోనూ బాగానే బ్యాటింగ్ చేశాం. అందులో ఎంతో పురోగతి సాధించాం. బ్యాటింగ్ సమస్యకు ఇప్పుడిప్పుడే సమాధానం దొరుకుతోంది. సారథిగా ఈ విషయం నన్ను కలవరపెట్టేది. కానీ టీమిండియాతో జరిగిన మూడు వన్డేల తర్వాత నాకు జట్టుపై కాస్త నమ్మకమేర్పడింది. సిరీస్ గెలవడం కంటే ముందు ఆటను మెరుగుపరుచుకుంటే మ్యాచ్‌లో విజయం సాధించడం పెద్ద సమస్య కాదు. నా బ్యాటింగ్ శైలిలో కూడా మార్పు వచ్చినందుకు సంతోషంగా ఉంది. ఫలానా బౌలర్ లేదా బ్యాట్స్‌మెన్ కారణంగా సిరీస్ కోల్పోయామనే సమస్య మాకు లేదు. మా ఓటమికి ఎవరూ బాధ్యులు కారు. మా జట్టులో ప్రతి ఒక్కరూ బాగా ఆడారని కొనియాడారు. టీమిండియాతో మ్యాచ్‌ల తర్వాత ఆసీస్, శ్రీలంకతో టెస్టులు ఆడనుంది. ఈ పర్యటనకు ఫించ్ దూరం కానున్నాడు.

శ్రీలంక సిరీస్‌కు హాజల్‌వుడ్ ఔట్

మెల్‌బోర్న్: అసలే భారత్‌తో సొంతగడ్డపై ఎదురైన పరాభవాల నుంచి కోలుకోని ఆస్ట్రేలియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ పేసర్, వైస్ కెప్టెన్ హాజల్‌వుడ్ గాయంతో ఆటకు దూరమయ్యాడు. వెన్నునొప్పితో బాధపడుతున్న అతను త్వరలో శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌లో పాల్గొనడం లేదు. ఈ ఆసీస్ వైస్ కెప్టెన్ గతేడాది కూడా వెన్నుగాయంతో ఇబ ్బంది పడ్డాడు. మరోవైపు క్రికెట్ ఆస్ట్రేలియా (సిఏ) ఫిజియోథెరఫిస్ట్ డేవిడ్ బెక్లే



తమ పేసర్.. .ప్రపంచకప్ సమయానికల్లా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటాడనే ధీమా వ్యక్తం చేశారు. స్కానింగ్‌లో కింది వెన్నుభాగంలో ఇబ్బంది లున్నట్లు తేలింది. త్వరలోనే అతనికి పునారావాస శిబిరంలో శిక్షణ ఇస్తామని ఆయన చెప్పారు. లంకతో డేనైట్‌లో జరిగే తొలి టెస్టు ఈనెల 24న బ్రిస్బేన్‌లో మొదలవుతుంది. అనంతరం రెండో టెస్టు వచ్చే నెల 1 నుంచి కాన్‌బెర్రాలో జరుగుతుంది.

మార్కెట్ లీడర్ రిలయన్స్

7.50 లక్షల కోట్ల టర్నోవర్



ముంబయి, జనవరి 20: సెన్సెక్స్‌లోని టాప్ పది బ్లూచిప్‌కంపెనీల్లో ఆరు కంపెనీల విలువలు రూ.1.08లక్షలకోట్లు పెరిగాయి. మార్కెట్ విలువలు అనూహ్యంగాపెరగడంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ అగ్రస్థానంలో నిలిచింది. రూ.1.08,274.9 కోట్ల రూపాయలు మార్కెట్ విలువలుపెరిగాయని అంచనా. రిలయన్స్‌తోపాటు టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్, కోటక్ మహీంద్ర బ్యాంకులు లాభాల్లో ముగిస్తే హిందూస్థాన్ యూనిలీవర్, ఐటిసి, ఎస్‌బిఐ, ఐసిఐసిఐబ్యాంకులు నష్టాల్లో ముగిసాయి. రిలయన్స్ విలువలు 53,918.87 కోట్లు పెరిగి రూ. 7,49,829.58 కోట్లకు పెరిగాయి. టాప్ పది సంస్థల్లో అగ్రగామిగా నిలిచింది. టిసిఎస్ విలువలు 21,932.69 కోట్లుపెరిగి రూ.7,13,103.19 కోట్లకు చేరింది. ఇన్ఫోసిస్ 20,663.7 కోట్లుపెరిగి రూ.3,19,348.16 కోట్లకు చేరింది. హెచ్‌డిఎఫ్‌సి మార్కెట్ విలువలను చూస్తే 5180.65 కోట్లు పెరిగి రూ.5,79,580.13కోట్లకు చేరింది. హెచ్డఇఎఫ్‌సి 3507.73 కోట్లుపెరిగి రూ.3,45,278.43 కోట్లకు చేరింది. కోటక్‌మమీంద్ర బ్యాంకు మార్కెట్ విలువలుసైతం 3071.15 కోట్లుపెరిగి రూ.2,36,029.97 కోట్లకు పెరిగాయి. ఇక ఎస్‌బిఐ విలువలు 6559.58 కోట్లు క్షీణించి రూ.2,63,453.82 కోట్లకు చేరాయి. హిందూస్థాన్ యూనిలీవర్ విలువలు 5335.86 కోట్లు క్షీణించి రూ.3,77,449.84 కోట్లకు చేరాయి. ఐటిసి కూడా 5266.17 కోట్లు క్షీణించి రూ.3,56,507.73 కోట్లకు చేరింది. ఐసిఐసి ఐబ్యాంకు విలువలు 4274.17 కోట్లు క్షీణించి రూ. 2,39,547.97 కోట్లకు చేరింది. టాప్ ర్యాంకింగ్‌లపరంగా రిలయన్స్ మొదటి స్థానంలో నిలిస్తే టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందూస్థాన్ యూనిలీవర్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి, ఇన్ఫోసిస్,ఎస్‌బిఐ, ఐసి ఐసిఐబ్యాంకు, కోటక్‌మహీంద్ర బ్యాంకులు వరుసవెంబడిస్థానాల్లో నిలి చాయి. బిఎస్‌ఇ కీలకసూచీ సెన్సెక్స్ ఒకటి శాతంపెరిగి 36,386.1 పాయింట్లవద్దముగిసినసంగతి తెలిసిందే.



జిఎస్‌టి 6నెలల రిటర్నులు లేకుంటే ఇ-వే బిల్లు కట్!

న్యూఢిల్లీ, జనవరి 20 : జిఎస్‌టి పన్నువసూళ్లను మరింత వేగవంతంచేసేందుకుగాను కేంద్రం మరిన్ని సంస్కరణలు ప్రవేశపెడుతోంది. కొత్తకొత్త విధానాలను వచ్చే ఆర్థికసంవత్సరంనుంచి కొన్ని మరికొన ఇన తక్షణమే అమలుకు తెస్తోంది. ఇందులోభాగంగానే జిఎస్‌టి రిటర్నులు ఆరునెలలపాటు దాఖలుచేయనిపక్షంలో ఆయా సంస్థలకు ఇవేబిల్లులు ఇవ్వడం వీలుపడదని కేంద్రం నిర్ణయించింది. ఇవే బిల్లు వ్యవస్థను జాతీయ రహదారులకు చెందిన ఫాస్టాగ్ యంత్రాంగానికి లింకుచేస్తోంది. ఏప్రిల్‌నుంచి ఉత్పత్తుల కదలికలను వీటిద్వారా ట్రాకింగ్‌చేయాలనినిర్ణయించింది. కొత్త ఐటి వ్యవస్థలో ఇవేబిల్లును ఆరునెలలపాటు జిఎస్‌టి రిటర్నులు దాఖలుచేయని సంస్థలకు జారీచేయకూడదని నిర్ణయించింది. కేంద్ర పన్నుల అధికారులు మొత్తం 3626 కేసుల జిఎస్‌టి ఎగవేతను నమోదుచేసారు. వీటి విలువల 15,278.18 కోట్లుగా ఉంటుందని వెల్లడించింది,ఒక్క ఏప్రిల్ డిసెంబరునెలల మధ్యకాలంలోనే భారీ ఎత్తున ఎగవేత కనిపిస్తుండటంతో ఇందుకు కట్టడికార్యాచరణను ప్రారంభించి జాతీయ రహదారులపై ఫాస్టాగ్‌తో ఇవేబిల్లులను లింకుచేస్తే మొత్తం వెలుగులోనికి వస్తుందని భావిస్తోంది. 50వేల రూపాయలకుపైబడిన ఉత్పత్తులను ఒక రాష్ట్రం నుంచి మరొక రారాష్ట్రానికి తరలిస్తే విధిగా ఇవేబిల్లు చూపించాల్సి ఉంటుంది. ఇదే విధానం ఇంట్రా లేదా రాష్ట్రంలోని వివిద ప్రాంతాలకు బదిలీచేస్తుంటే వాటికి కూడా ఇవేబిల్లు అనుసంధానం చేస్తుంది. వచ్చే ఏప్రిల్ 15వ తేదీనుంచి ఈ విధానం రాష్ట్రం వరకూ ఉన్నవాటికి అమలుచేస్తుంది. ఇందుకోసం రెవెన్యూ విభాగం మొత్తం ఇవేబిల్లు వ్యవస్థను హైవే హాస్టాగ్ యంత్రాంగంతో అనుసంధానంచేస్తున్నది. ఏప్రిల్‌నుంచే ఈ విదానం అమలుకుతెచ్చి మొత్తం వస్తు ఉత్పత్తుల కదలికలను ట్రాకిం గ్‌చేస్తే ఎగవేత మొత్తం అరికట్టవచ్చని భావిస్తోంది. అంతేకాకుండా కొన్నిచోట్ల ఉత్పత్తిదారులు పలు ట్రిప్పులు నడపడం ద్వారా ఇవేబిల్లులను 50వేలలోపు ఉత్పత్తులకిందచూపించేందుకు అనేక ట్రిప్పులు వేస్తున్నట్లుకూడా గుర్తించారు. ఫాస్టాగ్‌తో ఇవేబిల్లు లింకుచే యడంద్వారా వాహనం ఎక్కడ ఉన్నదీ కూడా తెలుస్తుంది. అలాగే ఎన్నిసార్లు హైవే టోల్‌ప్లాజాలను దాటి వెళ్లిందన్న అంశం కూడా స్పష్టంగా తెలిసిపోతుంది. నెలవారీ రాబడుల లక్ష్యం లక్షకోట్లను అధిగమించేందుకు ఈ విధానం అనుసరిస్తే సులువుగా లక్ష్యం చేరుకుంటామని చెపుతున్నారు. జిఎస్‌టి వసూళ్లు ఇప్పటివరకూ సగటున నెలకు రూ.96,800కోట్లు మాత్రమే ఉంది. కొత్త సంవత్సరంలో అయినా లక్షకోట్లను అధిగమించేవిధంగా కృషిచే యాలని చూస్తోంది.

ఎయిమ్స్ నుంచి అమిత్‌షా డిశ్చార్జ్...

న్యూఢిల్లీ : బిజెపి జాతీయ అధ్యక్షుడు ఢిల్లీలోని ఎయిమ్స్ నుంచి డిశ్చార్జ్ అయ్యాడు. షా ఆరోగ్యం మెరుగవ్వడంతో...ఆదివారం ఆస్పత్రి నుంచి డాక్టర్లు డిశ్చార్జ్ చేశారు. ఆస్పత్రి నుంచి ఆయన నేరుగా ఇంటికి వెళ్లారు. ఈ విషయాన్ని బిజెపి ఎంపి అమిత్ మాలవ్యా ట్విట్టర్‌లో తెలిపారు. అమిత్ షా పూర్తిగా కోలుకున్నారు. ఎయిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆరోగ్యం కుదుటపడటంతో సంతోష:గా ఉంది. శ్రేయోభిలాషులు, కార్యకర్తలందరి తరుపున అభినందనలు అంటూ ట్వీట్ చేశారు. నాలుగు రోజుల క్రితమే అమిత్‌షా అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చేరారు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు...స్వైన్‌ఫ్లూ సోకిందని తేల్చారు. ఎయిమ్స్ ప్రత్యేక డాక్టర్ల బృందం ఆయన్ను పర్యవేక్షించింది. అయితే స్వైన్‌ఫ్లూ అని తేలడంతో...కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఆందోళన వ్యక్తమయింది. కానీ స్వైన్‌ఫ్లూ తొలి దశలోనే ఉండటంతో త్వరగా కోలుకున్నారు. తాను అస్వస్థతకు గురైనట్లు అమిత్ షా బుధవారం ట్విట్టర్ ద్వారా తెలియజేశారు.

కుంభమేళాకు 1.2 లక్షలకోట్ల రాబడి

పారిశ్రామిక సంఘాల అంచనా



న్యూఢిల్లీ, జనవరి 20 : ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌లో నిర్వహిస్తున్న కుంభ్‌మేళా ద్వారా మొత్తం 1.2 లక్షలకోట్ల ఆదాయవనరులు రావచ్చని పారిశ్రామిక సంఘాల సమాఖ్య సిఐఐ అంచనావేసింది. ఈనెల 15వ తేదీనుంచి మార్చి 4వ తేదీవరకూ కుంభ్‌మేళాను భారీ ఎత్తున నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఆధ్యాత్మికమైన, మతపరమైన మెగా కార్యక్రమం కావడంతో ఆర్థికపరమైన కార్యకలాపాలు కూడా ఇందుకు అనుసంధానం అయి ఉంది. అంతేకాకుండా ఆరులక్షల మంది సిబ్బంది విభిన్నరంగాలకుగాను కుంభ్‌మేళాకోసమే నియమితులయినట్లు తెలుస్తోంది.ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం రూ.4200 కోట్లు నిధులు కేటాయించింది. 50 రోజుల కుంభ్‌మేళా కోసం భారీ ఎత్తున ఏర్పాట్లుచేసింది. ఆతిధ్యరంగం కూడా సుమారు 2.50 లక్షలమంది ఉద్యోగులను ఏర్పాటుచేసింది. ఎయిర్‌లైన్స్, ఎయిర్‌పోర్టులు సుమారు 1.50 లక్షలమంది టూర్ ఆపరేటర్లను 45వేలకుపైగా సర్వీసులు నడుపుతున్నది. పర్యాటకరంగపరంగాను, వైద్యపర్యాటకరంగపరంగాను మొత్తం 85వేల మందికిపైగా ఉపాధి లభించిందని అంచనా. వీటికితోడు మరో 55 వేల కొత్త ఉద్యోగాలు అసంఘటిత రంగంనుంచి ఏర్పడ్డాయి. టూర్‌గైడ్‌లు, ట్యాక్సీ డ్రైవర్లు, దుబాసీలు, వలంటీర్లు వంటివారికి బహుళ అవకాశాలు లభించాయి. వీటిద్వారా ప్రభుత్వశాఖల ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయని అంచనావేసారు. అంతేకాకుండా వివిధ దేశాలనుంచి పెద్ద ఎత్తున పర్యాటకులు కూడా వస్తున్నారు. ఆస్ట్రేలియా, యుకె, కెనడా, మలేసియా, సింగపూర్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, మారిషస్, జింబాబ్వే, శ్రీలంక ప్రాంతాలనుంచి కుంభ్‌కు వస్తున్నట్లు తేలింది. ఈ మేళా ద్వారా కనీస రాబడులు రూ.1.20 లక్షలకోట్లకుపైగా ఉంటాయని అంచనావేస్తున్నారు. రాజస్థాన్, ఉత్తరాఖండ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలకుసైతం ఈ కుంభ్‌మేళానుంచి ఉపయోగాలుంటాయి. జాతీయ, విదేశీ టూరిస్టులు సైతం అనేక దేశాలనుంచి ఈ రాష్ట్రాలకు రావచ్చని అంచనా. ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం కుంభ్‌మేళాకోసం 4200 కోట్లు మొత్తం కేటాయింపులు జరిపింది. ఇప్పటివరకూ ఈ కుంభ్‌మేళా రాష్ట్రంలోనే అత్యంత మెగా కార్యక్రమంగా నిర్వహిస్తోంది.అంతకుముందు ప్రభుత్వం రూ.1300 కోట్లు కేటాయిస్తే ఈ ప్రభుత్వం రూ.4200 కోట్లు కేటాయించింది. 2013లో మహాకుంభ్ నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక మంత్ర ఇరాజేష్ అగర్వాల్ మాట్లాడుతూ కుంభ్‌మేళాకోసం గతంలో 1600 హెక్టార్లు వృద్ధిచేస్తే ఈసారి 3200 హెక్టార్లను అభివృ ద్ధిచేసింది. నాలుగువేల టెంట్లతో మినిసిటీని ఏర్పాటుచేసింది. 40వేలకుపైగా ఎల్ఇడి లైట్లు స్థానిక యంత్రాంగం ఏర్పాటుచేసింది.మౌలిక వనరులను మొత్తంప్రక్షాళన చేసింది. 250 కిలోమీటర్ల రోడ్లు, 22 పంటూన్ వంతెనలు ఏర్పాటుచేసింది. కుంభ్‌నగర్ ప్రపంచంలోనే అతిపెద్ద నగరంగా మార్చివేసింది. ప్రయాగరాజ్‌లోని కుంభ్ సంగమ్‌వద్ద భారీ ఏర్పాట్లుచేసింది. చైనా పర్యాటకుడు హ్యువాన్ ట్సాంగ్ పర్యటించిన సమయంలో కింగ్ హర్షవర్ధన హయాంలో నడిచిన ఆధ్యాత్మిక విధానాన్ని మొదటిసారి ప్రపంచానికి చెప్పినట్లు తెలుస్తోంది. మొత్తం 12కోట్లమందికిపైగా కుంభ్‌మేళాకు వస్తారని, మహాశివరాత్రిరోజున మేళా ముగుస్తున్నది. షహస్నాన్ జనవరి 15న ప్రారంభిస్తారు. 2.25 లక్షలమంది భక్తులు పాల్గొన్నారు.

ఆర్థికవృద్ధిలో బ్రిటన్‌ను అధిగమిస్తున్న భారత్

2019కి 7.6% వృద్ధి అంచనా



న్యూఢిల్లీ, జనవరి 20: ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ త్వరలోనే బ్రిటన్‌ను అధిగమిస్తుందని అంతర్జాతీయ సంస్థలు ఇప్పటికే అంచనావేసాయి. 2019 ఆర్థిక సంవత్సరంలో 7.6శాతం వృద్ధిని సాధిస్తుందని ప్రైస్‌వాటర్‌కూపర్స్ అంచనావేసింది. ఇదే తీరులో 2019లోనే భారత్ బ్రిటన్‌ను ఆర్థికవృద్ధిపరంగా అధిగమిస్తుందని పిడబ్ల్యుసి అంచనావేసింది. యుకె, ఫ్రాన్స్ దేశాలు అదేస్థాయిలో ఇప్పటివరకూ పోటీపడుతూ వస్తున్నాయి. ఈ రెండుదేశాల్లోను అభివృద్ధి, జనాభా రెండూ కూడా సమానంగానే ఉనానయి. ఈ రెండుదేశాలను భారత్ శాశ్వత ప్రాతిపదికన అధిగమిస్తుందని పిడబ్ల్యుసి అంచనావేసింది.
సంస్థ గ్లోబల్ ఎకానమీ వాచ్ నివేదిక వాస్తవ జిడిపి వృద్ధి యుకెకు 1.6శాతం ఉందని, ఫ్రాన్స్‌కు 1.7శాతం ఉంటే భారత్‌కు 2019లో 7.6శాతం ఉంటుందని అంచనావేసింది. భారత్‌ఫ్రాన్స్ దేశాలు రెండూ కూడా బ్రిటన్‌ను ఆర్థికవృద్ధిలో అధిగమించి ప్రపంచస్థాయిలో ర్యాంకింగ్ పెంచుకుంటాయని ప్రైస్‌వాటర్‌కూపర్స్ అంచనావేసింది. ప్రపంచ బ్యాంకు గణాంకాలను చూస్తే భారత్ ప్రపంచం లోనే ఆరవ అతిపెద్ద దేశంగా 2017లో నమోదయింది. ఫ్రాన్స్‌ను అధిగమించింది. ఇపుడు బ్రిటన్‌ను సైతం అధిగమించి ఐదోస్థానంలోనికి వస్తుంది. ప్రైస్‌వాటర్‌కూపర్స్ ప్రపంచ ఆర్థికవ్యవస్థల నివేదికను బట్టిచూస్తే ప్రపంచ ఆర్థికవ్యవస్థ తాజా వృద్ధి సానుకూలంగా ఉంది. అంతేకాకుండా భారత్ ప్రపంచస్థాయి లోనే అత్యంత అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా అవతరి స్తుందని జోస్యం పలికింది. 2019-20లో భారత్ 7.6శాతం వృద్ధిన ఇసాధిస్తుందని ఎలాంటి సమస్యలు లేవని, ప్రపంచ ఆర్థికవవ్యవస్థపరంగాచూస్తే వాణిజ్య ఉద్రిక్తతలు సరఫరావైపు కొంత ఉన్నాయి. వీటివల్ల ముడిచమురురంగాన్ని కొంత ఒడిదొడుకులకు లోనుచేసాయి. కొత్తగా అమలుచేసిన జిఎస్‌టి, విధాన ప్రభావం మొదటిసంవత్సరంలో ప్రభుత్వాన్ని వణికించిందిఅయితే ఆ తర్వాత క్రమేపీ కోలుకుందని అంచనావేసింది. తక్కువస్థాయి తలసరి ఆదాయం ఉండటం కూడా కొంత భారంగా మారింది. యుకె, ఫ్రాన్స్‌లు అతిపెద్ద ఆర్థికవ్యవస్థలు కలిగ ఇఉన్నప్పటికీ 2018లో కొంతమేర వెనకంజవేసాయి.
మళ్లీ 2019లో కూడా అదే తీరులో ఉండవచ్చని అంచనా. యూరో, పౌండ్‌ల మారకంవిలువలు కూడా ఇక్కడ కీలకం అవుతున్నాయి. ఆర్థికవృద్ధి 2019లో కొంత మందగమనంతో ఉంటుందని, జి7 దేశాలు దీర్ఘకాలికంగా నమోదుచేస్తున్న సగటు వృద్ధిరేట్లు కొంతమేర ప్రభావితంచేస్తాయని అంచనా. 2017లో భారత్ జిడిపి 2.59 లక్షలకోట్ల డాలర్లుగా ఉంది. ఫ్రాన్స్ 2.58 లక్షలకోట్ల డాలర్ల జిడిపితో ఉంటే బ్రిటన్ 2.62 లక్షలకోట్ల డాలర్లతో ఉంది. భారత్‌తోపోలిస్తే 25 బిలియన్ డాలర్లు అధిక జిడిపితో ఉంది. కేవలం రెండేళ్ల కాలంలోనే బ్రిటన్‌ను అధిగమించేస్థాయికి భారత్ వచ్చింది. ఇక ప్రపంచంలోనే అగ్రగామిదేశంగా అమెరికా నమోదయింది. 19.39 లక్షలకోట్ల డాలర్ల జిడిపితో ఉంటే చైనా 12.23 లక్షలకోట్ల డాలర్లు, రెండోస్థానంలో నిలిచింది. జపాన్ 4.87 లక్షలకోట్ల డాలర్లు,జర్మనీ 3.67 లక్షలకోట్ల డాలర్లతో మూడునాలుగుస్థానాల్లో నిలిచాయి.



మాయావతి హిజ్రాలకంటే అధ్వాన్నం

- బిజెపి ఎమ్మెల్యే సాధనాసింగ్ వివాదాస్పద వ్యాఖ్యలు

- ఎస్‌పి బిఎస్‌పిలనుంచి పెద్ద ఎత్తున నిరసనల వెల్లువ

లక్నో,జనవరి 20 : బిఎస్‌పి అధినేత్రి మాయావతి హిజ్రాలకంటే అధ్వాన్నమని బిజెపి ఎమ్మెల్యేల సాధానాసింగ్‌చేసిన వ్యాఖ్యలు అటు బిజెపిలోను, ఇటు బిఎస్‌పిలోను దుమారం రేపాయి. యుపిలోని ముఘల్‌సరాయి ఎమ్మెల్యేగా గెలిచిన బిజెపి ఎమ్మెల్యే సాధనాసింగ్ ఒక ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ 1995లో తన గెస్టుహౌస్‌పై దాడిచేసిన సమాజ్‌వాది పార్టీ కుట్రదారులతోనే ఇపుడు బిఎస్‌పి అధినేతి పొత్తుల ఒప్పందాలకు దిగారని, ఇది ఆమె మానసిక దౌర్భల్యానికి చిహ్నామని,మాయావతికి ఒక విధివిధానాలులేవని, ఆడామగా కానివిధంగా వ్యవహరిస్తున్నారని తీవ్రస్థాయి విమర్శలుచేసారు. అయితే పార్టీపరంగా బిజెపి మాత్రం ఈ వ్యాఖ్యలతో బిజెపికి ఎలాంటి సంబంధంలేదని దూరంగా ఉంది. బిఎస్‌పి పార్టీ నాయకులు, సమాజ్‌వాదిపార్టీ నాయకులుసైతం సాధనా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. బిజెపి ఎమ్మెల్యే మానసిక దౌర్భల్యంకలిగిన మహిళ అని పేర్కొన్నారు. 1995లో గెస్టుహౌస్లఓ ఉన్నమాయావతిపై సమాజ్‌వాదిపార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున దాడిచేసారని, ఒకప్పుడు దౌర్జన్యానికి గురైన నాయకురాలు ఇపుడు కుట్రదారులతోనే రాజీపడ్డారని ఆరోపించారు. అయితే పెద్ద ఎత్తున విమర్శలు ప్రతివిమర్శలు వెల్లడి కావడంతో సాధనాసింగ్ తిరిగి ఆదివారం తన ప్రకటనపై క్షమాపణలు చెప్పేందుకుసైతం వ్యతిరేకించారు. తన ప్రకటనపై ఎలాంటి విచారం లేదని, ఒకమహిళ తన గౌరవాన్ని సైతం కాపాడుకోలేకపోయిందని, ఇలాంటి వారు మహిళా లోకానికే మచ్చ అని పేర్కొన్నారు. రాజకీయ లబ్ధికోసం ఆమె తన హుందాతనాన్ని సైతం రాజీపడ్డారని తనకు జరిగిన అవమానాన్నిసైతం మరిచిపోయారని విమర్శించారు. ఇది కేవలం ఆమెకేకాదని, మహిళాలోకానికే తీరని మచ్చ అని పేర్కొన్నారు. దీనిపై బిఎస్‌పి సీనియర్ ఎమ్మెల్యే సతీష్‌చంద్ర మిశ్రా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తంచేసారు. సాధనాసింగ్‌కు పిచ్చిపట్టిందని, ఎస్‌పి బిఎస్‌పి పొత్తులతో రాష్ట్రంలో బిజెపి నేతలకు వణుకు పుడుతోందని పేర్కొన్నారు. బిజెపి నేతలు ఇపుడు తమ హోదాను మరిచి మరీ విమర్శలుచేస్తున్నారన్నారు. తమ పార్టీ అధినేత్రిపై బిజెపి ఎమ్మెల్యే సాధానాసింగ్ చేసిన వ్యాఖ్యలు, ఆమె వినియోగించిన పదాలు తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ఎస్‌పి బిఎస్‌పి పొత్తులతో ఉత్తరప్రదేశ్‌లో ఒక్కసీటును కూడా సాధించలేదన్న భావన తెలిసిపోయిందని, అందువల్లనే అసభ్యపదజాలంతోసైతం విమర్శలుచేసే మానసిక దౌర్భల్యస్థితికి చేరుకున్నారని పేర్కొన్నారు. ఇలాంటి వారిని ఆగ్రా లేదా బరేలిలోని పిచ్చి ఆసుపత్రికి తరలించాలని సూచించారు. బిఎస్‌పి అధినేత్రిపై బిజెపి ఎమ్మెల్యే సింగ్‌చేసిన ఆరోపణలను మిత్రపక్షం సమాజ్‌వాదిపార్టీసైతం ఖండించింది. ఒక మహిళగా ఆమెచేసిన వ్యాఖ్యలు తీవ్రఅభ్యంతరకరమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మొత్తం దేశంలోని మహిళాలోకానికే అవమానకరంగా ఉన్నాయని పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ పేర్కొన్నారు.


బకాయిలపై కెజిడి 6నుంచి నికోకు కాంట్రాక్టు రద్దు నోటీస్

రిలయన్స్,బిపి సంస్థలకు చెల్లింపుల బకాయిల ఫలితం

న్యూఢిల్లీ, జనవరి 20: బంగాళాఖాతంలో రిలయన్స్ నిర్వహిస్తున్న చమురు అన్వేషణల్లో తన భాగస్వామి నికో రిసోర్సెస్‌ను కెజి డి6 బావినుంచి వైదొలగాలని కోరింది ఈ క్షేత్రం అభివృద్ధి ఖర్చులకింద చెల్లింపులు బకాయిపడిందని రిలయన్స్ చెపుతున్నది. కెనడా సంస్థ మాత్రం ఇందుకు విరుద్ధంగా మధ్యవర్తిత్వ ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించుకోవాలని కంపెనీలు చెపుతున్నాయి. బ్యాంకర్లకు నికో కంపెనీ చెల్లింపుల్లో బకాయిపడింది. దీనితో బంగాళాఖాతంలోని కెజిడి6 బావిలో సరైన భాగస్వామిని ఎంచుకోవడం రిలయన్స్‌కు కష్టం అయింది. పదిశాతం వాటానికో కంపెనీకి ఉంది. ఈ వాటా విలువ ఐదారు బిలియన్ డాలర్లుగా ఉంటుందని అంచనా. శాటిలైట్ క్లస్టర్ ఎంజె డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఈ బ్లాక్‌లో ఉన్నాయి. మూడోత్రైమాసిక రాబడుల నివేదికల్లో రిలయన్స్ నీకో నగదు చెల్లింపులు బకాయి పడిందని, అందువల్ల బకాయి నోటీసును సైతం జారీచేసామని, సంయుక్త ఒప్పందం ప్రకారం బకాయిలను చెల్లించుకోవాల్సి ఉందని ప్రకటించింది. నికో ఈ బకాయిలను నిర్దిష్టగడువులోపు చెల్లించనందున రిలయన్‌స, బిపి సంస్థలు నికోకు నోటీస్‌జారీచేసి ఉత్పత్తి వాటా కాంట్రాక్టునుంచి తప్పుకోవాలని పేర్కొన్నాయి. ఉత్పత్తి వాటా కాంట్రాక్టు, సంయుక్త కార్యకలాపాల ఒప్పందం వంటి వాటినుంచి వైదొలగాలని రిలయన్స్,బిపి రెండుసంస్థలు సైతం హెచ్చరించాయి. అయితే ఇందుకు భిన్నంగా నికో కంపనీ మధ్యవర్తిత్వ నోటీసు లు జారీచేసింది.
రిలయన్స్ కంపెనీ కెజిడి6 బ్లాక్ నిర్వహణదారుగా ఉంది. 60శాతం వాటాలు ఉంటే బ్రిటన్ బిపి పిఎల్‌సికి 30శాతం వాటా ఉంది. నికో కంపెనీ ఈ వివాదంపై గడచిన డిసెంబరు 17వ తేదీ ఒక ప్రకటనచేస్తూ నోటీస్‌ను అందుకున్నామని బకాయిలేని పార్టీలు తమను కెజిడి6, పిఎస్‌సి, జెఒయనుంచి వైదొలగాలని కోరుతున్నట్లు తెలిపింది. అంతేకాకుండా ఈ వివాదంపై న్యాయపరంగా వెళ్లాలనినిర్ణయించినట్లు తెలిపింది. నికో ఈ బకాయిలను అక్టోబరులోపు చెల్లింపుచేయాల్సి ఉండగా చేయలేదు. దీనితో రిలయన్స్ బకాయినోటీసులు జారీచేసేందుకు ముందుకు వచ్చింది. జాయింట్ ఆపరేటింగ్ అగ్రిమెంట్(జెఒఎ) ప్రొడక్షన్ షేరింగ్ కాంట్రాక్టు (పిఎస్‌సి)లప్రకారం బకాయిలు ఉంటే సంబంధితకంపనీకి కాంట్రాక్టులో కొనసాగే హక్కులు ఉండవని రిలయన్స్ వాదిస్తోంది. 60 రోజులలోపు బకాయిలు చెల్లించనిపక్షంలో ఇతర కంపెనీలు డి6 పిఎస్‌సి, జెఒఎనుంచి ఉపసంహారించుకునేందుకు అవకాశం ఉంటుంది. నికో అంతకుముందే తూర్పుతీరంలోని నెక్25 బ్లాక్‌నుంచి వైదొలిగింది. నిధులసమస్యతోనే వైదొలిగింది. పదిశాతం వాటాను రిలయన్స్, బిపికి కేటాయించేసింది. తదనంతరం రిలయన్స్ నెక్25 బావిలో 66.6శాతం వాటాలు బిపి మిగిలిన 33.37శాతం వాటాలను కలిగి ఉంది. అంతేకాకుండా నికో కెజిడి6 బ్లాక్‌లో ఖర్చులకోసం బ్యాంకర్లను రుణంకోసం సంప్రదించింది. అయితే ఏ ఒక్కరూ రుణసౌకర్యాన్ని అందించేందుకు ముందుకురాలేదు.

పంజాబ్‌లో అన్ని లోక్‌సభ స్థానాల్లో పోటీ చేస్తాం

ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్



ఛండీగడ్ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో పంజాబ్‌లోని 13 స్థానాల్లో పోటీ చేస్తామని ఆప్ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. బర్నాలాలో ఆదివారం ఆప్ ఎన్నికల ప్రచార ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చిన కేజ్రీవాల్ సంగూర్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వంతో విసుగెత్తిన ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి భంగపాటు తప్పదని కేజ్రీవాల్ జోస్యం చెప్పారు. మోడీ, అమిత్‌షా ప్రజల హృదయాలను విషపూరితం చేసి, దేశాన్ని నాశణం చేశారని నిప్పులు చెరిగారు. మరోసారి వాళ్ల అధికారంలోకి వస్తే దేశాన్ని విభజిస్తారని, దీంతో రాజ్యాంగం మనుగడ కష్టసా ధ్యమవతుందని మండిపడ్డారు. పంజాబ్‌లో అన్ని స్థానాల్లో ఆప్ అభ్యర్థులు పోటీ చేస్తారని, పంజాబ్‌ను ఢిల్లీ మోడల్‌గా తీర్చిదిద్దే బాధ్యత తీసు కుంటానని కేజ్రీవాల్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఢిల్లీలో చేస్తున్న మంచి పనులను పంజాబ్‌లో కూడా చేస్తామన్నారు. పంజాబ్ పార్టీ నేతలు ఎంపి, భగవంత్‌మాన్, విపక్షనేత హర్పాల్ చీమా, ఎంఎల్‌ఏ అమన్ అరోరా కేజ్రీవాల్‌తో భేటీ అయ్యారు. కాగా ఆప్ ఇప్పటికే సంగ్రూర్, ఫరీద్‌కోట్, హోషియార్పూర్, అమృతసర్, ఆనంద్‌పూర్‌సాహిబ్ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు పార్టీ నాయకత్వంతో వి భేదించిన ఇద్దరు పంజాబ్ ఆప్ ఎంపిలు ధర్మవీర గాంధీ, హరీందర్ ఖల్సా కు ఈ జాబితాలో చోటు దక్కలేదు. వీరి సస్పెన్షన్ ఎత్తివేతపైనా కేజ్రీవాల్ ఎలాంటి ప్రకటన చేయలేదు.

పెట్టుబడుల సదస్సులో 4.2లక్షలకోట్ల ఒప్పందాలు

గుజరాత్‌పై భారీగా ఇన్వెస్టర్ల ఆసక్తి



న్యూఢిల్లీ, జనవరి 20: పెట్టుబడులను ఆకర్షించేందుకు గుజ రాత్‌ప్రభుత్వం మూ డురోజులపాటు నిర్వ హించిన వైబ్రం ట్‌గు జరాత్ ఇన్వెస్టర్ల సదస్సు కు మొత్తంరూ.4 లక్షలకోట్ల పెట్టుబ డులకుపైబడి ఒప్పందాలు జరిగినట్లు వెల్లడి అయింది. సుమారు 22వేలకుపైగా ఎంఒయులు చేసుకున్నట్లు ప్రభుత్వం(పకటించింది. విభిన్నరంగాల్లో పెట్టుబడులకు దేశవిదేశీ కంపెనీలు ముందు కువచ్చాయి. మొత్తంమూడురోజులసదస్సులో 6.42లక్షలకోట్ల పెట్టుబడులు వచ్చిట్లు ప్రభుత్వం వెల్లడించింది. దేశ విదేశీ ఇన్వెస్టర్లు 4.02 లక్షలకోట్లు ఒప్పందాలు మొదటిరోజే జరిగినట్లు గుజరాత్ వెల్లడించింది. ద్వైవార్షిక సద స్సులో 22వేలకుపైగా ఒడంబడికలు జరిగాయి. ఓడరేవులు, రవాణా, ధోలేరా ప్రత్యేక పెట్టుబడుల మండలి, ఏరోస్పేస్, డిఫెన్స్, హెల్త్‌కేర్, ఆగ్రో ఇండస్ట్రీస్, పునరుత్పత్తి విద్యుత్, ఎంఎస్‌ఎంఇ రంగాలకు ఈ పెట్టుబడులు విస్తరించాయి. వీటిలో ఎంఎస్‌ఎంఇ రంగం 21వేలకుపైగా ఎంఒయులు వచ్చాయి. మొత్తం 3228 కోట్లు విలువైన పెట్టుబడులు వచ్చా యి. ఎంఎస్‌ఎంఇలు, భారీ కంపెనీలు, అనుబంద సేవలకోసం ఈ ఒప్పం దాలుజరిగాయి. చైనాకేంద్రంగా ఉన్న ట్సింగ్షాన్ గ్రూప్ 21వేల కోట్ల పెట్టుబ డులతో ధోలేరా ఎస్ఐఆర్‌లో ఉక్కుప్లాంట్ నిర్మాణానికి ముందుకువచ్చింది. ఓడరేవుల విభాగంలో ఎస్సార్‌గ్రూప్ మొత్తం 7485 కోట్లతో పెట్టుబడులకు ముందుకువచ్చింది. ఆదానిగ్రూప్ 3500 కోట్లు మూడుప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతున్నది. పెట్రోనెట్ ఎల్ఎన్‌జి గుజరాత్‌ప్రభుత్వం మధ్య 2100 కోట్ల పెట్టుబడుల ఒప్పందం జరిగింది. ప్రస్తుత ఎల్ఎన్‌జి పోర్టు టెర్మినల్‌ను దహేజ్‌వద్ద విస్తరణ, హెచ్‌పిసిఎల్ రాజస్థాన్ రిఫైనరీ కూడా ఎంఒ యు 1400 కోట్లు పె ట్టుబడులు పెట్టేందుకు ముందుకువచ్చింది. ముడి చమురు టెర్మినల్‌ను మాండ్వి, కచ్‌వద్ద నిర్మిస్తోంది. హెచ్‌పిఎఇసల్ రూ. 1350 కోట్లు ఎన్‌పిజి దిగుమతి యూనిట్లకు కృషిచేస్తోంది. దహేజ్‌రేవువద్ద జెట్టీనిర్మాణం, వ్‌పిజి కావర్న్, పంపింగ్ యూనిట్లను అంకలేశ్వర్‌వద్ద నిర్మించేందుకు ముందుకు వచ్చింది. ఏరోస్పేస్ విభాగంలోను,రక్షణరంగంలోను రెండు రాజ్‌కోట్ కేంద్రంగా ఉన్న సంస్థలు ఎంఒయులు చేసుకున్నాయి.





Career
విద్య-ఉపాధి-వికాసం

పోటీపరీక్షలకు అవసరమైన పరిజ్ఞానం



గ్రూప్స్, సివిల్స్, ఇతర పోటీ పరీక్షల్లో వర్తమాన అంశా లకు ప్రాముఖ్యం ఏటా పెరుగుతోంది. ఇటీవల వీటి సరళి మారింది.సంపూర్ణమైన అవగాహన ఉంటేనే జవాబు గుర్తించగలిగేలా ప్రశ్నలను లోతుగా అడుగుతున్నారు. కరెంట్ అఫైర్స్ కదా, పరీక్షలకు కొద్దిరోజుల ముందు చూసుకుంటే చాలు 'అని తక్కువ అంచనా వేస్తే భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వస్తుంది. ఉద్యోగార్థులు ఈ విషయం గుర్తుంచుకుని, చదివే పదద్ధతిలో మార్పు చేసుకోవాలి. అప్పుడే పోటీలో ముందు నిలిచి విజయానికి పునాది వేసుకోగలుగుతారు.!

పోటీ పరీక్షల్లో దేనికి హాజరవుతున్నా తప్పనిసరిగా కనిపించే అంశం- వర్తమాన వ్యవహారాలు, సబ్జెక్టు విస్తృతమైనప్పటికీ జనరల్ స్టడిస్‌లోని ఇతర సబ్జెక్టులతో కూడా ముడిపడి ఉన్న నేపథ్యంలో ఉత్సాహంతో అనుసంధాన పద్ధతిలో సన్నద్ధత కొనసాగిస్తే మంచి ఫలితాలుంటాయి. దాదాపు అన్ని పపరీక్షల సలబ సఖలోనూ మొదట పేర్కొనే అంశం కరెంట్ అఫైర్సే, జాతీయ, అంతర్జాతీయ ప్రాధా న్యం ఉన్న సంఘటనలు, వర్ధమాన అంశాలు -జాతీయం, అంతర్జాతీయం, ప్రాంతీయం, అంటూ సిలబస్‌లో కరెంట్ అఫైర్స్‌ని పేర్కొన్నారు. దీన్ని రెండు భాగాలుగా పేర్కొన డం ద్వారా ఎక్కవ ప్రాధాన్యం ఉన్నట్లు చెప్పకనే చెప్పారు. మనకు తెలిసి, మన కళ్ల ముందు జరుగుతున్న పరిణామాల కలయికే వర్తమాన వ్యవహారాలు. కాకపోతే జాతీయ, అంతర్జాతీయ, ప్రాధాన్యం ఉన్న సంఘటనలు కొంచెం లోతుగా ఉంటాయి. ఈ విభాగంపై అవగాహన పెంచుకోవాలంటే గతంలో జరిగిన పరిణామాలపై కూడా పట్టు అవసరం. సాధన చేస్తే ఈ స్థాయికి తేలిగ్గానే చేరుకోవచ్చు. ఈ విభాగంలో ఇటీవల జరిగిన ప్రముఖ సదస్సులు- సమావేశాలు, ప్రముఖుల విదేశీ పర్యటనలు, దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలు- సహాయ సహకారాలు, అంతర్జాతీయ సంస్థలు, శాస్త్ర సాంకేతికరంగ విజయాలను భారత కేంద్రంగా ఆధ్యయనం చేయాల్సి ఉంటుంది. ఇక వర్తమాన అంశాలు- జాతీయం, అంతర్జాతీయం, ప్రాంతీయం అను విభాగం. దీని గురించి ఆభ్యర్థులు పెద్దగా భయ పడాల్సిందేమీ లేదు. సాధారణంగా ప్రతిరోజు వార్తలను అనుసరించేవారికి ఈ విభాగంలో పట్టు ఉంటుందనే చెప్పాలి. వార్తల్లో వ్యక్తులు, ప్రదేశాలు, దేశ విదేశాల్లో అందరి దృష్టిని ఆకర్షించిన ప్రముఖ సంఘటనలు,



క్రీడలు, ఆవార్డులు, ఇటీవల జరిగిన ఎన్నికలు, ఆర్థికంగా, రాజకీయంగా చోటు చేసుకున్న పరిణామాలు, తెలుగు రాష్ట్రాల్లోని ప్రాజెక్టులు, పథకాలు, మంత్రి వర్గాలు ఇలా అన్నింటిపై అవగాహన పెంచుకుంటే ఈ విభాగంలో మార్కుల సాధన నల్లేరుపై భవడి నడకే. సొంత పోట్సు ఉత్తమం : కరెంట్ అఫైర్స్ ప్రిపరేషన్‌లో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ సొంతంగా నోట్స్ తయారు చేసుకోవడం ఉత్తమ ఫలితాలనిస్తుంది. సమయం ఎక్కడ ఉంటుందనుకుంటున్నారా? అది మన చేతుల్లో పనే. రోజూ గంట సమయాన్ని దిన పత్రికలు చదువుతూ ముఖ్యమైన విషయాలను నోట్స్ రూపంలో రాసుకోవడం అత్యుత్తమ ఫలితాలనిస్తుంది. దీనివల్ల గణాంకాలు, సమాచారాన్ని తప్పుగా రాసుకోవడం, అనవసరపు విషయాలను చదవడం లాంటి సమస్యల నుంచి బయటపడవచ్చు. సబ్జెక్ట్‌పై ఆసక్తి పెరుగుతుంది. పునద్ఛరణ త్వరగా పూర్తివుతుంది. దీంతోపాటు ప్రశనల సరళిపై కూడా అవగాహన రావచ్చు. గ్రూప్1 మెయిన్స్ పేపర్1 జనరల్ ఎస్సే విభాగానికి కూడా ఈ ప్రాక్టీస్ ఉపయుక్తంగా ఉంటుంది. సిలబస్‌లోని కొన్ని విభాగాలతో కరెంట్ అఫైర్స్ ముడిపడి ఉండటం కూడా ఆభ్యర్థులకు అనుకూలిస్తుంది. శాస్త్ర సాంకుతిక రంగాలు, ఆర్థిక రంగం ,భారత రిజకీయ వ్యవస్థ, విపత్తు నిర్వహణ, పర్యావరణ అంశాలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనే విభాగాలు వర్తమాన వ్యవహారాలతో సంబంధం కలిగి ఉంటాయి. కాబట్టి ఒక్క కరెంట్ అఫైర్స్ ప్రిపరేషన్‌తో జనరల్ స్టడిస్‌లోని కీలక విభాగాల్లో ప్లస్ ఆవుతుంది. స్థూలంగా ఆంర్జాతీయ, జాతీయం, జాతీయం ప్రాంతీయం అంటూ చెప్పుకొనే కరెంట్ అఫైర్స్‌ను సూక్ష్మంగా చూస్తే రాష్ట్రీయం, ఆర్థిక రంగం, సైన్స అండ్ టెక్నాలజీ, ఆవార్డులు, క్రీడలు, వార్తల్లో వ్యక్తులు, మరణాలు, నియామకాలు, కమిటీలు-కమిషన్లు, గ్రంథాలు-రచయితలు, సదస్సులు- సమావేశాలు, పర్యటనలు, నివేదికలు సర్వేలు, దినోత్సవాలు, వార్తల్లో ప్రదేశాలు అనే ఉపవిభాగాలుగా అంతర్జాతీయం, జాతీయం జాతీయం, ప్రాంతీయం అనే అంశాలకు ఆన్వయించుకోవచ్చు.

ప్రశ్నల తీరుమారింది. ఇటీవల జరిగిన పరీక్షలను గమనిస్తే కరెంట్ అఫైర్స్ ప్రశ్నల సరళిలోనూ మార్పు వచినట్లు స్పష్టమవుతోంది. గతంలో ప్రశ్నలను ఒక అంశానిక సంబంధిచిన ప్రాథమిక పరాజ్ఞానం లేదా ఏదో ఒక ముఖ్యమైన విషయాన్ని కేంద్రంగా చేసుకుని ఆడిగేవారు. కానీ ఇటీవలి కాలంలో ఆ అంశానికి సంబంధించిన పూర్తి పరిజ్ఞానం ఆధ్యర్థికి తెలిసి ఉంటేనే జవాబు గుర్తించగలిగేలా ప్రశ్నలను లోతుగా ఆడుగుతున్నారు. కాబట్టి ఆభ్యర్థులు ఒక అంధానికి సంబంధించి చదివేటప్పుడు ఆసొంతం దానిపై ఆవగాహన ఏర్పరచుకోవడం ఉత్తమం. ఒక అంశం వార్తల్లో వచ్చినప్పుడు ఆది ఆవుతుంది. దీనికి పెద్దగా కష్టపడాల్సింది కూడా ఏమీ లేదు. ఒక అంశాన్ని చదివేటప్పుడు ఆ అంశం ప్రభావం, దాని పరిధి, కాలమాన పరిస్థితుల్లో దాని నేపథ్యం లాంటివి ఒక్కసారి కూలంకషంగా పరిశీలిస్తే సరిపోతుంది.

పరీక్షకు వెళ్ళేవరకు...

ప్రధనల కాలావధిపై కూడా విద్యార్థులు ఓ కన్నేయాలి. గతంలో పరీక్షకు ముందు ఒక నెల వదిలిపెట్టి ప్రశ్నలు అడిగేవారు. పోటీ పెరుగుతున్న నేపథ్యంలో పరీక్షకు ఒక వారం, పదిరోజుల ముందు జరిగిన సంఘటనలపై కూడా ప్రశ్నలు అడుగున్నారు. అంటే కరెంట్ అఫైర్స్ సన్నద్ధత అనేది పరీక్షకు వెళ్లేవరకూ కొనసాగాలి. పరీక్షకు ముందు 6 నెలల నుంచి 8 నెలల కాలంలో చోటు చేసుక్ను పరిణామాలు ప్రశ్నల రూపంలో ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆభ్యర్థులు గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే ఒక నాలుగైదు ప్రశ్నలు కాలావధితో సంబంధం లేకుండా వచ్చే అవకాశం ఉంటుంది. ఆ సంఘటనల ప్రభావం ఇప్పటికి కొనసాగుతున్నప్పుడు ఇలాంటి ప్రశ్నలు చోటు చేసుకుంటాయి. కేంద్రరాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ముఖ్యమైన చట్టాలు, దేశవిదేశాల్లో సంచలనం సృషించిన ఘటనలు ఉగ్రవాద దాడులు, ముఖ్యమైన క్రీడా విశేషాలు, శాస్త్ర సాంకేతిక విజయాలు ఈ కోవకు చెందినవే , ఇలాంటివి ఆభ్యర్థి ఉద్యోగిగా మారే వరకూ గుర్తు పెట్టుకోవాల్సి ఉంటుంది.

'నీట్'కోసం సన్నద్ధమవ్వండిలా..

దేశవ్యాప్తంగా మెడిసిన్‌లో సీటుకోసం నిర్వహించే నీట్ రాతపరీక్షలో ఫిజిక్సు, కెమిస్ట్రీ, బయాలజీ నుంచి ప్రశ్నలుంటాయి. ఇందులో ఫిజిక్స్ నుంచి 45 ప్రశ్నలు, కెమిస్ట్రీ నుంచి 45 ప్రశ్నలు, బయాలజీ నుంచి 90 ప్రశ్నలుంటాయి. ప్రతీ సరైన సమాధానానికి నాలుగు మార్కులుంటాయి. కాబట్టి ప్రతీ సబ్జెక్టుపై ఏవిధంగా శ్రద్ధ చూపాలో చూద్దాం. ముందుగా ఫిజిక్స్‌లో వేటిపై దృష్టి సారించాలో చూద్దాం.


ఇందులో ప్రాబ్లమెటిక్ ప్రశ్నలు ఎక్కువగ కనాపించే అవకాశముంది. దానికి అనుగుణంగా ఎక్కువ సమయం కేటాయించి సమస్యను సాధించాలి. ప్రతీ చాప్టర్‌లోని ముఖ్యాంశాలను, ఫారు ్మలాలను ప్రత్యేకంగా రాసుకోవాలి. వీటిని నిరంతరం మననం చేస్తూ ఉండాలి. అలా చేయడం వల్లబాగా గుర్తుండే అవకాశం ఉంది.



పుస్తకాల్లో ఇచ్చిన ప్రశ్నలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. వీటిని ప్రాక్టీస్ చేయడం వల్ల ఉపయోగకరంగా ఉంటుంది. ఇంటర్ రెండు సంవత్సరాల సిలబస్‌ను పూర్తిగా చదవాలి. అటామిక్ ఫిజిక్స్, న్యూక్లియర్ ఫిజక్స్, సెమీ కండక్టర్స్, కమ్యూనికేషన్ విభాగాల నుంచి థియరీ ప్రశ్నలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున వీటిపై శ్రద్ధ వహించండి. గ్రావిటేషన్, ఎలక్ట్రోస్టాటిక్స్, మాగ్నటిజమ్‌లలో భావనలు, అనువర్తనాలు ఒకేలా ఉంటాయి. వీటిపి బేరీజు వేసుకుంటూ చదవాలి. ఎలక్ట్రో మాగ్నటిజం, ఎసి సర్క్యూట్స్, రే ఆప్టిక్స్, మోడ్రన్ ఫిజిక్స్, కరెంట్ ఎలక్ట్రిసిటీ అంశాలు ముఖ్యమైనవి.

మాథ్స్ విద్యార్థులకు అవకాశాలు

కెరీర్ ఏదైనా మాథమెటిక్స్ సబ్జెక్టు మంచి పునాది. మాథ్స్ నైపుణ్యంతో ఏ పోటి పరీక్షల్లోనైనా తేలిగ్గానే నెగ్గొచ్చు. ఎందుకంటే మాథ్స్ విద్యార్థికి లాజికల్‌థింకింగ్,ప్రాబ్లం సాల్వింగ్ నైపుణ్యాలు, నిర్ణయాత్మక సామర్థ్యం అలవాటవుతుంది. ఈ సి ్కల్స్‌తో బ్యాంక్ పిఒస్, క్లర్క్స్, ఎస్ఎస్‌సి సిజిఎల్, యుపిఎస్సి వంటి పరీక్షలకు హాజరుకావచ్చు. ఆయా పోటీ పరీక్షల్లో రాణించేందుకు మాథమెటిక్స్‌పై పట్టు ఎంతగానో దోహదపడుతుంది. వీటితోపాటు మాథ్స్ అభ్యర్థులు ఐటి రంగంలోనూ ప్రవేశించొచ్చు. ప్రస్తుతం హాట్ కెరీర్స్‌గా మారిన



డేటాసైంటిస్ట్, డేటా అనటిక్స్ ఉద్యోగా లకు మాథ్స్ స్కిల్స్ తప్పనిసరి. ఎంఎస్సి మాథ్స్ చదువుతూనే జాబ్‌మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వివిధ కంప్యూటర్ కోర్సులు నేర్చుకోవడంతో పాటు, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలు పెంచుకోవడం ద్వారా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. వీటితోపాటు బీమా, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎఫ్ఎంసిజి, మార్కెటింగ్ రంగాల్లో అవకాశాలు అందుకోవచ్చు. పరిశోధనలపై ఆసక్తి ఉంటే ప్రభుత్వ రంగంలోని ఇస్రో, డిఆర్‌డివో, టిఐఎఫ్ఆర్ వంటి సంస్థల్లో సైంటిస్ట్‌గా చేరొచ్చు.

యాంత్రిక్ పోస్టులు

ఇండియన్ కోస్ట్ గార్డులో యాంత్రిక్ పోస్టులు భారత ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియన్ కోస్ట్ గార్డు- యాంత్రిక్ 2/2019 బ్యాచ్ కోసం దరఖాస్తులు కోరుతోంది. **అర్హత:** మెట్రిక్యులేషన్ , ఎలక్రికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ (రేడియో /పవర్) ఇంజినీరింగ్‌లో డిప్లొమా ఉత్తీర్ణతతోపాటు నిర్దేశిత శారీరక, వైద్యప్రమాణాలు ఉండాలి. **వయసు:** 18-22 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** రాత, శారీరక దృఢత్వ, వైద్య పరీక్షల ఆధారంగా ఆన్‌లైన్ **దరఖాస్తు తేదీలు:** ఫిబ్రవరి11 నుంచి 21 వరకు **వెబ్‌సైట్:** http://joinindiancoastguard.gov.in

ఆర్మీలో జెఎజి ఎంట్రీ స్కీం..

ఇండియన్ ఆరీ జేఏజీ ఎంట్రి స్కీం 23వ కోర్సు(అక్టోబర్-2019) ద్వారా షార్ట్ సర్వీస్ కమిషన్(ఎనటి) ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు ఆవివాహితులైన పుర్షుఉలు, మహిళలు అర్హులు. **ఖాళీలు:**14 (పురుషులు,-7 మహిళలు-7) **శిక్షణ కాలం:** 49 వారాలు, ఈ శిక్షణ చెన్నైలోని ఒటిఎలో ఉంటుంది. **అర్హత:** కనీసం 55 శాతం మార్కులతో ఎల్ఎల్‌బి డిగ్రీ ఉత్తీర్ణత, బార్ కౌన్సిల్‌లో అడ్వకేట్ రిజిస్ట్రేషన్‌తోపాటు నిర్ధేశిత శారీరక ప్రమాణాలు ఉండాలి. **వయసు:** 01-07-2019నాటికి 21-27 ఏళ్ల మధ్య ఉండాలి. **ఎంపిక:** స్టేజ్-12 పరీక్షలు, ఇంటర్వ్యూ, వైద్య పరీక్షల ఆధారంగా. ఆన్‌లైన్ **దరఖాస్తు చివరితేది:** 14-02-2019 **వెబ్‌సైట్:** https://loinindiarmy.nic.in/

ఎయిమ్స్‌లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు

రాయ్‌పుర్(ఛత్తీస్‌గఢ్) లోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థలో కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు **పోస్టు- ఖాళీలు:** సీనియర్ రెసిడెంట్-141 **విభాగాలు:** ఆనాటమీ, బయోకెమిస్ట్రీ, కార్డియా లజీ, డెంటిస్ట్రీ, డెర్మటాలజీ, ఈఎంటి, జనరల్ మెడిసి న్, మైక్రోబయాలజీ, నెఫ్రాలజీ, న్యూక్లియర్ మెడి సిన్ తదితరాలు. **అర్హత:** సంబంధిత విఐభాగం లో పిజి మెడికల్ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత తోపాటు పని అనుభవం ఉండాలి. **వయసు** : 37ఏళ్లు మించకూడదు. **ఎంపిక:** రాతపరీక్ష ఇంటర్వ్యూ ఆధారంగా. ఆన్‌లైన్ **దరఖాస్తు చివరి తేది:** 05- 02 -2019 **వాక్ ఇన్ ఇంటర్వ్యూ:** ఫిబ్రవరి 07,08 తేదీల్లో **వెబ్‌సైట్:** www.aiimsraipur.eu.in...

న్యాయవాద విద్యకు దారులు




మనదేశంలో న్యాయనిపుణులకు అవకాశాలు చాలానే ఉన్నాయి. ఈ మధ్య కాలంలో లా కోర్సులు పూర్తిచేసిన వారికి జాబ్ మార్కెట్‌లో డిమాండ్ బాగా పెరుగుతోందనే చెప్పాలి. ఇందుకు దేశంలో న్యాయవివాదాలు పెరగటమే ప్రధాన కారణం. అంతేకాకుండా ప్రపంచీకరణ ప్రభావంతో కార్పోరేట్ రంగంలోనూ న్యాయ నిపుణుల అవసరం ఏర్పడుతుంది. సొంతంగా ప్రాక్టీస్‌తో ఎదిగే వీలుండటంతో దీనిని ప్రస్తుతం క్రేజ్ బాగా పెరిగింది. అందుకు ఇంజినీరింగ్, మెడికల్‌కు ఏమాత్రం తగ్గకుండా ఉండే విధంగా లా కోర్సులపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోంది. ఏటా లా ఎంట్రెన్స్ టెస్టులకు దరఖాస్తుల సంఖ్య పెరుగుతుండటమే ఇందుకు నిదర్శనం. క్రేజీ కోర్సుగా మారిన లా లో చేరడానికి ఉన్న మార్గాలు చూద్దాం. న్యాయవాదిగాకెరీర్‌ను ప్రారంభించాలంటే సంబంధితలా కోర్సులు చదవాలి. లాలో బ్యాచిలర్ స్థాయి నుంచి కోర్సులు ప్రారంభమవుతాయి. బ్యాచిలర్ స్థాయిలో అర్హతలను బట్టి రెండు రకాల కోర్సులు ఉన్నాయి. అవి ఇంటరీ ్మడియట్ అర్హతతో ఐదేళ్ల వ్యవధి గల ఎల్ఎల్‌బి/ బిఎల్ కోర్సు కోర్సు. బ్యాచిలర్ డిగ్రీ పూర్తిచేశాక మూడేళ్ల వ్యవధి ఉండు ఎల్ఎల్‌బి/ బిఎల్‌కోర్సు. ఎల్ఎల్‌బి తర్వాత ఆసక్తి ఉంటే పోస్ట్‌గ్రాడ్యుయేషన్(ఎల్ఎల్ఎం) కూడా చేయవచ్చు. ఇందుకు సంబంధించి పలు రకాల స్పెషలైజేషన్లు సివిల్ సివిల్/ క్రిమినల్ లా, కాన్‌స్టిట్యూషన్ లా అడ్మినిస్ట్రేటివ్ లా, హ్యూమన్ రైట్ ్స లా, ఫ్యామిలీలా, ట్యాక్సేషన్, కార్పొరేట్‌లా, బిజినెస్ లా, ఇంటర్నేషనల్‌లా లేబర్‌లా, రియల్ ఎస్టేట్‌లా, ఇంటలెక్చువల్ ప్రాపర్టీలా/ పేటెంట్ లా వంటివి అందుబాటులో ఉన్నాయి. లాలో పిజి తర్వాత దేశ విదేశాల్లో పిహెచ్‌డి చేసేందుకు కూడా అవకాశముంది.

ఎంట్రెన్స్ పరీక్షలు:

దేశంలోని ప్రముఖ లా స్కూల్ ్సతోపాటు యూనివర్సిటీలు కూడా లా కోర్సులను అందిస్తున్నాయి. వీటిలో అడ్మిషన్ పొ ందాలంటే ఆయా లా స్కూల్స్/ యూనివరి ్సటీలు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు హాజరుకావాలి. దేశంలో,తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమైన లా ఎంట్రెన్స్ టెస్టులు క్లాట్, లాసెట్, ఎఐఎల్ఇటి, ఎల్‌శాట్ తదితరాలు.

అవకాశాలు: గతంలో లా కోర్సులు పూర్తిచేస్తే కోర్టుల్లో న్యాయవాద వృత్తి మాత్రమే కనిపించేది. ప్రస్తుతం ప్రపంచీకరణ నేపథ్యంలో లా గ్రాడ్యుయేట్లు కార్పొరేట్ కొలువులు కూడా అందుకునే అవకాశం లభిస్తోంది. ముఖ్యంగా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూట్స్ బ్యాంకులు, సాఫ్ట్‌వేర్ సంస్థల్లో లీగల్ అడ్వైజర్, డ్రాఫ్ట్ రైటర్‌గా అవకాశాలు లభిస్తున్నాయి.



లాఫర్మ్సులో నిపుణులంగా ఒకచోట కలిసి వేర్వేరు కస్టమర్లకు న్యాయ సేవలను అందిస్తారు. వీటివల్ల ఆయా సంస్థల్లో పనిచేసే వారికి విభిన్నమైన కేసులపై పనిచేసే అవకాశం లభిస్తుంది. దీనివల్ల సబ్జెక్టు నాలెడ్జ్‌తో పాటు అవకాశాలు కూడా పెరుగుతాయి.

ఇటీవల కాలంలో పేటెంట్ హక్కుల పర్యవేక్షణ సంస్థలు, కాపీరైట్ సంస్థలు, ఎన్‌జిఒలు, పబ్లిషింగ్ సంస్థలు, కూడా లా గ్రాడ్యుయేట్లకు పెద్దపీట వేస్తున్నాయి. తమకార్యకలాలపాల చట్టపరమైన అంశాల పర్యవేక్షణకు వీరిని నియమించుకుంటున్నాయి.

లా గ్రాడ్యుయేట్లు పిజి,పిహెచ్‌డి కోర్సులు పూర్తిచేయడం ద్వారా అధ్యాపక వృత్తిలో చేరొచ్చు. లాఅభ్యర్థులకుప్రభుత్వ రంగంలోనూ అవకాశాలకు కొదవలేదని చెప్పొచ్చు. పబ్లిక్ ప్యాసిక్యూటర్, ఎపిపిఒ, మెజిస్ట్రేట్స్, సబ్-మెజిస్ట్రేట్స్, జూనియర్ జడ్జి స్థాయిల్లో ఎంట్రీ లెవల్ అవకాశాలు లభిస్తాయి. పరిపాలన ట్రిబ్యునల్స్, లేబర్‌కోర్టులు, అప్పిలేట్‌అథారిటీలో ్లనూ పలు హోదాల్లో అడుగుపెట్టొచ్చు. ఇందుకు ఆయా రా ష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్లు నిర వ్హించే పరీక్షల్లో విజయం సాధించాలి. ఇలా ప్రభుత్వసర్వీసుల్లో అడుగుపెట్టిన వారు ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు.

పాఠకులకు సూచన :

ఈ శీర్షికపై మీ అభిప్రాయాలను, సూచనలను తెలియజేయవలసిందిగా కోరుతున్నాం.వివిధ స్థాయిల్లోని కోర్సులు, వృత్తి విద్యలు, ఆయా రంగాలలోని ఉపాధి అవకాశాలు, విద్యార్థుల అధ్యయన ప్రణాళికలు, కొత్త విద్యావిధానాలు, దేశ విదేశాల్లో అందుబాటులో ఉన్న ఉపాధిఅవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, సంబంధిత అంశాలపై రచనలు 'కెరీర్' శీర్షికకు పంపండి.

చిరునామా: ఎడిటర్, వార్త దినపత్రిక 396, లోయర్ ట్యాంక్‌బండ్ హైదరాబాద్-500080.

Email:

vaarthacareer@gmail.co

కడపలో ముందస్తు ఎన్నికల వేడి

● ఎన్నికల శంఖారావం పూరించిన బిజెపి ● అభ్యర్థుల ఎంపికలో జగన్ దూకుడు

● వైఎస్ 'కోట'లో పట్టుకు 'బాబు' కసరత్తు,

రాజంపేట, జనవరి 20, ప్రభాతవార్త: కడపలో ముందస్తుగా ఎన్నికల వేడి రగులుకొంది. కొత్త సంవత్సరంలో ప్రజాసంకల్పయాత్ర పూర్తి చేసుకొని సొంత జిల్లాకు చేరుకొన్న క్రమంలో జగన్ చేపట్టిన రోడ్‌షోలతో ముందే ఎన్నికల వాతావరణం ఏర్పడింది. కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీ రాయలసీమకు కేంద్ర బిందువైన కడపలో వచ్చే ఎన్నికలకు శంఖారావం శుక్రవారం అధికారికంగానే ప్రకటించింది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఆకస్మికంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సిసోడియాను బదిలీ చేసి గోపాలక్రిష్ణద్వివేదిని నియమించడం రాజకీయాలను మరింత వేడెక్కించింది. ఈ నిర్ణయంతో రాజకీయాలకు ఇక సమయం ఆసన్నమైందని ఏమాత్రం ఆలస్యం చేసినా ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందను కొన్నారో మరేదో కారణం తెలియదుగాని ప్రధాన అధికార ప్రతిపక్ష నేతలు చంద్రబాబు, జగన్‌లు దావోస్, లండన్ పర్యటనలను రద్దు చేసుకొన్నారు. దీంతో ఒక్కసారి రాష్ట్రంలో రాజకీయం మరింత వేడెక్కింది. రాష్ట్ర రాజకీయాల్లో ఎప్పుడూ సంచలనాలకు పుట్టినిల్లు అయిన కడపలో అది కాస్తా తీవ్రమైంది. అభ్యర్థుల ఎంపికలో అటు బాబు ఇటు జగన్ తలమునకలయ్యారు. జగన్ పార్లమెంట్ స్తానాలకు అభ్యర్థుల ఎంపికపై దృష్టి నిలిపి అందులో భాగంగానే ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లకు కూడా అభ్యర్థులను ఖరారు చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ఫిబ్రవరిలో బస్సుయాత్ర ప్రారంభం నాటికి కనీసం వంద సీట్లకు అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఆక్రమంలోనే కడప జిల్లాలో కీలకమైన అసెంబ్లీ స్థానాలకు జగన్ అభ్యర్థులను ముందస్తుగా ఎన్నికల యుద్ధానికి దింపుతున్నారు. అందులో భాగంగానే జిల్లాకొచ్చిన మరుసటి రోజే మైదుకూరు స్థానానికి మాజీ మంత్రి డి.ఎల్.రవీంధ్రారెడ్డికి టిక్కెట్ ఇస్తే 50 వేల మెజార్టీతో గెలిపించుకొస్తామని ఆయన అనుచర వర్గం జగన్‌కు చెప్పగా టిక్కెట్ సిట్టింగ్ ఎమ్మెల్యే రఘురాంరెడ్డికేనని, పార్టీలో చేరితే ఎమ్మెల్సీ అవకాశం ఇస్తామని ప్రకటించి స్పష్టం చేశారు. పార్టీనీ నమ్ముకొని ఉన్నవారికే మొదటి ప్రాధాన్యత అనే విషయాన్ని జగన్ మరోసారి చెప్పకుండానే కుండబద్దలు కొట్టినట్లు చేశారు. గత ఎన్నికల్లో జిల్లా రెండు పార్లమెంటు స్థానాలు, తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకొన్న జగన్ మిగిలిన రాజంపేట అసెంబ్లీ స్థానాన్ని కూడా దక్కించు కొని సంపూర్ణ ఆధిపత్యం సాధించాలని పార్టీ నేతలకు స్పష్టం చేసినట్లు సమాచారం. ఇప్పటికే పార్టీలో నియోజకవర్గ సమన్వయకర్తలుగా ప్రకటించిన వారికే టిక్కెట్ అన్న ప్రచారం వైకాపాలో జరుగుతోంది. జిల్లాలోని తొమ్మిది మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలలో జమ్మలమడుగులో గెలుపొందిన ఆదినారాయణరెడ్డి, బద్వేలులో జయరాములు పార్టీని వీడి అధికార తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిద్దరి స్థానంలో జమ్మలమడుగులో డాక్టర్ సుధీర్‌రెడ్డిని అభ్యర్థిగా జగన్ జిల్లాకు వచ్చిన వెంటనే ప్రకటించి అధికార పక్షానికి సవాల్ విసిరారు. మరోవైపు బద్వేలులో అభ్యర్థి ఎంపిక మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గోవిందరెడ్డికి అప్పగించారు. ఇక మిగిలిన అసెంబ్లీ సెగ్మెంట్లలో పులివెందుల నుంచి స్వయంగా అధినేత జగన్ రంగంలోకి దిగనున్నారు. కమలాపురంలో పి.రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రొద్దుటూరులో రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, కడపలో అంజాద్ బాషా, రాయచోటిలో శ్రీకాంత్‌రెడ్డి, రైల్వేకోడూరులో కొరముట్ల శ్రీనివాసులు సిట్టింగ్‌లుగా బరిలోకి దిగడం దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. ఇక మిగిలింది రాజంపేట నియోజకవర్గ అభ్యర్థి ఎంపిక. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షునిగా, నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు. అయితే జిల్లాలో ఏ నియోజకవర్గంలోనూ జరగని ప్రచారం రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి విషయంలోనే జరుగు తుంది. పార్టీ అవసరాల దృష్ట్యా అధికారపార్టీలో ఉన్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి వైకాపాలో చేరతారని ప్రచారం ఊపందుకొంది. రాజంపేట అభ్యర్థి విషయంలో జగన్ ఇప్పటివరకు ఇవ్వమని ఎక్కడా బహిరంగ ప్రకటన చేయలేదు. అలాగని పార్టీలోని చేరతారని ప్రచారం జరుగుతున్న మేడా మల్లికార్జునరెడ్డి కూడా తెలుగుదేశం పార్టీని వీడనని ప్రకటించారు. ఇక పార్లమెంట్ అభ్యర్థుల విష యానికొస్తే రాజంపేట మరో సిట్టింగ్ ఎంపి మిథున్‌రెడ్డి మరలా పోటీ చేయనున్నారు. ఇక కడప సిట్టింగ్ ఎంపి వైఎస్ అవినాష్‌రెడ్డికి జగన్ మరోసారి అవకాశం ఇస్తారా లేదా అన్నది పార్టీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఎందు కంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కడప పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అందుకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. టిడిపి పార్లమెంట అభ్యర్థిగా మంత్రి ఆదినారాయనరెడ్డి అభ్యర్థిత్వం దాదాపు ఖాయమని ప్రచారం జరుగుతోంది. దీంతో జగన్ కడప పార్లమెంట్ అభ్యర్థిని మార్చే అవకాశం లేకపోలేదు. అదే జరిగితే జగన్ తన చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డిని రంగంలోకి దింపే అవకాశం ఉందని సమాచారం. ఇక అధికార తెలుగుదేశంపార్టీ విషయానికొస్తే గత ఎన్నికల్లో కేవలం ఒక్క రాజంపేట అసెంబ్లీ స్థానంతో సరిపెట్టుకొంది. వైఎస్ కోటలో బాబు వ్యూహాలు పనిచయలేదు. ఫలితంగా ఈ ఎన్నికల్లో ఎలాగైనా సత్తా చాటి వైఎస్ కోటలో పాగా వేయాలని అధినేత చంద్రబాబునాయుడు సర్వశక్తులూ ఒడ్డుతున్నారు. అందులో భాగంగానే వైకాపా నుంచి ప్రస్తుత మంత్రి ఆదినారాయణరెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. ఆది నుంచి పార్టీని నమ్ముకొన్న జమ్మలమడుగు నియోజకవర్గానికి చెందిన పి.రామ సుబ్బారెడ్డికి ఎమ్మెల్సీగా స్థానం కల్పించి బ్యాలెన్స్ చేశారు. మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో రానున్న ఎన్నికల్లో రామసుబ్బారెడ్డికి అసెంబ్లీ టిక్కెట్ ఇవ్వడంపైనే బాబు మొగ్గు చూపుతున్నారు. ఆది, రామసుబ్బారెడ్డి మధ్య సయోధ్య కుదిర్చేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశారు. కడప ఎంపి అభ్యర్థిగా, జమ్మలమడుగు అసెంబ్లీ అభ్యర్థిగా ఎవరు నిలబడతారో మీరే తేల్చుకోవాలని వారి నిర్ణయానికే వదిలేశారు.

తర్జన భర్జన అనంతరం మంత్రి ఆదినారాయణరెడ్డి పార్టీ అధినేత సుస్పష్టమైన హామీతో భవిష్యత్‌పై కూడా ఆందోళన రాకుండా ఉంటుందనే నమ్మకంతోనే కడప పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆదినారా యణరెడ్డి నిర్ణయం తీసుకొన్నారని ఆయన సన్ని హితుల ద్వారా తెలిసింది. ఇక ప్రొద్దుటూరు నుంచి టిక్కెట్ కోసం మాజీ ఎమ్మెల్యేలు వరదరాజుల రెడ్డి, లింగారెడ్డిలు పోటీ పడుతున్నారు. వీరిమధ్య సయోధ్య కుదరకపోతే రాజ్యసభ సభ్యుడు సిఎం రమేష్‌ను రంగంలోకి దించాలనే ప్రతిపాదన బాబు పరిశీలనలో ఉందని సమాచారం. మైదుకూరు లో పోటీచేసి ఓడిపోయిన ప్రస్తుత టీటీడీ ఛైర్మన్ పుట్టా సుధాకర్‌యాదవ్ మరలా తానే పోటీ చేస్తానని పలుమార్లు ప్రకటించుకొన్నారు. పార్టీ అవసరాల దృష్ట్యా మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డిని పార్టీలోకి చేర్చుకొని టిక్కెట్ ఇస్తే రెండు బలమైన నియోజకవర్గాల అండతో గెలవచ్చనే యోచన బాబు మదిలో ఉంది. అయితే వచ్చిన చిక్కల్లా సుధాకర్‌యాదవ్‌తోనే. ఆయన వియ్యంకుడు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణడిని ఈ విషయంలో ఒప్పించే ప్రయత్నమే బాబుకు ఏకైక పరిష్కారం. కమలాపురంలో మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పుత్తా నరసింహారెడ్డిలు టిక్కెట్ కోసం ముమ్మరంగా పోటీ పడుతున్నారు. కడప నుంచి రెండు రోజుల క్రితం మాజీ మంత్రి అహ్మాదుల్లా తనయుడు అష్రఫ్ దాదాపు ఖరారైనట్లే. ఇక బద్వేలులో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ప్రతిపాదించిన అభ్యర్థికి టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉంది. వైకాపా నుంచి వచ్చిన సిట్టింగ్ ఎమ్మెల్యే జయరాములు, గత ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన విజయజ్యోతిలు కూడా పోటీ పడుతున్నారు. పులివెందుల నుంచి సతీష్‌రెడ్డి పోటీ చేయడం లాంఛనమే. ఇక రాజంపేట పార్లమెంట్ పరిధిలోని రాజంపేట, రైల్వేకోడూరు, రాయచోటి నియోజక వర్గాల్లో అభ్యర్థుల ఎ ంపిక చంద్రబాబుకు కత్తిమీద సాము లాంటిదే అని చెప్పవచ్చు. ఎందుకంటే మూడు నియోజకవర్గాల్లో వర్గ రాజకీయాలకు, లిటిగెంట్ పాలిట్రిక్స్‌కు పెట్టింది పేరు. రిజర్వుడు స్థానమైన రైల్వేకోడూరులో ఆధిపత్యం కోసం పార్టీ ఇన్‌చార్జి విశ్వనాధం నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. వీరి ఆదిపత్య రాజకీయాలతోనే గత ఎన్నికల్లో టిడిపి ఓడిపోయిందనేది అక్షర సత్యం. ఈ దఫా ఆ పరిస్థితి మారాలని పార్టీ అధినేత ఇద్దరికి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. అయినా కూడా విశ్వనాధం నాయుడు పార్టీ అభ్యర్థిగా పంతగాని నరసింహప్రసాద్‌ను పార్టీ కార్యక్రమాల్లో ప్రచారం చేస్తున్నారు. బత్యాల ఏమో మాజీ ఎమ్మెల్యే వడ్డె చెన్నయ్య కోడలు అన్నపూర్ణను ప్రచారం చేస్తున్నారు. బత్యాల, కస్తూరి కలహాలు పార్టీకి శాపంగా మారాయి. అందుకే పార్టీ అధిష్ఠానం బత్యాలను రాజంపేట అసెంబ్లీ, పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేయాలనే యోచనలో ఉందని తెలుస్తోంది. అందుకు బత్యాల ససేమిరా అంటున్నారు. అంతే గాకుండా తనకు తిరుపతి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని పార్టీ అధినేతను కోరినట్లు తెలిసింది.



తిరుపతిలోని టిటిడి పరిపాలనాభవనం

విశ్రాంత ఉద్యోగుల పిలిగ్రిమ్ అలవెన్స్ పెంపుపై ఆశలు!

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: దాదాపు 30,35 ఏళ్లపాటు దేవదేవుని చెంత పలువిధాలుగా సేవలు చేసి పదవీవిరమణ పొందిన విశ్రాంత ఉద్యోగులకు చాలీచాలని పిలిగ్రిమ్ అలవెన్సు ఇస్తున్నట్లు విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ఎప్పుడో సర్వీసులో వున్నసమయంలో ఇస్తున్న పిలిగ్రిమ్ అలవెన్సునే ఇప్పటికీ కొనసాగిస్తుండటంపై విశ్రాంత ఉద్యోగులు అంతర్మథనం చెందుతున్నారు. సర్వీసులో వున్నసమయంలో సేవాభావంతో పనిచేసిన తమకు అన్యాయం చేయడం ఎంతవరకు సమంజసమని పెదవివిరుస్తున్నారు. ఇటీవల టిటిడి విశ్రాంత ఉద్యోగులకు ఈ పిలిగ్రిమ్ అలవెన్సు పెంపు విషయంగా టిటిడి ధర్మకర్తలమండలికి వినతిపత్రం అందినా ససేమిరా అంటూ నిరాకరించింది. టిటిడిలో పనిచేసినంతకాలం తమకు ఇచ్చిన పిలిగ్రిమ్ అలవెన్సుతోనే సర్దుకున్నామని కనీసం రిటైర్డ్ అయినా తమకునెలకు 500 రూపాయలు మాత్రమే అదే అలవెన్సు ఇస్తుం డటంపై అసంతృప్తి చెందుతున్నారు. తిరుమల యాత్రాస్థలం, పుణ్యక్షేత్రం కావడంతో టిటిడిలో పనిచేసే ఉద్యోగులకు 1984వ సంవత్సరం నుంచి పిలిగ్రిమ్ అలవెన్సు చెల్లిస్తున్నారు. 2015 ఆగస్టునెల నుంచి నెలకు సర్వీసులో వున్న ఉద్యోగులకు 2,500 రూపాయలు అలవెన్సు ఇస్తున్నారు. ఈ అలవెన్సును రిటైర్డ్ ఉద్యోగులకు వర్తింపజేయాలని 2013లో కోరారు. వారి కోరికను అప్పటి ధర్మకర్తలమండలి ఆమోదించి కొంతవరకు సమంజసమేనంటూ రిటైర్డు ఉద్యోగులకు నెలకు 500రూపాయలు పిలిగ్రిమ్ అలవెన్సును చెల్లించేందుకు అనుమతినిచ్చింది. ఈ ప్రతిపాదనలు ఆమోదంఅయినపుడు 2013లో టిటిడి సర్వీసులో వున్న ఉద్యోగులకు 1,500రూపాయలు అలవెన్సు ఇచ్చేవారు. ఆ తరువాత ప్రస్తుతం 2,500 రూపాయలుకు పెరిగింది. అయితే విశ్రాంత ఉద్యోగులకు మాత్రం 500రూపాయలు చెల్లిస్తున్నారు. టిటిడిలో 5,500మందివరకు రిటైర్డు ఉద్యోగులు వున్నారు. వీరందరికీ పిలిగ్రిమ్ అలవెన్సు పెంపు జరిగితే టిటిడిపై మరికొన్ని లక్షలు రూపాయలు భారం పడుతుందని నిరాకరించారు. అయితే తమకు కనీసం మానవతా దృక్పథంతో అయినా పిలిగ్రిమ్ అలవెన్సు పెంచాలని విశ్రాంత ఉద్యోగులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లేకపోలేదని విశ్రాంత ఉద్యోగులు అంటున్నారు.

కాఫీ ద్వారా ప్రాణాంతక కేన్సర్

అప్పడాలు, వడియాలు, పఫ్‌లు కేన్సర్ కారకాలే!



నందిగామ,జనవరి 20, ప్రభాతవార్త: ఇది కొంచెం వినటానికి ఆశ్చర్యంగా వున్న జిహ్వాను అల్లాడించే అప్పడాలు, వడియాలు,పఫ్‌లు రోష్టెడ్ కాఫీ(ఇన్‌సెంట్ కాఫీపొడరు) ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధి మనిషి శరీరంలో ప్రబలటానికి కారణంగా పరిణ మిస్తున్నాయి. తెలియ కుండానే అనేక మంది తమకు తాముగా శరీరంలో క్యాన్సర్ కణాలను వృద్ధి చేసుకుంటున్నారు. జాతీయ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్(ఎన్‌సిఐ) అధికారిక సైద్ధాంతిక పత్రిక తాజా సంచిక ఈ విషయాన్ని స్పష్టం చేసింది. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులల్లో రొమ్ము, ప్రొం క్రియాసిస్ క్యాన్సర్ వున్నవారిలో 12శాతం మందిలో సంబంధిత రోగకణాలు ప్రబలటానికి పై పదార్థాలతో పాటుగా వేపుళ్ళు అంటే బాగా రోష్టు చేసిన ఆహార పదార్థాలు కారణమని స్పష్టం చేసారు.కాఫీ ప్రియులకు బాగా వేయించిన కాఫీ గింజలనుంచి తీసిన పోడి ద్వారా కాఫీ తాగటం అలవాటు.అలా స్ట్రాంగ్‌గా వుంటే ఆ రోజో అనుభూతిగా భావిస్తారు.మంచి కాఫీ తాగటమంటే ఓ గొప్పవిషయంగా చెబుతారు.ఆ మధ్య ఓ సినిమాకు దాని పేరుతో పాటుగాు... మంచికాఫీలాంటి సినిమా" అంటూ ట్యాగ్ పెట్టేసారు.అయితే కాఫీ రోస్టు పోడీ ప్రమాదకరమని తెలింది.ఫిల్టరుతో పనిలేకుండా అప్పటికప్పుడు కాఫీ తయారీ ఎక్కువగా ఇన్‌స్టెంట్(తక్షణ)కాఫీ పోడిని వాడుతుంటారు.ఇక వడియాలు,అప్పడాలను ఆహారంలో తినటం ఓ సంప్రదాయక అభిరుచి.అయితే ఇవి కొంచెం మోతాదుకు మించి వేగినా అవి క్యాన్సరును శరీరంలోకి ఆహ్వానిస్తాయి. ఎన్‌సిఐ తన సిద్దాంత పత్రికో ఎకాల్చిన మాంసం,రొమ్ము క్యాన్సరు" అనే వ్యాసంలో ఈ విషయాన్ని వివరించింది.మాంసాన్ని తందూరి మాదిరిగా వొవెన్స్‌లోగాని, నిప్పులపైనగాని, గాడిపోయ్యిలపైన గాని ఎక్కువగా కాల్చితింటే క్యాన్సర్ కణాలు శరీరంలోకి ఎక్కువగా ప్రవేశించటానికి అవకాశం ఉంటుంది. నెయ్యి,కూరగాయలు అంటే క్యారెట్.బంగ్లా దుంప,ఇతర పిండి పదార్థాలుండే కూరగాయలను బాగా మాడ్చటం మంచిదికాదు. ముఖ్యంగా జిహ్వ ప్రియత్వం కోసం తినే బండ్లపైన, ఫలహారశాలల్లో బజ్జీలు,గారెలు,ఇతరాలు తింటూ ఉంటాం. వాటికి కాగునూనెనే వాడింది వాడిందన్నట్లు వలయంగా వినియోగిస్తారు.చాలా ఫలహారశాలల్లో పెద్దపెద్ద ఫలహారశాలల్లో పలు మార్లు వాడిన నూనె బయటకు అమ్మేస్తే కొనుగోలు చేసి తెచ్చి వాడతారు. మాడిన వంటకాల్లో,బాగా కాగిన నూనెలో ఫాలిసైక్లిక్ ఆరోమెటిక్ హైడ్రో కారబ్స్(పిఎహెచ్), వాటిరో సైక్లిక్ ఆమైన్స్(హెచ్‌సిఎ)అనే రసాయనాలు పుడతాయి.ఇవి జీవకణాల్లోని డిఎన్ఎలో మార్పులకు కారణం అవుతాయి.ఈ మార్పులు క్యాన్సరు కణాల పుట్టుకకు దారితీస్తాయి. రొమ్ము క్యాన్సరు వచ్చి చికిత్స తీసుకుని బయటపడిన వారు క్యాన్సరు కారకమయిన మాడ్చిన వంటకాలను తినటం వలన పరిస్థితి విషమవుతుందని ఎన్‌సిఐ సిద్దాంత వ్యాసం స్పష్టం చేసింది. క్యాన్సరు విషయంలో ఆహార నియమాలు అత్యంత అవసరమని అంకాలాజిష్టు డాక్టర్ విక్రాంత్ (విజయవాడ), ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ జివి పూర్ణచంద్ స్పష్టం చేస్తున్నారు. వేడి మీద ఎక్కువ సేపు వండటమే విషాలకు పుట్టుక కారణమని డాక్టర్ పూర్ణచంద్ వివరించారు. వేపుడు కూరలు, నిప్పుల మీద కాల్చిన మాంసంలో విషదోషాలుంటాయని ఆయన అంటున్నారు. అందువలన వ్యాహాలికో, సరదాగానో వెళ్ళినప్పుడు వేపుడు పదార్థాలు తినేటప్పుడు ఆలోచించాలంటున్నారు. టోస్టులు, కూకీలు, బిస్కట్లు, పూరీలు, చక్కిలాలు, పకోడీలు, నాన్‌రోటీలు, టిక్కా వంటకాలు ఎక్రిలమైడ్ విషాలతో నిండినవి

సర్వశిక్షాభియాన్‌లో పారదర్శకంగా ఉద్యోగాల భర్తీ

- అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు,
- అవసరమైతే ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ రద్దు
- అధికార, అనధికార, సిబ్బంది విధుల నుంచి తొలగింపు
- చిత్తూరు జిల్లా సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ డా. ఎం.మధుసూదన్ వర్మ హెచ్చరిక

'వార్త'కు స్పందన



డాక్టర్ ఎం. మధుసూదన్ వర్మ

తిరుపతి (ఎస్వీవర్శిటీ), ప్రభాతవార్త: చిత్తూరు జిల్లా సర్వశిక్షాభియాన్‌లో పారదర్శకంగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతోంది. ప్రభుత్వ నోటిఫికేషన్ విడుదల తర్వాత సర్వశిక్షాభియాన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారులు, సిబ్బంది ఎవరైనా అక్రమ వసూళ్ళకు పాల్పడి ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే వారిని విధుల నుంచి తొలగిస్తామని చిత్తూరు జిల్ల సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ ఎం. మధూసూధన్ వర్మ హెచ్చరించారు. వార్తా దినపత్రికలో శుక్రవారం రాష్ట్రస్థాయి 14వ పేజీ మెయిన్‌లో సర్వశిక్షాభియాన్‌లో... మాయాజాలం...! అనే కథనం ప్రచురితమైంది. ఈ వార్తకు సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు ఆఫీసర్ డాక్టర్ ఎం. మధుసూధన్ వర్మ స్పందించి ప్రభాతవార్తతో మాట్లాడుతూ సర్వశిక్షాభియాన్‌లో పారదర్శకంగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ, ప్రైవేట్ వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తామని అక్రమ వసూళ్ళ పాల్పడి ఉంటే ఏజెన్సీని వెంటనే రద్దు చేయడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా సర్వశిక్షాభియాన్‌లో పనిచేస్తున్న కింది స్థాయి సిబ్బంది నుంచి సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ అధికారులు ఎవరైనా సరే వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉద్యోగాల నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ సంధ్యారాణి, జిల్లా కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదేశాల మేరకు సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టులో జిల్లాలోని వివిధ మండలాల్లో ఖాళీగా ఉన్న 294 ఔట్ సోర్సింగ్ పోస్టులను త్వరలో పారదర్శకంగా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా సర్వశిక్షాభియాన్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తామని అక్రమ వసూళ్ళకు పాల్పడిన ఏజెన్సీ ప్రతినిధులు కానీ, చివరికి ప్రాజెక్టులో పనిచేస్తున్న సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్, సిబ్బందిపై ఫిర్యాదులు స్వీకరించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వెంటనే ఏజెన్సీని రద్దు చేయడంతో పాటు అధికారులు, అనధికారులను విధుల నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. సర్వశిక్షాభియాన్ జిల్లా ప్రాజెక్టు ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి నేటి వరకు జిల్లాలోని అన్ని పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందనీ, సమస్యాత్మక పాఠశాలలను గుర్తించి ఆ పాఠశాలల సమస్యలను సకాలంలో పరిష్కరించడానికి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ అభ్యర్థికి ఉద్యోగాల్లో న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

శేషాచలం అడవిలో అలజడి?

పాపవినాశనం అటవీప్రాంతంలో స్మగ్లర్లు!



తిరుమల శేషాచలం అటవీప్రాంతం

తిరుమల,జనవరి 20, ప్రభాతవార్తప్రతినిధి: శేషాచలం అటవీప్రాంతం విస్తరించివున్న తిరుమలకు 3కిలోమీటర్ల దూరంలోని పాపవినాశనం అడవిలో స్మగ్లర్లు కదలికలున్నట్లు అటవీశాఖ, పోలీసులకు సమాచారం అందింది. పాపవినాశనం ప్రాంతంలో టిటిడి భారీగా ప్రతిష్టాత్మకంగా శ్రీగంధం వనాలను పెంచుతోంది. అంతేగాక ఈ ప్రాంతంలో అటవీసంపద ఎర్రచందనం వృక్షాలు దట్టంగా వున్నాయి. పాపవినాశనం ప్రాంతంలో భక్తుల ముసుగులో తమిళనాడు స్మగ్లర్లు కదలికలున్నట్లు సమాచారంతో టాస్కుఫోర్స్ కూంబింగ్ చేపట్టింది. ఈ కూంబింగ్‌లో భాగంగానే పోలీసులకు రేసుకుక్కలు దుప్పిని తరుముకుంటూ రావడాన్ని గమనించి కాపాడారు. తిరుమల విస్తరించిన ప్రాంతం అధికభాగం టిటిడి అటవీశాఖ పరిధికి వస్తుంది. ఈ మార్గానికి గోగర్భండ్యామ్ మార్గంలోగానీ కడపజిల్లా బాలపల్లి,రైల్వేకోడూరు మార్గంలోగానీ అడవిలోకి చేరుకునే మార్గాలు వున్నాయి. కుక్కలదొడ్డి వద్ద అడవిలోకి ప్రవేశిస్తే తిరుమల మామండూరు వద్ద చేరుతారు. ఈ మార్గాల్లో ఎక్కడ ఎవరు వస్తారనేది కూడా కనిపెట్టలేని దుస్థితి వుంది. తిరుమల అడవులలో చిరుతపులులు, ఏనుగుల సంచారం వుంది. ఈ ప్రాంతంలో భారీగా ఎర్రచందనం వృక్షాలు విస్తరించివున్నాయి. తిరుపతి ,రంగంపేట,చంద్రగిరి, భాకరాపేట అడవుల్లో అటవీశాఖ,పోలీసు టాస్కుఫోర్స్ విభాగాలు జలెల్లడపట్టడంతో స్మగ్లర్లు తిరుమలవైపు కన్నేశారని తెలుస్తోంది.

గత మూడుసంవత్సరాల నుంచి స్మగ్లర్లు భక్తుల ముసుగులో అడవుల్లోకి చేరుకోవడం, అడపాదడపా అవకాశం చూసి ఎర్రచందనం వృక్షాలను నరికి తరలించడం చేస్తున్నారు. పోలీసులు దాడులు చేస్తున్నా స్మగ్లర్లు వారి ఆగడాలను ఆపుకోలేదు. 2014లో తిరుమల అటవీప్రాంతంలో మామండూరు వద్ద ముగ్గురు అటవీశాఖ అధికారులపై స్మగ్లర్లు దాడిచేసి హతమార్చిన విషయం విదితమే. ఆ తరువాత టాస్కుఫోర్స్ పోలీసులు తీవ్రంగా జల్లెడపడుతూ స్మగ్లరులను నియంత్రించినా నడక మార్గాల్లో, చిన్నదారుల్లో అడవుల్లోకి చేరుకుంటున్నారు. తాజాగా శని, ఆదివారాలు రావడంతో భక్తుల ముసుగులో కొండదారుల్లో స్మగ్లర్లు తిరుమల చేరారని సమాచారంతో కూంబింగ్ మొదలుపెట్టారు. బస్సుమార్గాల్లో స్మగ్లర్లు చేరుతున్నా కొంతవరకు కనుక్కోవడం కష్టమే.

అలాంటిది తిరుమల పాపవినాశనం అడవుల్లోకి చేరుకునే మార్గాలు పూర్తిగా టాస్కుఫోర్సు కూడా పకడ్బందీగా నియంత్రించలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో తమిళనాడు నుంచి స్మగ్లర్లు కడపజిల్లా మార్గంలో అడవుల్లోకి చేరుకుంటే సమాచారం అందినా పట్టుకునేందుకు శతవిధాలా కష్టపడాలి. ఈ నేపథ్యంలో తిరుమల పాప వినాశనం, మామండూరు అటవీప్రాంతాల్లో స్మగ్లర్లు తలదాచుకున్నారనే సమాచారంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. పూర్తిస్థాయిలో సిసికెమెరాల పర్యవేక్షణలో వున్నా స్మగ్లర్లు నియంత్రణ కష్టంగా మారిందని అటవీ సిబ్బంది అంటున్నారు.

డోన్ సెల్‌ఫోన్ కారుచౌక

- ◆ చోరీ సెల్‌ఫోన్లు బహిరంగ మార్కెట్‌లోకి
- ◆ ఐఎంఐ నంబర్ సైతం మార్పు
- ◆ రైళ్లల్లో దొంగతనం చేసినవే ఈ సెల్‌ఫోన్లు

అనంతపురం, ప్రభాతవార్త: జిల్లాలో ఎక్కడ చూసినా డోన్ సెల్‌ఫోన్ల గురించే చర్చ. ఈ సెల్‌ఫోన్లు కారుచౌకగా దొరుకుతాయి. రైళ్లల్లో చోరీ కాబడిన ఈ సెల్‌ఫోన్లను దొంగలు ఎంపిక చేసుకొన్న సెల్‌పాయింట్లలో కారుచౌకగా విక్రయిస్తారు. ఐఎంఐ నెంబర్‌ను సైతం తమకున్న సాఫ్ట్‌వేర్ నైపుణ్యంతో మార్చడం ఈ చోరుల ఘనత. కర్నూల్ జిల్లా డోన్ కేంద్రంగా ఈ దొంగలు రైళ్లల్లో చోరీలకు పాల్పడుతుండడంతో ఈ సెల్‌ఫోన్లను డోన్ సెల్‌ఫోన్లుగా పిలుస్తున్నారనే ప్రచారం ఉంది. గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న ఈ వ్యాపారం గురించి ప్రభాతవార్త పరిశోధనలో అనేక అంశాలు బయటపడ్డాయి.

వివరాల్లోకి వెళితే... జిల్లాలోని అనంతపురం, తాడిపత్రి, గుత్తి, గుంతకల్లు పట్టణాలలో కొన్ని షాపుల్లో సెల్‌ఫోన్లు కారు చౌకగా లభిస్తున్నాయి. ఆపిల్ ఐ ఫోన్ మినహా ఏ ఫోన్లు అయినా ఈ షాపులలో చౌకగా దొరుకుతాయి. డోన్ జెంక్షన్ కేంద్రంగా దొంగలు రైళ్లల్లోని ఏసి కాంపార్ట్‌మెంట్లలో, రిజర్వేషన్ల బర్తులలో ఎక్కి, ప్రయాణికులను బెదిరించి ఈ సెల్‌ఫోన్ల దోపిడీకి పాల్పడుతున్నట్లు తెలియవచ్చింది. సెల్‌ఫోన్లు మాత్రమే ఈ ముఠా చోరీ చేస్తుండడంతో పోలీసులకు ఇప్పటి వరకూ ఎటువంటి వ్రాతపూర్వక ఫిర్యాదు ఇవ్వలేదని విశ్వసనీయ సమాచారం. అదీగాక ఈ బెర్తలలో ప్రయాణించే వారు దూరప్రాంతాలు వారు కావడంతో కేవలం సెల్‌ఫోన్ గురించి ఫిర్యాదు చేస్తే సమయం వృథా అవుతుందన్న ఉద్దేశంతో పోలీసు కేసు నమోదు చేయడానికి ఇష్టపడడం లేదు. ఈ దొంగలు సాఫ్ట్‌వేర్ రంగంలో కూడా నిష్ణాతులు. వారు ఐఎంఐ కోడ్‌ను కూడా మార్చగలరు. దీంతో ఈ సెల్‌ఫోన్లు కనిపెట్టడం పోలీసులకు కష్టసాధ్యంగా కనిపిస్తోంది. అదీగాక లాక్ అయిన ఫోన్ల తీయడంలో కూడా చోరులు తమ మేథాశక్తిని ఉపయోగిస్తున్నారు. ఏకంగా సాఫ్ట్‌వేర్ మార్చి, లాక్ తీస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ డోన్ వ్యాపారం ఆరునెలలుగా నిరాటంకంగా కొనసాగుతోంది.

అయితే ఐఫోన్ల టెక్నాలజీని ఈ దొంగలు కనిపెట్టడంలో విఫలమై నట్లు తెలుస్తోంది. మిగిలిన సెల్‌ఫోన్ల విషయంలోనే చోరులు తమ కళను ప్రదర్శిస్తున్నారు. మొదట తాడిపత్రి కేంద్రంగా నడిపిన దందా జిల్లా వ్యాప్తంగా విస్తరించింది. గుత్తి, తాడిపత్రిలలో కొందరు షాపు యజమానులకు పెద్ద ఎత్తున లాభాలు వస్తుండడంతో ప్రత్యేకంగా ఈ డోన్ సెల్‌ఫోన్ విక్రయాలపైనే దృష్టి సారించారు. ఎక్కువ లాభం వచ్చినా, తక్కువ ధరకే సెల్‌ఫోన్లను ప్రజలకు విక్రయిస్తున్నారు.

లాభాలకు అలవాటుపడిన సెల్‌ఫోన్ షాపు యజమానులు జిల్లా వ్యాప్తంగా ఈ రాకెట్‌ను విస్తరించగలిగారు. రైళ్లల్లో చోరీ కాబడిన ఈ సెల్‌ఫోన్లపై పోలీసులకు ఇప్పటివరకూ ఎటువంటి ఫిర్యాదులు అందలేదని పోలీసు వర్గాలు తెలిపాయి. ఈ చోరీ సెల్‌ఫోన్ల విషయంలో జిల్లా ఎస్‌పి జీవీజీ అశోక్‌కుమార్ ప్రత్యేక దృష్టి సారిస్తేనే ఈ డోన్ సెల్‌ఫోన్ ముఠా రాకెట్ బట్టబయలు అయ్యే అవకాశాలు ఉన్నాయి.

నేటి నుంచి సహస్ర మహా చండీయాగం

ఏర్పాట్లను పరిశీలించిన ముఖ్యమంత్రి కెసిఆర్



ఆదివారం ఎర్రవల్లిలో చండీయాగం ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త: సోమవారం నుంచి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు నిర్వహించ తలపెట్టిన సహస్ర మహా చండీయాగం ప్రారంభంకానుంది. కేసిఆర్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో ఉదయం 11 గంటల నుండి ఈ యాగం ప్రారంభం అవుతుంది. ఈకార్యక్రమానికి టిఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ ఛైర్మన్‌లు సిఎం కేసిఆర్ ఆహ్వానించారు. ఐదు రోజుల పాటు ఈ యాగాన్ని నిర్వహించనున్నారు. చతుర్వేద మహారుద్ర సహిత సహ స్ర చండీయాగానికి ఎర్రవెల్లిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగా ఈ యాగానికి సంబంధించిన ఏర్పాట్లను సిఎం కేసిఆర్ ఆదివారం సాయంత్రం పరిశీలించారు. శృంగేరి పీఠాధిపతి భారతీ తీర్థస్వామి, విశాఖ పీఠాధిపతి స్వరూపానంద స్వామి ఆశీస్సులతో 200 మంది రుత్వికులు ఈ యాగం నిర్వహించనున్నారు. యాగశాల పనులను శారదా పీఠం వేద బ్రహ్మణులు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.



ఆదివారం శబరిమలలో అయ్యప్పస్వామి ఆలయాన్ని మూసివేస్తున్న అర్చకులు

అసెంబ్లీ నిరవధిక వాయిదా

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: తెలంగాణ శాసనసభ నిరవధిక వాయిదా పడింది. ఈనెల 17న ప్రారంభమైన తెలంగాణ రెండో శాసనసభ నాలుగు రోజుల పాటు కొనసాగింది. ఆదివారం గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సభలో సమాధానం ఇచ్చారు. తాము ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలపై ఎలాంటి ఆందోళన లేదని స్పష్టం చేశారు. గతంలో ఎన్నికల మేనిఫెస్టోలో లేని 76 అంశాలను సైతం అమలు చేసినట్లు గుర్తు చేశారు. సీఎం ప్రసంగం అనంతరం ధన్యవాద తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. అనంతరం స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ శాసనసభ సమావేశాలు నాలుగు రోజుల పాటు సాగాయనీ, మొత్తం 9 గంటల 21 నిమిషాల పాటు అధికార, విపక్ష సభ్యుల ప్రసంగాలు సాగినట్లు చెప్పారు. మొత్తం ఐదు అంశాలపై సభ్యులు ప్రసంగించారని వెల్లడించారు. ఆ తరువాత శాసనసభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

ఎంత మాట్లాడితే అంత అవకాశం

≫ వెబ్‌సైట్‌ను ఆధునీకరిస్తామని ఆయన ప్రకటించారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 119 నియోజకవర్గాల పరిధిలోని ప్రజలు ఎంతో నమ్మకంతో ఆశలో ఎమ్మెల్యేలను ఎన్నుకున్నారన్నారు. ఇందుకు ప్రజలకు శిరసు వంచి దన్యవాదాలు తెలియజేస్తున్నాననీ, సభ్యులకు ఇది గొప్ప అవకాశమన్నారు. 1977లో మొదటిసారిగా గ్రామస్థాయి సహకార సంఘం అధ్యక్షుడుగా రాజకీయ జీవతాన్ని తాను ప్రారంభించినట్లు పోచారం గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో మంత్రిగా నియమించి, ఈసారి రాష్ట్ర శాసనసభకు సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు కృషి చేసిన సిఎంకు సహకరించిన అన్నిపక్షాల సభ్యులకు, జర్నలిస్టులకు ఆయన దన్యవాదాలు తెలిపారు. విమర్శలు లేకుండా అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. శాసనసభలో చక్కగా వ్యవహారించాల్సిన గురుతర బాధ్యత సభ్యులపై ఉంటుందని శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. సభ్యులకు బాధ్యతలు పెరిగాయని, అహంభావం పెరగలేదన్నారు. అందరం సభా మర్యాదలను గౌరవించాలని కోరారు. సభ పవిత్రతను పెంచాలన్నారు. రాష్ట్ర ప్రగతి, పేద ప్రజల అభ్యున్నతికి, రైతుల శ్రేయస్సు కోసం ఫలప్రదమైన చర్చలు జరుగాలన్నారు. తనకు సభ్యులపై పూర్తిస్థాయిలో విశ్వాసం ఉందని, సభా కార్యక్రమాలు అర్థవంతంగా జరిగేవిధంగా సభ్యులు సహకరిస్తానని ఆశిస్తున్నానన్నారు. సభ్యుల్లో హుందాతనం ఉండాలని, అడ్డగోలుగా విమర్శలు చేయకూడదన్నారు. గత ప్రభుత్వంలో తాను నిర్వహించినా వ్యవసాయ శాఖ దేశానికే ఆదర్శం అయిందన్నారు. రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత కరెంటు ఇతర పథకాలతో దేశంలో నెంబర్ వన్ అయిందన్నారు. తెలంగాణ వ్యవసాయ శాఖ పథకాలపై దేశవ్యాప్తంగా ఆసక్తి తెలుపుతున్నారన్నారు. రాష్ట్రం అన్నిరంగాల్లో దేశంలో నెంబర్ వన్‌గా ఉందన్నారు. శాసనస వ్యవహారాల విషయంలో కూడా రాష్ట్రం దేశంలోనే ఆదర్శంగా నెంబర్‌వన్‌గా ఉండాలన్నారు. తెలంగాణ శాసనసభతీరు ఆదర్శంగా ఉండేవిధంగా తీసుకెళ్లుతానన్నారు. చట్టసభల్లో ప్రతి నిమిషం ప్రతిమాట విలువైందన్నారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వం పనితీరుకు అద్దం పట్టిందని పోచారం తెలిపారు. చట్టసభల పనితీరుపై అవగాహన కోసం జర్నలిస్టులకు శిక్షణ తరగతులు త్వరలోనే ఏర్పాటు చేస్తామని స్పీకర్ శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు.

మరింత బలోపేతం

≫ మాటతో సభ మౌనం దాల్చింది. మరో వాదన చేసేందుకు కూడా విపక్ష సభ్యులెవరూ చొరవ తీసుకోలేదు. సంప్రదాయాల ప్రకారం ఇప్పటివరకు ఏ సందర్భంలోనూ ఏ రాష్ట్రాలకు చెందిన గవర్నర్లు కూడా పార్టీ ప్రస్తావన తెచ్చి మాట్లాడటం జరగలేదని కానీ నిండు సభలో తెలంగాణ ఇన్‌ఛార్జీ గవర్నర్‌గా ఉన్న నర్సింహన్.. టిఆర్ఎస్ ప్రభుత్వం అంటూ చేసిన ప్రసంగించడంతో సహజంగానే ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ ఈ విషయాన్ని ప్రస్తావించింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను ఈమేరకు ఉటంకించిన సమయంలో వెంటనే ముఖ్యమంత్రి స్పంధిస్తూ తమది టిఆర్ఎస్ ప్రభుత్వమే అయినందున ఈ విధంగా గవర్నర్ చెబితే దానికి అభ్యంతరం ఎందుకని ఎదురుదాడి చేయడంతో కాంగ్రెస్ సభ్యులకు మౌనం దాల్చారే కాని తిరిగి వాదనకు దిగలేదు. అధిక మెజారిటీతో తిరిగి ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన కెసిఆర్ ముఖ్యమంత్రిగా సభలో కూడా ఇక నుంచి తిరుగులేని అధికారంతో వ్యవహారించే అవకాశాలుంటాయన డానికి ఇదో ఉదాహరణగా చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన ప్రథమ అసెంబ్లీ ఎన్నికల్లోనూ టిఆర్ఎస్ 63 సీట్ల ఆధిక్యత సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా..తర్వాత టిడిపి, కాంగ్రెస్, ఇతర సభ్యులు చేరడంతో భారీగా బలం పెరిగింది. ప్రస్తుతం కూడా 88 సీట్లబలం రాగా మరో ఇద్దరు ఇప్పటికే చేరిపోయారు. మరికొద్దిరోజుల్లో టిడిపి-కాంగ్రెస్ నుంచి టిఆర్ఎస్‌లో చేరే వారెవరో వెల్లడికానుంది. అయితే లోక్‌సభ ఎన్నికల వరకు ఇతర పార్టీల నుంచి వచ్చే వారు ఎదురు చూడాల్సి వస్తుందనే చర్చ కూడా సాగుతున్నది. కాగా తెలంగాణ రెండో శాసనసభ సమావేశాలు ప్రారంభమై కేవలం నాలుగు రోజులు అదికూడా తొమ్మిది గంటల 21 నిమిషాలపాటు మాత్రమే జరిగి ఆదివారం నాడు నివరధికంగా వాయిదాపడింది.

ముందస్తు ఎన్నికల ఫలితాల ప్రకటన తర్వాత కొంత ఆలస్యంగానే అసెంబ్లీ మొదటి సమావేశాలు ప్రారంభంకాగా, మొదటి రోజు సభ్యుల ప్రమాణస్వీకారం మర్నాడు స్పీకర్ ఎన్నిక నోటిఫికేషన్...ఏకగ్రీవ ఎన్నిక తర్వాత ఉభయసభల సభ్యులనుద్ధేశించి గవర్నర్ ప్రసంగం, చివరి రోజున గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ-ఆమోదంతో తొలి సమావేశాలు ముగిసాయి. తక్కువరోజులే సమావేశాలు కావడంతో ఈ దఫా పార్టీలవారీగా ఎక్కువగా చర్చల్లో పాలుపంచుకునే అవకాశం లేకుండా పోయింది, అయితే కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా లభించింది. నిబంధనల మేరకు మొత్తం సభ్యుల సంఖ్యలో పదో వంతు సభ్యులున్న పార్టీకి ఈ అవకాశం లభిస్తుంది. అయితే 12 మంది సభ్యులుంటే ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా వస్తుంది. అయితే కాంగ్రెస్‌కు సభలో 19 సీట్లు ఉన్నాయి. అయితే ఆయారాం, గయారాం సంస్కృతి పెరిగిపోయిన రాజకీయాల్లో వీరిలో ఎంతమంది చివరి వరకు కాంగ్రెస్‌లో కొనసాగుతారనేది చర్చనీయాంశమైంది. ఒక టిడిపిలో ఇద్దరే ఉండగా, చివరంటూ ఎవరూ మిగలకుండా టిఆర్ఎస్ ప్రయత్నాలు చేస్తుందని, తెలంగాణలో టిడిపి అంటూ ఉండరాదనేది టిఆర్ఎస్ లక్ష్యమనే ప్రచారం ఉంది. కాంగ్రెస్ నుంచి ఎవరూ వెళ్లరని, సిఎల్‌పి నేతగా ఎంపికైన భట్టి విక్రమార్క విశ్వాసంతో చెబుతున్నప్పటికీ టిఆర్ఎస్ ఆకర్ష బలం ముందు ఎంతమంది ఎటువైపు ఉంటారనేది లోక్‌సభ ఎన్నికల తర్వాత వెల్లడికానుంది. శాసనసభలో ప్రతిపక్ష హోదా ఉన్న పార్టీ ఉండరాదనేది టిఆర్ఎస్ ఉద్ధేశ్యమని, అందుకే కాంగ్రెస్ సభ్యుల సంఖ్య 12 కంటే తగ్గించేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇసుందని భావిస్తున్నారు. ఈ మేరకు పది మంది ఇప్పటికే టిఆర్ఎస్ పెద్దలతో ఇప్పటికే సంప్రదించారనే ప్రచారం ఉంది. దీంతో వచ్చే అసెంబ్లీ సమావేశాల వరకు పార్టీల వారీగా బలాబలాలు ఎలా ఉండబోతున్నాయో...

విమానాశ్రయంలో 2 కిలోల బంగారం పట్టివేత

≫ రహస్యంగా వుంచిన బంగారాన్ని డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కాగా ఈ బంగారం షార్జా నుంచి త్రివేంద్రం వెళుతున్న ప్రయాణీకుడు తనకు ఇచ్చాడని నిందితుడు పోలీసులకు తెలిపాడు. ఈ బంగారం విలువ రూ.66 లక్షల 27 వేలుగా తేలింది. ఈ కేసులో ఒక ప్రయాణీకు డు అరెస్టవగా రెండవ ప్రయాణీకుడు పారిపోయాడు. అతని కోసం గాలిస్తున్నారు. అనంతరం ఈ బంగారాన్ని డైరక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకుని, ఇద్దరు ప్రయాణీకులను అరెస్టు చేశారు. దీనిపై శంషాబాద్ పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఇదిలావుండగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆదివారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు సందర్శకులకు అనుమతిని నిలిపివేశారు. ఈ మేరకు విమానాశ్రయ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవాల సందర్భంగా ఉగ్రవాదులు దాడులు చేసే ప్రమాదం వుందని నిఘా వర్గాలు హెచ్చరించిన నేపథ్యంలో విమానాశ్రయం వద్ద భద్రతను పెంచడంతో పాటు సందర్శకులను నిలిపివేశారు. ఇదే సమయంలో ప్రయాణీకులు ముందుగానే విమానాశ్రయానికి రావాలని అధికారులు కోరారు.


రోడ్డు ప్రమాదంలో మెడికో మృతి

మరో ఇరువురికి తీవ్ర గాయాలు

నార్కట్‌పల్లి,జనవరి20 ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలంలోని ఎపి లింగోటం దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక మెడికో దుర్మరణం పాలైంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం జాతీయ రహదారిపై వెళుతున్న స్కూటీని వేగంగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈప్రమాదంలో మెడికో విద్యార్థి రమ్య అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ప్రమాదంలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని క్షతగాత్రులను సమీప ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ప్రమాదానికి గురైనవారు కామినేని మెడికల్ కళాశాల విద్యార్థినులుగా గుర్తించారు.

రూ.12 లక్షల కోట్లు

≫ నిర్ణయించింది. వచ్చేనెల ఒకటవ తేదీ ప్రవేశపెట్టనున్న కొత్త బడ్జెట్‌లో వ్యవసాయ రుణపరపతిని 12 లక్షలకోట్లకు పెంచుతోంది. ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో ప్రభుత్వం రూ.11 లక్షలకోట్లు లక్ష్యం నిర్దేశించింది. ప్రతి ఏటా ప్రభుత్వం వ్యవసాయ రంగానికి లక్ష్యాన్ని పెంచుతూ వచ్చింది. ఈ సారి కూడా పదిశాతం పెంచింది. అంటే గత ఏడాదినుంచి చూస్తే లక్షకోట్లుపెంచి 12 లక్షలకోట్లకు పెంచింది. 2017-18 ఆర్థికసంవత్సరంలో రుణపరపతి లక్ష్యం 11.68 లక్షలకోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది ఈ రంగానికి కేటాయించిన పదిలక్షలకోట్లతోపోలిస్తే పెరిగింది. అదేవిధంగా పంటరుణాలుసైతం 10.66 లక్షలకోట్లుగా పంపిణీచేసింది. రుణపరపతి లక్ష్యం తొమ్మిదిలక్షలకోట్లకంటే 2016-17లో పంటరుణాలు పెంచి మరీ ఇచ్చింది. అధిక దిగుబడులను సాధించేందుకు వ్యవసాయరంగానికి రుణపరపతిప్రధాన భూమికపోషిస్తుంది. సాంప్రదాయ సంస్థలనుంచి కాకుండా కాబూలి వడ్డీలబారినపడకుండా రైతులకు బ్యాంకులనుంచే తక్కువ వడ్డీకి రుణాలిప్పించేందుకు కృషిచేస్తోంది. సాధారణంగా పంటరుణాలకు వడ్డీ తొమ్మిదిశాతంగా ఉంటుంది. స్వల్పకాలిక రుణపరపతి కింద వడ్డీరాయితీని కూడా కల్పిస్తున్నది. రెండుశాతం వడ్డీరాయితీ ఇస్తున్నది. మూడులక్షలవరకూ రుణాలకు వడ్డీరాయితీని అందిస్తుంది. ఏడుశాతం వడ్డీరేటును అమలుచేస్తున్నది.



కాంగ్రెస్ ఎమ్మెల్యేల గొడవ జరిగిన రిసార్ట్

కాంగ్రెస్ ఎమ్మెల్యేల బాహాబాహీ

≫ ఆనంద్‌సింగ్‌అనే ఎమ్మెల్యే తలపై మోదడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెనువెంటనే ఆనంద్‌ను ఆసుపత్రికి తరలించారు. ఎమ్మెల్యే గణేష్ సీసాతో కొట్టడంతో ఆనంద్‌సింగ్ తలకు బలమైన గాయంఅయింది. కాంగ్రెస్ వర్గాల వివరాలప్రకారం గణేష్, ఆనంద్‌లమధ్య మాటామాటా పెరిగి వివాదానికి దారితీసింది. గణేష్ దగ్గరలో ఉన్న ఒకసీసాను తీసుకుని ఆనంద్ తలపై కొట్టినట్లు చెపుతున్నారు. అయితే పార్టీవర్గాలకథనం ప్రకారం ఎమ్మెల్యే గణేష్ బిజెపి అగ్రనాయకత్వంతో టచ్‌లోఉన్నారని, ఆనంద్‌తో ఇదే విషయమై తీవ్ర వాగ్వాదానికి దిగినట్లు చెపుతున్నారు. ఆనంద్‌వల్లనే ఆపరేషన్ లోటస్ విఫలం అయిందని దూషించాడని, దీనితో ఇద్దరిమధ్య తీవ్రస్థాయి ఘర్షణ చెలరేగిందని, తదనంతరం గణేష్ ఆనంద్‌ను తలపై సీసాతో కొట్టినట్లు తేలింది. అయితే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అగ్రనాయకత్వం మాత్రం ఈ కథనాలను ఖండిస్తోంది. ఎమ్మెల్యేల మధ్య ఎలాంటి వివాదం జరగలేదని పేర్కొన్నది. ఛాతీలో నొప్పి కారణంగా ఆనంద్‌సింగ్‌ఆసుపత్రిలో చేరారని, ఆయనకు ఎలాంటి గాయాలు లేవని ఆయన తల్లితండ్రులు కూడా ఆసుపత్రిలోనే ఉన్నారని, ఇతర అంశాలన్నీ పుకార్లేనని రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డికెసురేష్ వెల్లడించారు.

నేపాల్, భూటాన్‌లకు ఆధార్ చాలు

≫ వీసాలేకుండానేప్రయాణించే వెసులుబాటు కల్పించింది. ఈ రెండు వయసులపరిమితిలోలేని వారికి మాత్రం ఈ నిబందనలు అమలులోనికి రావడని, వారికి వీసాలు అవసరం అవుతుందని హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. భారతీయ పైరులు ఎవరైనా భూటాన్‌కు వెళ్లాలంటే ఇకపై వీసా అవసరంలేదు. వారికి పాస్‌పోర్టు ఉంటే ఆధార్‌కార్డుసాయంతోను, లేదా ఎన్నికలసంఘం జారీచేసిన గుర్తింపు కార్డుసాయంతో భూటాన్ పర్యటించవచ్చని వెల్లడించింది. అంతకుముందు 65 ఏళ్లకుపైబడిన వారు, 15 ఏళ్లలోపు ఉన్నవారు వారి పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, కేంద్రప్రభుత్వ హెల్త్‌సర్వీస్ గుర్తింపుకార్డులు, రేషన్‌కార్డులు వీటిలో ఏదో ఒకటి గుర్తింపుగా చూపించాల్సి వచ్చేది. ఇకపై ఆధార్‌కార్డును చూపిస్తే సరిపోతుందనిహోంమంత్రిత్వశాఖ వెల్లడించింది. ఇపుడు తాజాగా ఆధార్‌కార్డును ఈ జాబితాకు జోడించింది. 12 అంకెల విశిష్ట ప్రాధికార గుర్తింపు సంఖ్యను యుఐడిఎఐ జారీచేస్తోంది. ఇపుడు దేశంలోని ప్రభుత్వ సర్వీసులకు ఇదే ప్రామాణికంగా నడుస్తోంది. ఖాట్మండులోని భారతరాయభార కార్యాలయానికి ఈ మార్గదర్శకాలనుసైతం అందచేసింది. అయితే ఖాట్మండులోని భారత రాయబార కార్యాలయం జారీచేసే అత్యవసర ధృవపత్రం ఒకసారి ప్రయాణించేందుకు అనుమతినిస్తుంది. 15నుంచి 18 ఏళ్ల బాలబాలికలు భారత్ నేపాల్‌దేశాలమధ్య వారి పాఠశాలల ప్రిన్సిపాళ్లు జారీచేసే ధృవపత్రాలతో ప్రయాణించే వీలుంటుంది. అదే ఒక కుటుంబం అంటే భార్యాభర్తలు, చిన్నపిల్లలు, తల్లితండ్రులతో కలిసి ప్రయాణిస్తే ఎలాంటి దస్త్రాలు అవసరంలేదు. వారిలో ఒకరికి చెల్లుబాటయ్యే ప్రయాణ పత్రాలుంటే సరిపోతుంది. అదికూడా ఆధార్‌లాంటిపత్రాలు సరిపోతాయని చెపుతోంది.



ఆదివారం గుజరాత్‌లోని కేవాడియా వద్దగల భారీ పటేల్ విగ్రహాన్ని సందర్శించిన ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

ఓటమి తప్పదని ఆరోపణలు

≫ కోల్‌కత్తా ర్యాలీలో వేదికపై ఉన్న నాయకుల్లో ఒకరు బోఫోర్స్ కుంభకోణాన్ని ప్రస్తావించారంటే నిజాలు ఎప్పటికైనా బయటపడతాయని తేలిందని మోడీపేర్కొన్నారు. కోల్‌కత్తా ర్యాలీలో వేదికపై ఉన్న నాయకులు బడానేతలకు కుమార్తెలు, కుమారులుగా వచ్చినవారేనని, రాజకీయాల్లో వారసులను పెంచేందుకే ఈనేతలు తాపత్రయపడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యవ్యవస్థపై విశ్వాసం లేని నాయకులు ఇపుడు వేదికలెక్కి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవాచేసారు. ఇలాంటి వ్యక్తులకు ఎలాంటి ప్రభుత్వసంస్థలు, రాజ్యాంగ సంస్థలపైనా గౌరవం ఉండదని అన్నారు. ప్రజలను పిచ్చివాళ్లని ఈ పార్టీలు భ్రమిస్తున్నాయని, వారి రంగులు మార్చేందుకు ఎలాంటిప్రయత్నాలకైనా ఒడిగడతారని పేర్కొన్నారు. దేశానికి ఇదెంతో ప్రమాదకరమని, గుర్తించి నివారించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఒకవైపు వారి కుటుంబాలను పెంచిపోషించుకునేందుకు వీరు తాపత్రయపడతారని, మరోవైపు ప్రజల్లో హింసనుప్రజ్వరిల్లచేసి లబ్ధిపొందాలనిచూస్తారని, పంచాయతీ స్థాయిలో కూడా పెద్ద ఎత్తున హింసను రెచ్చగొట్టారని ఆరోపించారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు జనరల్‌కేటగిరీలో విద్యా, ఉద్యోగరంగాల్లో రిజర్వేషన్ కల్పించిందని దీనితోప్రతిపక్షాలకు నిద్రలేని రాత్రులే మిగిలాయని అన్నారు. ప్రతిపక్షాలు విద్యారంగ రిజర్వేషన్లపై దుష్ప్రచారంచేస్తున్నాయని, అందువల్లనే పదిశాతం సీట్లనుప్రతి విద్యాసంస్థలోను పెంచామని, ప్రతి ఒక్కరికి అవకాశం లభిస్తుందని రిజర్వేషన్ పొందగలుగుతారని పేర్కొన్నారు. పదిశాతం రిజర్వేషన్ల కారణంగ ఆ ఎస్‌సిఎస్టీ, బిసి కోటాకు ఎలాంటి ప్రభావం ఉండదని, వారికి ఎలాంటి అపోహలు వలదని ఆయన హామీ ఇచ్చారు. కొత్త అవకాశాలు వస్తాయని పదిశాతం రిజర్వేషన్‌తో నిరుపేదలకు మేలుజరుగుతుందని అన్నారు. సబ్‌కాసాత్, సబ్‌కావికాస్ నినాదంతో అన్ని వర్గాలకు సమన్యాయంకోసమే ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. రాజ్యాంగంపై పరిశోధన చేయకుండా గతంలో ఏఒక్క పార్టీ చేయలేని సాహసాన్ని తమ పార్టీచేసిందని, అందువల్లనేమరోమార్గంలేక విమర్శలకు దిగాయన్నారు. రాజ్యాంగంపై పరిశోధన జరిపిన తర్వాతనే పదిశాతం రిజర్వేషన్ అమలుచేసామని, సామాజిక న్యాయానికి ఇపుడున్న ప్రతిపక్షాలు ఏమీ చేయలేకపోయాయయని అన్నారు. అదే మేం చేస్తే వారు విమర్శిస్తారని అన్నారు. మూడునెలలక్రితం ఈ నిర్ణయం తీసుకుంటే అసెంబ్లీ ఎన్నికలకోసమని చెప్పేవారని, అంతకుముందుచేస్తే కర్ణాటక ఎన్నికలకోసం అని చెప్పేవారని, లేదా గుజరాత్ ఎన్నికల్లో లబ్ధికోసమని విమర్శించేవారని అన్నారు. రానున్న ఎన్నికలకోసం బూత్‌స్థాయి కార్యకర్తలుమరింత శక్తివంతం కావాలని, కార్యకర్తలకు పార్టీ ఎంతో గౌరవం ఇస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు,పార్టీకి మధ్యవర్తిగా బూత్ స్థాయి నేతలుంటారని అన్నారు. బిజెపి కార్యకర్తలప్రతిష్ట ఎప్పుడూ భరతమాత ప్రతిష్టను ఇనుమడింపచేసేదిగా ఉంటుందని మోడీ పేర్కొన్నారు.

ఆరోగ్యశ్రీ భేష్!

≫ 1330 టీఎంసీల నీటిని సంపూర్ణంగా వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు.

రెండో ప్రాధాన్యంగా రహదారుల నిర్మాణం

రాష్ట్ర ప్రభుత్వం రెండో ప్రాధాన్యంగా రోడ్ల నిర్మాణాన్ని చేపట్టామనీ, రానున్న రోజుల్లో పాత, కొత్త గ్రామ పంచాయతీలు అన్నింటిలో బీటీ రోడ్లు నిర్మిస్తామని స్పష్టం చేశారు. పాత రోడ్లను అద్దాల్లాగా తీర్దిదిద్దుతామనీ, దీనిపై ఇప్పటికే ఆ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రతీ గ్రామంలో ఎ1 నాణ్యతతో కూడిన బీటీ రోడ్లను నిర్మిస్తామనీ, వచ్చే బడ్జెట్‌లో రోడ్ పాలసీని ప్రవేశపెడతామని వెల్లడించారు. కేసీఆర్ కిట్‌లో కేంద్ర ప్రభుత్వం వాటా ఏమీ లేదనీ, రాష్ట్ర ప్రభుత్వ నిధులతోనే ఈ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎవరూ అడక్కుండానే రాష్ట్రంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామనీ, ఈ పథకంలో భాగంగా ఇప్పటి వరకు 1.32 కోట్ల మందికి పరీక్షలు జరిగాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాన్ని సునేత్ర పేరుతో ఇతర రాష్ట్రాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలను కేంద్ర మంత్రులంతా ప్రశంసించారనీ, నీతి ఆయోగ్ కూడా వీటికి రూ.24వేల కోట్లు ఇవ్వాలని ప్రతిపాదిస్తే కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 24 కూడా ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో చిన్నా,పెద్ద తారతమ్యం లేకుండా రూ. లక్ష వరకు రుణమాఫీ వందకు వంద శాతం అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా రూ.లక్షవరకు రైతులకురుణమాఫీ చేస్తామని చెప్పామనీ, అదే కాంగ్రెస్ పార్టీ ఏకమొత్తంగా రూ. 2 లక్షల వరకు మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందనీ, అయినప్పటికీ ప్రజల విశ్వాసం తమ వైపే ఉందని పేర్కొన్నారు. ఏకమొత్తంలో అమలు చేస్తామని కాంగ్రెస్ చెప్పిన మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఇంత వరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని గుర్తు చేశారు.గతంలో కొన్నిచోట్ల బ్యాంకుల నుంచి వచ్చిన ఇబ్బందులు ఈసారి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వెల్లడించారు. గతంలో రూ. రైతులకు రూ. 17 వేల కోట్ల రుణమాఫీ చేశామనీ అది ఇప్పుడు రూ. 24 వేల కోట్లకు చేరిందని చెప్పారు. గిట్టుబాటు ధర అంశంపై స్పందిస్తూ పంటలకు గిట్టుబాటు ధర ఏర్పాటు చేసుకునే అధికారం రాష్ట్రాలకు లేదనీ, అది కేంద్రం చేతిలో ఉంటుందని తెలిపారు.రాష్ట్రంలోరానున్న రోజుల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ప్రతీ నియోజకవర్గంలో నెలకొల్పి వాటినిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఆహార పదార్థాల కల్తీ బెడదను నివారించేందుకు మంచి బ్రాండ్ వచ్చే విధంగా పాటుపడతామనీ, పంట కాలనీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై అధ్యయనం జరుగుతుందని వెల్లడించారు.

కౌలు రైతులకు రైతు బంధు అమలు చేయలేం

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సభలో ప్రస్తావించిన విధంగా రైతు బంధు పథకాన్ని కౌలు రైతులకు వర్తింపజేయడం సాధ్యం కాదనీ, ఎవరు రైతు, ఎవరు కౌలు రైతు అనేది చూడటం ప్రభుత్వం బాధ్యత కాదని స్పష్టం చేశారు. కౌలు రైతులు మారుతుంటారనీ, అందుకే రైతులే సహృదయంతో ఆలోచించి కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదలకు 2.70లక్షల ఇళ్లను మంజూరు చేసిందనీ, వీటి కేటాయింపులో అవినీతికి అవకాశం లేకుండా ఉండేందుకు లబ్దిదారులను కేవలం లాటరీ విధానం ద్వారానే ఎంపిక చేయాలని నిర్ణయించామన్నారు. దీనికి ముఖ్యమంత్రి నియోజకవర్గమైనా, ఎమ్మెల్యే నియోజకవర్గమైనా అతీతం కాదని స్పష్టం చేశారు. వచ్చే మే తరువాత గ్రామ పంచాయతీ కార్యదర్శులను బాధ్యులుగా చేసి ఏ నియోజకవర్గంలో ఎన్ని ఇళ్లు పూర్తయ్యాయి ? ఇంకా ఎన్ని అవసరం ఉంది ? అనే విషయాలను నిర్ణయించడానికి సమగ్ర నివేదికను తెప్పించుకుంటామని స్పష్టం చేశారు. ఇల్లు నిర్మించుకునే స్థలం ఉన్న వారికి రూ. 5 లక్షలు ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించామనీ, ఆ లెక్కలన్నీ బడ్జెట్‌లో పెడతామని స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన అన్ని విధానాలను గత నాలుగేళ్లలో ప్రజలు గమనించారనీ, అందుకే తిరగి తమ పార్టీకి అఖండ మెజార్టీని ఇచ్చారని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం పబ్లిక్ మీటింగ్ లాగా ఉందని కొందరు అన్నారనీ, వారి రాజకీయ పరిజ్ఞానానికి జాలిపడటం తప్ప చేయగలిగింది ఏమీ లేదన్నారు. కేసీఆర్ ప్రసంగాన్ని ఆమోదించి ఏ పార్టీ ప్రభుత్వాన్ని గెలిపించారో, ఆ పార్టీ మేనిఫెస్టో, అదే పాలసీ గవర్నర్ ప్రసంగంలో ఉంటుందని సీఎం పేర్కొన్నారు.

వచ్చే ఐదేళ్లలో రూ. 10 లక్షల కోట్ల బడ్జెట్

వచ్చే ఐదేళ్లలో తెలంగాణ ప్రభుత్వం ఆదాయ, వ్యయాల అంచనా రూ. 10 లక్షల కోట్లనీ కేసీఆర్ పేర్కొన్నారు. వీటిలో ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పు రూ. 2 లక్షల 40 వేల కోట్లనీ, ఆ అప్పు చెల్లిస్తే మళ్లీ రూ. లక్షా 30 వేల కోట్లు తెచ్చుకునే వీలు కలుగుతుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై ఇప్పటి వరకూ లక్షా 20 వేల కోట్లు ఖర్చు చేయగా, మరిన్ని వ్యయం చేస్తామని చెప్పారు. మరో మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున కేంద్ర ప్రభుత్వం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందన్నారు. అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలి ఉంటుందన్నారు. దీనికి సంబంధించి వచ్చే నెలలో ఆర్థిక సంఘం సభ్యులు రాష్ట్రానికి వస్తారనీ, ఆ చర్చల తరువాతే తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై స్పష్టత వస్తుందని చెప్పారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పెంచిన పెన్షన్లు, రైతు బంధు, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. అయితే, నిరుద్యోగ భృతిని అమలు చేయడానికి మాత్రం ఐదారు నెలల సమయం పడుతుందని పేర్కొన్నారు. ఎవరు నిరుద్యోగి ? ఏ వయసును ప్రాతిపదికగా తీసుకోవాలి ? అనే అంశాలపై ప్రతిపక్ష సభ్యులతో మాట్లాడి విధివిధానాలను రూపొందిస్తామని చెప్పారు. ప్రతిపక్షాలు కోరినన్ని రోజులు శాసనసభను నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కేసీఆర్ స్పష్టం చేశారు. గతంలో కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేశామనీ, అయితే, శాసనసభలో విమర్శలు, నిందల ప్రసంగాలు కాకుండా ప్రజలకు అవసరమైన చర్చ జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని కేసీఆర్ పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి పథకంలో ఎక్కడా ఇబ్బందులు ఎదురు కావడం లేదనీ, ఒకవేళ ఏవైనా ఇబ్బందులు ఎదురైన పక్షంలో వాటిని సరిదిద్దుతామని స్పష్టం చేశారు.

వారం - వర్జ్యం

21-1-2019 సోమవారం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, పుష్యమాసం, శుక్లపక్షం, కార్తి పూర్వాషాఢ

పౌర్ణమి ఉ. 10.46

పుష్యమి రా. 2.28

వ. మ. 12.25-1.49వ

రా. ఉ. 7.30-9.00

యమ ఉ. 10.30-12.00

వార్తాఫలం

మేషం: వ్యాధులు అధికం. దూర దేశ సంచారములు జాగ్రత్తగా ప్రయాణాలు మంచివి.

వృషభం: వత్తిడి వ్యాపారాల్లో ఉత్తరార్థంలో పనులు కలిసివస్తాయి. మనోల్లాసం కలదు.

మిథునం: స్థిరాస్తి యందు పరిశీలనలు చేస్తారు. ఉన్నతమైన గౌరవం లభిస్తుంది. సుఖం.

కర్కాటకం: వ్యాధులు అధికం. దూర దేశ సంచారాలు. జాగ్రత్తగా ప్రయాణాలు మంచివి.

సింహం: ఊహించని ఖర్చులు, ఆర్థిక లావాదేవీలు సంతృప్తినీయజాలవు. సౌఖ్యం అనుభవిస్తారు.

కన్య: వ్యాధులు అధికం. దూర దేశ సంచారాలు. జాగ్రత్తగా ప్రయాణాలు మంచివి.

తుల: వ్యాపారపరమైన ధనలాభాన్ని పొందుతారు. క్రయ విక్రయాలు రెండూ కలిసొస్తాయి.

వృశ్చిక: వ్యాధులు అధికం. దూర దేశ సంచారాలు. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

ధనస్సు: వస్తువుల నాణ్యత మీద ఆలోచనలు చేస్తారు. లాభాలు గడిస్తారు.

మకరం: వ్యాధులు అధికం. దూర దేశ సంచారాలు. జాగ్రత్తగా ప్రయాణాలు మంచివి.

కుంభం: వస్తువుల నాణ్యత మీద ఆలోచనలు చేస్తారు. లాభాలు గడిస్తారు.

మీనం: సాంఘిక సంబంధాలు పెరిగి గౌరవాలు పొందుతారు. ఆధ్యాత్మిక సభలు చూస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

కెసిఆర్ సిఎం కావాలని బిసిలు ఓటేస్తే శఠగోపం పెట్టారు

బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల



సమావేశంలో ప్రసంగిస్తున్న తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

చిక్కడపల్లి, జనవరి 20, ప్రభాతవార్త: బీసీ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సదస్సులో జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గవర్నర్ నరసింహన్ చదివిన 15 పేజీల ప్రసంగంలో బీసీల ఊసు లేకపోవడం విచారకరమన్నారు. బలహీనవర్గాలకు చెందిన బీసీలకు రిజర్వేషన్ కల్పించకపోవడం బీసీలను మోసం చేయడమేనని అన్నారు.ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రిజర్వేషన్‌లు కల్పిస్తున్నప్పుడు బీసీలకు ఎందుకు రిజర్వేషన్‌లు ఇవ్వరని ప్రశ్నించారు. కెసిఆర్ సిఎం కావాలని బీసీలందరు ఓటు వేస్తే వారికి శఠగోపం పెట్టారని విమర్శించారు. పంచాయితీ ఎన్నికల్లో బీసీలకు 22 శాతానికి రిజర్వేషన్లు తగ్గించడం వల్ల 1099 మంది బీసీ సర్పంచులు కాకుండా పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానన్న కెసిఆర్ రిజర్వేషన్ తగ్గించి బీసీలకే పెద్ద గిఫ్ట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ప్రదానీ మోడీ బీసీ అయినప్పటికీ బీసీకు గుండుసున్నా చూపించారని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, మైనారిటీల రిజర్వేషన్లను ఎత్తివేయడంలో భాగంగానే అగ్రవర్ణాల్లో పేదలకు 10శాతం రిజర్వేషన్‌లను కల్పించారని విమర్శించారు. పంచాయితీరాజ్ యాక్ట్‌కు చట్టరూపం వస్తే అధికార పార్టీకి పుట్టగతులు ఉండవన్నారు. బీసీల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని అన్నారు. బీసీల హక్కుల కోసం వీధి పోరాటం ఒకవైపు, న్యాయపోరాటం మరోవైపు చేస్తున్నామన్నారు. రాజ్యాంగాన్ని రక్షించాలని, సామాజిక న్యాయాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 22న అన్ని బీసీ సంఘాలతో సదస్సును నిర్వహిస్తున్నామని, అంతేకాకుండా అగ్రకులాల రిజర్వేషన్‌కు వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనున్నామని అన్నారు. ఇదే డిమాండ్‌తో ఫిబ్రవరి మొదటివారంలో బస్సుయాత్రను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశగోని సంపత్‌గౌడ్, విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ఇంద్రం రజకా, సంపత్, ఎం.దత్తు తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బిసి అభ్యర్థులను గెలించాలి: ఆర్.కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: సోమవారం జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో పోటి చేస్తున్న బిసి అభ్యర్థులను గెలిపించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ఓటర్లుకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్‌లను 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గించిందని, దీంతో బిసిలు 1400 సర్పంచ్ సీట్లకు పోటి చేసే అవకాశం లేకుండా పోయిందని, బిసిలకు కల్పించే 22 శాతంను కూడా మొత్తం 12.751 సర్పంచ్ సీట్లపై కాకుండా ఎస్టీ రిజర్వేషన్‌లు తీసివేసిన తరువాత వచేచ 10,500 సీట్లపై లెక్కించడంతో కేవలం బిసిలకు 18 శాతం మాత్రమే సీట్లు వచ్చాయని విచారం వ్యక్తం చేశారు. అంక గణితానికి కూడా వక్ర భాష్యం చెప్పారని, ఒక వైపు రిజర్వేషన్‌ల శాతం 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గించడం, మరొక వైపు 12.751 సీట్టపై గాకుండా 10,500 సీట్లలో లెక్కిలు తీయడంతో 18 శాతం మాత్రమే ఇచ్చినట్లు తెలిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా స్పందించలేదని, గత్యంతరం లేని పరిస్థితుల్లో సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం బిసి జనాభా 56 శాతం ఉండగా బిసిలకు కేవలం 18 శాతం సీట్లు ఇచ్చి ప్రభుత్వం అణిచివేసిందని, డబ్బులకు, మద్యానికి లోనేకాకుండా ఆత్మగౌరవంతో బిసి అభ్యర్థులను గెలిపించాలని ఆర్.ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పంచాయితీ రాజ్ రిజర్వేషన్‌లకు రాజ్యంగ బద్ధత కల్పించడానికి బిసిలు పోరాటం చేయవలసిన సమయం అసన్నమైందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిల గురించి పట్టించుకోవడం లేదని ఆదివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ధ్వజమెత్తారు. అగ్రకులాలకు పది శాతం రిజర్వేషన్‌లు కల్పించడానికి రాజ్యాంగాన్ని సవరించారని, కాని బిసిల రిజర్వేషన్‌లకు రాజ్యాంగాన్ని సవరించాలని రెండు దశాబ్దాలుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదని, పార్లమెంట్‌లోని 36 రాజకీయ పార్టీలలో 33 పార్టీలు ఏకమై అగ్రకుల రిజర్వేషన్‌లకు మద్దతు ఇచ్చాయని, కాని బిసిల రిజర్వేషన్‌లు కావాలని కోరితే ఒక్క రాజకీయ పార్టీ కూడా స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు బిసిల పట్ల వివక్ష చూపుతున్నాయని, అణిచివేతకు పాల్పడుతున్నాయని ఆయన దుయ్యబట్టారు. బిసిలకు చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ఎస్సీ,ఎస్టీలకు ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్‌లు కల్పించాలని ఇందుకోసం రాజ్యాంగాన్ని సవరించాలని, హైకోర్టు-సుప్రీంకోర్టు జడ్జిల నియామకాలలో పై వర్గాలకు రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తున్నా పట్టించుకోవడం లేదని, ఈ డిమాండ్ల సాధన కోసం బిసిలు సమరశీల పోరాటాలు నిర్వహించాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు.

పూర్తిస్థాయిలో ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదు: గండ్ర

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: ఎన్నికలు పూర్తయి నెల రోజులు గడిచినప్పటికీ పూర్తిస్థాయిలో ప్రభుత్వాన్ని ఎందుకు ఏర్పాటు చేయలేదని కాంగ్రెస్ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రశ్నించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంత్రి వర్గ విస్తరణ జరగకపోవడంతో పాలన కుంటుపడే పరిస్థితి ఉందని గండ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గవర్నర్ ప్రసంగం ఎన్నికల్లో కెసిఆర్ ప్రసంగాన్ని తలపించిందన్నారు. గడిచిన కొంత కాలం పాలన స్తంభించిందన్నారు. ఏ నిర్ణయం తీసుకోలేకపోయారన్నారు. కర్నాటకలో సంకీర్ణ ప్రభుత్వం కారణంగా రద్దు అయిందని, కాని తెలంగాణ అలాంటి పరిస్థితి లేదని, కాని రద్దు చేశారన్నారు. 88 ఎమ్మెల్యేలతో గెలవడమే కాకుండా మరో ఇద్దరు ఎమ్మెల్యేలు వచ్చారని, అయినప్పటికీ ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఎందుకు ఏర్పాటు చేయలేదని ప్రశ్నించారు. పూర్తిస్థాయిలో ప్రభుత్వం లేకపోతే ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. రానున్న రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ఆ తరువాత మున్సిపాలిటీల ఎన్నికలు వస్తాయి. ఎన్నికల కోడ్ వస్తాయని, అప్పుడు అభివృద్ధి ఆగిపోయే ప్రమాదం ఉందని, అందుకే తక్షణమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రుణమాఫీ విషయంలో గతంలో మాదిరి కాకుండా ఏక కాలంలో చేయాలని, రుణమాఫీ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. రైతుపాసు పుస్తకాలు ఇంకా అందలేదని, వాటిని అందించాలన్నారు. తన నియోజకవర్గమైన భూపాలపల్లిలో 30-40శాతం పాస్‌పుస్తకాలు అందలేదన్నారు. గవర్నర్ ప్రసంగంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారని, మీ గవర్నర్ అంటూ వ్యాఖ్యానించారు. ఈవిషయంలో ముఖ్యమంత్రి కెసిఆర్ జోక్యం చేసుకుని, మీ గవర్నర్ అన్నారని, తెలంగాణ గవర్నర్ అంటూ వ్యాఖ్యానించాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని, అందుకే టిఆర్ఎస్ అంటూ రాసారని, భవిష్యత్తులో రాశారన్నారు. మార్కెట్ వైపు గిట్టుబాటు కల్పించాలని, దీనికి సంబంధించి మార్కెట్ ఫండ్ ఏర్పాటు చేయాలన్నారు. మిర్చిరైతు ధర్నాలను అపాలన్నారు. రెండు పడగ గదుల ఇళ్ల పథకంలో తీవ్రమైన జాప్యం జరుగుతుందన్నారు. దీని వల్ల ప్రజల సొంతింటి కల నెరవేరలేదన్నారు. రైతుబీమా చెల్లింపు దస్త్రాలు చాలా వరకు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.

'పల్లె పోరు'లో 'పందెం కోళ్లు'!

భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త: "బూర్గంపాడు మండలంలో అదొక చిన్న గ్రామపంచాయతీ... పారిశ్రామికప్రాంతంగా ఉన్న సారపాకలో గతంలో కేవలం ఓ వార్డుగా ఉన్న తాళ్లగొమ్మూరు ప్రాంతం నేడు ప్రత్యేక పంచాయతీగా మారింది... అక్కడున్న ఓటర్ల సంఖ్య దాదాపు 700 పైన మాత్రమే... ఈ చిన్న పంచాయతీలో సర్పంచి పదవి కోసం ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతుండగా, ఓ అభ్యర్థి ఒక్కొక్క కుటుంబానికి రూ.2,000తోపాటు ఓ బ్రాండెడ్ మిక్సీ కూడా సమర్పించుకుంటూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు... మిగిలిన అభ్యర్థులు కూడా రకరకాల వాగ్దానాలు, నినాదాలతో ఓటర్లను కలుసుకుంటూ రూ.500 నుంచి రూ.2,000 వరకు ఖర్చు చేస్తున్నారు... మరో గ్రామపంచాయతీలో అభ్యర్థులు తాయిలాలతోపాటు తమ విధేయతను చాటుకునేందుకు ఓటర్ల కాళ్లపై పడిపోతూ దండాలు పెండుతున్నారు. తమనే గెలిపించాలని వేడుకుంటూ సాష్టాంగ ప్రమాణాలు చేస్తున్నారు... ఇంకొక పంచాయతీలో ఓటర్లను మచ్చిక చేసుకునే క్రమంలో స్టీలుగిన్నెలు పంచుతూ, పనిలోపనిగా వాటిలో చికెన్, మటన్‌తో నింపి మరీ అందిస్తున్నారు. గతంలో పలుకే బంగారంలాగా వ్యవహరించిన వారంతా ఈ ఎన్నికల పుణ్యమాని మాటలు కలుపుతూ తామెంతో దగ్గరివారమనే 'సెంటిమెంట్'తో ఓట్లు కొల్లగొట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు, వారు పడుతున్న పాట్లు నవ్వు తెప్పిస్తున్నాయి... " ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలపోరాటం ఏస్థాయిలో జరుగుతోందనేందుకు ఇవే మచ్చుకు కొన్ని ఉదాహరణలు.

గెలుపే లక్ష్యంగా.. వెనుకాముందూ చూడని పోరాటాలు

ఇటీవలి సంక్రాంతి కోడిపందేలను తలపిస్తున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో అభ్యర్థులు చావోరేవో తేల్చుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డి పోరాడుతున్నారు. ఓ యుద్ధంలాగా భావిస్తున్న అభ్యర్థులు 'విజయమో... వీరస్వర్గమో' అనే రీతిలో వెనుకాముందూ చూడకుండా తమ శక్తినంతా ధారపోసి పోరాడుతున్నారు. ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో డబ్బులు మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేస్తూ తాయిలాలతో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తంటాలు పడుతున్నారు. ఓ విధంగా చూస్తే గతంలో ఎన్నడూ లేని స్థాయిలో గ్రామపంచాయతీల ఎన్నికల పోరాటం ఉధృతంగా సాగుతోంది. ఏజెన్సీప్రాంతంలో మహిళలకు రిజర్వ్ చేసిన ఓ గ్రామపంచాయతీలో ఓ సర్పంచి అభ్యర్థి ఖర్చు అనధికారికంగా రూ.15లక్షలు దాటుతోందనే అంచనా వేస్తున్నారు. 4000కు పైగానే ఓటర్లున్న ఆ పంచాయతీలో ఓట్లను కొనుగోలు చేసేందుకు ముగ్గురు అభ్యర్థినులు పోటాపోటీగా ఖర్చు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఐదేళ్లలో సంభవించిన రాజకీయ పరిణామాలు, గ్రామాల్లో కూడా పెరిగిపోయిన రాజకీయ చైతన్యం కారణంగా ఈసారి పంచాయతీ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారిపోయాయి. ఎలాగైనా గెలిచి గద్దెనెక్కాలనే ఉబలాటం యువతలో కూడా పెరిగిపోయింది. అధికారం ఉంటే ఎలాగైనా డబ్బులు సంపాదించుకోవచ్చనే ధీమాతో, పోటీ చేస్తున్న గ్రామస్థాయి నాయకులు ఎంత ఖర్చయినా పెట్టేందుకు వెనుకాడటం లేదు. ప్రధానంగా కాంట్రాక్టు పనులు, ఇసుక అక్రమరవాణా, ఇతరత్రా పలు రకాల పైరవీలు చేసుకునేందుకు, ముందు ముందు నాయకులుగా ఎదిగేందుకు గ్రామపంచాయతీ ఎన్నికలను 'తొలిమెట్టుగా' భావిస్తున్నారు. దీంతో పల్లె పోరాటం పదునెక్కిపోయింది. గతంలో సర్పంచి పదవిపైనే ఎక్కువగా మోజు పడే అభ్యర్థులుండగా, నేడు మారిన నిబంధనలతో ఉపసర్పంచి పదవిపై కూడా కన్నేసి వార్డులలో గెలిచేందుకు పోటీపడుతున్నారు. ఈ నేపథ్యంలో పల్లెల్లో ఎన్నికలు మరీ ప్రతిష్టాత్మకంగా మారిపోయాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఏజెన్సీప్రాంతం కావడంతో అత్యధికశాతం సర్పంచి పదవులు గిరిజనులకే రిజర్వ్ చేయబడ్డాయి. గిరిజనేతరులకు ఉన్న అవకాశం ఉపసర్పంచిగా నెగ్గడమే కావడంతో ఆ పీఠం ఎక్కేందుకు ఆరాటపడుతున్న జనరల్ అభ్యర్థులు తమకు అనువైన వార్డులలో పోటీకి దిగారు. ఎవరికివారే తమ వార్డులో నెగ్గడంతోపాటు, ఉపసర్పంచి పదవి విషయంలో తమకు పోటీ వస్తారనుకునే ప్రత్యర్థులను ఓడించేందుకు కూడా కంకణాలు కట్టుకొని మరీ వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. దీంతో వార్డులలో కూడా పోటీ తీవ్రంగా నెలకొంది. ఉపసర్పంచి పదవికోసం ఆరాటపడుతున్న ఓ వార్డు అభ్యర్థి తన వార్డు పరిధిలో ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు దాదాపు రూ.8లక్షలు ఖర్చు చేస్తున్నారని సమాచారం. అతను తన వార్డుతోపాటు, తనకు మద్ధతునిచ్చేవారిని కూడా గెలిపించుకునేందుకు ప్రతి వార్డులో అభ్యర్థులకు కూడా అదనంగా మరికొంత ఖర్చుల కోసం అందిస్తున్నాడంటేనే ఈ ఎన్నికలు ఎంత ప్రాదాన్యత సంతరించుకున్నాయనేది అంచనా వేయవచ్చు.

పదవి పిచ్చి అంటించి పరుగులు పెట్టిస్తున్నారు

పార్టీలకతీతంగా జరగాల్సిన పంచాయతీ ఎన్నికలు పార్టీల బలాబలాలకు నిదర్శనంగా మారిపోయాయి. అందుకే పైస్థాయి నాయకులు పల్లెల్లోని తమ తమ మద్ధతుదారులకు పదవి పిచ్చి అంటించి పరుగులు పెట్టిస్తున్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలోనే భిన్నమైన ఫలితాలు వెల్లడైన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఈ గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజయాలు సాధించి, పట్టు నిలుపుకునేందుకు అధికార తెరాస, ప్రతిపక్షాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. రాష్ట్రంలో రెండోసారి కూడా రికార్డుస్థాయిలో అత్యధికంగా మెజారిటీ సాధించిన తెరాస, తమ పార్టీకి ఓటమిని రుచి చూపించిన ఖమ్మంజిల్లాలో పూర్వ వైభవాన్ని సాధించుకునేందుకు ఈ ఎన్నికలను వాడుకుంటోంది. ప్రతిపక్షాలు కూడా అధికారపార్టీ ప్రభావాన్ని తట్టుకొని పల్లెల్లో పట్టు నిలుపుకునేందుకు తంటాలు పడుతున్నాయి. రాష్ట్రంలో ఎక్కడా లేని స్థాయిలో ఇక్కడ అత్తెసరు మార్కులే రావడం ఆ పార్టీ అధినాయకత్వానికి మింగుడు పడటం లేదు. ఈ విషయంలో తెరాస అధినాయకత్వం నైతికంగా ఆలోచించుకోవాల్సిన పరిస్థితి తలెత్తడంతో గ్రామస్థాయిలో తిరిగి పట్టు పెంచుకునేందుకు ఆ పార్టీకి ఇదే మంచి అవకాశంగా కనిపిస్తోంది. లోక్‌సభ ఎన్నికలు కూడా దగ్గర పడుతుండటంతో అప్పటికల్లా ప్రతిపక్షాలను బలహీనపరిచేందుకు ఇదే అదనుగా ఆ పార్టీ భావిస్తోంది. అధికారపార్టీ హోదాలో రాష్ట్రంలో పూర్తిస్థాయిలో పట్టు బిగించడం తెరాసకు కలిసివస్తోంది. ఇప్పటికే ఈ జిల్లాలో కారుకు రిపేరు చేసే బాధ్యతను స్వయంగా భుజానికెత్తుకున్న యువనేత సారథ్యంలోనే తెరాస శ్రేణులు ముందుకు కదులుతుండగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలైన నేతలు మాత్రం ఇంకా ఆ షాక్ నుంచి తేరుకోకపోవడం కొన్నిచోట్ల ప్రతిపక్షాలకు కాస్త ఊరటనిస్తోంది. కాకపోతే అధికారపార్టీ ముద్రతో కుర్చీ ఎక్కేందుకు ఎక్కువమంది ఆరాటపడుతుండటం, పంచాయతీల్లో కూడా అధికారపార్టీకి విజయాలనందిస్తే అభివృద్ధి సాధనలో అవకాశాలు మెరుగవుతాయనే ప్రచారం కారణంగా అత్యధికులు అధికారపార్టీ వైపు ఆకర్షితులవుతున్నారు.

ఏకగ్రీవ పంచాయతీలు

ఏకగ్రీవ పంచాయతీల్లో పాలకవర్గాలను పరిశీలిస్తే ఎక్కువ మంది తెరాస నాయకులే ఉన్నారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో ఫిర్యాదుల పరంపర కొనసాగిన అధికారపార్టీలో ప్రస్తుతం నాయకులు, కార్యకర్తలు వర్గాలకతీతంగా ఐక్యంగా ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తున్నప్పటికీ అంతర్గతంగా మాత్రం ఇంకా వర్గపోరు కొనసాగుతూనే ఉంది. ఓవైపు అధికారపక్షంలో ఉత్సాహం, కదనోత్సాహం కనిపిస్తుండగా, ప్రతిపక్షాల నాయకులలో మాత్రం ఇంకా నిస్తేజం కొనసాగుతోంది. నాయకులు ఏమీ పట్టించుకోకుండా ఉంటున్నప్పటికీ, కిందిస్థాయి క్యాడర్ మాత్రం తమ భవిష్యత్తు కోసం ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయం కోసం శ్రమిస్తోంది. రాష్ట్రస్థాయిలో తమ పార్టీల పరాజయాల ప్రభావంతో డీలా పడిన ప్రతిపక్ష శాసనసభ్యులు కూడా ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో క్యాడర్‌ను ముందుకు నడిపించాల్సిన బాధ్యత గురించి పెద్దగా పట్టించుకోకపోతుండటం క్యాడర్‌లో అసహనం పెంచుతోంది. ప్రతికూల పరిస్థితుల్లో రాజకీయ భవిష్యత్తు కోసం, కీలకమైన గ్రామస్థాయి పదవుల కోసం తీవ్రంగా శ్రమిస్తున్న కిందిస్థాయి నాయకులు భయంభయంగానే ముందుకు సాగుతున్నారు. ఈ పరిస్థితుల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలివిడతగా సోమవారం జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. తొలివిడత పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రభావం రెండు, మూడో విడత ఎన్నికల్లో కూడా పడనుండటంతో, నేడు పోలింగ్ జరుగనున్న గ్రామపంచాయతీలు అధికార, ప్రతిపక్షాలకు కీలకంగా మారాయి.

నువ్వా.. నేనా అంటున్న అభ్యర్థులు
తొలి విడత పోలింగ్.. ఫలితాలు నేడే

మధ్యధరా సముద్రంలో 170 మంది గల్లంతు

త్రిపోలి, (లిబియా), జనవరి 20: మధ్యధరా సముద్రంలో వలసదారులు ప్రయాణిస్తున్న పడవలు మునిగిపోవడంతోసుమారు 170మందిక పైగా గల్లంతయ్యారని ఇటలీ నావికాదళం వెల్లడించింది. వలసదారులతోప్రయాణిస్తున్న రెండు పడవలు మునిగిపోవడంతో ఈ విషాదం చోటుచేసుకుంది. గల్లంతయిన వారంతా చనిపోయి ఉండవచ్చని అంచనా. లిబియా తీరంలో శనివారం ఒక పడవ మునిగిపోయిందని ఇటలీ నావికాదళం వెల్లడించింది. మొత్తం 117 మందికిపైగా ఉన్నట్లు అంచనావేసారు. వీరిలో పది మంది మహిళలు, ఇద్దరు చిన్నారులు, ఒక పసికందు కూడా ఉన్నారు. ఈ పడవ లిబియాలోని గారాబుల్లిరేవునుంచి ప్రారంభం అయింది. సుమారు పది గంటలతర్వాత మునిగిపోయి ఉంటుందని వలసదార్ల అంతర్జాతీయ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఈ పడవలోనే మొత్తం 120 మంది ప్రయాణీకులున్నారు. మరో పడవ మొరాకోనుంచి బయలుదేరి మధ్యధరా సముద్రానికి పశ్చిమంవైపు అలబోరన్ సముద్రంలో మునిగిపోయినట్లు నావికాదళ అధికారులు వెల్లడించారు. ఈ పడవలో 53 మంది ప్రయాణిస్తున్నారు. ఈ పడవనుంచి కొన ఊపిరితో తీరానికి వచ్చిన ప్రయాణీకుణ్ణి గుర్తించి తీరప్రాంతంలో అధికారులు చికిత్స చేస్తున్నారు. ఇవేకాకుండా లిబియాలోని జువార తీరంలో మరో పడవ మునగడంతో 47 మందిని రక్షించినట్లు ఛారిటీ సీవాచ్ అనే సంస్థ ప్రకటించింది.

మెక్సికో గోడ నిధులకు ట్రంప్ తాయిలాలు!

వాషింగ్టన్, జనవరి 20: మెక్సికో సరిహద్దుగోడనిర్మాణానికి 500 కోట్ల డాలర్ల నిధుల ప్రతిపాదనకు ఆమోదం పొందేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తాత్కాలికప్రతిపాదనలు తెరపైకి తెచ్చారు. సుమారు పదిలక్షలమంది వలసదారులను అప్పగింతకార్యక్రమానికి తాత్కాలిక ఉపశమనం కల్పిస్తామని చెపుతూ అయితే కాంగ్రెస్ ప్రతినిదులు మెక్సికన్ సరిహద్దు గోడకు నిధుల ప్రతిపాదనకు ఆమోదించాల్సి ఉంటుందని ప్రకటించారు. డెమొక్రాట్లు ఈ ప్రతిపాదనను పదేపదేతిరస్కరిస్తున్నారు. ప్రస్తుతం ఐదువారాలుగా కొనసాగుతున్న షట్‌డౌన్‌కు తెరదించేందుకు ట్రంప్ కొత్త ఎత్తుగడ వేసి శ్వేతసౌధంనుంచి టివిలోప్రసంగించారు. రెండుకేటగిరీల వలసదారుల అప్పగింతపై కొంత వెసులుబాటును ప్రకటించారు. ఏడులక్షలమందికిపైగా ఉన్న చిన్నపిల్లల కేటగిరీ అంటే డ్రీమర్స్ ఎవరైతే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నారో వారికి సడలింపులు ఇస్తామని ప్రకటించారు. మరో మూడు లక్షలమంది ఇతర వలసదారులకు సైతం పరిరక్షణ హోదా ఇస్తామని, వారి పరిమితి ముగిసినా వారికి అవకాశం ఇస్తామని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రతిపాదనలతో సహజ సిద్ధంగా వలస విధానంలోసంస్కరణలకు ఆస్కారం కల్పించినట్లవుతుందని,ప్రస్తుతం ఏడులక్షమందిడ్రీమర్లకు పౌరసత్వం మినహా పనిచేసుకుఏందుకు మాత్రమే అనుమతి ఉంది. వీరితోపాటు మరో మూడులక్షలమందికి ఉపశమనం కలుగుతుందని, టిపిఎస్ కింద రక్షణపొందుతున్నవారికిమరో మూడేళ్లపాటు వీసాలు పొడిగిస్తామని ట్రంప్ తాజాగా ప్రతిపాదించారు. అంతేకాకుండా ట్రంప్ 800 మిలియన్ డాలర్ల అత్యవసర మానవతా సాయం, మరో 800 మిలియన్ డాలర్లు మాదకద్రవ్యాల గుర్తింపు టెక్నాలజికి నిధులు అవసరం అవుతుందని, అమెరికా ఓడరేవుల్లోనికి ప్రవేశానికిసైతం ఈ నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ షట్‌డౌన్ ముగింపునకు ఒక ప్రత్యామ్నాయం సూచిస్తున్నామని, దక్షిణాది సరిహద్దుల్లో ఉన్న సమస్యను నివారించేందుకు ఇదే సరైన మార్గమని ట్రంప్ పేర్కొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు
రూ.రెండు లక్షల కోట్లా!
15 రోజులకోసారి సిఎల్పీ సమావేశం : భట్టి

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త : ఇక నుంచి ప్రతీ 15 రోజులకు ఒకసారి సీఎల్పీ సమావేశం నిర్వహిస్తామని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క తెలిపారు. పంచాయతీ ఎన్నికల తరువాత సీఎల్పీ కమిటీలపై చర్చించనున్నట్లు చెప్పారు. ఆదివారం అసెంబ్లీ లాబీల్లో విలేకరులతో మాట్లాడుతూ సీఎల్పీ నేతగా ఎంపిక చేసిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలుపుతున్నామనీ, మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి ఆశీస్సులు తీసుకున్నట్లు చెప్పారు. తనను సీఎల్పీ నేతగా ఎంపిక చేసినందుకు హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలిపేందుకు త్వరలోనే ఢిల్లీకి వెళ్లనున్నట్లు చెప్పారు. పీసీసీతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో చేపడుతున్న ప్రాజెక్టులపై రూ. లక్ష కోట్లు ఖర్చు చేసినట్లు సీఎం కేసీఆర్ చెబుతున్నారనీ, అయినప్పటికీ ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాలేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టులపై రూ. రెండు లక్షల ఇరవై ఐదు వేల కోట్లు ఖర్చు ఎక్కడా చూడలేదని పేర్కొన్నారు. ఈ ఖర్చు ద్వారా పారే నీళ్లలో కనబడాలని కానీ, అలా ఎక్కడా లేదని చెప్పారు. ఈ నిధులపై అర్థవంతమైన చర్చ జరగాలన్నారు. దీనిపై సీఎం సమాధానం చెప్పాలనీ, లేనిపక్షంలో సాంకేతిక నిపుణులతో కలసి ప్రాజెక్టుల బాట పడతామని చెప్పారు. ప్రభుత్వంపై నిర్మాణాత్మకంగా పోరాడతామనీ, రెండేళ్లుగా ప్రజా సమస్యలపై అసలు చర్చ జరగలేదన్నారు. సీఎం ప్రాజెక్టులను నేనే డిజైన్ చేస్తా అంటునా న్నరనీ, ఆయనకు టెక్నికల్ గురించి తెలుసా లేదా అని ప్రశ్నించారు. దీనిపై ఎక్స్‌పర్ట్స్ కమిటీ వేయాలనీ, అర్థ వంతంగా నిధులు ఖర్చు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరతామని చెప్పారు. వచ్చే అసెంబ్లీ సమావేశాలనైనా ఎక్కువ రోజులు జరపాలని డిమాండ్ చేశారు. ప్రతీ ఏడాది రెవెన్యూ సదస్సులను టీఆర్ఎస్ ప్రభుత్వం చేయాలేదనీ, భూ ప్రక్షాళన పేరు మీద ఉమ్మడి రాష్ట్ర పాస్‌బుక్‌లను తొలగించి కొత్త పాస్‌బుక్‌లు ఇచ్చారని విమర్శించారు.



భట్టివిక్రమార్క

ఆకట్టుకుంటున్న గులాబి ప్రదర్శన

మధురానుభూతిని కల్గిస్తోన్న 300 రకాలు

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: అందమైన పూలను చూస్తే మనసుకు అహ్లాదం కలుగుతుంది. రంగు రంగుల్లో విరిసిన పూల సోయగాలను ఒకే చోట చూస్తే నయనానందమే. హరివిల్లు రంగులు అద్దుకుని, ముద్దగా పూచే గులాబీల అందానికి అందరూ గులాం కావాల్సిందే.



ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన 37వ ఆలిండియా వార్షిక గులాబీల ప్రదర్శన

అలాంటి ఆనందానికి కేరాఫ్‌గా మారింది భాగ్యనగరం. చిట్టి, చిన్ని గులాబీల నుండి పెద్ద పెద్ద గులాబీలు సప్తవర్ణాలతో కొలువుతీరి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. పిల్లలు, పెద్దలు కుటుంబ సమేతంగా విచ్చేసి గులాబీ మొక్కలను ఆసక్తిగా తిలకిస్తున్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన గులాబి పుష్ప ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అరుదైన రంగు రంగు రోజా పూలు ఒకేచోట కొలువుదీరితే చూడడానికి రెండు కళ్లు చాలవు. అలాంటి అరుదైన అవకాశాన్ని కల్పించింది హైదరాబాద్‌లోని రోజ్ సొసైటీ. గులాబీల గొప్పదనాన్ని చాటి చెప్పాలనే ఉద్దేశ్యంతో రోజ్ సొసైటీ ఆధ్వర్యంలో 37వ ఆలిండియా వార్షిక గులాబీల ప్రదర్శన ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో ఏర్పాటు చేసింది. ఈనెల 19వ తేదీ నుండి మూడు రోజుల పాటు అంటే ఈనెల 21వ తేదీ వరకూ జరిగే ఈ ప్రదర్శనలో ఒకటి కాదు రెండు కాదు వందల రకాల గులాబీలను ఒకే చోట చూసే అవకాశాన్ని కల్పించడంతో వాటిని చూసేందుకు ఎగబడుతున్నారు. వివిధ ప్రాంతాల నుండి తీసుకొచ్చిన గులాబీ పువ్వుల రకాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. లోకల్, హైబ్రీడ్ రోజాలు, ఎరుపు, తెలుపు, పసుపు రంగుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. రోజ్ షో నందన వనాన్ని తలపిస్తోంది. అరుదైన గులాబీ అందాలు మైస్మరైజ్ చేస్తున్నాయి. గులాబీలను చూసి నగరవాసులు మైమరచిపోతున్నారు. సప్తవర్ణ కాంతులతో కూడిన పువ్వులు కేక పుట్టిస్తున్నాయి. ఐదు వందలకు పైగా పూల మొక్కలు ఒకే చోట కొలువుతీరాయి. రంగు రంగుల పూలు విభిన్న రకాల మొక్కలతో అందమైన ఆకృతులు కొలువుదీరాయి. ఎన్నెన్నో వర్ణాల పూలు ముసి ముసి నవ్వులతో సందర్శకులను స్వాగతిస్తున్నాయి. ఆ పూల సోయగాలను చూస్తుంటే ఇంద్రధనుస్సు నేలపై విరిసినట్లు, పుడమి రంగుల తివా చీగా మారినట్లు తోస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. పూల సోయగాలు, ఉద్యాన సొబగులతో కట్టి పడేసింది. సందర్శకులకు పూర్తి అహ్లాదం, ఆనందాని పంచుతోంది. రంగు రంగుల పుష్పాలు మధురానుభూతిని కల్గిస్తున్నాయి. వేల రకాల పూలు ఒకేచోట గుబాళిస్తూ సువసనాలు వెదజల్లుతున్నాయి. వేడుకలకే వెలుగుగా మారుతున్న గులాబి అందాలను చూస్తే చాలు మనసు పులకరించిపోతోందంటున్నారు సందర్శకులు. మనసులోని భావాలను ఎక్స్‌ప్రెస్ చేయాలంటే ఓ రోజాను ఇస్తే సరిపోతుందంటారు యువత. ఇక ప్రేమికుల రోజు లవర్స్ ఇచ్చుకునే బహుమతిలో మధురమైన అందమైన గిఫ్ట్‌గా రోజ్ నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు గులాబీ ప్రదర్శనకు విచ్చేస్తున్న యువతీ, యువకులు. కాగా మొఘలుల పాలనా కాలంలో గులాబీలు ఇరాన్ నుంచి భారత్‌కు వచ్చినట్లు హైదరాబాద్ రోజ్ సొసైటీ సభ్యుడొకరు వెల్లడించారు.

సంప్రదాయ గులాబీల పెంపకంపై అవగాహన కల్పించేందుకు తరచూ ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ రకాల గులాబీ మొక్కలు గురించి, వాటిని ఎలా పెంచుతున్నారు, ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలను సందర్శకులు అడిగి తెలుసుకుంటున్నట్లు చెప్పారు. ప్రదర్శనకు భారీ సంఖ్యలో వచ్చిన ఎంట్రీల నుండి ఎంపిక చసిన 300కు పైగా రకాలను ఈ ప్రదర్శనలో ఉంచినట్లు రోజ్ సొసైటీ నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రదర్శన కోసం దేశ వ్యాప్తంగా పలు ప్రాంతాల నుండి గులాబీ ప్రేమికులు, ఎగుమతిదారులు, వ్యాపారవేత్తలు, రైతులు, హైబ్రిడైజర్లు వచ్చారన్నారు. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల్లో గులాబీలతో ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

జూన్ 26 నుండి హైదరాబాద్‌లో 'ఇస్టా' మహాసభలు

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరం 32వ అంతర్జాతీయ విత్తన పరీక్షల సంఘం (ఇస్టా) మహాసభలకు వేదిక కానుంది. ప్రపంచ వ్యవసాయ ఆహార సంస్థ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో జూన్ నెల 26వ తేదీ నుండి జూలై 3వ తేదీ వరకూ ఇస్టా అంతర్జాతీయ మహా సభలు జరుగనున్నాయి. దీనికి సంబంధించి అధికారులు చురుకుగా ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్ 26వ తేదీన ప్రారంభ కార్యక్రమం జరుగుతుంది.

26 నుండి 28వ తేదీ వరకూ విత్తన సింపోజియం, అంతర్జాతీయ విత్తన ప్రదర్శన నిర్వహిస్తారు. 28వ తేదీన విత్తన వ్యవసాయదారుల సమావేశం జరుగుతుంది. జూన్ 29 నుండి జూలై 3వ తేదీ వరకూ ఇస్టా వార్షిక సమావేశాలను నిర్వహిస్తారు. ఈ సమావేశాల్లో 400 మంది విదేశీ ప్రతినిధులు పాల్గొంటారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి 200 మంది విత్తన కంపెనీలు పాల్గొంటాయి. కొత్త ఉత్పత్తులు, సీడ్ ప్రాసెసింగ్, ప్యాకింగ్ ఎక్విప్‌మెంట్స్, సీడ్ ట్రీట్‌మెంట్, నూతన టెక్నాలజీపై ప్రదర్శన ఉంటుంది.

విత్తన ఉత్పత్తి, నాణ్యతపై సింపోజియం ఉంటుంది. ప్రధానంగా రైతులకు అవగాహన సమావేశాలు, రైతులకు విత్తన ఉత్పత్తిలో అమలవుతున్న నూతన పద్ధతులు, నాణ్యతపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశాలను నిర్వహిస్తున్నారు.

యువశక్తిలో స్త్రీ శక్తి ఓ భాగం..

భవిష్యత్ మార్గనిర్దేశకులుగా తయారు కావాలి: గవర్నర్

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: యువశక్తిలో స్త్రీ శక్తి అనేది కూడా ఓ భాగమని గవర్నర్ నరసింహన్ స్పష్టం చేశారు. వసుధైక కుటుంబం అనేదే మన మార్గం కావాలని ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆదివారం రెండోరోజు కొనసాగిన అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సుకు గవర్నర్ నరసింహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఈ సదస్సుకు హాజరైన ప్రతినిధులకు పలు అంశాలను వివరించారు. భవిష్యత్ ప్రపంచ మార్గనిర్దేశకులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. జాగృతి అంటే చైతన్యమని..ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్న కవితకు తన అభినందనలు తెలుపుతున్నట్లు నరసింహన్ పేర్కొన్నారు. అహింసా విధానం గాంధీ మార్గమని..ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ అహింసామార్గాన్ని అనుసరించాలన్నారు. మనుషుల మధ్య అంతరాలు తొలగాలన్నారు. అందరికీ సమాన అవకాశాలు అందాలని గవర్నర్ ఆకాంక్షించారు. అప్పుడే సమాజం సరైన మార్గంలో పయనిస్తుందని గవర్నర్ వెల్లడించారు.



ఆదివారం అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సుకు వస్తున్న గవర్నర్ నరసింహన్, ఫొటోలో విమలానరసింహన్, ఎంపి కవిత తదితరులు

మహిళల సాధికారతకు పురుషులు సహకరించాలి: ఎంపి కవిత

ఎంపి, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ మహిళలు సాధికారిత సాధించేందుకు పురుషులు సహకరించాలని పిలుపునిచ్చారు. హెచ్ఐసిసిలో మూడురోజులపాటు తెలంగాణ జాగృతి అంతర్జాతీయ యువ నాయకత్వ సదస్సును నిర్వహించింది. ఆదివారం సాయంత్రం జరిగిన ముగింపు సమావేశానికి గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కవిత మాట్లాడుతూ సమాజంలో సగభాగం అయిన మహిళలు..ఆస్థాయిలో వారు ఎదిగేందుకు అవకాశాలు కల్పించాలని కోరారు. రెండురోజుల పాటు జరిగిన సదస్సుకు 50% పైగా మహిళా ప్రతినిధులు హాజరయ్యారు. సదస్సుకు హాజరైన యూత్ మహిళలు ఎదిగేందుకు అందించాల్సిన తోడ్పాటును బాధ్యతగా నెరవేర్చాలని కవిత ప్రతినిధులను కోరారు. గాంధేయమార్గంలో సుస్థిర అభివృద్ధి, ఆవిష్కరణలు అంశంపై సదస్సు అన్నికోణాల్లో విస్తృతంగా చర్చించిందని కవిత చెప్పారు.

తెలంగాణ జాగృతి యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించే ఉద్దేశ్యంతో నైపుణ్యశిక్షణ అభివృద్ధి కేంద్రాలను నిర్వహిస్తుందని తెలిపారు. గవర్నర్ స్కిల సెంటర్లను ప్రారంభించారని చెప్పారు. ఇప్పటి వరకు 19 వేల మంది నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇవ్వామని, వారిలో 15 వేల మందికి పైగా ఉద్యోగాలు లభించాయన్నారు. యూత్ అచీవర్ అవార్డు గ్రహీత మాలోవతు పూర్ణ మనందరికి గర్వకారణమన్నారు. పూర్ణ, రెజ్లార్ బబితలు నేటి యువతకు స్ఫూర్తి అని కవిత పేర్కొన్నారు. వాటర్ మాన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన రాజేందర్‌సింగ్ ఈకార్యక్రమానికి హాజరయ్యారు. ఆయన జన్మదినం పురస్కరించుకుని తెలంగాణలో అనేక నీటి సంరక్షణ కార్యక్రమాలు మొదలయ్యాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం నీటి సంరక్షణ చేపడుతూనే, నీటి వనరుల సద్వినియోగంకు కృషి చేస్తుందని కవిత వివరించారు. ఈ సమావేశంలో ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, వాటర్ మ్యాన్ రాజేందర్‌సింగ్, రెజ్లర్ బబిత కుమారి పోగొట్, మాలోవత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అర్చక ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలి

సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ



తెలంగాణ అర్చక సమాఖ్య సమావేశంలో మాట్లాడుతున్న సంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ, చిత్రంలో గౌరవాధ్యక్షుడు భాస్కరభట్ల రామశర్మ తదితరులు

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: రాష్ట్రంలోని దేవాలయాలలో పనిచేసి పదవి విరమణ చేసిన అర్చక ఉద్యోగులకు పెన్షన్, గ్రాట్యూటీ ఇవ్వాలని తెలంగాణ అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం బర్కత్‌పురలోని అర్చకభవన్‌లో అర్చక సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమాఖ్య డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. పదవీ విరమణ చేసిన అర్చక ఉద్యోగులకు ప్రతి నెల రూ.20వేల చొప్పున పెన్షన్, 10లక్షల గ్రాట్యూటీ ఇవ్వాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు. అర్చకుల పదవి విరమణ వయసును రాష్ట్ర ప్రభుత్వం 65ఏళ్లకు పెంచినప్పటికీ పదవి విరమణ పొందిన తర్వాత ఎలాంటి సౌకర్యాలు అందడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జివో 577 ప్రకారం ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అర్చక ఉద్యోగులకు వేతనాలు అందిస్తున్నారని చెప్పారు. దీప ధూ నైవేద్యం కింద పనిచేస్తున్న అర్చకులకు ప్రస్తుతం రూ.6వేలు అందిస్తున్నారని,దానిని రూ.10వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో దేవాలయ భూములను అన్యాక్రాంతం నుండి కాపాడాలని, అర్చకుల ఆధీనంలో ఉన్న దేవాలయాల భూములను అర్చకుల పేరుతో పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో 35వేల ఎకరాల దేవాలయ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, అర్చకుల అధీనంలో ఉన్న భూములు మాత్రం భద్రంగా ఉన్నాయని వివరించారు. అర్చకులకు హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, అర్చకులు, బ్రాహ్మణుల సంక్షేమానికి కెసిఆర్ ప్రభుత్వం పాటుపడడం వల్లనే ఈ ప్రభుత్వం మళ్లీ మరోసారి అధికారంలోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తే 16లక్షల మంది బ్రాహ్మణులకు న్యాయం జరుగుతుందన్నారు. త్వరలో హైదరాబాద్‌లో అర్చకులు, బ్రాహ్మణులతో భారీ సమావేశం ఏర్పాటు చేసి, దానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కెటిఆర్‌ను ఆహ్వానించనున్నట్లు తెలిపారు. దేవాలయ భూములను సాగుచేస్తున్న అర్చకులకు రైతు బంధు, రైతు భీమా పథకాన్ని వర్తింపచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చక సమాఖ్య గౌరవాధ్యక్షుడు భాస్కరభట్ల రామశర్మ, ప్రధాన కార్యదర్శి ఎన్. చక్రవర్తుల వేణుగోపాలచార్యులు, ఉద్యోగ సంఘం అధ్యక్షుడు చిన్న మోహన్, నాయకులు నవీన్, ఎ.ఆంజనేయచారి, వేణుగోపాల్‌శర్మ, వీరభద్ర శర్మ, రాజేశ్వర్‌శర్మ, శ్రీధరాచార్యులు, నర్సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


మీడియా పాయింట్

ఇంకా ప్రతిపక్షాల తీరు మారలేదు: ముత్తిరెడ్డి



గవర్నర్ ప్రసంగం ఆశాజనకరంగా ఉంది. ప్రతిపక్షాలకు ఎప్పుడూ విమర్శించడమే తెలుసు. గత ప్రభుత్వాలు చేయలేని పనులను మేము చేసి చూపించామని టిఆర్ఎస్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. పెన్షన్ విషయంలో అన్నిరాష్ట్రాలు అమలుకు కృషి చేస్తున్నాయని, రైతుబంధు దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. మిగతా రాష్ట్రాలు కూడా అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని, అయినా ప్రతిపక్షాల తీరు మాత్రం మారలేదన్నారు. గెలిచినా ఓడినా ఇంట్లోనే ఉంటారు కాని ప్రజా సంక్షేమం వారికి పట్టదన్నారు.

చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలకు సిఎంను ఆహ్వానించాం: చిరుమర్తి



ఫిబ్రవరి 12న నార్కట్‌పల్లి సమీపంలోని చెర్వుగట్టులో జరిగే పార్వతీజడల రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరామని నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి,ఘాట్ రోడ్డుల నిర్మాణం వంటి సమస్యలను ఆయనకు వివరించాం. అందుకు సిఎం సానుకూలంగా స్పందించారు.

'మోడీ ఒక్కడే లీడర్..మిగతా నేతలంతా డీలర్స్'

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: మోడీ ఒక్కడే లీడర్, మిగతా నేతలంతా డీలర్స్ అని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర ఆరోపించారు. ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. డీలర్స్ డీల్ చేస్తారు..లీడర్ ప్రజలను దేశాన్ని లీడిస్తారన్నారు. ఇప్పుడు దేశంలో మహాకూటమిగా డీలర్స్ ఓ పక్క..మోడీ మరోపక్క ఉన్నారన్నారు. ప్రధాని కుర్చీ అంటే మాజాక్ కాదని..పవిత్ర బాధ్యతన్నారు. దేశానికి దిశ..దశ నిర్దేశించే శక్తి మోడీకి ఉందన్నారు. ఎంపీలో అధికారంలోకి వచ్చిన రోజునుంచి కాంగ్రెస్ బిజెపి నేతలను హత్య చేస్తున్నారని ఆరోపించారు. 2019లో లీడర్..డీలర్స్ మధ్యే పోటీ అని.. ఎంఐఎంకు ఉన్న ఒక్క ఎంపీ.. పిఎంమీద విమర్శలుచేస్తూ ప్రజాస్వామ్యం లేదనడం హాస్యాస్పదమని దుయ్యబట్టారు.

అసెంబ్లీలో కేంద్రంపై అబద్ధాలు మాట్లాడటం గర్హనీయం

సిఎం తీరుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు డా.కె.లక్ష్మణ్

హైదరాబాద్, జనవరి 20 ప్రభాతవార్త : సిఎం కేసిఆర్ అసెంబ్లీలో ఆదివారం మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం రాష్ట్రానికి అనుకూల ప్రభుత్వమని మాట్లాడటం బిజెపి రాష్ట్ర శాఖ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డా.కె. లక్ష్మణ్ పేర్కొన్నారు. బిజెపి నేతృత్వంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీకి అనుకూల ప్రభుత్వమే కానీ తెలంగాణ ప్రజలకు అనుకూలమైన ప్రభుత్వమని ఆయన తెలిపారు. అసెంబ్లీలో సిఎం మాట్లాడిన తీరు అసెంబ్లీని తప్పుదారి పట్టించడమేనని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చినా ఖర్చు పెట్టలేకపోవటంతో దీనస్తితిలో ఈ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ఆవిషయాలను పక్కనపెట్టి కేంద్రంపై నిందలు మోపడం సరైందికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందరికి ఆరోగ్యం ఉండాలని ఆయుష్మాన్ భవ పథకాన్ని అమలు చేస్తేఎందుకు రాష్ట్రంలో చేయడం లేదని చెప్పాలని, నేషనల్ హెల్త్‌మిషన్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తే ఎందుకు ఖర్చు చేయలేదో చెప్పాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. దానితోపాటు అనేక కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నిధులిచ్చిన ఖర్చు చేయకపోవడం వల్ల వెనక్కి తీసుకున్న విషయం పత్రికల్లో ప్రసార సాధనాల్లో వచ్చినాఎందుకు స్పందించలేదని ఆయన నిలదీశారు. లేనిదానిని ఉన్నట్లుగా-ఉన్నదానిని లేనట్లుగా మాయమాటలు చెప్పడం సిఎంకు అలవాటని, కేంద్ర ప్రభుత్వం అదనంగా నిధులు ఇవ్వలేదని చెప్పడం సరికాదని లక్ష్మణ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అదనంగా నిధులివ్వలేదని చెప్పడం సరికాదని, రాష్ట్ర ప్రభుత్వం అడగకపోయినా బిజెపి నాయకత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రులను ప్రధానమంత్రిని కోరడం ద్వారానే ఎయిమ్స్ భువనగిరిలో ఏర్పాటు చేసిన విషయం దానికి రూ.1000 కోట్లను పైగా కేంద్ర క్యాబినెట్ ఆమోదించిన విషయం మర్చిపోయారా? రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం మర్చిపోయారా? కాళేశ్వరంకు అనతికాలంలోనే అనుమతులిచ్చిన విషయాన్ని సాక్షాత్తూ సిఎం అసెంబ్లీలో ప్రస్తావించిన అంశం మర్చిపోయారా? ఈ మధ్య కాలంలో మరో ప్రాజెక్ట్ సీతారామ ప్రాజెక్టుకు కూడా పర్యావరణ అనుమతులు ఇచ్చిన విషయం మర్చిపోయారా? అని లక్ష్మణ్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి సరైన నిధులపైన శ్వేతపత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర శాఖ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఇకనైనా సిఎం కేంద్రం ప్రభుత్వంపై నిందలు మోపడం మానుకోవాలని లక్ష్మణ్ కోరారు.

టిఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చినందుకు ప్రజలకు ధన్యవాదాలు

హోంమంత్రి మహమూద్ అలీ

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: తెలంగాణలో రెండవసారి తెరాస అధికారం లోకి రావడానికి ప్రజలు ఇచ్చిన తీర్పే కారణ మని హోం మంత్రి మహమూద్ అలి అన్నారు. ఈ విషయంలో సిఎం కెసిఆర్ చేసిన కృషి ఆమోగమని ఆయన కొనియాడారు. అసెంబ్లీలో గవర్నర్ నరసింహన్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో హోం మంత్రి శాసనసభలో మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన సమయంలో అంతా అయోమయం, అనేక సమస్యలు వున్నాయని వీటిని సిఎం కెసిఆర్ తన శక్తి సా మర్థ్యాతో పటాపంచలు చేశారని తెలిపారు. తెరాస సర్కారు లక్ష్యం ప్రజలు బాగుండాలనేనని ఆయన అన్నారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల సర్కారు అని మహమూద్ అలి తెలిపారు. ఈ విషయం ఇప్పటికే రుజువయ్యిందని ఆయన తెలిపారు. వ్యవసాయం నేడు పండగలా వుందని, శాంతి భద్రతలు భేషుగ్గా వున్నాయని హోం మంత్రి చెప్పారు. తమ సర్కారు నాలుగు లక్ష్యాలను ఎంచుకుని ముందుకు వెళుతోందని హోం మంత్రి తెలిపారు. అవినీతి రహిత పాలనను అందించడం, ప్రజల ఆదాయాన్ని పెంచడం, కోటి ఎకరాల సాగుకు పటిష్టమైన ప్రణాళిక అమలు, పరిశ్రమలు, ఐటి రంగంలో మరింత అభివృద్ధి సాధించడం అని ఆయన తెలిపారు.

గవర్నర్ ప్రసంగం అభివృద్ధికి అద్దం పట్టేలా ఉంది

ప్రతిపక్షాలు కలిసి రావాలి: ఎమ్మెల్యే కొప్పుల

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: రాష్ట్రాభివృద్ధికి గవర్నర్ ప్రసంగం అద్దం పట్టినట్లుగా ఉందని టిఆర్ఎస్ ఎమ్మెల్యే కొప్పుల ఈశ్వర్ అన్నారు. శాసనసభ సమావేశాలు ఆదివారం ఉదయం 11.30గంటలకు ప్రారంభం అయ్యాయి. సమావేశాలు ప్రారంభం కాగానే గవర్నర్ ప్రసంగంపై దన్యవాదాలు తెలిపే తీర్మాణంపై శాసనసభలో కొప్పుల ఈశ్వర్ ప్రతిపాదించగా, వేముల ప్రశాంత్‌రెడ్డి బలపరిచారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కొత్త రాష్ట్ర అయినప్పటికీ సంక్షేమ పథకాలలో దేశంలో ముందు వరుసలో ఉన్నామన్నారు. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచినట్లు తెలిపారు. సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుకున్నారు అందుకే తెరాసాకు మళ్లీ పట్టం కట్టారన్నారు. రైతుబంధు పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈ పథకాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నాయన్నారు. గత నాలుగు సంవత్సరాలలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. పేదలు ఉండే ప్రాంతాలు తాము అభివృద్ధి చేశామన్నారు.

రైతుభీమా రైతులకు ఎంతో ధీమా ఇచ్చిందన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంపై వేసిన కేసులు ఉపసంహరించుకోని కలిసి రావాలని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. ఆర్థికాభివృద్ధి రేటులో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చే విధంగా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం వేగంగా జరుగుతుందన్నారు.

ఎపిలో బిసిలను ఏకం చేస్తా: తలసాని

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లి బిసిలకు నాయకత్వం వహిస్తానని..వారిని ఏకం చేస్తానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆ ప్రాంతం నుంచి తనకు చాలామంది ఆహ్వానిస్తున్నారని ఆయన చెప్పారు. ఏపిలో బిసిలను ఏకం చేసేందుకు తన వద్ద మంచి ఆయుధాలు ఉన్నాయన్నారు. అసెంబ్లీ లాబీల మీడియా ప్రతినిధులతో తలసాని ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఏపిలో ఒక్కశాతం ఓట్లనైనా ప్రభావితం చేస్తానని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.అలపాటి రాజేంద్రప్రసాద్ నియోజకవర్గంలో 25 వేల యాదవుల ఓట్లు ఉన్నాయని, ఆయన్ను ఓడించడానికి ఓ ఓట్లు చాలని తలసాని పేర్కొన్నారు. బాలకృష్ణ, ఆలపాటి వచ్చి తన నియోజకవర్గంలో ఏమీ చేయలేకపోయారని దుయ్యబట్టారు. తాను ఒక్కడిని ఏపికి వెళితేనే టిడిపి నేతలు వణికి పోతున్నారని, కేసిఆర్ వెళితే ఇంకెంత భయపడతారోననని ఆయన వ్యాఖ్యానించారు.

ఎపికి చంద్రబాబు మళ్లీ సిఎం అవుతారు

మెదక్ నుంచి రాహుల్ పోటీ చేయాలి: జగ్గారెడ్డి

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త : ఎపికి చంద్రబాబు నాయుడు మరోసారి సీఎం కావడం ఖాయమని కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి చెప్పారు. చంద్రబాబు సీఎం అయితేనే ఏపీకి మంచి జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఆదివారం ఆయన అసెంబ్లీ ఆవరణలో మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాటాడుతూ చంద్రబాబు మంచి విజన్ కలిగిన నాయకుడన్నారు. హైదరాబాద్ అభివృద్ధి వెనక చంద్రబాబు కృషి ఎంతగానో ఉందని స్పష్టం చేశారు. ఏపీలో టీడీపీ, తెలంగాణలో కాంగ్రెస్ బతికితేనే ప్రజలకు మంచిదన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని పేర్కొన్నారు. అప్పుడు హోదా అడగని కేసీఆర్ ఇప్పుడు అడగడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంటు ఎన్నికలలో మెదక్ నుంచి ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీ పోటీ చేయాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

మహిళను వేధించిన వ్యక్తికి నాలుగు రోజుల జైలు

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: తనకు పరిచయం వున్న ఓ మహిళను ఫేస్ బుక్ ద్వారా వేధిస్తున్న ఓ యువకుడికి నాంపల్లి కోర్టు నాలుగు రోజుల జైలు శిక్షతో పాటు 250 రూపాయల జరిమానా విధించింది. వివరాలు ఇలావున్నాయి. నగరంలోని మూసారంబాగ్‌కు చెందిన బొల్ల అభిలాష్ కౌండిన్య (26) అదే ప్రాంతంలోని ఓ మహిళను కొంత కాలంగా ఫేస్ బుక్ ఆధారంగా వేధిస్తున్నాడు. ఆ మహిళతో కౌండిన్యకు గతంలో కొంతమేర పరిచయం వుండగా దీనిని ఆసరగా చేసుకుని అతను వేధించసాగాడు. దీనిపై బాధితురాలి కుటుంబీకులు కౌండిన్యను మందలించినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో బాధితురాలు షీ బృందా నికి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు ఆధారంగా రంగంలో దిగిన షీ బృందం పోలీసులు కౌండిన్యపై సిటీ పోలీసు విభాగంలోని 70 (సి) సెక్షన్‌తోపాటు 290 ఐపిసి కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. నిందితుడిని నాంపల్లి 15వ ప్రత్యేక మెట్రోపాలిటన్ కోర్టులో హాజరు పరచగా ఈ కేసును విచారించిన న్యాయమూర్తి నిందితుడు కౌండిన్యకు నాలుగు రోజుల జైలు శిక్షతో పాటు 250 రూపాయల జరిమానా విధించారు. అనంతరం నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

డ్రగ్స్ కేసుపై చర్యలేవి?

బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్


హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త : రాష్ట్రంలో మాదకద్రవ్యాల కేసులు ఎక్కువ అవుతున్నాయనీ, వీటిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిందో తెలపాలని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కోరారు. గతంలో విచారణ చేపట్టిన మాదక ద్రవ్యాల కేసు దర్యాప్తు మధ్యలోనే ఎందుకు ఆగిపోయిందని ప్రశ్నించారు. ఆదివారం శాసనసభలో గవర్నర్ తీర్మానంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉస్మానియా ఆసుపత్రి భవనం చాలా ప్రమాదకరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడ వైద్యులు తలపై హెల్మెట్ పెట్టుకుని వైద్య సేవలు అందించే పరిస్థితి ఉందనీ, ఆధునిక ఆసుపత్రిని నిర్మిస్తామన్న ప్రభుత్వ హామీ ఏమైందని ప్రశ్నిం చారు. మజ్లిస్ పార్టీని పరోక్షంగా ప్రస్తావిస్తూ కొందరు ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీతో వెళుతున్నారనీ, అలాంటి అవకాశవాద పార్టీకి అప్పటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి బాగానే గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కంటి వెలుగు పథకం ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ ఇప్పటి వరకు ఎంత మందికి శస్త్ర చికిత్సలు చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు బాగున్నాయని ప్రశంసిస్తూనే అక్కడక్కడ శాంతిభద్రతలకు భంగం కలుగుతున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. క్రికెట్ బెట్టింగ్‌ను అరికట్టేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టిందో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ హామీ మేరకు ధూల్‌పేటలో సారా తయారీ ఆపేశారనీ, ఉపాధి కోల్పోయిన సారా తయారీ దారుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రజల కేంద్రంగానే పాలన: వేముల

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: ప్రజలకు సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి దన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు ప్రజలను ఎప్పుడు పట్టించుకోలేదన్నారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. కానీ తమ పాలన ప్రజల కేంద్రంగా పరిపాలన సాగలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో 45లక్షల మందికి ఆసరా పెన్షన్లు అందిస్తున్నామన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్ పథకాల ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు భరోసా ఇచ్చామన్నారు. మగబిడ్డ పుడితే రూ.12వేలు, ఆడబిడ్డ పుడితే రూ.13వేలతో పాటు కెసిఆర్ కిట్‌ద్వారా పేదగర్భిణులకు అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.

ఎంఎల్ఏగా సండ్ర ప్రమాణ స్వీకారం

హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త: శాసనసభలో సండ్ర వెంకట వీరయ్య ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ పోచారం పోచారం శ్రీనివాస రెడ్డి వెంకట వీరయ్యతో ప్రమాణ స్వీకారం చేయించారు. దైవసాక్షిగా అంటూ ప్రమాణం స్వీకారంచేశారు.



ప్రమాణస్వీకారం చేస్తున్న సండ్ర వెంకటవీరయ్య

SINGAM KUIL BLUE SUNDAY
Draw No:188 DrawDate on:20/01/19

SINGAM SERIES
1st Prize Rs.50.000/- 534869
2nd Prize Rs.7.000/- 44019
3rd Prize Rs.3.500/-
20571 35903 37203 67133 69320
74373 77908 78997 90804 92142
4th Prize Rs.200/-
1575 3830 5020 5047 6177 7704 8358
9029 9048 9176
5th Prize Rs.100/-
0173 2032 2137 2243 2839 3575 4481
7836 8350 8552
6th Prize Rs.50/-
0157 1703 2696 3579 5230 6842 8506
0344 1716 2711 3707 5284 7034 8631
0538 1722 2725 3728 5585 7158 8851
0551 1726 2763 3766 5619 7210 9019
0666 1779 2791 3867 5677 7259 9149
0669 1781 3091 4037 5691 7407 9292
0818 1827 3103 4099 5805 7716 9324
0825 1984 3108 4129 6050 7828 9341
0923 2229 3155 4259 6124 8060 9724
1250 2338 3241 4349 6380 8091 9974
1282 2344 3320 4350 6404 8100
1289 2408 3359 4472 6447 8220
1342 2422 3435 4924 6544 8327
1456 2531 3528 4944 6562 8366
1462 2595 3567 5162 6738 8460

KUIL SERIES
1st Prize Rs.50.000/- 768649
2nd Prize Rs.7.000/- 89312
3rd Prize Rs.3.500/-
18579 21422 26323 31761 36112
50130 51106 57193 72156 80846
4th Prize Rs.200/-
0184 0584 2033 3195 4229 4312 4599
5870 7250 9137
5th Prize Rs.100/-
0884 1098 1180 1259 2261 3512 4084
6289 7230 9370
6th Prize Rs.50/-
0103 1853 3119 4531 6002 7199 8873
0135 1908 3184 4580 6117 7308 9075
0283 1922 3212 4697 6136 7388 9078
0411 1932 3293 4750 6140 7400 9127
0520 1981 3503 4961 6235 7484 9211
0553 2037 3549 5145 6237 7538 9276
0611 2043 3598 5248 6372 7831 9327
0693 2058 3674 5262 6423 7854 9572
0773 2207 3819 5481 6459 8008 9683
1126 2348 3831 5527 6589 8117 9712
1190 2386 4012 5607 6640 8324
1354 2424 4114 5841 6775 8742
1368 2590 4241 5879 6834 8793
1423 2958 4284 5881 6893 8810
1607 3044 4407 5887 7029 8811

ROSA DEER SILVER SUNDAY
Draw No:188 DrawDate on:20/01/19

ROSA SERIES
1st Prize Rs.50.000/- 574654
2nd Prize Rs.7.000/- 86227
3rd Prize Rs.3.500/-
10170 39388 44593 63364 69660
74523 74662 76380 94492 97449
4th Prize Rs.200/-
0564 0640 1661 3231 3868 5620 6887
7039 8766 9158
5th Prize Rs.100/-
0580 0716 0771 0895 3856 4785 5294
6901 7300 9282
6th Prize Rs.50/-
0046 1205 3332 4718 6942 8265 9384
0266 1790 3341 4751 7053 8272 9528
0360 1860 3343 5208 7123 8335 9566
0487 2115 3413 5330 7139 8367 9591
0532 2151 3698 5589 7297 8501 9665
0555 2171 3927 5683 7447 8568 9672
0601 2427 3973 5704 7530 8585 9812
0653 2593 3989 5738 7676 8586 9858
0717 2673 4048 5898 7733 8714 9888
0726 2872 4198 5943 7938 8750 9909
0768 2898 4231 6021 7995 8827
0916 3134 4427 6044 7997 8879
0994 3192 4456 6242 8051 8947
1007 3199 4609 6332 8057 9198
1067 3232 4681 6737 8062 9241

DEER SERIES
1st Prize Rs.50.000/- 591678
2nd Prize Rs.7.000/- 87762
3rd Prize Rs.3.500/-
05385 07706 09468 16877 22938
34538 35985 52414 72222 73954
4th Prize Rs.200/-
0706 2445 3664 3990 4305 4796 5152
7550 8680 9629
5th Prize Rs.100/-
2507 3713 5561 6402 6558 7009 8410
8528 9021 9740
6th Prize Rs.50/-
0203 1437 3030 4457 6531 7586 9017
0218 1648 3158 4458 6541 7588 9025
0246 1656 3218 4554 6630 7603 9155
0454 1702 3400 4813 6715 7721 9182
0549 1788 3402 4885 6766 7737 9281
0694 1813 3537 5008 6786 7950 9377
0702 1943 3540 5015 6937 8198 9396
0840 2480 3551 5083 6940 8328 9456
0934 2568 3744 5379 7184 8352 9619
0992 2658 3870 5499 7225 8434 9790
1147 2678 3877 6201 7289 8642
1158 2686 4026 6335 7320 8648
1214 2778 4200 6398 7337 8718
1388 2835 4230 6487 7378 8883
1403 2845 4366 6494 7535 8981

THANGAM NALLANERAM EFFORT SUNDAY
Draw No:188 DrawDate on:20/01/19

THANGAM SERIES
1st Prize Rs.50.000/- 588890
2nd Prize Rs.7.000/- 07570
3rd Prize Rs.3.500/-
01053 10559 15191 45192 58859
68645 70210 81014 83872 99839
4th Prize Rs.200/-
0023 0041 0200 1975 6705 7068 7144
8154 8361 9721
5th Prize Rs.100/-
1298 1755 1835 2173 5640 6182 6639
8666 8850 9771
6th Prize Rs.50/-
0208 1777 3574 5002 5708 6926 8931
0303 1889 3651 5033 5722 6973 9120
0348 2250 3691 5075 5729 7037 9128
0366 2263 3779 5080 5836 7054 9203
0761 2380 4033 5108 5847 7128 9348
0832 2390 4149 5146 5878 7198 9422
0835 2721 4240 5173 6029 7365 9643
0863 2747 4302 5177 6080 7445 9688
0965 2771 4497 5344 6291 7653 9709
1240 2779 4590 5361 6345 7741 9819
1329 2887 4603 5388 6346 7956
1331 3037 4670 5389 6352 7958
1352 3047 4731 5493 6657 8542
1596 3183 4741 5556 6787 8690
1700 3292 4882 5580 6819 8783

NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 369630
2nd Prize Rs.7.000/- 81691
3rd Prize Rs.3.500/-
02163 17092 20515 33544 39073
46621 53120 53894 66150 77854
4th Prize Rs.200/-
1958 3876 4506 4744 5531 6012 8075
8700 9267 9602
5th Prize Rs.100/-
2826 2852 4696 5045 6565 7072 7548
7850 8486 9684
6th Prize Rs.50/-
0005 1579 3170 4669 6152 8093 9402
0019 1745 3178 4828 6363 8161 9426
0088 1842 3288 4952 6490 8319 9460
0178 1901 3328 5005 6636 8423 9559
0482 1952 3600 5036 6667 8440 9581
0503 2283 4051 5071 6674 8505 9654
0519 2464 4057 5176 6996 8677 9810
0635 2580 4085 5299 7218 8687 9838
1006 2701 4172 5454 7227 8713 9961
1046 2809 4283 5678 7351 8833 9999
1109 2822 4300 5748 7354 8989
1215 2953 4319 5845 7411 9225
1511 3082 4381 5862 7626 9271
1519 3132 4382 6004 7822 9316
1523 3163 4491 6067 7859 9331

KUMARAN VISHNU THUNDER SUNDAY
Draw No:188 DrawDate on:20/01/19

KUMARAN SERIES
1st Prize Rs.50.000/- 381692
2nd Prize Rs.7.000/- 43297
3rd Prize Rs.3.500/-
17345 42276 54775 61971 63880
67651 71234 72062 84364 95322
4th Prize Rs.200/-
0089 1747 1906 2915 3025 4504 5384
7499 7682 8939
5th Prize Rs.100/-
0936 2504 2983 3370 3839 6791 7179
7909 8225 8485
6th Prize Rs.50/-
0016 1286 2550 3777 5317 7360 8797
0164 1297 2605 3787 5650 7403 8988
0230 1379 2836 3809 5728 7592 9239
0470 1459 3045 3849 5776 7610 9249
0514 1553 3105 3914 5877 7714 9444
0695 1688 3325 3938 5906 7915 9531
0712 1695 3353 3949 5908 7922 9668
0880 1836 3394 4321 6258 8055 9749
0901 1909 3398 4651 6294 8173 9760
0927 2046 3541 4714 6446 8208 9883
1040 2098 3597 4792 6643 8269
1087 2134 3679 4906 6671 8299
1134 2202 3701 4948 6947 8414
1194 2210 3706 5171 7003 8625
1281 2413 3716 5195 7331 8747

VISHNU SERIES
1st Prize Rs.50.000/- 672789
2nd Prize Rs.7.000/- 48855
3rd Prize Rs.3.500/-
10026 25920 29008 36608 51414
68232 73323 87848 95689 97444
4th Prize Rs.200/-
0304 1389 1487 2821 3300 3948 5405
5434 8406 9406
5th Prize Rs.100/-
0963 2597 3278 4641 5715 5873 6274
7044 7435 9852
6th Prize Rs.50/-
0235 1386 3289 4584 5764 7702 9390
0255 1715 3348 4719 6036 7807 9395
0511 1799 3657 4720 6135 8068 9412
0704 1999 3672 4772 6348 8290 9436
0749 2093 3737 5039 6430 8298 9601
0791 2236 3922 5266 6554 8320 9608
0806 2257 3930 5440 6653 8430 9807
0861 2385 4028 5462 6710 8441 9823
0875 2466 4130 5480 6780 8448 9834
0937 2860 4234 5483 6931 8820 9947
1061 2877 4413 5507 7071 9062
1078 2998 4513 5551 7082 9201
1101 3127 4520 5610 7244 9253
1235 3156 4558 5654 7507 9264
1377 3226 4570 5705 7659 9373

SWARNALAXMI RUBY SUNDAY
Draw No:188 DrawDate on:20/01/19

SWARNALAXMI SERIES
1st Prize Rs.50.000/- 634216
2nd Prize Rs.7.000/- 03601
3rd Prize Rs.3.500/-
01717 11350 36055 36195 68603
70942 71370 88578 93409 95899
4th Prize Rs.200/-
0027 0321 0449 0461 0871 1424 4636
5912 5966 7418
5th Prize Rs.100/-
0256 1019 1374 1667 2201 2565 7175
6th Prize Rs.50/-
0062 1524 3806 5279 6424 7928 9206
0284 1543 3813 5370 6452 8149 9506
0310 1987 3946 5537 6542 8187 9603
0332 2030 4080 5624 6697 8442 9726
0338 2057 4180 5637 6781 8539 9752
0427 2127 4182 5687 6890 8554 9766
0486 2129 4367 5690 6961 8717 9770
0701 2404 4487 5918 6987 8729 9925
0789 2528 4710 5935 7143 8856 9969
0844 2577 4715 5973 7243 8903 9993
1102 2801 4793 6003 7442 8993
1223 3152 4799 6253 7543 8996
1358 3230 4897 6273 7607 9077
1395 3581 5003 6290 7789 9080
1406 3660 5187 6303 7801 9144



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.